


శ్రీ విద్యాప్రకాశానందగిరిస్వాములవారు

భజనలు - కీర్తనలు



శ్రీ శుకబ్రహ్మాశ్రమము శ్రీకాళహస్తి

ఓం

భజనలు - కీర్తనలు

(ఇందు 565 భజనలు తాత్పర్యసహితముగా కలవు)

శ్రీ శుక బ్రహ్మాశ్రమము
శ్రీ కాళహస్తి చిత్తూరు జిల్లా, (ఆం, ప్ర)

మూడవ కూర్పు 1986 వరకు - 11,000 కాపీలు
నాలుగవ కూర్పు 1994 వరకు - 2,000 కాపీలు

గ్రంథములు కావలసినవారు ఈ క్రింది అడ్రసుకు వ్రాసి తెప్పించుకొనవచ్చును

ప్రతులకు :
మేనేజర్, ఫోన్. 2543, 2239
శ్రీ శుకబ్రహ్మాశ్రమము
శ్రీ శుకబ్రహ్మాశ్రమము పోస్టు,
శ్రీ కాళహస్తి (చిత్తూరు జిల్లా) ఆం. ప్ర.
పిన్ : 517640

వెల : 18-00

ముద్రణము :
శ్రీ కృష్ణచిత్ర ప్రింటర్స్,
4, నాగేశ్వరవు రోడ్డు,
టి. నగర్, మద్రాసు-600017.
ఫోన్ : 441286

భజన, కీర్తనములను గూర్చి

గీతాచార్యుని అభిప్రాయం

'భజన-కీర్తనలను గూర్చి గీతాచార్యులగు శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతయందు ఈ ప్రకారముగ తెలిపియుండిరి—

భజన—

తేషాం సతత యుక్తానాం భజతాం ప్రీతిపూర్వకమ్
దదామి బుద్ధియోగం తం యేన మాముపయాన్తి తే (10-10)

తా॥ ఎల్లప్పుడు నాయందు మనస్సుకలవారై ప్రీతితో నన్ను భజించువారికి - దేనిచే వారు నన్ను పొందగలరో-అట్టి జ్ఞానయోగమును (ఆత్మానాత్మ వివేచనాశక్తిని) ప్రసాదించుచున్నాను.

కీర్తన—

సతతం కీర్తయన్తో మాం యతన్తశ్చ దృఢవ్రతాః
నమస్యన్తశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే (9-14)

తా॥ దైవీప్రకృతి కలవారు ఎల్లప్పుడు నన్ను గూర్చి కీర్తించుచు, దృఢవ్రతనిష్ఠులై ప్రయత్నించుచు, భక్తితో నమస్కరించుచు, సదా నాయందు చిత్తముంచినవారలై నన్ను సేవించుచున్నారు.

(కాబట్టి జీవుడు తరించుటకు భజన - కీర్తన చాల అవశ్యకమని స్పష్టమగుచున్నది.)

మహా భజన మండలి

ప్రహ్లాదస్తాలధారీ తరలగతితయా చోద్ధవః కాంస్యధారీ
వీణాధారీ సురర్షిః స్వర కుశలతయా రాగకర్తార్జునోఽభూత్
ఇంద్రోఽవాదీన్మృదంగం జయ జయ సుకరాః కీర్తనే తే కుమారా
యత్రాగ్రే భావవక్తా సరసరచనయా వ్యాసపుత్రో బభూవ.

తాళము వాయించు భక్తుడు - ప్రహ్లాదుడు
వాద్యమును ప్రయోగించు భక్తుడు - ఉద్ధవుడు
వీణ వాయించు భక్తుడు - నారదుడు
పాటపాడు భక్తుడు - అర్జునుడు
మద్దెల ప్రయోగించు భక్తుడు - ఇంద్రుడు
జయ జయ ధ్వానములు సలుపు భక్తులు - సనకాదులు
భగవత్తత్త్వమును బోధించు భక్తుడు - శుకుడు

ఈ ప్రకారముగ మేటిభక్తులు ఎందరో భజనలు, కీర్తనలు సలిపి ధన్యులైరి. తక్కినవారున్ను ఆ ప్రకారమే భగవంతుని భజించి, కీర్తించి, సేవించి తరించుదురుగాక!)

ప్రస్తావన

భగవద్భజన, దైవసంకీర్తన గావించుటయందు భక్తులకు సహాయకరముగ నుండుట కొఱకై ఈ గ్రంథము తయారు చేయబడినది. దీనియందు 565 భజనలు, కీర్తనలు కలవు. భజనచేయునపుడు భావమునుకూడ మననము చేయుట ఉత్తమమని తలంచి ఆ యా భజనలను తాత్పర్యముకూడ ఇందు జతపఱచ బడినది. భక్తితో, ఏకాగ్రతతో ప్రతిదినము కొన్ని భజనలు, కొన్ని కీర్తనలు పాడుకొనుచుండుటచే అచిర కాలములోనే సాధకులకు పరమశాంతి చేకూరగలదు. భగవత్కృపకున్ను వారు పాత్రులు కాగలరు. జనులలో భక్తి భావమును పెంపొందింపజేయుట యందు ఈ గ్రంథము ఉపకరించగలదని భావించు చున్నాము.

ఓమ్

ఇట్లు,
ప్రకాశకులు

కాలక్షేపో న కర్తవ్యః
క్షీణమాయుర్దినే దినే
దేహస్య పతనం వీక్ష్య
కర్తవ్యం హరికీర్తనమ్.

ఆయుస్సు దినదినము క్షీణించిపోవుచున్నది. కావున వృథాగా కాలక్షేపము చేయరాదు. శరీరముయొక్క పతనమును (మృత్యువును) గుర్తెఱిగి మనుజుడు తరించుటకై భగవత్సంకీర్తనము గావించవలెను.

హరేర్నామ హరేర్నామ
హరేర్నామైవ కేవలమ్
కలౌ నాస్త్యేవ నాస్త్యేవ
నాస్త్యేవ గతి రన్యథా.

కలికాలమున భగవన్నామ స్మరణ తప్ప జీవులు తరించుటకు వేఱొక ఉపాయ మేదియును లేనే లేదు.

ఓమ్

ఉపోద్ఘాతము

నదీప్రవాహమున కొట్టుకొని పోవువాడు తన వెంట ప్రవాహమందు పోవుచున్న పదార్థములను పట్టుకొనినచో కాపాడబడజాలడు. స్థిరముగనున్న ఒడ్డును మాత్రమే పట్టుకొనవలెను. అట్లే కాలప్రవాహమున అనాదికాలమునుండి కొట్టుకొని పోవుచు నానా దుఃఖముల నొందుచున్న జీవులు స్థిరముగా వెలయు పరమేశ్వరుని ఆశ్రయించి కడతేరవలెనే కాని యితరమగు దేనిని ఆశ్రయించినను ప్రయోజనంలేదు. కాలకాలుడై వెలుగు పరాత్పరుని నమ్ముకొనినవారినిక కాలముగాని, మాయగాని, ప్రకృతిగాని ఏమి చేయగలవు? కాబట్టి మాయా చక్రమున పరిభ్రమించుచు దుర్భరయాతనల నొందుచున్న జీవులు యెంత శీఘ్రముగ భగవత్పాదారవిందములను ఆశ్రయించిన అంత శ్రేయస్కరము. అట్టి దైవాశ్రయములేనిచో చుక్కానిలేని పడవవలె జీవితం నిరర్థకమై పోగలదు.

భక్తిమార్గము సర్వులకును అతిసులభమైనది. భక్తిచేతను, పుణ్యకార్యాచరణము చేతను, మనస్సు శుద్ధపడును. నిర్మల మానసమున జ్ఞాన మావిర్భవించును. జ్ఞానముచే మోక్షము సిద్ధించును. కావున మోక్షాపేక్షకల ప్రతివాడును, భక్తిని ఆశ్రయించియే తీరవలెను. అట్టి భక్తిని అనవరతము సంపాదించుచు, భగవన్నామమును సదా స్మరించుచు పరమాత్మయొక్క దివ్యానుగ్రహమునకు జనులు పాత్రులు కావలయును. నామమహిమను గూర్చి భాగవతాది గ్రంథములు వేనోళ్ళ చాటియున్నవి. నామమునకును, నామికిని

భేదము లేదు. భగవన్నామమునకును, భగవంతునకును ఏమాత్రము భేదము లేదు. భగవన్నామోచ్చారణచే, ఆ నామమున కాధారమగు దైవస్వరూపము జ్ఞానమునకు వచ్చును. ఎందరో మహానుభావులీ భగవన్నామ స్మరణ చేతనే సంసార సముద్రమును దాటివేసిరి. భగవన్నామము గానము చేయబడు చోటునుండి దుఃఖమను పెనుభూతము దూరముగ పారిపోవును. నామమును ఉచ్ఛరించువానిని చూచి "బిభేతితి స్వయం భయమ్" అనునట్లు భయము కూడ భయపడి పోవును.

కలికాలము పెక్కు దోషములతో కూడియున్నదై నప్పటికిని దానియందొక్క మహా సుగుణము కలదని శుకుల వారు చెప్పిరి. అది యేదనగా - కలికాలమున భగవంతుని యొక్క నామ సంకీర్తన మాత్రము చేతనే జీవుడు బంధ విముక్తుడు కాగలడు. కావున యిట్టి సులభోపాయమును ఆశ్రయించి, భగవన్నామమును నిరంతరము స్మరించుచు, సంకీర్తన గావించుచు చిత్తమును భగవదాయత్తము చేసి జీవుడు తరించవలెను.

ఇట్టి భగవత్సంకీర్తనము గావించుట కొఱకై పెక్కు భజనలు యీ గ్రంథమున పొందుపరచ బడినవి. సాధకులు వీని నాశ్రయించి, భక్తిపూర్వకముగ భగవానుని భజించి, సేవించి, కీర్తించి మనస్సును భగవన్మయముగ నొనర్చుకొని కృతార్థులగుదురుగాక!

"నామస్మరణాదన్యోపాయం నహి పశ్యామో భవ తరణే"-సంసార దుఃఖమును పోగొట్టుకొనుటకు భగవన్నామ స్మరణకంటె వేఱైన ఉపాయ మెద్దియును లేదు. ★

భగవన్నామ ప్రభావము

ఘోరమగు సంసారదుఃఖమును పొందినవాడు భగవంతుని నామమును స్మరించినచో వెంటనే అద్దానినుండి విముక్తుడగుచున్నాడు. మఱియు అట్టివానిని చూచి భయమున్న భయపడుచున్నదని భాగవతమున చెప్పబడినది. నామము, నామి అవినాభావ సంబంధము కలవి. ఆ రెండిటికిని భేదము లేదు. అనగా భగవన్నామమునకు, భగవంతునకు ఏ మాత్రము భేదము లేదు, నామోచ్చారణచే, నామ సంకీర్తనముచే ఆనామమున కాధారమగుమూర్తి, స్వరూపముస్మరణకు వచ్చును. భగవంతుని రూపము మనస్సున నిలుచును తత్ఫలితముగా స్మరించువారి పాపమంతయు భస్మీభూతమైపోవును. పరమశాంతి వారికి కలుగును.

నామసంకీర్తనచే మనస్సు తన ప్రకృతి రూపమును, విషయవాసనా రూపమును వదలి భగవంతుని రూపము నాశ్రయించి తదాకారాకారితమగుచున్నది. అత్తఱి ప్రపంచము రహితమై భగవానుడొక్కడే మిగులును కనుక ఇక శోకమెచట? భయమెచట? కాబట్టి ఇక జనులు భయమును గూర్చి భయపడక, సంసారతాపమును గూర్చి తాపత్రయ పడక భయమును కూడ భయపెట్టు అభయస్వరూపుడగు భగవంతుని ఆశ్రయించి విగత భయస్కులై, సంసారబంధ విముక్తులై, పాపరహితులై దివ్యానందముతో మెలగుదురు గాక! అంతకుమించి జీవునకిక కావలసినది యేమి కలదు!

కలికాలమున ధర్మము ఏకపాదమున వర్తించుననుప్రతీతి ననుసరించి కలికాలము పెక్కు దోషములతో కూడి యున్నప్పటికిని ఎవని హృదయమందు నిర్మలమగు భగవద్భక్తి యుండునో, ఎవడు పవిత్రమగు భగవన్నామమును గానము

చేయుచుండునో అతడు సాక్షాత్ కృతయుగమున ఉన్నవాడే యగును. మఱియు కృతయుగమున ధ్యానాదులచేతను, త్రేతాయుగమున యజ్ఞయాగాదులచేతను ద్వాపరయుగమున అర్చనాదులచేతను ఏ పరమాత్మపదవి లభించుచున్నదో అది "కలౌ కేశవకీర్తనాత్" అనునట్లు కలియుగమున భగవంతుని సంకీర్తన మాత్రము చేతనే లభించుచున్నది.

భక్తి పారవశ్యముచే చిత్తము శుద్ధమగును, నిర్మల చిత్తమున జ్ఞానోదయమగును. జ్ఞానముచే మోక్షము లభించును. కావున దైవసంకీర్తనను జనులు తప్పక ఆశ్రయించవలసియున్నారు. భగవత్స్మరణ నొనర్చుచుండువారు యమునిగూర్చికాని మఱెవరినిగూర్చికాని భీతినొందవలసిన పనిలేదు. ఏలయనిన, విష్ణుభగవానుని గద వారిని సదా కాపాడుచుండును.

మహాత్ములగు సద్గురువుల సాంగత్యముచేతను, శాస్త్ర పరిచయముచేతను, పూర్వకాలపు దురలవాట్లన్నిటినీ పారద్రోలి, పరమార్థక్షేత్రమున అడుగిడి, ధర్మమార్గమును చేబట్టి భగవత్సంకీర్తనాదులచే భక్తిభావమును పెంపొందింపజేసికొని క్రమముగ ఆత్మానుభూతిని బడసి జీవుడు ధన్యుడు కావలయును. లేకున్న అసత్ప్రవర్తనచే జీవితమందు వాస్తవసుఖము దూరమగుటవలన బ్రతుకే భారముగా తోచును. అపార సచ్చిత్సుఖసాగరమున ఓలలాడవలసిన జీవుడు భవదుఃఖముచే క్రుంగిపోవుచుండును. అట్టిదౌర్భాగ్యపుదశ జీవున కేనాటికిన్ని కలుగకుండుటకొఱకై ఇట్టి పవిత్రమగు నామసంకీర్తనను భగవద్భజనను అతడు తప్పక ఆశ్రయించవలసియున్నాడు. ఆనందమున కిదియే దారి. శాంతి కిదియే బాట. దుఃఖరాహిత్యమున కిదియే రాజమార్గము!

హరిః ఓం తత్ సత్.

ఓమ్

అకారాది సూచిక

భజనలు - కీర్తనలు

1. శ్రీగణేశ శ్రీగణేశ ॥ శ్రీగణేశ పాహిమాం
జయగణేశ జయగణేశ ॥ జయగణేశ రక్షమాం
ఓం గణేశ ఓం గణేశ ॥ ఓం గణేశ పాహిమాం
శ్రీగణేశ శ్రీగణేశ ॥ శ్రీగణేశ రక్షమామ్ ॥

ఓ గణపతీ! విఘ్నేశ్వరా! నన్ను రక్షింపుడు! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(పాహి = రక్షింపుము, మాం = నన్ను, రక్ష = రక్షింపుము)

2. గణేశ శరణం ॥ శరణం గణేశ
వాగీశ శరణం ॥ శరణం వాగీశ
విఘ్నేశ శరణం ॥ శరణం విఘ్నేశ ॥

ఓ గణపతీ! వాక్కులకు అధిపతియగు ఓ విఘ్నేశ్వరా! మిమ్ములను శరణు బొందుచున్నాను. మీకు వందనము,

3. గజానన ఓం గజానన ఓం॥ గజానన ఓం గజవదనా
పాహిపాహి గజానన ఓం॥ పావనరూపా గజానన ఓం
పార్వతితనయా గజానన ఓం॥ పాపవినాశక గజానన ఓం

నిత్యానందా గజాననా ఓం॥నిత్యనిరంజన గజాననా ఓం
ఈశ్వరపుత్రా గజాననా ఓం॥సిద్ధివినాయక గజాననా ఓం
మూషకవాహన గజాననా ఓం॥విఘ్నవినాశక గజాననా ఓం
ముక్తిదాయకా గజాననా ఓం॥మునిజనవందిత గజాననా ఓం
ఆనందరూపా గజాననా ఓం॥ఆశ్రితరక్షక గజాననా ఓమ్॥

ఏనుగు ముఖము కలవారును, పార్వతీ పుత్రులును, పాపములను నశింపజేయువారును, ఈశ్వరుని కుమారులును, ఎలుక వాహనముగ కలవారును, విఘ్నములను పోగొట్టు వారును, ముక్తి నొసంగువారును, మునులచే నమస్కరించు వారును. ఆనందరూపులును, ఆశ్రయించినవారిని రక్షించు వారును, అగు ఓ విఘ్నేశ్వరా మీకు నమస్కారము.

(ఆననము = ముఖము, తనయుడు = కుమారుడు, మూషకము = ఎలుక)

4. విఘ్నేశా తవచరణం ॥ విఘ్న వినాశక తవచరణం
గంగాధరహర గౌరిమనోహర ॥ గిరిజాతనయా తవచరణం
మూలాధారా మోదకహస్తా॥ మోక్షప్రదాయక తవచరణం
జ్ఞానాధారా జ్ఞానవినాయక ॥ నటనవినోదా తవచరణమ్॥

విఘ్నములను పోగొట్టువారును, గంగను శిరసుపై ధరించిన శివుని కుమారులును, పార్వతీ పుత్రులును, ప్రపంచ మునకు ఆధారమైనవారును, మోక్షము నొసంగువారును, జ్ఞానమునకు ఆధారభూతులును, జ్ఞాన స్వరూపులును, నాట్య మందు వినోదమును బడయువారును, అగు ఓ విఘ్నేశ్వరా! వినాయకా! మీ పాదములకు నమస్కారము.

(తవ = నీయొక్క)

5. సిద్ధివినాయక నమోనమో॥ పార్వతినంద నమోనమో
విఘ్నవినాశక నమోనమో ॥ గిరిజానందన నమోనమో
ఆత్మారామా నమోనమో ॥ ఆనందరూపా నమోనమో
భక్తవత్సలా నమోనమో ॥ భవభయ మోచన నమోనమో॥

సిద్ధివినాయకులును, పార్వతీ పుత్రులును, విఘ్నములను అంతమొందించువారును, ఆత్మారాములును, ఆనందరూపు లును, భక్తవత్సలురును, సంసార దుఃఖమును పోగొట్టువారును అగు ఓ గణపతీ! మీకు వందనము.

(గిరిజానందనుడు = పార్వతీపుత్రుడు)

6. జయలంబోదర పాహిమాం ॥ జగదంబనుత రక్షమాం
జగత్త్రయాధిప పాహిమాం ॥ జయగణనాథా రక్షమామ్॥

లంబోదరులును, పార్వతీ పుత్రులును, గణపతియు, విఘ్నములను పోగొట్టువారును, శివుని కుమారులుగు అగు ఓ విఘ్నేశ్వరా! నన్ను రక్షించుడు. మీకు నమస్కారము.

[లంబోదరుడు = వినాయకుడు, అంబాసుతుడు = పార్వతియొక్క కుమారుడు]

7. పాహిపాహి గజాననా ॥ పార్వతినందన గజాననా
ఏకదంతా గజాననా ॥ లంబోదరా హే గజాననా
సూక్ష్మనేత్రా గజాననా ॥ అనంతరూపా గజాననా

చిన్మయముద్రా గజాననా ॥ బోధనచతురా గజాననా
సచ్చిదానందా గజాననా ॥ నిత్యానందా గజాననా ॥

గజముఖము కలవారును. పార్వతీ పుత్రులును, ఒకే దంతము కలవారును, లంబోదరులును, సూక్ష్మమగు దృష్టి కలవారును, అనంత రూపులును, చిన్మయ ముద్రను ధరించిన వారును, బోధించుట యందు నేర్పరులును, సచ్చిదానంద స్వరూపులును, నిత్యానందరూపులును అగు ఓ విఘ్నేశ్వరా! నన్ను రక్షింపుడు మీకు నమస్కారము.

8. శ్రీగణనాయక నమోనమో ॥ సిద్ధివినాయక నమోనమో
ఈశ్వరపుత్రా నమోనమో ॥ విఘ్నవినాశక నమోనమో
మూషకవాహన నమోనమో ॥ మునిజనవందిత నమోనమో
పార్వతినందన నమోనమో ॥ పాపవిమోచన నమోనమో
మోదకహస్తా నమోనమో ॥ చామరకర్ణా నమోనమో
ఏకదంతా నమోనమో ॥ ఏకనిరంజన నమోనమో
ఆనందరూపా నమోనమో ॥ ఆశ్రితరక్షక నమోనమో
సర్వజనస్తుత నమోనమో ॥ సర్వశుభప్రద నమోనమో ॥

సకల సిద్ధులను కలుగజేయువారును. శివుని కుమారులును, విఘ్నములను నశింపచేయువారును. ఎలుక వాహనముగ గలవారును, మునులచే నమస్కరింపబడువారును, పార్వతీ పుత్రులును, పాపములను పోగొట్టువారును, చేతి యందు ఉండ్రాళ్ళుకలవారును, విశాలములైన చెవులు గల

వారును. ఒక దంతముచే శోభించువారును, అద్వితీయులును, నిరంజనులును, అనంతరూపులును, ఆశ్రయించిన వారిని రక్షించు వారును, సమస్త జనులచే సంస్తుతింపబడువారును, సమస్త శుభములను కలుగజేయువారును అగు ఓ గణపతీ! విఘ్నేశ్వరా! మీకు మరల నమస్కారము.

(మూషకవాహనుడు = ఎలుకవాహనముగ గలవాడు, మోదకము = లడ్డు లేక కుడుము, కర్ణము = చెవి)

9. గణేశ శరణం ॥ శరణం గణేశ
మహేశ శరణం ॥ శరణం మహేశ
రమేశ శరణం ॥ శరణం రమేశ
సురేశ శరణం ॥ శరణం సురేశ
గిరీశ శరణం॥ శరణం గిరీశ॥

ఓ గణపతీ! మిమ్ములను శరణు బొందుచున్నాను. ఓ మహేశ్వరా! కైలాసవాసీ పరమశివా! మిమ్ములను శరణు వేడుచున్నాను, ఓ లక్ష్మీపతీ! ఓ దేవేంద్రా! మిమ్ములను శరణు బొందుచున్నాను,

(గిరీశుడు = శివుడు, రమేశుడు = లక్ష్మీపతి (విష్ణువు) సురేశుడు = దేవేంద్రుడు.

10. శంకరనందన గజవదనా ॥ శాంతదయాపర గజవదనా
మూషకవాహన గజవదనా ॥ మునిజనపూజిత గజవదనా

భక్తవశంకర గజవదనా ॥ భవభయ భంజన గజవదనా
ప్రణవస్వరూప గజవదనా ॥ పాపవిమోచక గజవదనా ॥

శివుని కుమారులును, ఏనుగుముఖము గలవారును శాంత దయాస్వరూపులును. ఎలుక వాహనముగ గలవారును, మునులచే పూజించబడువారును, భక్తులను రక్షించువారును, సంసార భయము పోగొట్టువారును, ఓంకార రూపులును, పాపములను తొలగించువారును, అగు విఘ్నేశ్వరా! మీకు నమస్కారము!

11. గౌరీనందన గజాననా ॥ గిరిజానందన నిరంజనా
పార్వతితనయా గజాననా ॥ పాహిప్రభో మాం నిరంజనా
వేదవినాయక గజాననా ॥ వాదవినాయక నిరంజనా
సిద్ధివినాయక గజాననా ॥ బుద్ధివినాయక నిరంజనా
ఆదివినాయక గజాననా ॥ శాంతివినాయక నిరంజనా ॥

పార్వతీ పుత్రులును, ఏనుగు ముఖము కలవారును, నిర్మలులును, శుభస్వరూపులును, వేద్యవేద్యులును, బుద్ధికి సాక్షియు, సిద్ధిదాయకులును, శాంతి స్వరూపులును, ఆది మూర్తియును అగు విఘ్నేశ్వరా! మీకు నమస్కారము. నన్ను రక్షించుడు. (ఆననము = ముఖము)

12. మహాగణపతే నమోస్తుతే ॥ గిరిజానందన నమోస్తుతే
పార్వతిబాలక నమోస్తుతే ॥ ఓంకారేశ్వర నమోస్తుతే
చిన్మయమూర్తి నమోస్తుతే ॥ మంగళమూర్తీ నమోస్తుతే॥

పార్వతీ పుత్రులును, ఓంకార స్వరూపులును, చిన్మయ మూర్తియు మంగళరూపులును అగు ఓ మహాగణపతీ! మీకు నమస్కారము.

13 సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం॥షణ్ముఖనాథ సుబ్రహ్మణ్యం
సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం॥శంకరతనయ సుబ్రహ్మణ్యం
సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం ॥ హరహర శివశివ సుబ్రహ్మణ్యం
సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం ॥ శివశివ హరహర సుబ్రహ్మణ్యం
సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం ॥ సుబ్రహ్మణ్యం పాహిమాం
కార్తికేయ కార్తికేయ ॥ కార్తికేయ రక్షమామ్ ॥

ఆఱుముఖములు కలవారును, శివుని కుమారులును అగు ఓ సుబ్రహ్మణ్యదేవా! నన్ను రక్షింపుడు. మీకు వందనము.

(మాం = నన్ను)

14 ఉమామహేశ్వర కుమారపుణ్యం ॥ పాహిమాం సుబ్రహ్మణ్యం
భక్తజనప్రియ పంకజలోచన ॥ పాహిపాహి సుబ్రహ్మణ్యం
పతితపావన పార్వతినందన ॥ పాహిపాహి సుబ్రహ్మణ్యం
సుబ్రహ్మణ్యం మాం పాహి ॥ స్వామినాథ మాం పాహి

శరవణభవ శుభ మాం పాహి ॥ షణ్ముఖనాథ మాం పాహి
సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం ॥ సుబ్రహ్మణ్యం
సుబ్రహ్మణ్యం
శివ శివ శివ శివ సుబ్రహ్మణ్యం । హర హర హర హర
సుబ్రహ్మణ్యమ్ ॥

పార్వతీ పరమేశ్వరులకు కుమారులును, పుణ్య స్వరూపులును, భక్తులకు ప్రియులును, కమలనేత్రులును, పతితులను పవిత్రముగ చేయువారును, ఆరుముఖములు గలవారును అగు సుబ్రహ్మణ్యదేవా ! నన్ను కాపాడుడు! మీకు నమస్కారము.

(మాం= నన్ను, పాహి = రక్షింపుము)

15. శివశివశంకర నమోనమో ॥ శంభోశంకర నమోనమో
గిరిజాశంకర నమోనమో ॥ గంగాధరహర నమోనమో
పార్వతివల్లభ నమోనమో॥ పరమదయాళో నమోనమో
కరిచర్మాంబర నమోనమో ॥ కరుణాసాగర నమోనమో
ముక్తిదాయకా నమోనమో ॥ మునిజనవందిత నమోనమో
ఆత్మారామా నమోనమో ॥ ఆనందరూపా నమోనమో
నాగాభరణా నమోనమో ॥ నందివాహనా నమోనమో ॥

పార్వతీనాథుడును, గంగను ధరించినవారును, మహా దయామూర్తియు, ఏనుగు చర్మమును ధరించినవారును కరుణా సముద్రులును, మోక్షప్రదులును, మునులచే నమస్క-

రింపబడువారును, ఆత్మారాములును, ఆనందరూపులును, సర్పభూషణులును, నందివాహనులును అగు పరమశివా! శంకరా, శంభూ! హరా! మీకు నమస్కారము.

[గిరిజా = పార్వతి]

16. శ్రీకృష్ణచైతన్య ప్రభు నిత్యానంద
హరే రాం హరే కృష్ణ రాధే గోవింద ॥

చైతన్యరూపులును, ప్రభువును నిత్యానంద స్వరూపులును, రాధారమణులును అగు ఓ కృష్ణా! హరీ! రామా గోవిందా! మీకు నమస్కారము.

17. రామరాఘవ రామరాఘవ ॥ రామరాఘవ పాహిమాం
కృష్ణకేశవ కృష్ణకేశవ ॥ కృష్ణకేశవ రక్షమామ్ ॥

రామా! రాఘవా! నన్ను రక్షింపుడు. కృష్ణా! కేశవా నన్ను కాపాడుడు.

18. దత్తాత్రేయా భవశరణం ॥ దత్తనాథా మమశరణం
అత్రిపుత్రా భవశరణం ॥ అనంతరూపా మమశరణం
త్రిమూర్తిరూపా భవశరణం ॥ త్రిగుణాతీతా మమశరణం
సచ్చిదానందా భవశరణం ॥ సద్గురురూపా మమశరణం
బ్రహ్మానందా భవశరణం ॥ బ్రహ్మస్వరూపా మమశరణమ్ ॥

అత్రిపుత్రులును, అనంతరూపులును. త్రిమూర్తి స్వరూపులును, సద్గురు రూపులును, బ్రహ్మానంద రూపులును, బ్రహ్మ

స్వరూపులును అగు దత్తాత్రేయా! మిమ్ములను శరణుబొందు చున్నాను.

[భవశరణం = సంసారదుఃఖమును పోగొట్టుటకు శరణ్యుడు. మమ = నాకు.]

19. శివశివ సద్గురు మహాదేవా
హరహర సద్గురు సదాశివా
జయజయ సద్గురు మహాదేవా
భవభవ సద్గురు సాంబశివా ।

సద్గురువగు ఓ పరమశివా! మహాదేవా! సాంబశివా! సదాశివా! మీకు జయమగుగాక! మీకు వందనము.

20. కృష్ణగోవింద హరే మురారే ॥ హేనాథ నారాయణ వాసుదేవ
శ్రీనాథ నారాయణ వాసుదేవ॥ శ్రీకృష్ణ భక్తప్రియ చక్రపాణే॥

శ్రీకృష్ణా! గోవిందా! హరీ! మురారీ! ప్రభూ! నారాయణా! వాసుదేవా! భక్తప్రియా! చక్రపాణీ! మీకు నమస్కారము.

[చక్రపాణి = చక్రము చేతియందుగలవాడు) విష్ణువు)]

21. గురుమహరాజ గురు జైజై ॥ పరబ్రహ్మ సద్గురు జైజై
త్రిమూర్తిరూపా గురు జైజై ॥ త్రిగుణాతీతా గురుజైజై
సచ్చిదానందా గురు జైజై ॥ సద్గురురూపా గురుజైజై

బ్రహ్మానందా గురు జైజై ॥ బ్రహ్మస్వరూపా గురుజైజై
అనంతరూపా గురు జైజై॥ అనుపమతేజా గురుజైజై
వేదాంతవేద్యా గురు జైజై ॥ వేదస్వరూపా గురుజైజై ॥

పరబ్రహ్మ స్వరూపులును, త్రిమూర్తి రూపులును, త్రిగుణాతీతులును, బ్రహ్మానంద రూపులును, బ్రహ్మ స్వరూపులును, సచ్చిదానంద స్వరూపులును అగు గురుదేవునకు జయమగుగాక! వారికి నమస్కారము.

22. కృష్ణానంద ముకుందమురారే ॥ వామన మాధవ గోవింద
శ్రీధరకేశవ రాఘవ విష్ణో ॥ లక్ష్మీనాయక నరసింహా ॥

ఆనందరూపా! ముకుందా! మురారీ! వామనా! మాధవా! గోవిందా! శ్రీధరా! కేశవా! రాఘవా! విష్ణూ! లక్ష్మీనాథా! నరసింహా! కృష్ణా! మీకు నమస్కారము.

23. గోవింద జైజై ॥ గోపాల జైజై
పాండురంగ జైజై ॥ పండరినాథ జైజై
పురాణపురుష జైజై ॥ పుండరీకాక్షా జైజై
పావనమూర్తీ జైజై ॥ పరమదయాళో జైజై
భక్తవత్సలా జైజై ॥ భవభయమోచన జైజై॥

పురాణ పురుషులును, కమల నేత్రులును, పవిత్ర స్వరూపులును, పరమ దయామూర్తియు, భక్తవత్సలుడును, సంసార భయమును పోగొట్టువాడును అగు ఓ గోవిందా గోపాలా! పాండురంగా! పండరీనాథా! మీకు నమస్కారము.

24. శివాయ పరమేశ్వరాయ ॥ చంద్రశేఖరాయ నమ ఓం
భవాయ గుణసంభవాయ ॥ శివతాండవాయ నమ ఓం
హరాయ నాగభూషణాయ ॥ నందివాహనాయ నమ ఓం
శర్వాయ శశిశేఖరాయ ॥ శివశంకరాయ నమఓమ్ ॥

పరమేశ్వరులును, చంద్రశేఖరులును, సద్గుణ నిలయులును, తాండవప్రియులును, నాగభూషణులును, నందివాహనులును, శంకరులును అగు శివునకు వందనము.

[శర్వుడు=శివుడు]

25. శ్రీరాం జయరాం జయజయరామ ఓం॥
శ్రీరామం జయరాం జయజయరామ ఓం ॥
శ్రీరామా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

రామలక్ష్మణ జానకీ ॥ జయ బోలో హన్‌మాన్‌కీ ॥
ఓయీ! శ్రీరామునకు, లక్ష్మణునకు, సీతాదేవికి, హనుమంతునకు జయము చెప్పుము; వారికి వందనము.

(బోలో = చెప్పుము)

26. శ్రీనివాసా గోవిందా ॥ శ్రీవెంకటేశా గోవిందా॥
పాండురంగా గోవిందా ॥ పండరినాథా గోవిందా
పూర్ణాపూరుషా గోవిందా ॥ పుండరీకాక్షా గోవిందా
వేణువిలోలా గోవిందా॥ విజయగోపాలా గోవిందా

నందకుమారా గోవిందా ॥ నవనీతచోరా గోవిందా
రాధాకృష్ణా గోవిందా ॥ సీతారామా గోవిందా ॥

శ్రీనివాసులును, శ్రీవేంకటేశ్వరులును, పాండురంగడును, పండరినాథుడును, ఆదిపురుషులును, కమలనేత్రులును, వేణుగాన ప్రియులును, విజయశీలురును, గోపాలుడును, నందకుమారులును, నవనీతచోరుడును, రాధాసమేతుడగు, కృష్ణుడును, సీతాసహితుడగు రాముడును అయినట్టి గోవిందునకు నమస్కారము.

(నవనీతము = వెన్న)

27. హేకరుణాకర హే పరమేశ్వర॥హేజగదాలయ పాలయమాం
హేనిరూపాధిక నిరుపమ నిర్మల ॥ హేజగదీశ
విలోకయమామ్ ॥

ఓ కరుణాకరా! పరమేశ్వరా జగన్నిలయా! నన్ను పాలింపుడు ఓ నిరుపాధికా! నిరుపమశీలా! నిర్మలా జగదీశ్వరా! నన్ను రక్షింపుడు.

(విలోకయ మాం=నన్ను చూడుము. [కాపాడుము[

28. బ్రూహి ముకుందేతి ॥ రసనే పాహిముకుందేతి
అక్రూరాప్రియ చక్రధరేతి ॥ హంసనిరంజన కంసహరేతి
రాధారమణా రమ్యగుణేతి ॥ రాజీవాక్ష ఘనశ్యామేతి ॥
ఓ నాలుకా! ముకుందా యని పలుకుము. మఱియు

అక్రూరవరదా! నిరంజనా! కంససంహారా! రాధాపతీ! కమల నేత్రా! నన్ను రక్షింపుడు! అనియు ప్రార్థింపుము.

29. హరినారాయణ గోవిందా ॥ జయనారాయణ గోవిందా
దీనరక్షకా గోవిందా ॥ దీనదయాళో గోవిందా
దశరథతనయా గోవిందా ॥ దశముఖమర్దన గోవిందా
వెంకటరమణా గోవిందా ॥ సంకట హరణా గోవిందా
జానకిరమణా గోవిందా ॥ దానవహరణా గోవిందా ॥

శ్రీహరియు, నారాయణుడును, దీనులను రక్షించువాడును, వారి యెడల దయగలవాడును, దశరథపుత్రుడును, రావణుని వధించినవాడును, వెంకటరమణుడును, సంకటములను పోగొట్టువాడును, సీతాపతియును, రాక్షసులను సంహరించినవాడును అగు గోవిందా! మీకు నమస్కారము.

(దశముఖుడు = రావణుడు)

30. కృష్ణముకుందం రాధానందం ॥ రాధానందం హరిగోవిందం
హరిగోవిందం అనంతరూపం॥ అనంతరూపం ఆత్మానందమ్

ముకుందుడును, రాధావల్లభుడును, శ్రీహరియు, గోవిందుడును, అనంతరూపుడును, ఆత్మానందయుతుడును అగు శ్రీకృష్ణుని భజించుచున్నాను.

31. గురుచరణం గురుచరణం ॥ సద్గురుచరణం భవహరణం,
భజరే మానస గురుచరణం ।దుస్తర భవసాగర తరణమ్॥

ఓ మనస్సా! సంసార దుఃఖమును నశింపజేయునదియు, దుస్తరమగు సంసార సముద్రమును దాటింపజేయునదియు అగు గురుపాదములను సేవింపుము.

(భవహరణుడు=సంసార దుఃఖమును పోగొట్టువాడు, భజరే=ఓయీ భజించుము, దుస్తర=దాటుటకు కష్టసాధ్యమైనట్టి, భవసాగర=సంసార సముద్రమును, తరణం=దాటించువానిని (శరణు బొందుచున్నాను).

32. రామరామ రామరామ ॥ రామరామ తారకం
రామకృష్ణ వాసుదేవ ॥ భక్తి ముక్తిదాయకమ్
జానకీమనోహరం ॥ సకలలోకనాయకం
శంకరాది సేవ్యమాన ॥ దివ్యనామకీర్తనమ్ ॥

రామనామము సంసార సముద్రమును దాటింపజేయును. అది తారకము, రాముని యందు, వాసుదేవుడగు కృష్ణునియందు భక్తిని కలుగజేయును. మోక్షమును ప్రసాదించును, అది సీతాదేవికి యిష్టమైన నామము. సమస్త లోకములందును రామనామము శ్రేష్ఠమైనది. ఆ దివ్యనామమును శంకరాదులు కూడ సేవించుచుందురు.

33. సీతాపతే రామ రాధాపతేకృష్ణ ॥ శ్రీరుక్మిణి సత్యభామాపతే
వాణీపతేబ్రహ్మ గౌరీపతే శంభో ॥ లక్ష్మీపతే
శ్రీమన్నారాయణా ॥

సీతాపతియగు ఓ రామా! రాధా, రుక్మిణీ, సత్యభామలకు పతియగు ఓ కృష్ణా! వాగ్దేవి (సరస్వతీ) పతియగు ఓ

బ్రహ్మా! పార్వతీ పతియగు ఓ శంభూ! లక్ష్మీపతియగు ఓ నారాయణా! మీకు నమస్కారము.

34. అంబపరమేశ్వరి అఖిలాండేశ్వరి ఆదిపరాశక్తి పాలయమాం
శ్రీభువనేశ్వరి రాజరాజేశ్వరి ఆనందరూపిణి పాలయమా
ఓం జగజ్జనని మాధవవాణి ॥ త్రిలోకజననీ పాలయమాం
ఈశ్వరి శాంకరి ఓంకారేశ్వరి ॥ దేవి మహేశ్వరి
పాలయమాం

అంబపరమేశ్వరి అన్నపూర్ణేశ్వరి॥అజ్ఞాననాశని పాలయమాం
శక్తిమహేశ్వరి అర్ధనారీశ్వరి॥దుర్గా సరస్వతి పాలయమామ్॥

అమ్మా! పరమేశ్వరీ! అఖిలాండేశ్వరీ! ఆదిపరాశక్తీ! నన్ను రక్షింపుడు. భువనేశ్వరీ! రాజరాజేశ్వరీ! ఆనందరూపిణీ! నన్ను రక్షింపుడు. జగన్మాతా! వాగ్దేవీ! త్రిలోకజననీ! ఈశ్వరీ! శాంకరీ! ఓంకారేశ్వరీ! దేవీ! మహేశ్వరీ! నన్ను రక్షింపుడు. అమ్మా! పరమేశ్వరీ! అన్నపూర్ణేశ్వరీ! అజ్ఞాన నాశినీ! నన్ను పాలింపుడు. శక్తిరూపిణీ! మాహేశ్వరీ, అర్ధ నారీశ్వరీ! దుర్గాదేవీ! సరస్వతీ! నన్ను రక్షింపుడు. మీకు నమస్కారము.

పాలయ మాం = నన్ను పాలింపుము [రక్షించుము]

35. ఓమ్ శక్తి ఓమ్ శక్తి ఓమ్ శక్తి ఓమ్
బ్రహ్మశక్తి విష్ణుశక్తి శివశక్తి ఓమ్
ఇచ్ఛాశక్తి క్రియాశక్తి జ్ఞానశక్తి ఓమ్ ॥
ఆదిశక్తి పరాశక్తి మహాశక్తి ఓమ్ ॥

పరబ్రహ్మ స్వరూపిణియు, బ్రహ్మశక్తియు, విష్ణు శక్తియు, శివశక్తియు, ఇచ్ఛాశక్తియు, క్రియాశక్తియు, జ్ఞాన శక్తియు, ఆదిశక్తియు, పరాశక్తియు, మహాశక్తియు అగు ఓ దేవీ! మీకు నమస్కారము.

37. అచ్యుతం కేశవం ॥ రామనారాయణం
కృష్ణదామోదరం ॥ వాసుదేవం హరిం
శ్రీధరం మాధవం ॥ గోపికావల్లభం
జానకీనాయకం ॥ రామచంద్రం భజే ॥

అచ్యుతుడును, కేశవుడును, నారాయణుడును, కృష్ణుడును, దామోదరుడును, వాసుదేవుడును, హరియు, శ్రీధరుడును, లక్ష్మీపతియు, గోపికావల్లభుడును, సీతాపతియు, అగు శ్రీరామచంద్రుని నేను భజించుచున్నాను.

38. పావనగుణరామా హరే రామాహరే
పరమ దయానిలయా హరే ॥
మాయామానుషరూపా ॥ మాయాతీతా మంగళదాతా
వేదాంత వధూహృదయ విహారా ॥ వేదమయా
పరమానందరూపా

కరుణారసభర నయనా దరహాస । మనోహరవదనా
నవతులసీదళ మాలాభరణా ॥ నానాజీవన నాటకకారణా ॥

పవిత్రగుణములు కలవాడును, పరమదయామూర్తియు మాయామానుషరూపులును, మాయాతీతులును, మంగళ

ప్రదులును, వేదాంత వేద్యులును, వేదమయులును, పరమానంద స్వరూపులును, కరుణారసపూరిత నేత్రులును, మందహాసయుక్తమగు ముఖము కలవాడును, తులసీమాలను ధరించినవాడును, జగజ్జీవన కారణులును అగు శ్రీహరీ! రామచంద్రా! మీకు నమస్కారము.

39. శంభోశంకరా । శివశంభోశంకరా
శంభోశంకర సాంబసదాశివ ॥ శంభో శంకరా
పార్వతీనాయకా ॥ పరమేశా పాహిమాం
భక్తజనప్రియ పంకజలోచన । పాహి రక్షమామ్ ॥

పార్వతీనాథుడును, భక్తప్రియుడును, కమల నేత్రుడును అగు శంభూ! శంకరా! పరమశివా! నన్ను రక్షింపుడు. మీకు నమస్కారము.

[పంకజలోచనుడు = కమలనేత్రుడు, పాహి = రక్షించుము, మాం = నన్ను.

40. హేశివనందన హేశివనందన । హేశివనందన పాలయమాం
హేగిరిజాసుత హేగిరిజాసుత । హేగిరిజాసుత రక్షమామ్ ॥

శివకుమారా! నన్ను కాపాడుడు! పార్వతీపుత్రా! నన్ను రక్షించుడు! మీకు వందనము.

[శివనందనుడు = విఘ్నేశ్వరుడు, గిరిజాసుతుడు = పార్వతీపుత్రుడైన వినాయకుడు.]

41. దశరథనందన రామరామ । దశముఖమర్దన రామరామ
పశుపతి రంజన రామరామ । పాపవిమోచన రామరామ
మేఘశ్యామ రామరామ । రవికులసోమరామరామ ॥

దశరథ పుత్రులును, రావణుని సంహరించువాడును, శివునియెడల ప్రీతికలవాడును, పాపమును పోగొట్టువాడును, మేఘ శ్యామ వర్ణయుతులును, సూర్యవంశమునకు చంద్రుని వంటివాడును అగు రామచంద్రునకు నమస్కారము.

42, నారాయణ నారాయణ జయ గోవింద హరే ।
నారాయణ నారాయణ జయ గోపాల హరే ॥

నారాయణా! గోవిందా! హరీ! గోపాలా! మీకు జయమగుగాక! మీకు ప్రణామము.

43. రాధాకృష్ణా హేగోపాల్ రాధామాధవ జయగోపాల్
బృందావన హేజయగోపాల్ మురళీమనోహర హేగోపాల్
గీతాదాతా హేగోపాల్ ॥ గీతాచార్యా జయగోపాల్
దేవకి తనయా హేగోపాల్ ॥ రాధావల్లభ జయగోపాల్ ॥

రాధాపతియు, బృందావన విహారియు, మురళీధరుడును, మనోహరరూపులును, గీతాప్రబోధము నొనర్చినవారును, దేవకీ పుత్రులును అగు కృష్ణా! గోపాలా! మీకు వందనము.

(తనయుడు = కుమారుడు, వల్లభుడు = భర్త)

44. సాంబసదాశివ సాంబసదాశివ ॥ సాంబసదాశివ పాహిమాం
శంభోహరహర శంభోహరహర ॥ శంభోహరహర రక్షమాం
హరహర శంభో గిరిజాబంధో ॥ శివశివ శంకర భూతపతే॥

పార్వతీ సహితులగు ఓ సదాశివా! నన్ను రక్షించుడు. శంభూ! హరా! నన్ను కాపాడుడు. పార్వతీనాథా! భూతేశ్వరా! మీకు నమస్కారము.

(గిరిజాబంధువు = పార్వతీనాథుడు [శివుడు])

45. రాధేరాధే రాధేరాధే ॥ గోవింద బృందావనచంద్ర
అనాథ నాథా దీనబంధో ॥ రాధే గోవింద రాధే గోవింద
నందకుమారా నవనీతచోరా ॥ రాధేగోవింద బృందావన
చంద్రా ॥అ॥

వేణువిలోలా విజయగోపాలా ॥ రాధేగోవిందబృందావన
చంద్ర ॥అ॥

పండరినాథా పాండురంగా ॥ రాధేగోవింద బృందావన
చంద్ర ॥అ॥

పుండరీకాక్షా పురాణపురుషా ॥ రాధేగోవింద బృందావన
చంద్ర ॥అ॥

భక్తవత్సల భాగవతప్రియ ॥ రాధేగోవింద బృందావన
చంద్ర ॥అ॥

గోకులబాల గోపీనాథా ॥ రాధేగోవిందబృందావన
చంద్ర ॥అ॥

సచ్చిదానంద సద్గురురూపా ॥ రాధే గోవింద
బృందావనచంచంద్ర ॥ అ॥

నందముకుంద పరమానందా ॥ రాధేగోవింద బృందావన
చంద్ర ॥అ॥

రాధారమణా! గోవిందా! బృందావన విహారా! దీనబంధో! అనాథరక్షకా! నందకుమారా! నవనీతచోరా! వేణుగానప్రియా! విజయగోపాలా! పండరీనాథా! పాండురంగా, కమలనేత్రా! ఆదిపురుషా! భక్తవత్సలా! భాగవతప్రియా! గోకులబాలా! గోపీనాథా! నందకుమారా! పరమానంద స్వరూపా! గోపీనాథా! సచ్చిదానందరూపా! సద్గురుదేవా! గోవిందా! కృష్ణా! మీకు నమస్కారము.

46. కైలాసవాసా జగదీశ్వరా ॥ శంభో మహాదేవ గంగాధరా
పార్వతి రమణా జగదీశ్వరా ॥ పరాత్పరా హర గంగాధరా॥

కైలాసవాసియు, జగదీశ్వరుడును, శంభువును, గంగాధరుడును, పార్వతీపతియు, పరాత్పరుడును అగు శివునకు నమస్కారము.

47. రామరామ జయ రాజారాం ॥ రామరామ జయ సీతారామ్
సర్వచరాచర పాలకరాం ॥ సర్వభవామయవారకరామ్ ॥

రాజాధిరాజును, సీతాపతియు, సమస్త చరాచరములకు పాలకులను, సమస్త సంసార రోగమును పోగొట్టువాడును అగు రామచంద్రునకు జయము, జయము! వారికి నమస్కారము,

48. మురళి మనోహర రాధేశ్యాం ॥ గోపీవల్లభ రాధేశ్యాం
కృష్ణమురారీ రాధేశ్యాం ॥ కరుణాసాగర రాధేశ్యాం
నందనందన రాధేశ్యాం ॥ నవనీతచోరా రాధేశ్యాం
విశ్వాధారా రాధేశ్యాం ॥ రాధారమణా రాధేశ్యాం
దేవకినందన రాధేశ్యాం ॥ కుంజవిహారీ రాధేశ్యాం
సచ్చితానందా రాధేశ్యాం ॥ సద్గురురూపా రాధేశ్యాం
గోవింద కృష్ణా రాధేశ్యాం ॥ యదుకులదీపక రాధేశ్యాం
ముక్తిదాయకా రాధేశ్యాం ॥ మునిజనవందిత రాధేశ్యాం
రాధేశ్యాం జయ రాధేశ్యాం ॥ రాధేశ్యాం జయ రాధేశ్యామ్ ॥

మురళీధరుడును, గోపీనాథుడును, మురారియు, కరుణాసముద్రులును, నందకుమారులును, నవనీతచోరులును, విశ్వమున కాధారభూతులును, రాధాపతియు, దేవకీపుత్రులును, వనవిహారియు, సచ్చిదానంద స్వరూపులును, గోవిందుడును, యదుకులవంశ ప్రదీపకులును, మోక్షదాయకులును, మునులచే నమస్కరింపబడువారును, శ్యామవర్ణయుతులును అగు శ్రీకృష్ణునకు నమస్కారము.

[వల్లభుడు = భర్త]

49. దేవ దేవ దేవ కృష్ణ ॥ దీనబంధో పాహిమాం
నీలమేఘశ్యామ కృష్ణ ॥ నిత్యయుక్త రక్షమాం
వేణుగానలోల కృష్ణ ॥ విమలజ్ఞాన పాహిమాం
వేదనిలయ వాసుదేవ ॥ విశ్వరూప రక్షమామ్ ॥

దేవా! కృష్ణా! దీనబంధూ! నన్ను రక్షింపుడు. నీల మేఘ వర్ణముగలవారును, నిత్యముక్తులును, వేణుగాన ప్రియులును, నిర్మల జ్ఞానసంపన్నులును, వేదనిలయములును, విశ్వరూపులును అగు కృష్ణా! నన్ను రక్షింపుడు. మీకు వందనము.

[పాహి = రక్షించుము.]

50. దీనోద్ధరణా రామహరే ॥ దీనదయాలో కృష్ణహరే
రఘుకులతిలకా రామహరే ॥ యదుకుల భూషణ కృష్ణహరే
దశరథనందన రామహరే ॥ దేవకితనయా కృష్ణహరే
తాపసరంజన రామహరే ॥ దానవభంజన కృష్ణహరే
జానకిరమణా రామహరే ॥ రుక్మిణినాథా కృష్ణహరే
వారిధిబంధన రామహరే ॥ మందగిరిధర కృష్ణహరే
హనుమత్సేవిత రామహరే ॥ అర్జునమిత్రా కృష్ణహరే

దీనుల నుద్ధరించువారును, రఘుకుల శ్రేష్ఠులును, దశరథ పుత్రులును, తాపసుల కానందము నొనగూర్చువారును, సీతాపతియు, వారధిని నిర్మించినవారును, హనుమంతునిచే సేవింపబడినవారును అగు శ్రీహరీ! రామచంద్రా! మీకు నమస్కారము.

[దానవ భంజనుడు = రాక్షసులను సంహరించువాడు]

51. యమునాతీరవిహారీ ॥ బృందావన సంచారీ
గోవర్ధనగిరిధారీ ॥ గోపాలకృష్ణమురారీ
సరయూతీరవిహారీ ॥ దండకవనసంచారీ
రావణకులసంహారీ ॥ శ్రీరామచంద్ర ఖరారీ
మునిజనచిత్తవిహారీ ॥ బంధవిమోచనకారీ
సర్వలోకసంచారీ ॥ సాధుజనావనధారీ ॥

యమునా తీరమున విహరించువారును, బృందావన తీరమున సంచరించువారును, గోవర్ధన పర్వతమును యెత్తిన వారును, గోపాలురును, మురయను రాక్షసుని సంహరించిన వారును అగు శ్రీకృష్ణా! మీకు నమస్కారము. సరయూ తీరమున విహరించువారును, దండకారణ్యమున సంచరించు వారును, రావణ కులమును అంతమొనర్చినవారును, ఖరుడను రాక్షసుని జయించినవారును అగు శ్రీరామునకు నమస్కారము. మునుల చిత్తమందు విహరించువారును, బంధ విముక్తిని కలుగజేయువారును, సమస్త లోకములందును సంచరించువారును, సాధు మహాత్ములను కాపాడువారు నగు పరమాత్మకు నమస్కారము.

52. అయోధ్యవాసీ రామనమో ॥ ద్వారకవాసీ కృష్ణనమో
వైకుంఠవాసీ రామనమో ॥ గోకులవాసీ కృష్ణనమో

అయోధ్యనివాసియగు రామునకు నమస్కారము ద్వారక నివాసియగు కృష్ణునకు నమస్కారము. వైకుంఠ

వాసియగు రామునకు నమస్కారము. గోకులవాసియగు కృష్ణునకు నమస్కారము.

53. పిబరే రామరసం ॥ మానస పిబరే రామరసం
జనన మరణ భయ శోకవిదూరం
సకలశాస్త్ర నిగమాగమసారం ॥
శుద్ధ పరమహంసాశ్రమగీతం ॥
శుకశౌనక కౌశికముఖపీతమ్ ॥

ఓ నాలుకా! జనన మరణముల గూర్చిన భయమును లెస్సగ పోగొట్టునదియు, సమస్త వేదశాస్త్రముల యొక్క సారమును పరిశుద్ధులగు పరమహంసలచే పానము చేయబడి నదియు, శుక, శౌనక, విశ్వామిత్రాదులచే త్రాగబడి నదియు అగు రామనామామృతమును త్రాగుము.

[పిబరే=ఓయీ! త్రాగుము, శోకవిదూరం = దుఃఖ మును పోగొట్టునది, ఆగమము=వేదము, పీతం=త్రాగబడినది.

54. రామ్ జిన్‌కా నామ్ హై అయోధ్యా జిన్‌కాధామ్‌హై
ఐసే రఘునందన్‌కో ॥ హమారాభీ ప్రణామ్‌హై
కృష్ణ జిన్‌కా నామ్‌హై ॥ గోకుల్ జిన్‌కాధామ్‌హై
ఐసే భక్తిదాతాకో హమారాభీ ప్రణామ్‌హై
శంభు జిన్‌కా నామ్‌హై కాశీ జిన్‌కా ధామ్‌హై
ఐసే ముక్తి దాతాకో ॥ హమారాభీ ప్రణామ్‌హై

వెంకటరమణ నామ్‌హై ॥ తిరుమల జిన్‌కథానామ్‌హై
ఐసే ఆపద్బాంధవ్‌కో ॥ హమారాభీ ప్రణామ్‌హై
పాండురంగానామ్‌హై ॥ పండరిజిన్‌కా థామ్‌హై
ఐసే దయాసాగర్‌కో ॥ హమారాభీ ప్రణామ్‌హై
వరనారాయణ నామ్‌హై ॥ బదరీజిన్‌కా థామ్‌హై
ఐసే కృపాసాగర్‌కో ॥ హమారాభీ ప్రణామ్‌హై
విష్ణుజిన్‌కా నాంహై॥ వైకుంఠ్ జిన్‌కా థామ్‌హై
ఐసే జ్ఞానదాతాకో ॥ హమరాభీ ప్రణామ్‌హై ॥

శ్రీరాముడను పేరుగలిగి యున్నట్టియు, అయోధ్య యను నివాసము గలిగి యున్నట్టియు, రఘునందనుడైన శ్రీరామచంద్రునకు నమస్కారము. గోకులమును నివాసము గలిగియున్నట్టియు, భక్తిని గలుగుజేయునట్టియు కృష్ణునకు నమస్కారము. శివుడను పేరుగలిగియున్నట్టియు, కాశీ నివాసము గలిగియున్నట్టియు, ముక్తి నొసంగునట్టియు ఈశ్వరునకు నమస్కారము. వెంకటరమణుడను పేరు గలిగి యున్నట్టియు. తిరుమల నివాసముగ గలిగి యున్నట్టియు ఆపద్బాంధవుడైనట్టియు శ్రీనివాసునకు నమస్కారము. పాండురంగడను పేరు గలిగి నట్టియు, పండరీపురము నివాసముగ గలిగి యున్నట్టియు, దయాసముద్రుడైనట్టియు పండరీనాథునకు నమస్కారము నరనారాయణుడను పేరు గలిగి యున్నట్టియు, బదరీ నివాసముగ గలిగియున్నట్టియు, కృపాసముద్రుడైనట్టియు బదరీనాథునకు నమస్కారము. విష్ణువను పేరు గలిగి

యున్నట్టియు వైకుంఠము నివాసముగ గలిగి యున్నట్టియు, జ్ఞానము నొసంగు నట్టియు నారాయణునకు నమస్కారము.

55. దశరథనందన దయాకరో
దశముఖ మర్దన కృపాకరో
ముక్తిదాయకా దయాకరో
మునిజనవందిత కృపాకరో
సీతావల్లభ దయాకరో ॥
గుహసంపూజిత కృపాకరో॥

దశరథ పుత్రులును, రావణుని సంహరించినవారును, ముక్తినొసంగువారును, మునులచే నమస్కరింపబడువారును, సీతాపతియు గుహునిచే పూజింపబడు వారును అగు ఓ రామా! నాపై దయగలిగి యుండుము. మీకు నమస్కారము.

56. ఆనందసాగరా మురళీధరా
మీరాకే ప్రభో రాధేశ్యామ వేణుగోపాలా
నందయశోదా ఆనందకిశోరా
జై జై గోకులబాలా జయ్ వేణుగోపాలా ॥

ఆనందసముద్రా! మురళీధరా! మీరాబాయిని కాపాడిన ప్రభూ! రాధారమణా! వేణుగోపాలా, నందకుమారా! యశోద తనయా! గోకులబాలా! మీకు నమస్కారము.

(నందకిశోరుడు = నందకుమారుడు)

57. విఠలా విఠలా విఠలా విఠలా । విఠలా విఠలా విఠలా జై
పాండురంగా విఠలా జై । పండరినాథా విఠలా జై
జ్ఞానదేవా విఠలా జై । తుకారామా విఠలా జై
గోవిందకృష్ణా విఠలా జై । గోపాలకృష్ణా విఠలా జై
రాధారమణా విఠలా జై । రుక్మిణినాథా విఠలా జై
నందనందనా విఠలా జై । నవనీతచోరా విఠలా జై
ముకుందకృష్ణ విఠలా జై । మోహనరూపా విఠలా జై
ఆపద్బాంధవ విఠలా జై । అనాథరక్షక విఠలా జై ।
దీనబంధో విఠలా జై । కరుణాసింధో విఠలా జై ।
జై జై విఠలా జయహరి విఠలా ॥

పాండురంగడును, పండరీనాథుడును, జ్ఞానదేవ తుకారామాది భక్తులను కాపాడినవాడును, గోవిందుడును, కృష్ణుడును, రాధాపతియు, రుక్మిణీనాథుడును, నందకుమారుడును, నవనీతచోరుడును, ముకుందుడును, సుందరరూపుడును, ఆపద్బాంధవుడును, అనాథరక్షకుడును, దీనబంధువును, కరుణాసముద్రుడును అగు విఠల్‌నాథునకు జయము, జయము! వారికి నమస్కారము.

58. క్షీరాబ్ధిశయనా నారాయణా । శ్రీలక్ష్మీరమణా నారాయణా
వైకుంఠవాసా నారాయణా । నారాయణా లక్ష్మీనారాయణా
నరహరిరూపా నారాయణా । వైదేహిరమణా నారాయణా
నారాయణా హరి నారాయణా । నతజనపాలక నారాయణా

క్షీరసాగరశయనా! వైకుంఠవాసా! భక్తజనపాలకా! జానకీరమణా! శ్రీహరి! నారాయణా! రామా! మీకు నమస్కారము.

[అబ్ధి = సముద్రము]

59. జయపాండురంగ ప్రభో విఠలా । జయవిఠలా జయవిఠలా
పాండురంగా విఠలా । పండరినాథ విఠలా ॥

ప్రభూ! పాండురంగా! పండరీనాథా! విఠలా! మీకు జయము, జయము! మీకు వందనము.

60. హరిబోల్ హరిబోల్ హరిహరిబోల్
ముకుంద మాధవ గోవిందబోల్
శివబోల్ శివబోల్ శివశివబోల్
గౌరీసమేత శ్రీసాంబశివబోల్
హరబోల్ హరబోల్ హరహరబోల్
ఉమాసమేత శ్రీ శంభునాథ బోల్
రామబోల్ రామబోల్ రామరామబోల్
సీతాసమేత శ్రీరామచంద్రబోల్
కృష్ణబోల్ కృష్ణబోల్ కృష్ణకృష్ణబోల్
రాధాసమేత శ్రీరాధాకృష్ణబోల్
స్కందబోల్ స్కందబోల్ స్కందస్కందబోల్
వల్లీ సమేత శ్రీ సుబ్రహ్మణ్యబోల్

రంగబోల్ రంగబోల్ రంగరంగబోల్
రుక్మీసమేత శ్రీపాండురంగ బోల్ ॥

ఓయీ! హరి అని, ముకుంద అని, మాధవ అని, గోవిందా అని పలుకుము. అట్లే శివ అని, గౌరి సహిత పరమేశ్వరా అని పలుకుము. రామ అని, సీతా సహిత రామచంద్రా అని పలుకుము, కృష్ణ అని, రాధా సహిత కృష్ణా యని పలుకుము. స్కంద అని, వల్లీసహిత సుబ్రహ్మణ్యం అని పలుకుము. రంగ అని, రుక్మీసహిత పాండురంగా అనియు పలుకుము, వారికి నమస్కారము.

(బోల్ = చెప్పుము, సహిత = కూడిన)

61. జయగురు జయగురు సచ్చిదానందగురు
జయగురు జయగురు పరమానందగురు
జయగురు జయగురు ఆసంగానందగురు
జయగురు జయగురు బ్రహ్మానందగురు ॥

సచ్చిదానంద స్వరూపులును పరమానందమయులును, అసంగరూపులును, బ్రహ్మానంద పరిపూర్ణులును అగు గురుదేవునకు జయమగు గాక! వారికి వందనము,

62. కృష్ణముకుందం ॥ హరినారాయణ
రాధానందం ॥ హరినారాయణ
హరిగోవిందం ॥ హరినారాయణ
అనంతరూపం ॥ హరినారాయణ

ఆత్మానందం ॥ హరినారాయణ
భజగోవిందం ॥ హరినారాయణ

రాధా దేవికి ఆనందమును గొలుపువారును, అనంతరూపులును, ఆత్మానంద స్వరూపులును అగు ఓ కృష్ణా! శ్రీహరీ! నారాయణా! గోవిందా! మీకు నమస్కారము. ఓ జనులారా! అట్టి గోవిందుని భజింపుడు,

63. రాధారమణ మదనమోహన రాధేగోపాల్
బృందావనచంద్రకృష్ణ రాధేగోపాల్
శ్యామసుందర మదనమోహన రాధేగోపాల్ ॥బృం॥
రాధాలోలా మురళీలోలా రాధేగోపాల్ ॥బృం॥
మాధవ శ్రీమన్నారాయణ రాధేగోపాల్ ॥బృం॥

రాధాపతియు, సుందరరూపులును, బృందావన విహారియు, శ్యామవర్ణయుక్తులును, మురళీగాన ప్రియులును, మాధవుడును, నారాయణుడును, గోపాలుడును అగు శ్రీకృష్ణునకు నమస్కారము.

64. హరి హరి హరి హరి స్మరణకరో
హరిచరణ కమల ధ్యానకరో
మురళి మాధవ సేవాకరో
మురహరిగిరిధారీ భజనకరో ॥

మానవుడా! హరిహరి యని స్మరింపుము. ఆ శ్రీహరి యొక్క పాదకమలములను ధ్యానింపుము. మురళీధరుడగు

ఆ మాధవుని సేవింపుము, మురయను రాక్షసుని సంహరించినవారును, గోవర్ధన పర్వతమును యెత్తినవారును అగు ఆ శ్రీకృష్ణుని భజింపుము,

[కరో = చేయుము.]

65. దానవ మర్దన దశరథనందన ॥ తాపసరంజన శ్రీరామా
తాపవిదారక తత్త్వవిచారక ॥ జానకినాయక శ్రీరామా
జ్ఞానప్రదీపక సజ్జన రక్షక ॥ సర్వవిధాయక శ్రీరామా ॥

రాక్షస సంహారకులును, దశరథ పుత్రులును, తాపస ప్రియులును, దుఃఖ నివారకులును, తత్త్వవిచారకులును, సీతా పతియు, జ్ఞాన ప్రదీపకులును, సజ్జన రక్షకులును, సర్వనియామకులును అగు శ్రీరామునకు నమస్కారము.

శంభోశంకర గౌరీశా ॥ శాంతదయాపర విశ్వేశా
హరహరశంకర గౌరీశా ॥ శివశివశంకర విశ్వేశా
త్రిశూలపాణి గౌరీశా ॥ త్రినేత్రధారీ విశ్వేశా
పతితపావన గౌరీశా ॥ పంకజలోచన విశ్వేశా ॥
పార్వతీరమణా గౌరీశా। పావనరూపా విశ్వేశా
భక్తవత్సలా గౌరీశా। భవభయమోచన విశ్వేశా
నమస్తే నమస్తే ప్రసన్నైకబంధో!
నమస్తే నమస్తే దయాసారసింధో!
నమస్తే నమస్తే ప్రభోవిశ్వరూప!
నమస్తే నమస్తే విభో విశ్వవంద్య!

గౌరీపతియు, శాంతిదయాది సద్గుణ సంపన్నులును, విశ్వనాథుడును, త్రిశూలమును చేతియందు ధరించినవారును, త్రినేత్రధారియు, పతితులను పవిత్రమొనర్చువారును, కమల నేత్రుడును, పావనరూపులును, భక్తవత్సలుడును, సంసార భయమును పోగొట్టువారును విశ్వరూపులును, విశ్వవంద్యులును, హరుడును శంకరుడును అగు పరమశివునకు నమస్కారము.

67. గోవింద విఠలా। గోపాల విఠలా
పాండురంగ విఠలా। పండరినాథ విఠలా॥

గోవిందా! విఠలా! గోపాలా! పాండురంగా! పండరినాథా! మీకు వందనము.

68. రంగహరే! పాండురంగా హరే
పుండరీక వరదా। రంగా హరే॥

రంగా! శ్రీహరీ! పాండురంగా! పుండరీకవరదా! మీకు నమస్కారము.

69. సీతారాం సీతారాం। సీతారాం జై సీతారాం
రాం రాం సీతారాం। రావణ సంహార సీతారాం
జానకిరమణా సీతారాం। దానవహరణా సీతారాం
పంకజనయనా సీతారాం। పన్నగశయనా సీతారాం
భద్రగిరీశా సీతారాం। భవభయమోచన సీతారాం ॥
రాజిత రవికుల సీతారాం। పూజిత మృదుపద సీతారామ్॥

సీతాపతియు, రావణ సంహారకులును, రాక్షసులను సంహరించినవారును, కమలనేత్రులును, శేషశాయియును. భద్రాచలేశుడును, సంసార భయమును పోగొట్టువారును, సూర్యవంశమును ప్రకాశింపజేయువారును, భక్తులచే పూజింపబడిన మృదుపదములు కలవారును అగు రామచంద్రునకు జయము, జయము! అట్టి శ్రీరామునకు నమస్కారము.

70. జయజయ శంకర సాంబశివా। హరహర శంకర సదాశివా
పార్వతీరమణా సాంబశివా। పన్నగభూషణ సదాశివా
త్రినేత్రధారీ సాంబశివా। త్రిపురసంహారీ సదాశివా
గంగాధరహర సాంబశివా ॥ గౌరిమనోహర సదాశివా
దిగంబరేశా సాంబశివా ॥ ప్రణవస్వరూపా సదాశివా ॥

పార్వతీపతియు, సర్పములు భూషణముగా కలవారును, మూడు నేత్రములు కలవారును, త్రిపురములను సంహరించినవారును, గంగాధరులును, గౌరీప్రియులును, దిగంబరేశులును, ఓంకారస్వరూపులును అగు శంకరా! సాంబశివా! హరా! మీకు వందనము.

71. తిరుమలవాసా శ్రీవేంకటేశా
దామోదరా హే మధుసూదనా ॥
అయోధ్యవాసా శ్రీరామచంద్రా
హే రాఘవా హే రఘుపుంగవా ॥
ద్వారకవాసా శ్రీవాసుదేవా
హే మాధవా హే యదునందనా ॥

కైలాసవాసా శ్రీవిశ్వనాథా
గంగాధరా హే గౌరీశ్వరా ॥
వైకుంఠవాసా శ్రీలక్ష్మీనాథా
హే కేశవా హే మురళీధరా ॥
పండరివాసా శ్రీ పాండురంగా
హే మాధవా హే మధుసూదనా ॥

తిరుమలవాసియు, మాధవుడును, మధుసూదనుడును అగు శ్రీ వేంకటేశ్వరునకు నమస్కారము. అయోధ్యవాసియు, రఘుపుంగవుడును అగు శ్రీరామచంద్రునకు నమస్కారము. ద్వారకావాసియు, లక్ష్మీపతియును, యదుకులశ్రేష్ఠుడును అగు వాసుదేవునకు నమస్కారము. కైలాసవాసియు, విశ్వనాథుడును, గంగాధరుడును, గౌరీపతియును అగు మహేశ్వరునకు నమస్కారము. వైకుంఠవాసియు, లక్ష్మీనాథుడును, కేశవుడును, మురళీధరుడును అగు వాసుదేవునకు నమస్కారము. పద్మనాభుడును, పురుషోత్తముడును, దామోదరుడును అగు నారాయణునకు నమస్కారము.

72. సాంబసదాశివ సాంబశివా ॥ శంభోమహాదేవ సాంబశివా
గౌరీమనోహర సాంబశివా ॥ గంగాజటాధర సాంబశివా
చంద్రకళాధర సాంబశివా ॥ హరహరశంభో సాంబశివా ॥

పార్వతీసహితపరమశివా! శంభూ! మహాదేవా! గౌరీమనోహరా! గంగాధరా! చంద్రకళాధరా! హరా! పరమశివా మీకు నమస్కారము.

73. నమామి నిత్యం నటరాజా ॥ స్మరామి నిత్యం శివరాజా
భజామి నిత్యం నటరాజా ॥ వదామి నిత్యం నటరాజా ॥

నటరాజా! పరమశివా! మీకు నిత్యము నమస్కరించుచున్నాను. నిత్యము భజించుచున్నాను. మిమ్ములను గూర్చి నిత్యము పలుకుచున్నాను.

(నమామి = నమస్కరించుచున్నాను, వదామి = చెప్పుచున్నాను).

74. ఆదిదేవా అనంతశయనా ॥ శ్రీనివాసా శ్రీవేంకటేశా
రఘుకులతిలకా శ్రీరామచంద్రా ॥ సీతాపతే జయ శ్రీరామచంద్రా
పాపవిమోచన శ్రీ పాండురంగా ॥ పరమదయాకర శ్రీపాండురంగా॥
పండరినాథా శ్రీ పాండురంగా ॥ పురందరవిఠలా శ్రీపాండురంగా ॥

ఆదిదేవా! శేషశాయీ! శ్రీనివాసా! శ్రీ వేంకటేశ్వరా! మీకు నమస్కారము. రఘువంశశ్రేష్ఠా! సీతాపతీ! శ్రీరామచంద్రా! మీకు నమస్కారము. పాపవిమోచకా! పరమదయాసముద్రా! పండరీనాథా! విఠలా! శ్రీ పాండురంగా! మీకు నమస్కారము.

75. హే శివశంకర నమామి శంకర ॥ శివశంకర శంభో
హే గిరిజాపతి భవానిశంకర ॥ శివశంకరశంభో

నమామిశంకర భవానిశంకర ॥ ఉమామహేశ్వర తవచరణమ్ ॥

శివా! శంకరా! శంభూ! పార్వతీనాథా! ఉమామహేశ్వరా! మీ పాదములకు నమస్కారము.

76. గోవింద గోవింద హరే మురారే
గోవింద గోవింద రథాంగపాణే ॥
గోవింద గోవింద ముకుందకృష్ణ
గోవింద గోవింద నమోనమస్తే ॥

శ్రీహరీ! మురారీ! చక్రపాణీ! ముకుందా! గోవిందా! కృష్ణా! మీకు వందనము.

77. గురుమహరాజ తవచరణం ॥ సద్గురుదేవా తవచరణం
తత్త్వజ్ఞానా తవచరణం ॥ బ్రహ్మస్వరూపా తవచరణం
ఆనందసాగర తవచరణం ॥ ఆశ్రితరక్షక తవచరణం
దీనదయాళో తవచరణం ॥ దీనరక్షకా తవచరణం ॥

తత్త్వజ్ఞానము కలవారును, బ్రహ్మస్వరూపులును, ఆనందసముద్రులును, ఆశ్రయించినవారిని రక్షించువారును, దీనుల యెడల దయకలవారును, దీనులను రక్షించువారును అగు ఓ సద్గురుదేవా! మీ పాదములను ఆశ్రయించుచున్నాను. మీ పాదపద్మములకు నమస్కారము,

78. కాళకాళ కామదహన ॥ కాశినాథ పాహిమాం
విశాలాక్ష అంబసహిత ॥ విశ్వనాథ రక్షమామ్ ॥

కాలకాలుడును, కాముని దహించినవారును, కాశీ నాథుడును, విశాలాక్షి యగు గౌరి దేవియొక్క పతియు, విశ్వనాథుడును అగు పరమశివుడు నన్ను రక్షించుగాక! వారికి వందనము.

(పాహిమాం=నన్నురక్షించుము, అక్షి=కన్ను)

79. శ్రీవిశ్వేశ్వర నమోనమో ॥ శ్రితజనరక్షక నమోనమో
అఖండతేజా నమోనమో ॥ అఖిలాండేశ్వర నమోనమో
ఆనందామృత నమోనమో ॥ ఆపద్బాంధవ నమోనమో
సచ్చితానందా నమోనమో ॥ సద్గురురూపా నమోనమో
బ్రహ్మానందా నమోనమో ॥ బ్రహ్మస్వరూపా నమోనమో ॥

జగదీశ్వరా! ఆశ్రయించువారిని రక్షించు దేవా! అఖండ తేజస్సుకల మహాత్మా! విశ్వేశ్వరా! ఆనందామృత రూపా! ఆపద్బాంధవా! సచ్చిదానందరూపా! సద్గురూ! బ్రహ్మానంద స్వరూపా! బ్రహ్మస్వరూపా! మీకు మరల మరల నమస్కారము.

80. సీతాపతేదాశరథే ॥ దశరథనందన దయానిధే
రాధాపతేనందనిధే ॥ దేవకినందన కృపానిధే ॥

సీతాపతియు, దశరథ తనయుడును, దయానిధియు అగు శ్రీరామునకు నమస్కారము. రాధాపతియు, నందుని సర్వస్వమును, దేవకీపుత్రులును అగు శ్రీ కృష్ణునకు నమస్కారము.

81. శ్రీరఘునందన సీతారమణా ॥ శ్రితజనపోషక కమలానాథా
కారుణ్యాలయ కలుషనివారక ॥ కమలాకాంతా కరివరదా॥

రఘునందనుడును, సీతాపతియు, ఆశ్రితులను పోషించువారును లక్ష్మీపతియు, కరుణామూర్తియు, పాపవినాశకులును, గజేంద్రునకు వర మొసంగినవారును అగు శ్రీరామునకు నమస్కారము

[కమలనాథుడు = లక్ష్మీ పతి (విష్ణువు) కరివరదుడు = గజేంద్రునకు వరము నొసంగినవాడు.]

82. శివాయ నమ ఓం నమశ్శివాయ
భవాయ నమ ఓం నమోభవాయ
హరాయ నమ ఓం నమోహరాయ
శర్వాయ నమ ఓం నమోనమశ్శర్వాయ
రుద్రాయ నమ ఓం నమోరుద్రాయ ॥

శివునకు నమస్కారము. హరునకు నమస్కారము. ఈశ్వరునకు నమస్కారము. రుద్రునకు నమస్కారము.

83. ఆత్మారామా ఆనందరమణా
అచ్చుత కేశవ హరినారాయణ ।
రఘుకులభూషణ రాజీవలోచన
ఆదినారాయణ అనంతశయన ॥
సచ్చిదానంద సత్యనారాయణ
పావనచరిత్రా పరమాత్మరూపా ॥

ఆత్మారామా! ఆనందరూపా! అచ్యుతా! కేశవా! శ్రీహరి నారాయణా! రఘుకులశ్రేష్ఠా! కమలనేత్రా! ఆది నారాయణా! శేషశయనా! సచ్చిదానందరూపా! సత్యనారాయణా! మీకు నమస్కారము.

84\. కృష్ణం వందే నందకుమారం ॥ రాధావల్లభ నవనీతచోరం
రామం వందే దశరథతనయం ॥ సీతావల్లభ రఘుకుల
తిలకమ్ ॥

నందుని కుమారులును, రాధాపతియు, నవనీత చోరులును అగు కృష్ణునకు నమస్కారము. అట్లే దశరథ పుత్రులును, సీతాపతియు, రఘుకులశ్రేష్ఠులును అగు రామునకు నమస్కారము.

[వందే = నమస్కరించుచున్నాను; వల్లభుడు = భర్త, నవనీతము = వెన్న].

85\. మధురాధిపతే నందముకుందా
బృందావన జయ పరమానందా
రాధామాధవ జయ గోవిందా
రాధావల్లభ నందకుమారా ॥

మధురా పట్టణమునకు అధిపతులును, నందుని కుమారులును, బృందావన విహారులును, రాధాపతియు అగు ఓ కృష్ణా! ముకుందా! గోవిందా! మీకు నమస్కారము.

86\. అయోధ్యవాసీరామ్-ఆత్మనివాసీ రామ్
దశరథనందన రామ్-జయజయ జానకి జీవనరామ్
అరణ్యవాసీ రామ్-అహల్యమోచన రామ్
భక్తవత్సలా రామ్-జయజయ భద్రగిరీశా రామ్
పశుపతిరంజన రామ్-పాపవిమోచన రామ్
పతితపావన రామ్-జయజయ పంకజలోచన రామ్ ॥

అయోధ్యవాసియు, ఆత్మనివాసియు, దశరథ పుత్రులును, జానకీ జీవనరూపులును, అరణ్యవాసియు, అహల్యాశాపవిమోచనగావించినవారును, భక్తవత్సలురును, భద్రాద్రీశులును, శివుని పూజించువారును, పాపమును పోగొట్టువారును, పతితపావనులును పద్మనేత్రులును అగు శ్రీరామునకు జయము! జయము! వారికి నమస్కారము.

87\. ఓం శివ ఓం శివపరాత్పరా శివ॥ ఓంకారాశివతవచరణం
నమామిశంకర భవాని శంకర ॥ ఉమామహేశ్వర
తవచరణం
ఓంహర ఓంహర గంగాధరాహర ॥ఓంకారాహర తవచరణం
నమామి శంకర భజామి శంకర ॥ గిరిజాశంకర తవచరణం
ఓంశంభో ఓంశంభో గౌరీపతేశంభో ॥ ఓంకారాశంభో
తవచరణం
స్మరామిశంకర వదామిశంకర ॥ శంభోశంకర తవచరణమ్॥

పరాత్పరులును, ఓంకారస్వరూపులును అగు ఓ శివా! మీ పాదములను ఆశ్రయించుచున్నాను. ఓ ఉమాపతియగు మహేశ్వరా! గంగాధరా! మీ పాదపద్మములకు నమస్కారము. ఓ శంకరా! మిమ్ములనే స్మరించెదను. మిమ్ములను గూర్చియే పలుకుదును. మీ పాదములకు వందనము

88. జయగురు ఓంకారా ॥ జయ సద్గురు ఓంకారా
బ్రహ్మ విష్ణు సదాశివా ॥ హరహర హరహర మహాదేవా
శివశివ శివశివ మహాదేవా ॥ జయజయ జయజయ
మహాదేవా॥

ఓంకార స్వరూపులును, బ్రహ్మ, విష్ణు, శివరూపులును అగు పరమేశ్వరా! మీకు జయము! మీకు నమస్కారము.

89 బోలోహరి రామనామ్ ॥ బోలోహరికృష్ణనామ్
భజోరే రామనామ్ ॥ భజోరే కృష్ణనామ్
బోలోహరి శంభునామ్ ॥ బోలోహరి విష్ణునామ్
భజోరే శంభునామ్ ॥ భజోరే విష్ణునామ్ ॥

రామనామమును పలుకుడు, కృష్ణనామమును ఉచ్చరింపుడు. రామనామమును భజింపుడు, కృష్ణనామమును భజింపుడు. శివనామమును భజింపుడు. విష్ణునామమును ఉచ్చరించుడు. శివనామమును భజింపుడు విష్ణువుయొక్క నామమును భజింపుడు. హరినామమును పలుకుడు.

90. ఓం శివాయ ఓం శివాయ ॥ శంభోశంకర ఓం శివాయ
శంభోశంకర ఓంశివాయ ॥ హరహర శంకర ఓం శివాయ
శివశివ హరహర ఓం శివాయ
గిరిజా శంకర ఓం శివాయ
గంగాధర హర ఓం శివాయ
పరమదయాకర ఓంశివాయ ॥

శంకరా! శంభూ! హరా! పార్వతీపతీ! గంగాధరా! పరమదయాకరా! పరమశివా! మీకు నమస్కారము.

91. భజగోవిందం భజగోపాలం
రాధామాధవ భజ గోపాలం
మురళి మనోహర భజగోపాలం
సర్వదయాళో భజగోపాలమ్ ॥

గోవిందుని భజించుడు. గోపాలుని భజించుడు. రాధాపతియు, మురళీమనోహరులును, మహాదయామూర్తులును అగు గోపాలుని, శ్రీకృష్ణుని భజించుడు.

92. మధుర మధుర మురళి ఘనశ్యామా
మధురాధిపతే రాధేశ్యామా
సూరదాసప్రభు హే గిరిధారీ
మీరాకే ప్రభు హృదయవిహారీ ॥

మధురముగ మురళీగానమును సలుపువారును, ఘనశ్యామవర్ణయుతులును, మధురా పట్టణమునకు అధిపతులును,

రాధావల్లభుడును. నారదాసుడు, మీరాబాయిని అను గ్రహించినవారును, గోవర్ధన పర్వతధారియు, సర్వజీవుల హృదయమందును, అధివసించినవాడును అగు శ్రీకృష్ణునకు నమస్కారము.

93 హరేరామ హరేరామా ॥ రామరామా హరేహరే
హరేకృష్ణా హరేకృష్ణా ॥ కృష్ణ కృష్ణ హరేహరే
హరే శంభో హరేశంభో ॥ శంభో శంభో హరేహరే
హరే విఠలా హరే విఠలా ॥ విఠలా విఠలా హరేహరే
హరే రంగా హరేరంగా ॥ రంగారంగా హరేహరే
గోవింద రాం రాం ॥ గోపాల హరి హరి ॥

ఓ శ్రీహరీ! రామా! శంభూ! విఠలా! రంగా! గోవిందా! గోపాలా! మీకు నమస్కారము.

94. గోపాలా బృందావనపాలా ॥ గోపీలోలా గోకులబాలా
మురళీలోలా మునిజనపాలా ॥ సురమునివందిత
గోపాలాబాలా
రాధాలోలా రమ్యసుచేలా । రాజిత వనమాలా గోపాలా
వేణువిలోలా విజయగోపాలా । ఆగమమూలా గోపాలా
నందకిషోరా నవనీతచోరా । మంజులభాషా
మణిమయభూషా ॥

బృందావనమున గోకులమందు విహరించువాడును, గోపీజన ప్రియులును, రాధాపతియు, సుందర వస్త్రములను,

వనమాలను ధరించినవారును, వేణుగాన ప్రియులును, వేదములకు మూలమును, మునులను రక్షించువారును, దేవతలచేతను, మునులచేతను నమస్కరింపబడువాడును, నందుని కుమారులును, వెన్నను అపహరించినవాడును, చక్కని భాష పలుకువాడును, మణిమయములగు ఆభరణములతో కూడినవాడును అగు గోపాలా! కృష్ణా! మీకు వందనము.

[ఆగమము = వేదము]

95. విఠలా విఠలా । పాండురంగ విఠలా
పాండురంగ విఠలా । పండరినాథ విఠలా
పండరినాథ విఠలా । పురంధర విఠలా ॥
పురందర విఠలా । పుండరీ విఠలా ॥

పండరి నాథులును, విష్ణురూపులును, పుండరీకుని అనుగ్రహించినవాడును అగు ఓ పాండురంగా! విఠలా! మీకు నమస్కారము.

96. చిత్తచోరాయ గోవింద గోపాల్
నవనీతచోర హే గోపాల్
గోవర్దన గిరిధర గోపాల్
హే గిరిధర గోపాలా హే గిరిధర గోపాలా ॥

చిత్తమును హరించువాడును, గోవిందుడును, గోపాలుడును, నవనీతచోరులును, గోవర్ధనగిరిధారియు అగు శ్రీకృష్ణునకు వందనము.

97. రఘుపతి రాఘవ రాజారాం। పతితపావన సీతారాం
సుందర మాధవ మేఘశ్యాం। గంగాతులసీ సాలగ్రాం
భద్రగిరీశా సీతారాం। భక్తవత్సల సీతారామ్
రామరామ జయ రాజారాం।
రామరామ జయ సీతారాం॥

రఘుపతి రాఘవా! రాజా! పతితపావనా! సుందరాకారా! మాధవా! మేఘశ్యామా! గంగా, తులసీ సాలగ్రాము వలె పవిత్రులగు దేవా! భద్రాచల నివాసా! భక్తవత్సలా! సీతాపతీ! శ్రీరామా! మీకు నమస్కారము.

98. గోపాలా జయగోపాలా। గోవిందా జయగోపాలా
దేవకినందన గోపాలా। దివ్యప్రభావా గోపాలా
దానవఖండన గోపాలా। దైత్యవిమర్దన గోపాలా
కాళియమర్ధన గోపాలా। కంసవిదారక గోపాలా
నందకుమారా గోపాలా। నవనీతచోరా గోపాలా
గోవర్దనధర గోపాలా। గోపీలోలా గోపాలా
భండనధీరా గోపాలా। పాండవ పాలక గోపాలా
గీతాచార్య గోపాలా। కీర్తివిధానా గోపాలా
పార్థసారథే గోపాలా। పాపవిభంజన గోపాలా॥

దేవకీనందుల పుత్రులును, దివ్యమగు ప్రభావము కలవారును, రాక్షసులను సంహరించువారును, కాళియసర్పమును జయించినవారును, కంస సంహారకులును, వెన్నను అపహరించినవారును, గోవర్థన పర్వతమును యెత్తినవారును, గోపీజన ప్రియులును, రణధీరులును, పాండవులను రక్షించినవారును, గీతాచార్యులను, గొప్పకీర్తిని బడసినవారును, అర్జునునకు సారథియు, పాపములను నశింపజేయువారును అగు గోపాలా! గోవిందా! కృష్ణా! మీకు జయము! మీకు నమస్కారము.

(భండనము = యుద్ధము)

99. గోవింద కృష్ణజై గోపాల కృష్ణజై
గోపాలబాల రాధాకృష్ణజై
కృష్ణజై కృష్ణజై కృష్ణజై
కృష్ణ కృష్ణ కృష్ణ జై॥

గోవిందా! గోపాలా! రాధాపతి! కృష్ణా! మీకు నమస్కారము.

100. కృష్ణాహరే రాధాకృష్ణా హరే
విష్ణావతార బాలకృష్ణాహరే।
కాళియమర్దన హరేహరే
కంసవిదారణ హరేహరే।
గోపీలోలా హరేహరే
తాపసపాలా హరేహరే।
బ్రహ్మానందా హరేహరే
భక్తానుగ్రహ హరేహరే।

నిత్యానందా హరేహరే
నిర్గుణకందా హరేహరే।
పరమానందా హరేహరే
భజగోవిందా హరేహరే ॥

విష్ణువుయొక్క అవతారమును, రాధాపతియు, కాళీయసర్పమును మర్ధించినవారును, కంస సంహారకులును, గోపీజనప్రియులును తాపసులను రక్షించువారును, తారకరూపులును బ్రహ్మానంద స్వరూపులును, భక్తులను అనుగ్రహించువారును, నిత్యానందయుతులును, నిర్గుణరూపులును, పండరీనాథులును, పండితులను పోషించువారును, భక్తులను రక్షించువారును, శ్యామవర్ణయుతులును, రాజశ్రేష్ఠులను, సాధు సంరక్షకులును, పద్మపాదులును అగు శ్రీకృష్ణుని భజించుచున్నాను.

101. రఘునందన రాఘవ రామహరే
సీతావల్లభ రామహరే
జానకి జీవన రామహరే
రాజీవలోచన రామహరే ॥

రఘువంశమున జన్మించినవారును, సీతాపతియు, సీత జీవిత సర్వస్వమున్ను, కమలనేత్రులును అగు ఓ రామా హరీ! మీకు నమస్కారము.

(రాజీవలోచనుడు = కమలనేత్రుడు)

102. హే మాధవా హే మధుసూదనా
దామోదరా హే మురళీధరా
మనమోహనా హే యధునందనా
దీనావనా హే భవభంజనా ॥

మాధవా! మధుసూదనా! దామోదరా! మురళీధరా! మనస్సును ఆనందింపజేయు దేవా! యదునందనా! దీనరక్షకా! సంసార దుఃఖమును పోగొట్టు మహాత్మా! కృష్ణా! మిమ్ములను భజించుచున్నాను.

103. సీతారామా శ్రీరఘురామా ।
దాశరథే హే జయరామా
ఆత్మారామా ఆనందరామా
పావనరామా పరంధామా ॥

సీతాపతియు, రఘుకులమున జన్మించినవారును, దశరథ పుత్రులును, ఆత్మారాములును, ఆనందరూపులును, పవిత్రనామముకలవారును, సర్వోత్తమ స్థానము కలవారును అగు ఓ రామా! మీకు నమస్కారము.

104 విష్ణోమురారే కేశవ మురారే
కృష్ణామురారే బాలకృష్ణా మురారే ॥

మురయను రాక్షసుని సంహరించినట్టి ఓ విష్ణూ! కేశవా! కృష్ణా! బాలకృష్ణా! మీకు నమస్కారము.

105. దశరథనందన రామారామా
దయాసాగరా రామారామా
దశముఖమర్దన రామారామా
దైత్యకులాంతక రామారామా
పశుపతి రంజన రామారామా
పాపవిమోచన రామారామా
లక్ష్మణసేవిత రామారామా
లక్ష్మిమనోహర రామారామా
సూక్ష్మస్వరూపా రామారామా
సుందరవదనా రామారామా

దశరథపుత్రా! దయాసముద్రా! రావణ సంహారకా! రాక్షస కులాంతకా! శివుని పూజించిన దేవా! పాపవిమోచకా! సూక్ష్మస్వరూపా! లక్ష్మణ సంసేవితా! లక్ష్మీపతీ! సుందరరూపా! శ్రీరామా! మీకు నమస్కారము.

106. మురారి దానవవిరామ కేశవ। పరాత్పరా భవమోచన
హరాదివందిత ధరావినాయక। వరాంబుజాత విలోచనా

మురారీ! రాక్షస కులమును అంతమొందించిన దేవా! కేశవా! పరాత్పరా! సంసారదుఃఖ విమోచకా! శివాదులచే వందనమొనర్పబడిన మహాత్మా! జగత్ప్రభూ! శ్రీకృష్ణా! మీకు నమస్కారము.

[దానవవిరాముడు = రాక్షసులను రక్షించినవాడు, భవ విమోచనుడు = సంసారదుఃఖమును తొలగించువాడు, ధరా వినాయకుడు = జగత్ప్రభువు]

107. రామరామ శ్రీ సీతా రామా। రామా రఘురామా
దశరథనందన దానవభంజన। జయజయ శ్రీరామా ॥

సీతాపతీ! రఘునందనా! దశరథకుమారా! రాక్షస సంహారకా! శ్రీరామా! మీకు జయము; మీకు నమస్కారము.

108. రామరామ రఘురామ పరాత్పర। రావణ సంహార రణధీరా
రథాంగధరఘన పతంగవాహన। రమారమణ నారాయణా
సారసాక్షసురలోల నిరంజన। సత్యనారాయణ సువిశాలా
సరోజలోచన సురేశపాలన। శరణ్యముని బృందావనా ॥

రఘుపతీ! పరాత్పరా! రావణ సంహారకా! యుద్ధధీరా! చక్రపాణీ! గరుడవాహనా! లక్ష్మీపతీ! నారాయణా! దేవ సంపూజితా! నిరంజనా! సత్యపరాయణా! సువిశాలరూపా! పద్మనేత్రా! మునిజనశరణ్యా! శ్రీరామా! మీకు జయము! మీకు వందనము.

[రథాంగము = చక్రము, పతంగవాహనుడు = గరుత్మంతుడు వాహనముగా గలవాడు, రమారమణుడు = లక్ష్మీపతి, సరోజలోచనుడు = కమలనేత్రుడు]

109. పాహి దయాళో పరమదయాళో
సత్యస్వరూపా ప్రేమప్రదాతా ।
నిత్యనిరంతర జీవనదాతా
బ్రహ్మ విష్ణు మహేశ్వర రూపా ॥

పరమదయామూర్తియు, సత్యస్వరూపులును, ప్రేమ (వాత్సల్యము) కలిగియుండువారును, నిరంతరము జీవశక్తిని ఒసంగువారును, (లేక, శాశ్వతమగు మోక్షమును ప్రసాదించువారును) బ్రహ్మ, విష్ణు, మహేశ్వర రూపులును అగు పరమాత్మకు వందనము,

(పాహి = రక్షింపుము)

110. నటరాజా నటరాజా । నర్తన సుందర నటరాజా
శివరాజా శివరాజా ! శివరామప్రియ శివరాజా
చిదంబరేశా నటరాజా । శివరామప్రియ నటరాజా ॥

నటరాజా! చిదంబరేశా: నర్తనసుందరా! రామప్రియా! శివా! మీకు వందనము.

111. భజరే గోపాలం । మానసభజరే గోపాలం
భజగోపాలం భజిత కుచేలం । త్రిజగన్మూలం
దితిసుతకాలం
ఆగమసారం యోగవిదారం । యోగశరీరం భువనాధారం
కదనకఠోరం కలుషవిదూరం । మదనకుమారం
మధుసంహారం
సతమందారం నందకిశోరం । కలుషవిదూరం

ఓ మనస్సా! కుచేలునిచే భజింపబడినవారును, మూడు లోకములకు మూలమున్ను, వేదసారమున్ను, యోగవిచారణ కలవారును, యోగరూపులును, జగదాధారులును, రణధీరులును, పాపవినాశకులును, మన్మధుని తండ్రియు, మధువను రాక్షసుని సంహరించినవారును, నందకుమారులును, పాపవినాశకులును, కంస సంహారకులును, గోపాలుడు అగు శ్రీకృష్ణునకు నమస్కారము.

112. నమామినిత్యం నటరాజా । స్మరామి నిత్యం శివరాజా
నటరాజా నటరాజా । నర్తనసుందర నటరాజా ॥

నటరాజా! నర్తనసుందరా! పరమశివా! మీకు సదా నమస్కరించుచున్నాను.

113. గిరిధర గోపాలా । హే గిరిధర గోపాలా
మాధవ మురహర । మధురమనోహర గిరిధర గోపాలా
యశోదబాలా యదుకులదీపా । గిరిధర గోపాలా ॥

గోవర్ధనపర్వతమును యెత్తినవారును, ముర అను రాక్షసుని సంహరించినవారును, మనోహర స్వరూపులును, యశోద పుత్రులును, యదుకులమును ప్రకాశింపజేసినవారును అగు గోపాలా! కృష్ణా! మీకు నమస్కారము

114. దానవమర్దన దశరథనందన । తామస భంజన ధర్మగుణా
తాపవినాశన తత్త్వవిచారణ । తాపసజన పరిపాలన రాం

జానకినాయక సత్యవిదాయక। జ్ఞానప్రదీపక శ్రీపతిరాం
సజ్జనరక్షకసౌఖ్యప్రదాయక। సకలలోక పరిపాలక రాం.

రాక్షస సంహారకులును, దశరథ పుత్రులును, తమోగుణమును అంతమొందించువారును ధర్మగుణములు కలవారును, దుఃఖవినాశకులును, తత్త్వవిచారణకలవారును, తాపసులను రక్షించువారును, సీతాపతియును, సర్వజగత్పరిపాలకులులు, జ్ఞానదీపకులును, లక్ష్మీపతియు, సజ్జనరక్షకులును, సౌఖ్యప్రదాయకులును, సకలలోకపరిపాలకులును అగు శ్రీరామచంద్రా! మీకు నమస్కారము.

115. దశరథబాలా దశముఖకాలా
శ్రీరాం జయరాం జయజయరాం।
భక్తపాలక ముక్తి దాయక
శ్రీరాం జయరాం జయజయరాం
భరతానందా భద్రాదివాసా
శ్రీరాం జయరాం జయజయరామ్ ॥

దశరథ పుత్రులును, రావణుని సంహరించినవారును, భక్తులను కాపాడువారును, మోక్షము నొసంగువారును, భరతునకు ఆనందము గొలుపువారును, భద్రాచల నివాసియు అగు రామచంద్రా! మీకు వందనములు.

[దశముఖుడు = రావణుడు]

116. గోవింద జై జై గోపాల జై జై
రాధారమణ హరి గోవింద జై జై
రాధారమణ హరి గోపాల జై జై

రాధాపతియగు గోవిందా! గోపాలా! కృష్ణా! మీకు జయము! మీకు నమస్కారము.

117, హరహర శంకర సాంబసదాశివ మహాదేవా
తాండవప్రియకర సంకటనాశక మహాదేవా
అంబాప్రియ లంబోదరవందిత మహాదేవా
తుంగహిమాచల శృంగనివాసక మహాదేవా ॥

నృత్యప్రియులును, సంకటములను తొలగించువారును, గణపతిచే నమస్కరింపబడువారును, హిమాలయ పర్వతముపై నివసించువారును అగు పరమశివా! శంకరా! మహాదేవా! మీకు నమస్కారము.

118. జయజయ శంకర భక్తవశంకర। శివశివశంకర జగదీశా
హరహర శంకర శంభోశంకర। హరహర శంకర జగదీశా
జయజయ శంకర మహాదేవా ॥

భక్తులను వశమొనర్చుకొనువారును, జగత్ప్రభువు అగు శంకరా! మహాదేవా! మీకు నమస్కారము.

119 కమలావల్లభ కృష్ణమురారీ। కాళియమర్దన కృష్ణమురారీ
గోవర్ధన కృష్ణమురారీ। గోపీమనోహర కృష్ణమురారీ

వేణువిలోలా కృష్ణమురారీ। విజయగోపాలా కృష్ణమురారీ
పతితపావన కృష్ణమురారీ। పరమదయాళో కృష్ణమురారీ
భక్తవత్సల కృష్ణమురారీ। భాగవతప్రియ కృష్ణమురారీ
భక్తిదాయక కృష్ణమురారీ। ముక్తిదాయక కృష్ణమురారీ ॥

లక్ష్మీపతియు, కాళియ సర్పమును జయించినవారును, గోవర్ధన పర్వతమును యెత్తినవారును మురారియు, గోపీజన ప్రియులును, వేణుగానప్రియులును, పతితులను పవిత్ర మొనర్చువారును, పరమదయా స్వరూపులును, భక్తవత్సలులును భక్తప్రియులును, భక్తిని అభివృద్ధిచేయువారును, మోక్షప్రదులును శ్రీకృష్ణునకు నమస్కారము.

1.20. సూర్యనారాయణా - వేదపారాయణా
లోకరక్షామణీ - దైవచూడామణీ ॥

వేదపారాయణ మొనర్చువారును, లోకమును రక్షించువారును, దైవశ్రేష్ఠులును అగు సూర్యనారాయణా! మీకు నమస్కారము.

121. శ్రీకృష్ణా శ్రీకృష్ణా। చిన్మయరూపా శ్రీకృష్ణా
యశోదతనయా శ్రీకృష్ణా। యదుకులభూషణ శ్రీకృష్ణా
పుణ్యచరిత్రా శ్రీకృష్ణా। పూతన సంహార శ్రీకృష్ణా
గీతాచార్యా శ్రీకృష్ణా। పాతకహరణా శ్రీకృష్ణా
అర్జునసారథి శ్రీకృష్ణా। అనంతరూపా శ్రీకృష్ణా

మాయాతీతా శ్రీకృష్ణా। దేవకినందన శ్రీకృష్ణా
మోక్షప్రదాయక శ్రీకృష్ణా। మునిజనవందిత శ్రీకృష్ణా

చిన్మయ రూపులును, యశోదాపుత్రులును, యదుకుల రత్నమును, పుణ్యచరిత్రులును, పూతనను సంహరించిన వారును, గీతాచార్యులును, పాపములను పోగొట్టువారును, అర్జునసారథియు, అనంతరూపులును, మాయాతీతులును, దేవకీ పుత్రులును, మోక్షదాయకులును, మునులచే నమస్కరింప బడువారును అగు ఓ కృష్ణా! మీకు నమస్కారము.

122. జయ జయ రామా జయ రఘురామా
జానకి రామా శ్రీరఘురామా
పశుపతి రంజన పావన రామా
పాప విమోచన తారక రామా ॥

సీతాపతియు, శివుని పూజించువారును, పవిత్రులును పాపములను పోగొట్టువారును అగు ఓ రామచంద్రా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

[పశుపతి=శివుడు]

123. రాధాలోల రమ్యసుచేలా॥ రాజితమాలా గోపాలా
వేణువినోదా విజయగోపాలా ॥ ఆగమమూలా నందగోపాలా॥

రాధాపతియు,సుందర వస్త్రధారియు, మాలను ధరించి శోభించువారును, వేణుగాన ప్రియులును, వేదములకు మూల

మును, నందుని తనయులును అగు శ్రీకృష్ణా! మిమ్ములను భజించుచున్నాను.

[సుచేలము=మంచి వస్త్రము]

124. కుండలధారీమోహనవేషా ॥ రుక్మిణివల్లభ పాండవపోషా ॥
కంస విమర్దన కౌస్తుభధరణా హంసవాహన పూజితచరణా
దేవకినందన నందముకుందా ॥ మునిజనవందిత
నిత్యానందా ॥

కుండలములను ధరించినవారును, సుందరరూపులును, రుక్మిణిపతియు, పాండవులను రక్షించువారును, కంసుని సంహరించినవారును, కౌస్తుభమును ధరించినవారును, హంసవాహనులును, పూజింపబడు పాదములు కలవారును. దేవకీపుత్రులును, నందకుమారులును, మునులచే నమస్కరింపబడువారును, నిత్యానంద స్వరూపులును అగు ఓ కృష్ణా! ముకుందా! మీకు నమస్కారము.

125. హరహర శంకర సాంబసదాశివ శంభో హరహర
మహదేవా
తాండవ ప్రియహర చంద్రకళాధర శంభో హరహర
మహదేవా
అంబాసుత లంబోదర వందిత శంభో హర హర మహదేవా
తుంగ హిమాచల శృంగ నివాసక శంభో హరహర
మహదేవా

నృత్యము యెడల ప్రీతి కలవారును, చంద్రుని శిరస్సుపై ధరించినవారును, విఘ్నేశ్వరునిచే నమస్కరింపబడువారును, ఎత్తైన హిమాలయ పర్వత శిఖరముపై నివశించువారును అగు శంభూ! మహాదేవా! హరా! సాంబశివా! మీకు వందనము.

[తాండవము=నృత్యము]

126. జయజయ శ్రీరామా రఘువరా శుభకర శ్రీరామా
రామా రఘుకుల జలనిధిసోమా త్రిభువన జన
నయనాభిరామా
కామితదాయక కరుణాధామా కోమలనీల సరోజశ్యామా

రఘువంశ శ్రేష్ఠులును, శుభమును కలుగజేయువారును, రఘుకులమను సముద్రమునకు చంద్రునివంటి వారును, ముల్లోకములందలి జనులకు ప్రీతిపాత్రులును, భక్తులు కోరినవానిని ఇచ్చువారును, కరుణాబ్ధియు, నీలకమలమువలె శ్యామవర్ణము కలవారును అగు శ్రీరామా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

127. గోవిందరామా జయ జయ గోపాలరామా
మాధవరామా జయ జయ కేశవరామా
దుర్లభరామా జయ జయ పావన రామా

దుర్లభులును, పవిత్రులును అగు ఓ గోవిందా! గోపాలా! మాధవా! కేశవా! శ్రీరామా! మీకు నమస్కారము.

128. శివ శివ శివ శివ శంభో శంకర
హర హర హర హర గిరిజాశంకర
భవ భవ భవ భవ శంభో శంకర
గణపతి సేవిత గౌరీ శంకర

పార్వతీ పతియు, సద్రూపులును, విఘ్నేశ్వరునిచే సేవింపబడువారును అగు ఓ శంభూ! హరా! శంకరా! శివా! మీకు వందనము.

129 జయ జయ జానకి జీవనరామా ॥ రఘుకుల మండన రాజారామా
అహల్యోద్ధారక తారకనామా॥ మారుతి సేవిత మనోభిరామా
జయ జగవందిత ప్రశాంతిరామా ॥ సుందర విగ్రహ మేఘశ్యామా

సీతా దేవికి ప్రియుడును, రఘువంశమును ప్రకాశింప జేయువారును, అహల్యను ఉద్ధరించినవారును, హనుమంతునిచే సేవింపబడువారును, సుందరాకారులును, జగత్తునందలి జనులచే నమస్కరింపబడువారును, ప్రశాంతులును, మేఘమువంటి శ్యామవర్ణము కలవారును అగు శ్రీరామునకు జయమగుగాక! వారికి నమస్కారము.

130. భజరే గురునాథం మానస ॥ భజరే పరమార్థం
భజరే యదునాథం ॥ మానస భజరే గుర్వాఖ్యం
భజరే గణనాథం ॥ మానస భజరే శ్రుతిబోధం
భజరే సురనాథం ॥ మానసభజరే నిగమార్థం
భజరే రఘునాథం ॥ మానస భజరే విమలార్థం

ఓ మనస్సా! గురువును భజింపుము. పరమార్థమును సేవింపుము, శ్రీకృష్ణుని ధ్యానింపుము. విఘ్నేశ్వరుని పూజింపుము, పవిత్రములగు వేదవాక్యములను వినుము. శ్రీరాముని భజింపుము.

[భజరే = ఓయీ! భజింపుము]

131. శంభో శంకర నమశ్శివాయ ॥ శివ శివ శంకర నమశ్శివాయ
గంగాధర హర నమశ్శివాయ ॥ గిరిజా శంకర నమశ్శివాయ
కరుణాసాగర నమశ్శివాయ ॥ కరిచర్మాంబర నమశ్శివాయ
ముక్తిదాయకా నమశ్శివాయ ॥ మునిజనవందిత నమశ్శివాయ ॥

గంగను శిరస్సుపై ధరించినవారును పార్వతీపతియు, కరుణాసముద్రులును, ఏనుగు చర్మమును ధరించినవారును, మోక్షము నొసంగువారును, మునులచే నమస్కరింపబడువారును అగు శివునకు, శంభునకు శంకరునకు నమస్కారము,

[గిరిజా = పార్వతి, కరి = ఏనుగు, అంబరము = వస్త్రము]

132 హరహర మహాదేవ శంభో ॥ కాశీవిశ్వనాథగంగా
కాశీవిశ్వనాథగంగా ॥ సేతురామనాథలింగా
శివ శివ శంకర ॥ హరహర శంకర
జయ జయ శంకర ॥ నమామి శంకర ॥

గంగాతీరమున వెలసిన కాశీవిశ్వనాథునకు నమస్కారము. రామేశ్వరమునందు శ్రీరామునిచే ప్రతిష్ఠింపబడిన లింగరూపుడగు పరమశివునకు నమస్కారము. అట్టి శంకరునికి జయమగుగాక!

133. గోవిందకృష్ణ జై ॥ గోపాల కృష్ణ జై
గోపాలబాల రాధాకృష్ణజై
కృష్ణ జై ॥ కృష్ణజై ॥ రాధాకృష్ణజై ॥ రామాకృష్ణజై ॥
కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ జై ॥

గోపాలుడును, రాధాపతియు అగు శ్రీకృష్ణునకు నమస్కారము. వారికి జయమగుగాక!

134. శ్రీరామ్ జయరాం ॥ జయజయ రామ ఓం
సాకేతరామ ఓం ॥ ఓంకారరామ ఓం
జయజయ రామ ఓం ॥ జానకిరామ ఓం
దశరథరామ ఓం ॥ అయోధ్యారామ ఓం
భవభయనాశ ఓం ॥ భద్రాద్రిరామ ఓమ్ ॥

సాకేతపురవాసులును, ఓంకార స్వరూపులును, సీతాపతియు, దశరథ తనయులును, అయోధ్యావాసులును,

సంసార దుఃఖమును పోగొట్టువారును, భద్రాద్రివాసులును అగు శ్రీరామునకు జయమగుగాక! వారికి నమస్కారము.

135. దేవకీనందన నందముకుంద ॥ వందిత మునిజన నిత్యానంద
నిగమోద్ధారా నవనీతచోరా ॥ ఖగపతి వాహన జగదోద్ధారా
మకరకుండలధర మోహనవేషా ॥ రుక్మిణివల్లభ పాండవపోషా
కంసవిమర్దనకౌస్తుభధరణా హంస వాహన పూజితచరణా ॥

దేవకీ నందుల సుపుత్రులును, మునులచే నమస్కరింపబడువారును, నిత్యానంద స్వరూపులును, వేదోద్ధారకులును, నవనీత చోరులును, గరుత్మంతుడు వాహనముగ కలవారును, జగత్తును ఉద్ధరించువారును, కుండలాదులను ధరించినవారును, పాండవుల పక్షమున నున్నవారును, కంసుని సంహరించిన వారును, కౌస్తుభ మణిని ధరించినవారును, హంసవాహనముగాగల బ్రహ్మదేవునిచే పూజింపబడిన పాదపద్మములు గలవారును అగు శ్రీకృష్ణునకు నమస్కారము.

[నిగమము = వేదము, ఖగపతి = గరుత్మంతుడు]

136. భజరే రఘువీరం మానస ॥ భజరే రఘువీరం
భజరే శ్రీరామం మానస ॥ భజరే రఘురామం

ఓ మనస్సా! రఘువంశ వీరుడగు శ్రీరాముని భజింపుము.

137 రామరామ సీతారామా ॥ మేఘశ్యామా మంగళధామా
మేఘశ్యామామంగళధామా రఘురామారాజలలామా
పావననామా పాపవిరామా ॥ జానకిరామా జయరామా
రవికులసోమా రణతలభీమా ॥ శివనుతరామా శ్రీరామా

సీతాపతియు, మేఘమువలె శ్యామవర్ణముగలవారును, పవిత్ర నివాసము గలవారును, రాజశ్రేష్ఠులును, పవిత్ర నామము కలవారును, పాపము నశింపజేయువారును సూర్య వంశమునకు చంద్రునివలె ఆనందమును గొలుపువారును, యుద్ధమందు ధీరులును. శివునిచే స్తుతింపబడువారునగు శ్రీరామునకు నమస్కారము.

[రణము = యుద్ధము, రవికులము = సూర్యవంశము, సోముడు=చంద్రుడు]

138. గోవింద రాంరాం గోపాల హరిహరి
పాండురంగ విఠలే హరినారాయణ
పండరినాథ విఠలే హరినారాయణ
హరినారాయణ దురితనివారణ
పరమానందం భజగోవిందం
భజగోవిందం బ్రహ్మానందమ్ ॥

పాపమును పోగొట్టువారును, పరమానంద స్వరూపులును అగు రాముని, గోవిందుని గోపాలుని, పండరినాథుడగు విఠల్ దేవుని, నారాయణుని భజింపుడు.

[దురితము = పాపము]

139. రామకృష్ణ గోవింద నారాయణా హరి
కృష్ణా రామా గోవింద నారాయణా హరి ॥

రామా! కృష్ణా! గోవిందా! నారాయణా! హరీ! మీకు నమస్కారము.

140. సీతారాం సీతారాం ॥ సీతారాం జయ సీతారాం
శ్రీహరి మాధవ సీతారాం ॥ సింధువిహారా సీతారాం
పాహిపాహి సీతారాం ॥ పన్నగశయన సీతారాం
సురవర సన్నుత సీతారాం ॥ సుగ్రీవపాలిత సీతారాం
దశరథనందన సీతారాం ॥ దశముఖమర్దన సీతారాం
పశుపతి వందిత సీతారాం ॥ పాపధ్వంసక సీతారాం
గుహసంపూజిత సీతారాం ॥ గుణస్వరూపా సీతారాం
పావననామా సీతారాం । పతితపావన సీతారాం
శాశ్వత గుణగణ సీతారాం ॥ శబరీపూజిత సీతారాం
వాలీనిగ్రహ సీతారాం ॥ వారధిబంధన సీతారాం
రావణసంహర సీతారాం ॥ రాక్షసమర్దన సీతారాం
మునిజనవందిత సీతారాం ॥ ముక్తిదాయకా సీతారామ్ ॥

సీతాపతియు సముద్రముపై విహరించినవారును, శేష శాయియు, దేవతలచే స్తుతింపబడువారును, సుగ్రీవునిచే సేవింపబడువారును, దశరథ పుత్రులును, రావణ సంహారకులును, శివునిచే నమస్కరింపబడినవారును, పాపమును నశింప

జేయువారును గుహునిచే పూజింపబడినవారును గురు స్వరూపులును, పవిత్రమైన నామము కలవారును, పతితులను పవిత్ర మొనర్చువారును, సద్గుణ నిలయులును, శబరిచే పూజింపబడువారును. వాలిని సంహరించినవారును, వారధిని నిర్మించినవారును, రాక్షసులను సంహార మొనర్చినవారును, మునులచే నమస్కరింపబడువారును, మోక్షము నొసంగువారును అగు ఓ హరీ! మాధవా! రామా! మీకు నమస్కారము.

(దశముఖుడు = రావణుడు, పన్నగశయనుడు = శేషశాయి, సింధువు = సముద్రము)

141. రామ రామ శ్రీరామా రామా ॥ రామా రఘురామా
గోవిందరామా గోపాలరామా ॥ రామా రఘురామా
మాధవరామా ॥ కేశవరామా ॥ రామా రఘురామా

గోవిందా! గోపాలా! రాఘవా! మాధవా! కేశవా రామా! మీకు వందనము.

142. రామహరే రఘురామహరే ॥ నీలఘనాఘన శ్యామహరే
సూర్యకులాంబుధి సోమహరే ॥ పావన తారకనామ హరే
సీతామానసధామ హరే॥ శ్రీ తులసీదళధామ హరే ॥

నీలమేఘమువలె శ్యామవర్ణము కలవారును, సూర్య వంశమను సముద్రమునకు చంద్రునివంటివారును, పవిత్రమైన తారకనామము కలవారును, సీతయొక్క మనస్సునందును,

తులసీదళమందును నివసించువారును అగు హరీ! రాఘవా! రామా! మీకు వందనము.

(అంబుధి = సముద్రము)

143. శ్రీరఘు రామ జయ రఘురామా
జయ జయ రామా జానకి రామా
జగదభిరామా రఘుకులసోమా
మంగళధామా మేఘశ్యామా ॥

సీతాపతియు, జగత్ప్రియులును, రఘుకుల చంద్రుడును పవిత్ర నివాసము కలవారును, మేఘమువలె శ్యామవర్ణము కలవారును అగు శ్రీరామా! మీకు నమస్కారము.

ధామము = నివాసము, సోముడు = చంద్రుడు

144. రామా రామా రఘురామా ॥ పావనసీతా మానసరామా
కౌసల్యాహృదయాంబుధిసోమా ॥ భీకర రాక్షస బృందవిరామా
నవనవ కోమల మేఘశ్యామా ॥ పరశివ సన్నుత పావననామా
ఖండన రంగ పరాక్రమభీమా ॥ దండక మునిజన మనోభిరామా॥

పవిత్రురాలగు సీతయొక్క మనస్సునందు నివసించువారును, కౌసల్యయొక్క హృదయమను సముద్రమునకు

చంద్రునివంటివారును, భయంకరులగు రాక్షసులను సంహరించువారును, మేఘశ్యాములును, శివునిచే స్తుతింపబడిన పవిత్రనామము కలవారును, యుద్ధమందు మహాపరాక్రమము కలవారును, దండకారణ్యమందలి మునుల మనస్సులకు ప్రీతిపాత్రులును అగు ఓ రఘురామా! మీకు నమస్కారము.

[భండనము = యుద్ధము]

145. దశరథనందన శ్రీరామా ॥ దశముఖమర్దన రఘురామా
భవ భయ హరణా శ్రీరామా ॥ భద్రగిరీశా జయరామా
జయ జయ రామా జయరఘురామా ॥ జానకిరామా
శ్రీరామా
పశుపతిరంజన పావనరామా ॥ పాపవిమోచన జయరామా॥

దశరథ పుత్రులును, రావణ సంహారకులును, సంసార భయమును పోగొట్టువారును, భద్రాచల నివాసియు, సీతాపతియు, శివుని పూజించినవారును, పవిత్రులును, పాపమును పోగొట్టువారును అగు శ్రీరామునకు వందనము.

[దశముఖుడు = రావణుడు]

146. దేవకి నందన రాధేశ్యాం ॥ దివ్యప్రభావా రాధేశ్యాం
పూతన హరణా రాధేశ్యాం ॥ పురాణపురుషా రాధేశ్యాం
గోవర్ధన ధర రాధేశ్యాం ॥ గోపీలోలా రాధేశ్యాం
పార్థ సారధి రాధేశ్యాం ॥ పాపవిభంజన రాధేశ్యాం
రాధేశ్యాం రాధేశ్యాం ॥ రాధేశ్యాం జయరాధేశ్యామ్ ॥

దేవకీ పుత్రుడును, రాధాపతియు, శ్యామవర్ణయుతులును, దివ్యప్రభావముకలవారును, పూతనను సంహారించినవారును, పురాణపురుషులును, గోవర్ధన పర్వతమును యెత్తినవారును, గోపీ ప్రియులును, అర్జునకు సారథియు, పాపమును పోగొట్టువారును అగు శ్రీ కృష్ణుని భజించుచున్నాను.

[పార్థుడు = అర్జునుడు]

147. జయరఘునందన ॥ జయ జయ రామా
జయ జయ జననీ ॥ జానకిరామా
నవ నవ కోమల ॥ మేఘశ్యామా
భవభయహరణా ॥ సీతారామా ॥

రఘుకులమున జన్మించినవారును, సీతాపతియు మేఘశ్యామ వర్ణయుతులును, సంసార భయమును పోగొట్టువారును అగు రామా! మీకు నమస్కారము.

[భవము = సంసారము]

148. కృష్ణం వందే నందకుమారం ॥ రాధావల్లభ
యదుకుల తిలకం
వేణువిలోలం విజయగోపాలం ॥ దేవకి తనయం
గీతాలోలం
కంసనిదూరం కరుణారూపం ॥ పురాణపురుషం
పుండరీకాక్షమ్ ॥

నందకుమారులును, రాధాపతియు, యదువంశ శ్రేష్ఠు లును, వేణుగాన ప్రియులును, విజయవంతులును. దేవకీ పుత్రులును, గీతాప్రబోధ ప్రియులును, కంస సంహారకులును, కరుణామూర్తియు, పురాణ పురుషులును, కమల నేత్రులును అగు శ్రీ కృష్ణునకు నమస్కరించెదను.

(పుండరీకాక్షుడు = కమలనేత్రుడు)

149. మాధవ మురహర మధురమనోహర గిరిధర గోపాల
హే గిరిధర గోపాలా

నందకుమారా సుందరాకారా ॥ బృందావన సంచారా
మురళీలోలా మునిజనపాలా ॥ గిరిధర గోపాలా
గోపరిపాలా గోపీలోలా ॥ రాధాహృదయవిహారా
భక్తోద్ధారా బాలగోపాలా ॥ గిరిధర గోపాలా
కౌస్తుభహారా మౌక్తికధారా ॥వేణుగాన విలోలా
నందకుమారా నవనీతచోరా ॥ గిరిధర గోపాలా ॥

మురయను రాక్షసుని సంహరించినవారును, గోవర్ధన పర్వతమును యెత్తినవారును, నందకుమారులును, సుందర మైన ఆకారముకలవారును, బృందావనమున సంచరించు వారును, మురళీగాన ప్రియులును, మునులను రక్షించు వారును, గోపాలుడును, గోపీ ప్రియులును, రాధాహృదయ విహారియు, భక్తులను ఉద్ధరించువారును, బాలగోపాలుడును, కౌస్తుభమును

ముత్తెములను ధరించినవారును, నవనీత చోరులును అగు శ్రీ కృష్ణునకు నమస్కారము.

150. ఓం నమో భగవతే వాసుదేవాయ
ఓం నమో భగవతే రామచంద్రాయ
ఓం నమో భగవతే రామకృష్ణాయ
ఓం నమో భగవతే అసంగానందాయ

ఓంకార స్వరూపులును, భగవంతుడు అగు వాసుదేవు నకు, రామచంద్రునకు, కృష్ణునకు, అసంగానంద మహర్షికి నమస్కారము.

151. గోవింద జయజయ గోపాల జయజయ ॥
రాధారమణ హరి ॥ గోవింద జయజయ ॥

గోవిందా! గోపాలా! రాధాపతీ! శ్రీపతీ! మీకు జయ మగుగాక ! మీకు నమస్కారము.

152. రాధాకృష్ణా రాధాకృష్ణా ॥ నందకిశోరా రాధాకృష్ణా ॥
నవనీతచోరా రాధాకృష్ణా ॥ వేణువినోదా రాధాకృష్ణా
మోహనమురళీ రాధాకృష్ణా ॥ ద్వారకవాసా రాధాకృష్ణా ॥

రాధాపతియు, నందుని కుమారులును, వెన్నను అప హరించినవారును, వేణుగాన ప్రియులును, ద్వారకావాసియు అగు ఓ కృష్ణా ! మీకు నమస్కారము.

153. ఆత్మారామా మహాదేవా ॥ ఆనందరూపా మహాదేవా
నాగాభరణా మహాదేవా ॥ నందివాహనా మహాదేవా
ఆపద్బాంధవ మహాదేవా ॥ ఆశ్రితరక్షక మహాదేవా
పార్వతివల్లభ మహాదేవా ॥ పరమదయాళో మహాదేవా ॥

ఆత్మారాములును, ఆనందరూపులును, సర్పములు ఆభరణములుగ కలవారును, నందివాహనులును, ఆపత్తులందు రక్షించువారును, ఆశ్రయించినవారిని కాపాడువారును పార్వతీపతియు, పరమ దయామూర్తియు అగు ఓ శివా! మహాదేవా! మీకు వందనము.

(నాగము = సర్పము, వల్లభుడు = భర్త)

154. అయోధ్యవాసీ రామనమో ॥ ద్వారకవాసీ కృష్ణ నమో
రఘు కులదీపక రామ నమో ॥ యదుకులదీపక కృష్ణ నమో
దశరథనందన రామనమో ॥ వసుదేవాత్మజ కృష్ణ నమో
భరతాగ్రజ శ్రీరామ నమో ॥ బలరామానుజ కృష్ణ నమో
సీతావల్లభ రామనమో ॥ రుక్మిణినాథా కృష్ణ నమో
భరతానుగ్రహ రామనమో ॥ భక్తానుగ్రహ కృష్ణ నమో
హనుమత్సేవిత రామ నమో ॥ మునిజన సేవిత కృష్ణనమో
వాలీమర్దన రామ నమో ॥ కాళీయమర్దన కృష్ణనమో
వానర సేవిత రామ నమో ॥ వల్లభసేవిత కృష్ణనమో
భూపాలక శ్రీరామ నమో ॥ గోపాలక శ్రీకృష్ణ నమో

సామగానప్రియ రామనమో ॥ వేణుగానప్రియ కృష్ణ నమో
శ్యామసుందర రామనమో ॥ ప్రేమమందిరా కృష్ణనమో
దుర్జన భంజన రామ నమో ॥ అరుసకంజన కృష్ణ నమో
కనకాంబరధర రామనమో ॥ కౌస్తుభమణిధర కృష్ణనమో
ఓంకారాత్మక రామ నమో ॥ ఓంకారప్రియ కృష్ణ నమో
పాలయమాం శ్రీరామ నమో ॥ పాలయమాం శ్రీకృష్ణనమో
రామనమో శ్రీరామ నమో ॥ కృష్ణ నమో శ్రీకృష్ణనమో
రామనమో జయరామనమో ॥ కృష్ణనమో జయకృష్ణనమో

అయోధ్యా నివాసియు, రఘుకుల శ్రేష్ఠులును, దశరథ కుమారులును, భరతుని సోదరులును, సీతాపతియు, భరతుని అనుగ్రహించినవారును, హనుమంతునిచే సేవింపబడినవారును వాలిని సంహరించినవారును, వానరులచే సేవింపబడిన వారును, భూమిని పాలించినవారును, సామగాన ప్రియులును శ్యామవర్ణము గలిగి సుందరముగనున్నవారును, దుర్మార్గులను అంతమొనరించినవారును, బంగారు వర్ణముగల వస్త్రమును ధరించినవారును, ఓంకార స్వరూపులును అగు రాముని నమస్కారము. ఓ రామచంద్రా! నన్ను రక్షింపుము, మీకు జయమగుగాక!

ద్వారకా వాసియు, యదుకుల శ్రేష్ఠులును, వసుదేవుని కుమారులును, బలరాముని సోదరులును, రుక్మిణీపతియు, భక్తులను అనుగ్రహించివారును, మునులచే సేవించువారును,

కాళీయ సర్పమును జయించినవాడును, గోపాలురచే సేవింపబడువాడును, గోవులను పాలించువారును, వేణుగాన ప్రియులును, ప్రేమమూర్తియు, అర్జునకు సంతోషమును కలుగజేసినవారును, కౌస్తుభమణిని ధరించినవాడును. ఓంకార ప్రియులును అగు కృష్ణునకు నమస్కారము. ఓ కృష్ణా! నన్ను అనుగ్రహింపుము! మీకు జయమగుగాక!

(అగ్రజుడు, అనుజుడు = సోదరుడు, కనకాంబరము = బంగారు వర్ణముగల వస్త్రము)

155. గోవింద హరే గోపాల హరే । హే గోప గోపబాలా
గోవింద హరే గోపాల హరే । హే మురళీగానలోలా
గోవింద హరే గోపాల హరే । హే నందగోపబాలా
గోవింద హరే గోపాల హరే । హే రాధారమణలోలా ॥

గోపబాలుడును, మురళీగాన ప్రియులును, నందకుమారులును, రాధాపతియు అగు ఓ గోవిందా! గోపాలా! శ్రీహరీ! మీకు వందనము.

156 జయగురు శంకర గిరిజా రమణా
జయజయ మంగళ గిరిజాబంధో
జయ మునివందిత నాగాభరణా
జయ సర్వేశ్వర చంద్రకళాధర ॥

గురుదేవులును, పార్వతీపతియు, మునులచే నమస్కరింపబడువారును, సర్పములు భూషణములుగా కలవాడును, చంద్రుని ధరించినవాడును అగు ఓ సర్వేశ్వరా! శంకరా! శివా! మీకు నమస్కారము.

(గిరిజా = పార్వతి, నాగము = సర్పము)

157. నందనందనా గోవిందా । నవనీతచోరా గోవిందా
యశోద తనయా గోవిందా । యదుకులదీపక గోవిందా
పురాణపురుషా గోవిందా । పుండరీకాక్షా గోవిందా
వేణువిలోలా గోవిందా । విజయ గోపాలా గోవిందా
సచ్చిదానందా గోవిందా । సద్గురురూపా గోవిందా
దుష్టశిక్షణా గోవిందా । శిష్టరక్షణా గోవిందా
రాధాలోలా గోవిందా । రుక్మిణినాథా గోవిందా
దీనోద్ధరణా గోవిందా । దీనదయాళో గోవిందా
ఆపద్బాంధవ గోవిందా । అనాథరక్షక గోవిందా
పాండురంగా గోవిందా । పండరినాథా గోవిందా
భక్తవత్సలా గోవిందా । భాగవతప్రియ గోవిందా
పాపవినాశక గోవిందా । పతితపావన గోవిందా ॥

నందుని కుమారులును, వెన్నను అపహరించినవారును, యశోద పుత్రులును, యదుకుల శ్రేష్ఠులును, పురాణ పురుషులును, కమల నేత్రులును, వేణుగాన ప్రియులును, విజయవంతులును, సచ్చిదానంద రూపులును, దుష్టులను శిక్షించువారును, శిష్టులను రక్షించువాడును, రాధాప్రియులును, రుక్మిణీ పతియు, దీనులను ఉద్ధరించువాడును, వారి యెడల

దయ కలవారును, ఆపత్తునందునవారిని రక్షించువారును, అనాథులను కాపాడువారును, భక్తవత్సలుడును, భక్తప్రియులును, పాపములను నశింపజేయువారును, పతితులను పవిత్రమొనర్చువారును అగు ఓ పాండురంగా! పండరీనాథా! గోవిందా! మీకు నమస్కారము.

(భాగవతుడు = భక్తుడు)

158. దత్తగురు దత్తగురు। దత్తగురు పాహిమాం
అత్రి అనసూయపుత్ర। దత్తగురు రక్షమామ్
త్రిమూర్తిరూపా త్రిగుణాతీతా। దత్తగురు పాహిమాం
అనంతరూపా సచ్చిదానందా దత్తగురు రక్షమామ్ ॥

గురుదేవులును, అత్రి, అనసూయల యొక్క కుమారులును, త్రిమూర్తిరూపులును, త్రిగుణములను దాటినవారును అనంతరూపులును, సచ్చిదానంద స్వరూపులును అగు ఓ దత్తాత్రేయా! నన్ను రక్షింపుడు! మీకు నమస్కారము.

(పాహి = రక్షింపుడు)

159. కనకాంబర కమలాసన జనకాఖిల రామ
సనకాదిక మునిమానస సదనానఘ రామ
శరణాగత సురనాయక చినకామిత రామ
కుశికాత్మజ మఖ రక్షణ చరితాద్భుత రామ
మునిమండల బహుమానిత పదపావన రామ
స్మరశాసన సుశరాసన అరిభంజన రామ

నరనిర్జర జనరంజన అఘమోచన రామ
కుసుమాయుధ తనుసుందర కమలాసన రామ
కరుణారస వరుణాలయ నతవత్సల రామ
శరణం తవ చరణం భవ హరణం మమ రామ

బంగారు వర్ణముగల వస్త్రమును ధరించినవారును, పద్మాసనమున ఆసీనులైయున్నవారును, జనకునకు ప్రియులును, సనకాది మునుల హృదయమందు నివసించువారును, పాపరహితులును, శరణుబొందినవారిని రక్షించువారును, దేవేంద్రులకు ప్రియులును, విశ్వామిత్రుని యాగమును రక్షించువారును, అద్భుతమగు చరిత్రకలవారును, మునులచే సేవింపబడిన పవిత్ర పాదములు కలవారును, శివుని పూజించినవారును, ఉత్తమ దర్భాసనముపై కూర్చుండువారును, శత్రువులను సంహరించువారును, మానవులకు దేవతలను కూడ ప్రియులును, పాపమును పోగొట్టువారును, మన్మథాకారము కలవారును, సుందరులను, కరుణామూర్తియు భక్తవత్సలుడును, సంసార దుఃఖమును పోగొట్టువారును అగు ఓ రామచంద్రా! మీ పాద పద్మములను శరణుజొచ్చుచున్నాను! మీకు నమస్కారము.

కనకాంబరము = బంగారు వర్ణముగల వస్త్రము, అనఘుడు = పాపరహితుడు, కుశికాత్మజుడు = విశ్వామిత్రుడు, స్మరుడు = మన్మథుడు, అరి = శత్రువు, కుసుమాధుడు = మన్మథుడు. భవ = సంసారము (సంసార దుఃఖము).

160. గోవింద విఠలే । గోపాల విఠలే
రంగ రంగ విఠలే । పాండురంగ విఠలే
రామ రామ విఠలే । కృష్ణ కృష్ణ విఠలే
గోవింద జైజై । గోపాల జైజై
రాధా రమణ హరి । గోవింద జైజై ॥

ఓ విఠలా! పాండురంగా రామా! కృష్ణా! రాధాపతీ! గోపాలా! గోవిందా! మీకు వందనము.

161. భజరే యదునాథం । మానస భజరే యదునాథం
గోపవదూగణ సేవిత రూపం । గోపకిశోరం అద్భుతశీలం
కపటాంగీకృత మానుషవేషం । కపటనాట్యకృత
కృత్యను వేషం
పరమహంసకృత తత్త్వస్వరూపం । ప్రణవతత్త్వమయ
విమల స్వరూపమ్ ॥

ఓ మనస్సా! యదుకుల శ్రేష్ఠులును, గోపికలచే సేవింపబడువారును, గోపబాలుడును, అద్భుతమగు శీలము కలవారును, లోకోద్ధరణ కొఱకు మానవరూపమును (వేషమును) ధరించినవారును, పరమహంసలచే పొందబడు ఆత్మతత్త్వస్వరూపులును, ప్రణవ (ఓంకార) రూపులును, నిర్మల స్వరూపము కలవారును అగు శ్రీకృష్ణునకు నమస్కారము.

(కిశోరుడు = బాలుడు)

162. సీతావల్లభ దాశరథే । దశరథనందన లోకగురో
రావణమర్దన రామ నమో । దీనదయళో పాలయమాం
కృష్ణానంత కృపాజలధే । కంసారేకమలేశహరే
కాళియమర్దన లోకగురో । భక్తవత్సల పాలయమామ్ ॥

సీతాపతియు, దశరథ పుత్రులును, లోకమునకు గురువును, రావణుని సంహరించినవారును, దీనుల యెడల దయ కలిగి యుండువారును, అగు రామచంద్రా! మీకు నమస్కారము. నన్ను కాపాడుడు. కృపాసముద్రులును, అనంతులును కంసుని సంహరించువారును, లక్ష్మీపతియు, కాళీయ సర్పమును జయించినవారును, లోకమునకు గురువులును, భక్తవత్సలుడును అగు ఓ కృష్ణా! శ్రీహరి! మీకు నమస్కారము. నన్ను రక్షింపుడు.

(జలధి = సముద్రము. పాలయ = రక్షింపుము)

163. దేవకినందన పాహిమాం ! దివ్యప్రభావా రక్షమాం
కాళీయమర్దన పాహిమాం । కంసవిదారక రక్షమాం
గోవర్దనధర పాహిమాం । గోపీలోలా రక్షమాం
గీతాచార్యా పాహిమాం । పావనచరితా రక్షమాం
పార్థసారథీ పాహిమాం । పాపవిభంజన రక్షమామ్ ॥

దేవకీపుత్రులును, దివ్య ప్రభావము కలవారును, కాళీయ సర్పమును జయించినవారును, కంసుని సంహరించిన,

వాడును గోవర్ధన పర్వతమును ఎత్తినవారును, గోపికల యెడల ప్రీతి కలవారును, పవిత్రమగు చరిత్ర కలవారును, అర్జునకు సారథిగ గలవారును, పాపములను పోగొట్టువారును అగు ఓ కృష్ణా! నన్ను రక్షింపుడు.

164. ఓం ఓం ప్రణవపతాకాజై । ఓం తత్సత్ ప్రణవపతాకాజై
జై జై సత్యపతాకాజై । జై జై జ్ఞానపతాకా జై
జై జై నందపతాకాజై ।

ప్రణవ (ఓంకార) పతాకమునకు (జెండాకు) జయమగుగాక॥ సత్యపతాకమునకు, జ్ఞానపతాకమునకు, ఆనంద పతాకమునకు జయమగుగాక।అట్టి పతాకమునకు వందనము।

[పతాకము = జెండా]

165. తారకేశ్వర నమో నమో । తారకనాథా నమో నమో
ఓంకారేశ్వర నమో నమో । ఓంకారనాథా నమో నమో
మృగచర్మాంబర నమోనమో ।మునిజనవందిత నమోనమో
త్రిమూర్తిరూపా నమోనమో । త్రిగుణాతీతా నమో నమో
హరహర శంభో నమోనమో । గిరిజాబంధో నమోనమో
అఖండతేజా నమో నమో । ఆత్మారామా నమో నమో
సర్వధారా నమో నమో । సజ్జనసేవిత నమో నమో
జగదోద్ధారా నమో నమో। జగన్నివాసా నమో నమో
కరుణాసాగర నమో నమో । కైలాసాధిప నమో నమో
భక్తవత్సలా నమో నమో । భవభయనాశన నమో నమో

సచ్చిదానందా నమో నమో । సద్గురురూపా నమో నమో
త్రిశూలపాణీ నమోనమో । త్రినేత్రధారీ నమోనమో
పార్వతిరమణా నమోనమో । పరమదయాళో నమోనమో
శివ శివ శంకర నమోనమో । శంభోశంకర నమోనమో ॥

తారకస్వరూపులును, ఓంకార స్వరూపులును, మృగచర్మమును ధరించినవారును, మునులచే నమస్కరింపబడువారును, త్రిమూర్తి స్వరూపులును, త్రిగుణములకు అతీతులును, పార్వతీపతియు, అఖండ తేజస్సు కలవారును, ఆత్మారాములును, సర్వమునకు ఆధారులును, సజ్జనులచే సేవింపబడువారును, ప్రపంచమును ఉద్ధరించువారును, ప్రపంచమంతటను వ్యాపించియున్నవారును, కరుణాసముద్రులును, కైలాసవాసియు, భక్తవత్సలుడును, సంసారదుఃఖమును పోగొట్టువారును, సచ్చిదానంద స్వరూపులును, సద్గురురూపులును, త్రిశూలమును చేతియందు ధరించినవారును, మూడు నేత్రములు కలవారును, పార్వతీపతియు, పరమకరుణామూర్తియు అగు పరమేశ్వరా! శంభూ! శివ శంకరా! మీకు నమస్కారము.

(అంబరము=వస్త్రము, భవ=సంసారము, పాణి=చేయి]

166. పన్నగశయనా గరుడవాహనా । శ్రీరామ రామాహరే
దశరథబాలా దశముఖకాలా । శ్రీరామ రామాహరే

భక్తపాలకా ముక్తిదాయకా । శ్రీరామ రామాహరే
భరతానందా భద్రాద్రివాసా । శ్రీరామ రామాహరే

శేషశాయియు, గరుడ వాహనుడును, దశరథకుమారు లును, రావణుని సంహరించినవారును, భక్తులను రక్షించిన వారును, మోక్షము నొసంగువారును, భద్రాద్రివాసులును అగు రామా! హరీ! మీకు వందనము

(దశముఖుడు = రావణుడు)

167. శంకరశివా శంకరశివా । శంభోమహాదేవ శంకరశివా
శంభోశివా శంభోశివా । శంభోమహాదేవ శంకరశివా
కాశీపతేవారణాసీపతే । గంగాజటాజూట గౌరీపతే
హరహర శంభో గిరిజాబంధో । శివశివ శంకర భూతపతే ॥

శంకరా! శంభూ! మహాదేవా! కాశీనివాసా! గంగాధరా! పార్వతీపతీ! హరా! భూతేశ్వరా! మీకు నమస్కారము.

168. ఆపద్బాంధవ నారాయణా । దీనబంధో నారాయణా
దేవదేవ నారాయణా । వైకుంఠవాసా నారాయణా
భక్తరక్షకా నారాయణా । లక్ష్మీరమణా నారాయణా
గరుడవాహనా నారాయణా । పన్నగశయనా నారాయణా
త్రాహిత్రా నారాయణా । పాహిపాహినారాయణా
హరిహరి హరిహరి నారాయణా । హరి ఓం హరి ఓం
నారాయణా॥

ఆపద్బాంధవుడును, దీనబంధువును, దేవదేవులును, వైకుంఠవాసియు, భక్తులను రక్షించువారును, లక్ష్మీపతియు, గరుత్మంతుడు వాహనముగ కలవారును, శేషశాయియు, ఓంకారరూపులును, అగు నారాయణా! హరీ! మీకు నమస్కారము. నన్ను రక్షింపుడు.

(త్రాహి = రక్షింపుడు, పాహి = కాపాడుము)

శివశివ శంకర శశాంక శేఖర । శివశివ శంభో తవ చరణం
భవా భయంకర గిరిజా శంకర । హరహర శంభో తవ
చరణం
శైలగిరీశ్వర ఉమామహేశ్వర । జయజయ శంభో తవ
చరణమ్ ॥

చంద్రుని శిరస్సుపై ధరించినవారును, సంసార భయమును పోగొట్టువారును, పార్వతీపతియు, కైలాసవాసియు అగు ఓ శంభూ! శివా! మీ పాదపద్మములను ఆశ్రయించుచున్నాను, మీకు నమస్కారము.

(భవము = సంసారము, తవ = నీయొక్క)

170. అయోధ్యవాసీ గోవిందా । హరినారాయణ గోవిందా
దశరథ నందన గోవిందా । దయాంతరంగా గోవిందా
కౌసల్యపుత్రా గోవిందా । కరుణాంతరంగా గోవిందా
జానకిరమణా గోవిందా । జయజయరామ గోవిందా
అహల్య మోచన గోవిందా । నిగమోద్ధారా గోవిందా

మునిజన వందిత గోవిందా । ముక్తిదాయకా గోవిందా
అరణ్యవాసి గోవిందా అయోధ్య నిలయా గోవిందా
రావణ సంహర గోవిందా । రాక్షస మర్దన గోవిందా
భక్తవత్సలా గోవిందా । బంధ విమోచన గోవిందా॥

అయోధ్యయందు నివసించువారును, దశరథ పుత్రులును, దయాహృదయులును, కౌసల్యా తనయులును, కరుణామూర్తియు, సీతాపతియు, అహల్యను శాపవిముక్తిగ గావించినవారును, వేదములను ఉద్ధరించినవారును, మునులచే నమస్కరింపబడువారును, మోక్షదాయకులును, అరణ్యవాసియు, రావణుని సంహరించినవారును, రాక్షసులను అంతమొనర్చినవారును, భక్తవత్సలుడును, బంధవిముక్తిని కలుగజేయువారును అగు గోవిందా। హరీ! నారాయణా! మీకు నమస్కారము. మీకు జయమగుగాక!

(నిగమము = వేదము)

171. ఈశ్వరీ పరమేశ్వరీ । శశిశేఖరీ అంబా
సర్వేశ్వరీ జగదీశ్వరీ । విశ్వేశ్వరీ అంబా
సుందరీ గుణమంజరీ । శివశంకరీ అంబా
కాదంబరీ శ్వేతాంబరీ । హరి సోదరీ అంబా॥

చంద్రశేఖరుడగు శివుని పత్నియు, సుందరరూపిణియు, సద్గుణ నిలయయు, విష్ణువుయొక్క సోదరియు, తెల్లని

వస్త్రము ధరించినవారును అగు ఓ పరమేశ్వరీ! సర్వేశ్వరీ! జగదీశ్వరీ! దేవీ! తల్లీ! మీకు వందనము.

(అంబా = తల్లీ)

172. శివాయ నమ ఓం । చంద్రశేఖరాయ నమ ఓం
భవాయ నమ ఓం । పరమేశ్వరాయ నమ ఓం
హరాయ నమ ఓం । నాగభూషణాయ నమ ఓం
రుద్రాయ నమ ఓం । శివతాండవాయ నమ ఓం
శర్వాయ నమ ఓం । శశిశేఖరాయ నమ ఓమ్॥

చంద్రుని శిరస్సుపై ధరించినవారును, పరమేశ్వరుడును సర్పములు భూషణములుగ కలవారును, నృత్యము సలుపువారును అగు శివునకు నమస్కారము.

(నాగము = సర్పము, తాండవము = నృత్యము)

173. భజ మన శ్శివమేవ నిరంతరం
శివ శివేతి శివేతివా
భవభవేతి భవేతి భవేతివా
హర హరేతి హరేతి హరేతివా
భజ మన శ్శివమేవ నిరన్తరమ్..

ఓ మనస్సా! 'శివశివ', అనికాని, 'భవభవ' అనికాని 'హరహర' అనికాని నిరంతరము ఆ పరమశివునే భజించుచుండుము.

(శివమేవ = శివునే, శివేతి = శివ అని)

174. శ్రీరామ రామ రామా । సీతామనోభి రామా
కారుణ్యధామ రామా । కల్యాణ నామ రామా
ఆనందరూప రామా । వేదాంగ వేదసారా
అమరారి యుద్ధధీరా । పరమాత్మ భవ్యశీలా॥

సీతయొక్క మనస్సునకు ప్రియులును, కారుణ్య మూర్తియు, పవిత్రమైన నామము కలవారును. ఆనందరూపులును, వేదవేదాంగసారరూపులును, రాక్షసులతో జరిగిన యుద్ధమందు ధీరులును పరమాత్మ స్వరూపులును, పవిత్ర శీలము కలవారును అగు ఓ రామా! మీకు నమస్కారము.

(అమరారులు = రాక్షసులు)

175. శ్రీవరలక్ష్మి నమోనమో । సౌఖ్యప్రదాయిని నమోనమో
నీరజ నేత్రీ నమోనమో । నిరుపమ గాత్రీ నమోనమో
మంగళ రూపిణి నమోనమో । మహిత గుణాఢ్యే
నమోనమో
ఆనంద రూపిణి నమో నమో । అసుర విమర్దిని
నమోనమో
త్రిలోక జననీ నమోనమో । త్రిగుణ వినాశిని నమోనమో
శాంతిప్రదాయిని నమో నమో । ఆనంద రూపిణి
నమో నమో
వాణీ వాణీ నమో నమో । వీణా పాణీ నమో నమో ॥

సౌఖ్యము నొసంగువారును. కమలమువంటి నేత్రములు కలవారును, సుందర శరీరము కలవారును, పవిత్ర రూపిణియు, గొప్ప సుగుణములు కలవారును, ఆనంద రూపిణియు, రాక్షసులను సంహరించువారును, ముల్లోకములకు తల్లి అయినవారును. త్రిగుణములను రహితమొనర్చి త్రిగుణాతీతయై విలసిల్లువారును. శాంతి నొసంగువారును, వాగ్దేవియు వీణను చేతియందు ధరించినవారును అగు ఓ వరలక్ష్మి! దేవీ! మీకు మరల మరల నమస్కారము.

(నీరజము = కమలము, గాత్రము = శరీరము, అసురులు = రాక్షసులు, పాణి = చేయి)

176. జయ జగదీశ్వర జయ కరుణాకర । గజ చర్మాంబర
శూలధరా
భక్తవిహారా పాపవిదూరా । జగదోద్ధారా బ్రహ్మపరా
జయ హే శంకర జయాభయంకర । జయజయ
సుందర చంద్రధరా
జయజయ శంకర పరమ కృపాకర । చిదంబరాలయ
ఓంకారా

కరుణామూర్తియు, ఏనుగు చర్మమును ధరించిన వారును, శూలధారియు, భక్తహృదయవిహారియు, పాపములు పోగొట్టువారును, జగత్తును ఉద్ధరించువారును, పరబ్రహ్మ స్వరూపులును, అభయము కలుగుజేయువారును, సుంద॥

రూపులును, చంద్రుని ధరించినవాడును, చిదాకాశ స్వరూపులును, ఓంకారరూపులును, అగు ఓ జగదీశ్వరా! పరమశివా! మీకు నమస్కారము. మీకు జయమగుగాక!

(అంబరము = వస్త్రము, చిదంబరము = చిదాకాశము)

177. జయ జయ సీతారాం । జయ జయ రఘురాం
జయ జయ పట్టాభిరాం । జయ జయ జానకిరాం
జయ జయ కోదండరాం । జయ జయ పావనరాం
జయ జయ దశరథరాం । జయ జయ కౌసల్యరామ్

సీతాపతియు, రఘుకుల శ్రేష్ఠులును, పట్టాభిషిక్తులును, ధనుస్సును ధరించినవారును, పవిత్రులును, దశరథ పుత్రులును, కౌసల్యా తనయులును అగు ఓ రామా! మీకు జయమగుగాక!

(కోదండము = ధనుస్సు)

178. శుద్ధబ్రహ్మ పరాత్పర రామ । కాలాత్మక పరమేశ్వర రామ
శేషతల్ప సుఖ నిద్రిత రామ । బ్రహ్మాద్యమర ప్రార్థిత రామ
చండకిరణకుల మండన రామ । శ్రీమద్దశరథనందన రామ
కౌసల్యా సుఖవర్ధన రామ । విశ్వామిత్ర ప్రియధన రామ
ఘోరతాటకా ఘాతక రామ । మారీచాది నిపాతక రామ
కౌశిక మఖ సంరక్షక రామ । శ్రీమదహల్యోద్ధారక రామ
గౌతమ మునిసంపూజిత రామ । సురముని వరగణ
సంస్తుతరామ

నావికధావిత మృదుపదరామా । మిథిలాపురజన మోదక
రామా
రామ రామ జయ రాజా రామా । రామ రామ జయ సీతా
రామా॥

శుద్ధ బ్రహ్మస్వరూపులును, పరాత్పరులును, కాల స్వరూపులును, పరమేశ్వరుడును, శేషునిపై సుఖముగ నిద్రించు వారును, బ్రహ్మాది దేవతలచే ప్రార్థింపబడువారును, సూర్య వంశమును ప్రకాశింపజేయువారును, దశరథ పుత్రులును, కౌసల్యయొక్క సుఖమును పెంచువారును, విశ్వామిత్రునకు ప్రియులును, భయంకర రాక్షసియగు తాటకిని సంహరించిన వారును, మారీచాది రాక్షసులను జయించినవారును, విశ్వామిత్రుని యాగమును కాపాడినవారును, అహల్యకు శాప విముక్తిని కలుగజేసినవారును, గౌతమ మహర్షిచే పూజింప బడినవారును, దేవతలచే, మునులచే సంస్తుతింపబడినవారును, గుహునిచే కడుగబడిన మృదువైన పాదములు కలవారును, మిథిలా ప్రజలకు సంతోషమును కలుగజేసినవారును, సీతా పతియు అగు (శ్రీ)రామునకు నమస్కారము. ఆ రామునకు జయమగుగాక!

తల్పము = పడక, అమరులు = దేవతలు, చండకిరణుడు = సూర్యుడు, కౌశికుడు = విశ్వామిత్రుడు, మఖము = యాగము, ధావిత = కడుగబడిన.)

179. రాధే గోవిందా । జయజయ రాధే గోపాలా
దీనదయాళో గోవిందా । అనాథ నాథా గోపాలా
రాధాలోలా గోవిందా । రాసవిలోలా గోపాలా
గోవిందా జయ గోవిందా । గోపాలా జయ గోపాలా॥

రాధాపతియు, గోవిందుడును, గోపాలుడును, దీనుల యెడల దయకలవారును, అనాథులను సంరక్షించువారును, రాసక్రీడ సలిపినవారును అగు కృష్ణా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

తాండవ కృష్ణాహరే హరే । పండరినాథా హరే హరే
పండత పాలన హరే హరే । భక్తజనావన హరే హరే
కాళీయ మర్దన హరే హరే । కంస విదారణ హరే హరే
గోపీలోలా హరే హరే । తాపసపాలా హరే హరే
రాధేశ్యామా హరే హరే । రాజలలామా హరే హరే
సాధు వినోదా హరే హరే । సరసిజ పాదా హరే హరే
బ్రహ్మానందా హరే హరే । బ్రహ్మ స్వరూపా హరే హరే
నిత్యానందా హరే హరే । నిర్గుణకందా హరే హరే
వరదానందా హరే హరే । వారిధి బంధన హరే హరే
పరమానందా హరే హరే । భజగోవిందా హరే హరే ॥

తాండవకృష్ణుడును, పండరినాథుడును, జ్ఞానులను రక్షించువారును, భక్తులను కాపాడువారును, కాళీయ సర్పమును జయించినవారును, కంసుని సంహరించినవారును, గోపీ

జన ప్రియులును, తాపసులను రక్షించువారును, రాధాపతియు శ్యామవర్ణ యుతులును, రాజశ్రేష్ఠులును, సాధువులకు, సజ్జనులకు ఆనందమును గొలుపువారును, పద్మపాదులును బ్రహ్మానందయుతులును, బ్రహ్మ స్వరూపులును, నిత్యానంద రూపులును, నిర్గుణ స్వరూపులును (రామావతారమున) సముద్రముపై వారథిని నిర్మించినవారును అగు ఓ శ్రీహరీ! గోవిందా! కృష్ణా! మిమ్ములను భజించుచున్నాను. మీకు వందనము

(తాండవము = నృత్యము, అవనుడు = రక్షించు వాడు లలాముడు = శ్రేష్ఠుడు, సరసిజము = కమలము, వారిధి = సముద్రము)

181. జయ హరి విఠలా । శ్రీహరివిఠలా
పాండురంగ విఠలా । పండరినాథా విఠలా
గోవింద విఠలా । గోపాల విఠలా
ముకుంద విఠలా । మోహన విఠలా ॥

శ్రీహరీ! పాండురంగా! పండరినాథా! గోవిందా! గోపాలా! ముకుందా! సుందరరూపా! విఠలా! మీకు నమస్కారము.

182. దశరథ నందన రామా రామా । దయాసాగర రామా రామా
దశముఖ మర్దన రామా రామా । దైత్యకులాంతక
రామా రామా

లక్ష్మణ సేవిత రామా రామా । లక్ష్మిమనోహర
రామా రామా
సుందరవదనా రామా రామా । సూక్ష్మస్వరూపా
రామారామా ॥

దశరథ పుత్రులును, దయాసముద్రులును, రావణుని సంహరించినవారును, రాక్షస వంశమును అంతమొందించిన వారును, లక్ష్మణునిచే సేవింపబడినవారును, లక్ష్మీపతియు, సుందర ముఖము కలవారును, సూక్ష్మ స్వరూపము కలవారును అగు ఓ రామా మీకు వందనము.

183. ఆనందసార కృష్ణ । అమిత దయాపూర్ణ కృష్ణ
సాధుజనాధార కృష్ణ । సద్గుణాలంకార కృష్ణ
సకల భీతిదూర కృష్ణ । సర్వజనానంద కృష్ణ
సర్వజనాధార కృష్ణ । నిఖిలలోకపాల కృష్ణ
వేదాంత వేద్యకృష్ణ । నాదానుమోద కృష్ణ
రాధాసమేత కృష్ణ । రమ్యరూపధారి కృష్ణ
వనమాలాధారి కృష్ణ । ఘనమేఘశ్యామ కృష్ణ
సనకాదివినుత కృష్ణ । కైవల్యధామ కృష్ణ ॥

ఆనంద సముద్రులును, అమిత దయ కలవారును, సాధు జనులను రక్షించువారును, సద్గుణములను అలంకారములతో కూడినవారును, భయములన్నిటిని తొలగించువారును, జను లందఱికిని ఆనందమును గొలుపువారును, సర్వులకు ఆధార

మైనవారును, లోకము లన్నింటిని పాలించువారును, వేదాంతము ద్వారా తెలిసికొనబడువారును, ప్రణవనాదమును ఆమోదించువారును, రాధాసమేతులును, సుందరరూపులును, పుష్పమాలను ధరించినవారును, మేఘవర్ణము కలవారును, సనకాది ఋషులచే స్తుతింపబడువారును, మోక్షస్థానమై అలరువారును అగు ఓ కృష్ణా! మీకు నమస్కారము.

(వినుత = స్తుతింపబడిన)

184. రామచంద్రా రఘువీర రామచంద్రా రణధీర
రామచంద్రా రఘునాథ రామచంద్రా జగన్నాథ
రామచంద్ర మమబంధో । రామచంద్ర దయాసింధో
రామచంద్ర రఘురామ । రామచంద్ర పరంధామ ॥

రఘుకుల వీరులును, యుద్ధమందు ధీరులై వర్తించు వారును, జగత్తునకు ప్రభువును, నాయొక్క బంధువును, దయాసముద్రులును, పరంధాములై (మోక్షసాధనమై) వెలయువారు నగు ఓ రామచంద్రా! మీకు వందనము.

(మమ = మాయొక్క)

185. శ్రీరఘునందన సీతారమణా । శ్రితజన పోషక మురవైరీ
కారుణ్యాలయ కలుష నివారక । కమలాకాంత మధువైరీ

రఘు కులమున జన్మించినవారును, సీతాపతియు, ఆశ్రయించినవారిని రక్షించువారును, ముర, మధువు అను రాక్షసు

లను సంహరించినవారును, కరుణా నిలయులు, పాపమును తొలగించువారును, లక్ష్మీపతియు అగు ఓ రామా! మీకు నమస్కారము.

(వైరి = శత్రువు)

186. సద్గురుమూర్తీ నమోనమో । సచ్చిదానందా నమోనమో
ఓంకారరూపా నమోనమో । అఖండతేజా నమోనమో
త్రిమూర్తిరూపా నమోనమో । త్రిగుణాతీతా నమోనమో
నిర్మలతేజా నమోనమో । స్వయంప్రకాశా నమోనమో
దైవగుణాకర నమోనమో । తారకవైద్యా నమోనమో
తాపత్రయ హర నమో నమో । తత్త్వస్వరూప నమోనమో
యతిజన వందిత నమోనమో । శాంతి ప్రదాయక నమోనమో
దైవాకార నమో నమో । ధర్మస్థాపక నమో నమో ॥

సద్గురు దేవులును, సచ్చిదానంద మూర్తియు, ఓంకార రూపులును, పవిత్ర అఖండ తేజస్సుతో కూడియున్నవారును, త్రిమూర్తి రూపులును, త్రిగుణాతీతులును, స్వయంప్రకాశ స్వరూపులును, దైవగుణములకు ఆటపట్టు అయినవారును తారకము ద్వారా సంసార రోగమునకు వైద్యము గావించువారును తాపత్రయమును పోగొట్టువారును, ఆత్మతత్త్వ స్వరూపులును, యతులచే నమస్కరింపబడువారును, శాంతి నొసంగువారును, దైవాకారము కలవారును, ధర్మమును

స్థాపించువారును అగు ఓ రామా! ఓ కృష్ణా మీకు మరల మరల నమస్కారము.

187. శంకర శివా శంకర శివా । శంభో మహాదేవ శంకర శివా
కాశీపతే వారణాసీపతే । గంగాజటాజూట గౌరీపతే

కాశీనాథులును, జటాజూటమందు గంగ కలవారును, పార్వతీ పతియు అగు ఓ శివా! శంకర! మహాదేవా! మీకు వందనము.

188. రాధాకృష్ణా హరి గోవిందా । రుక్మిణినాథా హరి గోవిందా
నందకుమారా హరి గోవిందా । నవనీతచోరా హరి గోవిందా
పాండురంగా హరి గోవిందా । పండరినాథా హరి గోవిందా
శ్రీనివాసా హరి గోవిందా । శ్రీవేంకటేశా హరి గోవిందా ॥

రాధాపతియు, రుక్మిణి వల్లభుడును, నందుని కుమారులును, వెన్నను అపహరించినవారును అగు ఓ కృష్ణా! హరీ! గోవిందా! పాండురంగా! పండరినాథా! శ్రీనివాసా! శ్రీ వేంకటేశా! మీకు వందనము.

(నవనీతము = వెన్న)

189. శంకర శంకర మహాదేవా । పతితపావన మహాదేవా
దీనదయాళో మహాదేవా । దీనోద్ధరణా మహాదేవా
నీలకంఠా మహాదేవా । గంగాధర హర మహాదేవా ॥

పతితులను పవిత్ర మొనర్చువారును, దీనుల యెడల దయకలవారును, వారలను ఉద్ధరించువారును, నీలకంఠులును,

గంగను ధరించినవారును అగు ఓ శివా! మహాదేవా! శంకరా! హరా! మీకు నమస్కారము.

190. గిరిధారీ జై గిరిధారీ । మీరాకే ప్రభు గిరిధారీ
కుంజవిహారీ కృష్ణ మురారీ । శాంతి విహారీ గిరిధారీ
మురళీమోహన గిరిధారీ । ముకుంద కృష్ణగిరిధారీ ॥

గోవర్ధన పర్వతమును ఎత్తినవారును, మీరాబాయికి ప్రభువును, వన విహారము సలుపువారును, మురయను రాక్షసుని జయించినవారును, శాంతి కలవారును, మురళీగాన ప్రియులును అగు ఓ కృష్ణా! ముకుందా! మీకు వందనము.

191. గోపాలా గోపాలా । గోకుల నందన గోపాలా
రాధాలోలా గోపాలా । రాధామాధవ గోపాలా
నందకుమారా గోపాలా । విజయగోపాలా గోపాలా ॥

గోకులమందు ఉండువారును, రాధాపతియు, నందుని కుమారులును, వెన్నను అపహరించినవారును, విజయవంతులును అగు ఓ కృష్ణా! గోపాలా! మీకు నమస్కారము.

192. నందనందనా గోవిందా । నవనీతచోరా గోవిందా
భక్తవత్సలా గోవిందా । భాగవతప్రియ గోవిందా
వేణువిలోలా గోవిందా । విజయ గోపాలా గోవిందా
కృష్ణా రామా గోవిందా । రామా కృష్ణ గోవిందా ॥

నందకుమారులును, నవనీత (వెన్న) చోరులును, భక్తవత్సలురును, భక్తజన ప్రియులును, వేణుగాన ప్రియులును అగు కృష్ణా! రామా! గోవిందా! మీకు వందనము.

(నవనీతము = వెన్న)

193. ఓంశివ ఓంశివ ఓంకారా శివ । ఉమామహేశ్వర తవ శరణం
నమామి శంకర భవాని శంకర । గిరిజా శంకర తవ శరణం
భవాని శంకర మృడాని శంకర । పరాత్పరా శివ తవ శరణం
గౌరీశంకర మృడాని శంకర । శంభో శంకర తవ శరణం ॥

ఓంకార స్వరూపులును, పార్వతీపతియు, పరాత్పరులును అగు ఓ శివా! శంభూ! మీ పాదములను ఆశ్రయించుచున్నాను.

(మృడాని = పార్వతి)

194. కరుణాసాగర పాహిమాం । మురళీమనోహర రక్షమాం
కృష్ణమురారీ పాహిమాం । నందనందనా రక్షమాం
యదుకుల దీపక పాహిమాం । మునిజనవందిత రక్షమాం
సద్గురురూపా పాహిమాం । సచ్చిదానందా రక్షమాం
ఆపద్బాంధవ పాహిమాం । ముక్తిదాయకా రక్షమాం ॥

కరుణా సముద్రులును, మురళి వాయించుచు మనోహరముగనున్న వారును, మురయను రాక్షసుని సంహరించిన

వారును, నందుని కుమారులును, యదుకులమును ప్రకాశింప జేయువారును, మునులచే నమస్కరింపబడువారును, సద్గురు రూపులును, సచ్చిదానంద స్వరూపులును, ఆపత్తులందు కాపాడువారును, ముక్తి నొసంగువారును అగు ఓ కృష్ణా! నన్ను రక్షింపుడు! మీకు నమస్కారము.

195. శ్రీరామ జయ రామ ! జయ జయ రామా
జయ జయ రామా జానకి రామా
జయ సీతారామా జయ రఘు రామా
అయోధ్యరామా ఆనందరామా
దశరథ రామా జగదభిరామా
పావన రామా పాలక నామా
సీతారామా శ్రితగుణధామా
దశరథరామా రణబల భీమా ॥

సీతాపతియు, అయోధ్యావాసియు, ఆనంద రూపులును, దశరథుని కుమారులును, లోకమంతటికిని ప్రియులును, పవిత్రులును, జగత్తును పాలించువారును, సద్గుణములకు నిలయులును. యుద్ధమందు మహాశూరులును అగు ఓ రామా! మీకు నమస్కారము.

(రణము = యుద్ధము)

196. ఓం శివ ఓం శివ పరాత్పరా శివ
ఓంకారా శివ తవ చరణం

నమామి శంకర భవాని శంకర
ఉమామహేశ్వర తవ చరణం ॥

పరాత్పరులును, ఓంకార రూపులును, పార్వతీపతియు అగు ఓ శివా! మీకు నమస్కారము.

197. కృష్ణం భజే రాధా కృష్ణం భజే । గోపీవల్లభ కృష్ణంభజే
యదుకుల దీపక కృష్ణంభజే । శ్యామసుందరా కృష్ణంభజే
దేవకీనందన కృష్ణం భజే । కుంజవిహారీ కృష్ణం భజే
రాధారమణా కృష్ణం భజే । విశ్వాధారా కృష్ణం భజే ॥

రాధాపతియు, గోపికా వల్లభుడును, యదు వంశమును ప్రకాశింప జేయువారును, శ్యామవర్ణము కలిగి సుందరముగ ఉన్నవారును, దేవకీ పుత్రులును, వనమందు విహరించువారును, ప్రపంచమునకు ఆధారభూతులును అగు శ్రీ కృష్ణుని నేను భజించుచున్నాను.

(భజే = భజించుచున్నాను, వల్లభుడు = భర్త, కుంజము = వనము)

198 గోవింద కృష్ణ జయ్ । గోపాల కృష్ణ జయ్
పాండురంగ కృష్ణ జయ్ । పండరినాథా కృష్ణ జయ్
వేణువిలోలా కృష్ణ జయ్ । విజయ గోపాలా కృష్ణ జయ్
అనాథనాథ కృష్ణ జయ్ । దీనబంధో కృష్ణ జయ్ ॥

వేణుగాన ప్రియులును, విజయవంతులును, దీనులను రక్షించువారును, అనాథులను కాపాడువారును, పాండురంగ

డును, పండరినాథుడును, గోపాలుడును అగు కృష్ణునకు జయ మగుగాక ! వారికి నమస్కారము.

199. మందర గిరిధర గోవిందా । వైకుంఠాధిప గోవిందా
కమలా వల్లభ గోవిందా । కరిరాజ ప్రియ గోవిందా
కంబుగ్రీవా గోవిందా । కంజవిలోచన గోవిందా
కనకాంబరధర గోవిందా । కౌస్తుభభూషణ గోవిందా
మాయాతీతా గోవిందా । మన్మథ జనకా గోవిందా
భక్తవత్సలా గోవిందా । భాగవత ప్రియ గోవిందా
భరత సహోదర గోవిందా । భద్రాద్రివాసా గోవిందా

మందర పర్వతమును యెత్తినవారును, వైకుంఠమునకు అధిపతియు, లక్ష్మీపతియు, గజేంద్రునకు ప్రియులును, శంఖమును బోలిన కంఠము కలవారును, తామర పువ్వులవంటి నేత్రములు కలవారును బంగారు వర్ణముగల వస్త్రములను ధరించినవారును, కౌస్తుభమణి భూషణము కలవారును, మాయాతీతులును, మన్మథుని తండ్రియు, భక్తవత్సలురును, భక్తులకు ప్రియులును, భరతుని సోదరులను, భద్రాద్రివాసులును అగు రామా ! మీకు నమస్కారము.

(కంబుగ్రీవుడు = శంఖమువంటి కంఠము కలవాడు, కరి = ఏనుగు, కనకాంబరము = బంగారు వర్ణముగల వస్త్రము)

200. అఖిలాండేశ్వరి నమో నమో । ఆదిపరాశక్తి నమో నమో
రాజరాజేశ్వరి నమో నమో । శ్రీభువనేశ్వరి నమో నమో

ఓం జగజ్జననీ నమో నమో । ఓంకారేశ్వరి నమో నమో
త్రిలోక జనని నమో నమో । దేవిమహేశ్వరి నమోనమో
శక్తి మహేశ్వరి నమో నమో । దుర్గాసరస్వతి నమోనమో
అన్నపూర్ణేశ్వరి నమోనమో । అంబపరమేశ్వరి నమోనమో॥

సమస్త ప్రపంచమునకు దేవియు, ఆదిపరాశక్తియు రాజరాజేశ్వరియు, భువనేశ్వరియు, జగత్తునకు తల్లియు, ఓంకార స్వరూపిణియు, శక్తి రూపిణియు, దుర్గా, సరస్వతీ స్వరూపిణియు, అన్నపూర్ణేశ్వరియు అగు ఓ తల్లీ! దేవీ! పరమేశ్వరీ! మీకు మరల మరల నమస్కారము.

(జనని = తల్లి, త్రిలోకము = ముల్లోకములు, అంబ = తల్లి.

201. మాధవ కేశవ నారాయణా
శ్రీరమణా వేదపారాయణా
భవ భయ హరణా నారాయణా
భువన భరణా నారాయణా ॥

వేదవేద్యులును, సంసార భయమును పోగొట్టువారును, ముల్లోకములను భరించువాగును అగు నారాయణా! మాధవా! కేశవా ! లక్ష్మీపతీ ! మీకు వందనము.

(భవభయము = సంసార భయము)

202. రామరామ రఘురామ పరాత్పర । రాజలలామా రణధీరా
దానవ మర్దన దశరథ నందన । తాపసరంజన ధర్మగుణా
తాపవిదారణ తత్త్వ విచారణ । శాంతి విధాయక తత్త్వనిధే
జానకి నాయక సర్వవిధాయక । సజ్జన రక్షక సౌఖ్యప్రదా॥

రఘుకులమందు జన్మించినవారును, పరాత్పరులును, రాజశ్రేష్ఠులును, యుద్ధమందు ధీరులును, రాక్షసులను సంహారించువారును, దశరథుని పుత్రులును, తాపసులను సంతోషపఱచువారును, ధర్మగుణములు కలవారును, సంసార తాపమును పోగొట్టువారు, తత్త్వవిచారణ సలుపువారును, శాంతిని నెలకొల్పువారును, తత్త్వనిలయులును, సీతాపతియు, సమస్తమును నిర్వహించువారును, సజ్జనులను రక్షించువారును, సుఖమును కలుగజేయువారును అగు ఓ రామా! మీకు నమస్కారము.

(లలాముడు = శ్రేష్ఠుడు, దానవులు = రాక్షసులు)

203. ఓం నమో భగవతే వాసుదేవాయ
వాసుదేవ వాసుదేవ వాసుదేవాయ
వాసుదేవాయ వైకుంఠాయ
వైకుంఠాయ చిద్విలాసాయ॥

వసుదేవుని కుమారులును, భగవత్స్వరూపులును, వైకుంఠవాసియు, చిత్స్వరూపులును అగు శ్రీ కృష్ణునకు నమస్కారము.

204. గురు మహరాజ్ గురు మహరాజ్ । పరబ్రహ్మ శ్రీ గురు
మహరాజ్
పావనరూపా గురు మహరాజ్ । పరమానందా గురు
మహరాజ్
పతితపావనా గురు మహరాజ్ । పాపవినాశక గురు
మహరాజ్
శక్తిదాయకా గురు మహరాజ్ । ముక్తిదాయకా గురు
మహరాజ్
సచ్చిదానందా గురు మహరాజ్ । సద్గురురూపా గురు
మహరాజ్॥

పరబ్రహ్మస్వరూపులును, పవిత్రులును, పరమానందయుక్తులును, పతితులను పావనము చేయువారును, పాపమును నశింపజేయువారును, శక్తి నొసంగువారును, ముక్తిదాతయును, సచ్చిదానంద స్వరూపులును, సద్గురువును అగు ఓ గురుదేవా! మీకు నమస్కారము.

205. రాధామాధవ జయ గోవిందా । మురళీ మనోహర
జయ గోపాలా
హే మధుసూదన హే యదునందన । యదుకుల భూషణ
గిరిధారీ
పావనచరణా పాపనివారణ । త్రిభువన పాలకగోపాలా॥

రాధాపతియు మురళితో గూడి మనోహరముగ నున్న వారును, యదుకుల శ్రేష్ఠులును, గోవర్ధన పర్వతమును యెత్తినవారును, పవిత్ర పాదములు కలవారును, ముల్లోకములను పాలించువారును అగు గోపాలా! గోవిందా! మధుసూదనా! కృష్ణా! మీకు వందనము.

206. భజరే శ్రీరామం । మానస భజరే శ్రీరామం
సీతారామం చిన్మయ ధామం । శ్రీతులసీదళ శ్రీకరధామం
శ్యామలగాత్రం సుగుణచరిత్రం । పావనరూపం దివ్య ప్రభావమ్ ॥

ఓ మనస్సా! సీతాపతియు, చిన్మయ స్వరూపులును, తులసీ దళములందు వసించువానికి పవిత్రతను చేకూర్చు వారును, శ్యామవర్ణ శరీరులును, సుగుణ యుక్తులును, సచ్చరిత్రులును, పవిత్ర స్వరూపము కలవారును, దివ్య ప్రభావ సమన్వితులును అగు శ్రీరాముని భజింపుము.

(భజరే=ఓయీ భజింపుము, ధామము=నివాసము)

207. ఇందిరేశా గోవిందా । ఇందుముఖా గోవిందా
పక్షివాహన గోవిందా । పన్నగ శయనా గోవిందా
సాధువందిత గోవిందా । సాధువత్సలా గోవిందా
కమల నయనా గోవిందా । కోమలాంగా గోవిందా
భక్తబాంధవా గోవిందా । పాపవినాశక గోవిందా
సచ్చిదానందా గోవిందా । సజ్జన సేవిత గోవిందా ॥

లక్ష్మీపతియు. సుందర ముఖము కలవారును, గరుడ వాహనులును, శేషశాయియు, సాధు సజ్జనులచే నమస్కరింపబడువారును, వారియెడల వాత్సల్యము కలవారును, కమల నేత్రులును, కోమలములైన అవయవములు కలవారును, భక్తవత్సలురును, పాపములను పోగొట్టువారును, సచ్చిదానంద స్వరూపులును, సజ్జనులచే సేవింపబడువారును అగు ఓ గోవిందా! మీకు నమస్కారము

(ఇందిరేశుడు = లక్ష్మీపతి, ఇందుముఖుడు = చంద్రుని వలె సుందరమైన ముఖము కలవారు. పన్నగము=సర్పము, నయనము = నేత్రము.)

208 శ్రీగురు జయ గురు । జయ జయ సద్గురు
ఓం గురు ఓం గురు ! ఓంకారా గురు ॥

ఓంకార స్వరూపులును, సచ్చరిత్రులును, జ్ఞానలక్ష్మి సమన్వితులు అగు గురుదేవునకు నమస్కారము.

209. నమః పార్వతీ పతయే హరహర । మహాదేవ శంభో
ఢక్కాడమరుక డిండిమలోచన । శూలపాణీ డమరుకనాథా
గజచర్మాంబరకామితదాతా । భస్మవిలోలా భవభయనాశన
నందివాహన నాగభూషణా । సచ్చిదానందా ఆత్మనివాసీ ॥

పార్వతీ పతియు, డమరుకమును మ్రోగించువారును, విశాల నేత్రులును, చేతియందు శూలము కలవారును, ఏనుగు

చర్మమును ధరించినవారును, కోరినది యిచ్చువారును, భస్మము పూసికొనినవారును, సంసార భయమును పోగొట్టువారును, నందివాహనులును, సర్పములు భూషణములుగ కలవారును, సచ్చిదానంద స్వరూపులును, ఆత్మయందు నివసించువారును (ఆత్మస్వరూపులును) అగు ఓ శివా! హరా! శంభూ! మహాదేవా! మీకు వందనము.

(లోచనము = కన్ను, పాణి = చేయి, అంబరము = వస్త్రము, కామితము = కోరబడినది, భవము = సంసారము, నాగము = పాము)

210. ఓం ఇతిబ్రహ్మ ఏకాక్షరా। సాధన చతురా ద్వి అక్షరా
యోగాసూత్రా త్రి అక్షరా ॥ మంత్ర రహస్య చతురాక్షరా
పరమ పావన పంచాక్షరా ॥ ఇహపర సాధన షడక్షరా
ఆత్మదర్శనా సప్తాక్షరా ॥ మహదానందా అష్టాక్షరా
మోక్షసాధనా నవాక్షరా ॥ నాదబిందూ దశాక్షరా ॥

ఓంకార రూపమగు పరబ్రహ్మను ఏకాక్షర రూపులును, ఉత్తమ సాధన యను ద్వి అక్షరరూపులును, యోగసూత్రములను త్రి అక్షర రూపులును, మంత్రరహస్యమను చతురాక్షర రూపులును, పరమ పవిత్రతయను పంచాక్షర రూపులును, ఇహపర సాధనములను షడక్షర రూపులును, ఆత్మదర్శమును సప్తాక్షర రూపులును, మహదానందమును అష్టాక్షర రూపులును, మోక్షసాధనయను నవాక్షర రూపులును, నాద

బిందువులను దశాక్షర రూపులను అగు ఓ పరమాత్మా! మీకు నమస్కారము.

(ఏక = ఒకటి, ద్వి = రెండు, త్రి = మూడు, చతుర = నాలుగు, పంచ = ఐదు, షట్ = ఆరు, సప్త = ఏడు, అష్ట = ఎనిమిది, నవ = తొమ్మిది, దశ = పది.)

211. కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణనామ సంకీర్తనం
కృష్ణ రామ వాసుదేవ భక్తి ముక్తిదాయకం
రుక్మిణీ మనోహరం సకలలోక రక్షకం
నారదాది గేయమాన పుణ్యనామం కీర్తనం॥

కృష్ణ, రామ, వాసుదేవ అను భగవన్నామముల యొక్క సంకీర్తనము భక్తిని, ముక్తిని కూడ కలుగజేయును. అట్టి సంకీర్తనము రుక్మిణీ దేవికి చాల యిష్టము; ముల్లోకములందలి జనులను అది రక్షించును. నారదాదులు అట్టి కీర్తనమును గావించుచుందురు. అయ్యది మహాపుణ్యమును కలుగజేయును.

(దాయకము = ఇచ్చునది, గేయామానము = గానము చేయబడినది)

212. రామం రామం రఘు రామం
భక్తకల్పతరు హరి రామం
భార్గవ రామం తారక నామం

సత్యనిరంజన సత్యావతారా
జ్ఞాననిరంజన జ్ఞానావతారా
ధర్మనిరంజన ధర్మావతారా
కేశవ మాధవ హరి నారాయణ
మానవ భూషణ మానసరంజన
భక్తవత్సలా భాగవతప్రియ
సచ్చిదానందా సత్యప్రతిజ్ఞా ॥

రఘుకులమందు జన్మించినవారును, భక్తులను కల్ప వృక్షము వంటివారును, పరశురామావతారమును యెత్తిన వారును, తారకనామము కలవారును, సత్యస్వరూపులును, నిర్మలులును, జ్ఞానస్వరూపులును, ధర్మస్వరూపులును, మానవ శ్రేష్ఠులును, మనస్సును రంజింపజేయువారు, భక్తవత్సలు రును, భక్తప్రియులును, సచ్చిదానంద స్వరూపులును, సత్యమును గూర్చిన ప్రతిజ్ఞ కలవారును అగు ఓ రామా! హరీ! కేశవా! మాధవా! నారాయణా! మీకు నమస్కారము.

(తరు = వృక్షము, భార్గవుడు = పరశురాముడు)

213. వందే ముకుందం వందేఽరవిందం
శోభిత బింబం రాధాచంద్రం
పాపవినాశం జన్మవిదూరం
క్షమాశీలం సుగుణా శీలం
గీతావినోదం సచ్చిదానందమ్ ॥

ముకుందుడును, కమలనేత్రులును, శోభించురూపము కలవారును, సౌందర్యవతియైన రాధయొక్క పతియు, పాపమును పోగొట్టువారును, జన్మరహితులును, ఓర్పు కలవారును, సుగుణవంతులును, గీతాప్రబోధకులును, సచ్చిదానంద స్వరూపులును అగు శ్రీకృష్ణునకు, ముకుందునకు వందన మాచరించుచున్నాను!

(అరవిందము = కమలము, వందే = నమస్కరించుచున్నాను.)

214. భక్తవత్సలా సాంబశివా। భవభయ మోచన సదాశివా
పావనరూపా సాంబశివా। పార్వతి రమణా సదాశివా
పంకజలోచన సాంబశివా। పతితపావన సదాశివా
త్రినేత్రధారీ సాంబశివా। త్రిశూలధార సదాశివా
శివ శివ శంకర సాంబశివా; హర హర శంకర సదాశివా ॥

భక్తులయెడల వాత్సల్యము కలవారును, సంసారభయమును పోగొట్టువారును, పవిత్రులును, పార్వతీపతియు, కమలనేత్రులును, పతితులను పవిత్ర మొనర్చువారును, మూడు నేత్రములు కలవారును, త్రిశూలమును ధరించినవారును అగు శివా! సాంబశివా! శంకరా! సదాశివా! మీకు నమస్కారము.

(భవ = సంసారము, పంకజవల్లి = కమలము)

215. ఓమ్ నమో భగవతే వేంకటేశాయ
వేంకటేశాయ శ్రీనివాసాయ
శ్రీనివాసాయ నారాయణాయ
నారాయణాయ మోక్షరూపాయ ॥

ఓంకార స్వరూపులును, సాక్షాత్ భగవంతుడును, మోక్షరూపులును, నారాయణమూర్తియు అగు శ్రీనివాసులకు, వేంకటేశ్వరులకు నమస్కారము.

216. శ్రీకృష్ణ చైతన్య ప్రభు నిత్యానంద
హరే రామ హరే కృష్ణ రాధే గోవింద
శ్రీరామ శ్రీకృష్ణ హరి భక్తపాలా
హరే రామ హరే కృష్ణ లక్ష్మీహృల్లోలా
శ్రీరామ శ్రీకృష్ణ భువనైకపాలా
హరే రామ హరే కృష్ణ ఆనందలోలా
శ్రీకేశవాచ్యుత హరీ మోక్షమూలం
హరే రామ హరే కృష్ణ వేదాంతమూలం
గోవింద గోపాల సుగుణాలవాలం
హరే రామ హరే కృష్ణ శ్రీచిత్తలోలం
గోవర్ధనోద్ధార హరిగోపబాలా
హరే రామ హరే కృష్ణ జయగోపబాలా
శ్రీకృష్ణ గోవింద హరే మురారే
హే నాథ నారాయణ వాసుదేవ ॥

చైతన్య స్వరూపులును, జగత్తునకు ప్రభువును, నిత్యానంద రూపులును, రాధాపతియు, భక్తులను కాపాడువాడును, లక్ష్మీహృదయవాసియు, లోకములను పాలించువాడును, ఆనంద స్వరూపులును, వేదాంతమునకు మోక్షమునకు మూలభూతులును, సుగుణములకు నిలయములును, గోవర్ధన పర్వతమును యెత్తినవాడును, గోపబాలుడును, మురయను రాక్షసుని సంహరించినవాడును అగు కృష్ణా! వాసుదేవా! గోవిందా! అచ్యుతా! హరీ! రామా! నారాయణా! మీకు నమస్కారము.

(ఆలవాలము = స్థానము)

217. ఆంజనేయ వీరా। హనుమంత శూరా
వాయుకుమారా। వానర ధీరా
శ్రీరామ దూత। జయ హనుమంతా ॥

వీరులును, వాయుపుత్రులును, వానర ధీరులును, శ్రీరాముని దూతయు అగు ఆంజనేయా! హనుమంతా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

218. జయగురుదేవా జయగురుదేవా। జగద్గురూత్తమ
జయగురుదేవా
జగదుద్ధారక జయగురుదేవా। జ్ఞానప్రదాయక
జయగురుదేవా

పరమదయాకర జయగురుదేవా । ప్రేమావతారా
జయగురుదేవా ॥

ఉత్తమ జగద్గురువులును, లోకోద్ధారకులును, జ్ఞానము నొసంగువారును, మిగుల దయ కలవారును, ప్రేమస్వరూపులును అగు గురుదేవా! మీకు జయమగుగాక! మీకు వందనము.

219. కృష్ణం భజే శ్యామ కృష్ణం భజే । కృష్ణం భజే బాల
కృష్ణం భజే
బృందావనాధీశ కృష్ణం భజే । నందాత్మజానంద కృష్ణం భజే
రాధామనోహర కృష్ణం భజే । సాధుజనోద్ధార కృష్ణం భజే
నిలమేఘశ్యామ కృష్ణం భజే । నిత్యనిరంజన కృష్ణం భజే ॥

నీలమేఘమువంటి శ్యామవర్ణము కలవారును, బృందావనమునకు అధిపతియు, నందుని కుమారులును, రాధాప్రియులును, సాధుజనులను ఉద్ధరించువారును, నిత్యులును అగు కృష్ణుని భజించుచున్నాను.

(భజే = భజించుచున్నాను)

220 రాధా కృష్ణా కుంజవిహారీ
మురళీధర గోవర్ధనధారీ
శంఖ చక్ర పీతాంబరధారీ
కరుణాసాగర కృష్ణ మురారీ

కృష్ణమురారీ కేశవమురారీ
మాధవ మధుసూదన మురారీ ।

రాధాపతియు, వనమందు విహరించువారును, మురళి వాయించువారును, గోవర్ధన పర్వతమును యెత్తినవారును, శంఖచక్రములను, పసుపు వస్త్రములను ధరించినవారును, కరుణా సముద్రులును. ముర మధువు అను రాక్షసులను సంహరించినవారును అగు శ్రీకృష్ణునకు నమస్కారము.

221. నందివాహనా పరమేశా । నాగభూషణా విశ్వేశా
చంద్రశేఖరా గౌరీశా । గంగాధర హర జగదీశా
గౌరి మనోహర విశ్వేశా । కైలాసవాసా సర్వేశా
నీలకంఠా పరమేశా । మూలాధారా దేవేశా
జ్యోతి స్వరూపా విశ్వేశా । విభూతి మందర పరమేశా
నటన మనోహర సర్వేశా ॥ పార్వతి రమణా మహదేవా

నంది వాహనముగ గలవారును, సర్పములు భూషణములుగ గలిగియున్నవారును, పరమేశ్వరులును, జగదీశ్వరులును, శిరస్సుపై చంద్రుడు కలవారును, పార్వతీపతియు, కైలాసవాసులును, నీలకంఠులును, జగత్తునకు ఆధారభూతులును, దేవతలకు ప్రభువును, జ్యోతి స్వరూపులును, విభూతిని ధరించినవారును, సుందరులును, నృత్యము సలుపుచు

మనోహరముగ నుండువారును అగు ఓ శివా! మహాదేవా! మీకు వందనము.

(నాగము = సర్పము, నటనము = నృత్యము)

222. హర హర మహాదేవ శంభో ॥ కాశీవిశ్వనాథ గంగే
శంకర శంకర జగద్గురో ॥ ఆపద్బాంధవ జగత్ప్రభో ॥

కాశీ విశ్వనాథుడును, గంగాధరుడును, జగద్గురువులును ఆపత్తులందు రక్షించువారును అగు శివా! హరా! మహాదేవా! శంభూ! ప్రభూ! మీకు నమస్కారము,

223. జయ జయ సీతారాం ॥ జయజయ రఘురామ్
జయ జయ పావనరాం ॥ జయ జయ హనుమాన్ ॥

సీతాపతియు, రఘుకులమందు జన్మించినవారును, పవిత్రులును అగు రామునకు జయమగుగాక! మఱియు హనుమంతునకు జయమగుగాక!

224. హర ఓం హర ఓం హర హర ఓమ్
శివ ఓం శివ ఓం శివ శివ ఓమ్
భవ ఓం భవ ఓం భవ భవ ఓమ్
శంభు ఓం శంభు ఓం శంభు శంభు ఓమ్
రుద్ర ఓం రుద్ర ఓం రుద్ర రుద్ర ఓమ్
శర్వ ఓం శర్వ ఓం శర్వ శర్వ ఓమ్ ॥

ఓంకార స్వరూపులగు హరునకు నమస్కారము. శివునకు, ఈశ్వరునకు, శంకరునకు నమస్కారము, రుద్రునకు, శర్వునకు నమస్కారము.

(శర్వుడు = ఈశ్వరుడు)

225. హర హర హర హర హరాయ నమ ఓం
శివ శివ శివ శివ శివాయ నమ ఓమ్
హర ఓం హర ఓం హరాయ నమ ఓం
శివ ఓం శివ ఓం శివాయ నమ ఓమ్ ॥

ఓంకార స్వరూపులైన శివునకు, హరునకు వందనము.

226. అయోధ్యవాసీ రామనమో ॥ గోకులవాసీ కృష్ణనమో
వైకుంఠవాసీ విష్ణు నమో ॥ కైలాసవాసీ శర్వనమో

అయోధ్యవాసియగు రామునకు నమస్కారము. గోకులవాసియగు కృష్ణునకు నమస్కారము. వైకుంఠవాసియగు విష్ణువునకు నమస్కారము. కైలాసవాసియగు శివునకు నమస్కారము

227. దశరథ నందన రామహరే । దేవకి తనయా కృష్ణహరే
కౌసల్యా సుత రామ హరే ॥ యశోద నందన శ్యామహరే
జానకి జీవన రామ హరే ॥ రాధామోహన శ్యామహరే
జయ జయ రాఘవ రామహరే ॥ జయ జయ మాధవ శ్యామ హరే
జానకిరామా రామహరే ॥ రాధాకృష్ణా శ్యామహరే ॥

దశరథ పుత్రులును, కౌసల్యా తనయులును, సీతా పతియు, శ్రీహరియొక్క అవతారమును అగు రామునకు నమస్కారము. అట్లే దేవకీ పుత్రులును యశోద సుతుడును, రాధాపతియు, శ్యామవర్ణము కలవారును, మాధవుడును, శ్రీహరియొక్క అవతారము అగు కృష్ణునకు నమస్కారము.

(సుతుడు, తనయుడు = కుమారుడు)

228. దుఃఖనివారిణిదుర్గా జైజై ॥ కాలవినాశిని కాళి జైజై
ఉమా రమా సరస్వతీ జై జై ॥ రాధారుక్మిణి సీతాజైజై
వాణీవీణాపాణీ జై జై ॥ వాణీ వీణావల్లరి జైజై ॥

దుఃఖమును పోగొట్టువారగు దుర్గాదేవికి జయమగుగాక! కాలాతీత యగు కాళికాదేవికి జయమగుగాక! పార్వతీ, లక్ష్మీ, సరస్వతులకు జయమగుగాక! రాధా, రుక్మిణులకు జయమగుగాక! వీణను చేతియందు ధరించిన సరస్వతీ దేవికి నమస్కారము.

(పాణి = చేయి, వల్లరి = లేత తీగె)

229. దత్తం భజే గురుదత్తం భజే
అత్రి అనసూయ పుత్ర దత్తం భజే
దత్తం భజే అవధూతం భజే
అత్రిముని పుత్ర గురుదత్తం భజే ॥

గురుదేవులును, అత్రి, అనసూయల కుమారులును, అవధూతయు అగు దత్తాత్రేయులను భజించుచున్నాను

(భజే = భజించుచున్నాను.)

230. కృష్ణ కృష్ణా ముకుంద జనార్దనా
కృష్ణ గోవింద నారాయణా హరే
అచ్యుతానంద గోవింద మాధవా
సచ్చితానంద నారాయణా హరే
కృష్ణ వాసుదేవ హరి నారాయణా ॥

కృష్ణా! ముకుందా! జనార్ధనా! గోవిందా! నారాయణా! హరీ! అచ్యుతా! అనంతరూపా! మాధవా! సచ్చిదానందా! వాసుదేవా! మీకు నమస్కారము.

231. జైజై విఠలా పాండురంగా ॥ జయ హరి విఠలా పాండురంగా
విఠలా విఠలా పాండురంగా ॥ జయ హరి విఠలా పాండురంగా

విఠల దేవుడును, హరియు అగు పాండురంగనికి జయమగుగాక!

232. నందలాలా యదునందలాలా ॥ బృందావన గోవిందలాలా
రాధాలోలా నందలాలా ॥ రాధామాధవ నందలాలా
మురళిమనోహర నందలాలా ॥ మునిజనవందిత నందలాలా

గోవిందకృష్ణా నందలాలా ॥ గోలాలకృష్ణా నందలాలా
గోపీకృష్ణా నందలాలా ॥ గోపికనాథా నందలాలా
ఆనందపాలా నందలాలా ॥ అనంతతేజా నందలాలా ॥

నందుని కుమారులును, యదువంశమున జన్మించిన వారును, బృందావన సంచారియు, గోవిందుడును, రాధాపతియు, మురళిని వాయించుచు మనోహరముగ నున్నవారును, మునులచే నమస్కరింపబడు వారును, గోపాలుడును గోపికా నాథుడును, ఆనందరూపులును, అనంత తేజము కలవారును అగు కృష్ణునకు నమస్కారము.

233. అంతర్జ్యోతీ నమో నమో ॥ ఆత్మజ్యోతీ నమో నమో
అఖండజ్యోతీ నమో నమో ॥ జీవనజ్యోతీ నమో నమో
అంతర్యామీ నమో నమో॥ సద్గురుదేవా నమోనమో ॥

అంతర్జ్యోతియు, అఖండ జ్యోతియు, జీవన జ్యోతియు, అంతర్యామియు, సద్గురు స్వరూపమును అగు ఆత్మజ్యోతికి మరల మరల నమస్కారము.

234. జయరఘునందన జయ జయ రామా
జయ జయ రాఘవ జానకి రామా।
నవ నవ కోమల మేఘశ్యామా
దశముఖ మర్దన శ్రీరఘురామా।
జయ జయ రామా జయ రఘురామా
సీతారామా శ్రీరఘురామా।

పశుపతి రంజన పావన నామా
పాప విమోచన సారగ రామా ॥

రఘువంశమున జన్మించినవారును, జానకిపతియు, మేఘ వర్ణముగల నూతన కోమల శరీరము కలవారును, రావణుని సంహరించినవారును, శివుని పూజించినవారును, పవిత్రులును, పాపములను పోగొట్టువారును, ప్రకృతి అతీతమైనవారును అగు రామునకు నమస్కారము.

(నవ = క్రొత్త, దశముఖుడు = రావణుడు, పశుపతి = శివుడు, సారగుడు = సారంగుడు)

235. ఓం గురునాథా । జయ గురునాథా
జయ గురునాథా । జగద్గురునాథా
జగద్గురునాథా । హరి గురునాథా
హరి గురునాథా । శివ గురునాథా
శివ గురునాథా । సచ్చిదానందా ॥

ఓంకార స్వరూపులును, జగద్గురువులును, హరి, శివ స్వరూపులును, సచ్చిదానంద రూపులును అగు గురుదేవునకు వందనము.

236. హేప్రభో ఆనందదాతా । జ్ఞాన్ హమ్ కో ధీజియే
శీఘ్రసారే దుర్గుణోంకో । దూర్ హంసే కీజియే
లీజియే హమ్ కో శరణ్ మే । హమ్ సదాచారీ బనే

బ్రహ్మచారీ ధర్మ రక్షక । ధీరవ్రతధారీ బనే
ప్రేమ్ సే హమ్ గురు జనోంకో నిత్యహీ సేవా కరే
సత్యబోలేఝూట్ త్యాగే । స్నేహ్ అప్ సబ్‌సే కరే
నింద కిస్‌కీ హమ్ కిసీసే । భూల్ కర్ భీ నహకరే
దివ్యజీవన్ హెూ హమారా । తేరాయశ్ గాయాకరే

ఆనందము నొసంగు ఓ ప్రభూ! మాకు జ్ఞానమును ప్రసాదింపుడు. దుర్గుణములను మానుండి త్వరగ పారద్రోలుడు. మమ్ములను మీయొద్దకు చేర్చుకొని శరణ్యమొసంగుడు. మేము సదాచారవంతులుగను, బ్రహ్మచారులుగను, ధర్మరక్షకులుగను, ధీరవ్రతము కలవారముగను అనుగ్రహింపుడు. భక్తితో గురువులకు నిత్యము మేము సేవ చేయుదుముగాక! సత్యము పలుకుదుముగాక! అసత్యమును విడుచుదుముగాక! అందరితో స్నేహము కలిగి యుందుముగాక! పొరపాటున అయినను మేము యెవరిని నిందించకుందుముగాక! మేము దివ్య జీవితమును గడుపుదుము గాక! మఱియు మీయొక్క కీర్తిని గానము చేయుదుముగాక!

(హమ్‌కో = మాకు, దీజియే = ఒసంగుడు, సారే = అన్ని బనే = అగుదుముగాక. ఝూట్ = అసత్యము, భూల్ కర్ = పొరపాటున అయినను, తేరా = నీయొక్క)

జానకి రమణా హరి హరి ఓం । జయ జయ రాఘవ
హరి హరి ఓం
భద్రగిరీశ హరి హరి ఓం ॥ భక్తవత్సలా హరి హరి ఓం

శ్యామ సుందర హరి హరి ఓం । శ్రీరఘునాథా
హరి హరి ఓం
తాపసవేషా హరి హరి ఓం । పావనరామా హరి హరి ఓమ్॥

సీతాపతియు, రఘువంశమున జన్మించినవారును, ఓంకార రూపులును, భద్రాద్రి నివాసులును, భక్తవత్సలురును, శ్యామవర్ణము కలిగియుండి సుందరులుగ నొప్పువారును, తపస్వియొక్క రూపమును ధరించినవారును, పవిత్రులును అగు ఓ రామా! హరీ! మీకు వందనము.

238. హే । మురళిగానలోలా । హే। గోపి గోపపాలా
హే । నందా ముకుందబాలా । హే ! రాధాహృదయలోలా
హే ! విజయ గోపబాలా । హే । భక్త హృదయలోలా
హే ! గీతాగానలోలా । హే ! విశ్వధర్మపాలా ॥

మురళీగాన ప్రియులును, గోపబాలుడును, నందుని కుమారులును, ముకుందుడును, రాధా ప్రియులును, విజయవంతులును, భక్తుల హృదయములందు విహరించువారును, గీతాగాన ప్రియులును. ప్రపంచమున ధర్మము పరిపాలించువారును అగు ఓ కృష్ణా! మీకు వందనము.

239. జయ గురు శంకర గిరిజా రమణా
జయ జయ మంగళ దివ్య స్వరూపా
సురముని వందిత నాగాభరణా
జయ సర్వేశ్వర సరోజ నయనా ॥

గురుస్వరూపులును, పార్వతీపతియు, దివ్యమంగళ స్వరూపము కలవారును, మునులచేతను నమస్కరింపబడు వారును సర్పములు ఆభరణములుగ కలవారును, సర్వేశ్వరులును, కమలనేత్రులును అగు ఓ శంకరా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(గిరిజా=పార్వతి, నాగము=సర్పము, సరోజము=కమలము)

240. నమస్తే నమస్తే మహాదేవ శంభో
నమస్తే నమస్తే ప్రసన్నైక బంధో
నమస్తే నమస్తే దయాసార సింధో
నమస్తే నమస్తే నమస్తే మహేశ ॥
నమస్తే నమస్తే జగజ్జన్మ హేతో
నమస్తే నమస్తే వృషాదీశ కేతో
నమస్తే నమస్తే మహా పుణ్య సేతో
నమస్తే నమస్తే నమస్తే మహేశ ॥
నమస్తే నమస్తే మహా మృత్యుహారిన్
నమస్తే నమస్తే మహా దుఃఖ హారిన్
నమస్తే నమస్తే మహా పాప హారిన్
నమస్తే నమస్తే నమస్తే మహేశ ॥
నమస్తే నమస్తే మహా చంద్రమౌళే
నమస్తే నమస్తే సదా శూలపాణే

నమస్తే నమస్తే సదా శాంత రూపిన్
నమస్తే నమస్తే నమస్తే మహేశ ॥

మహాదేవులును, జనులను ప్రసన్నమొనర్చువారును, లోకబంధువులును, దయాసముద్రులును, ప్రపంచ సృష్టికి కారణభూతులును, జెండాపై యెద్దు చిహ్నము కలవారును, మహా పుణ్యమూర్తులును, మృత్యువును తొలగించి అమృతత్వమును కలుగజేయువారును, దుఃఖమును, పాపమును పోగొట్టువారును, శిరస్సుపై చంద్రుడు కలవారును, చేతియందు శూలమును ధరించినవారును, సదా శాంత స్వరూపము కలవారును అగు ఓ శివా! మహేశ్వరా! మీకు మరల మరల నమస్కారము.

(సింధువు⇒సముద్రము, సేతువు=వారధి, హారిన్=తొలగించువాడవు, పాణి=చేయి)

241. జయ జయ శంకర ఉమాపతే
భక్త జనావన కృపాకరా
హర హర శంకర గౌరీపతే
పాప విమోచన దయాకరా
శివ శివ శంకర గిరిజాపతే
శిష్ట జనావన కరుణాకరా ॥

పార్వతిపతియు, భక్తులను రక్షించువారును, కృపాసముద్రులును, పాపములను పోగొట్టువారును, దయామూర్తు

లును, శిష్టులను రక్షించువారును, కరుణాస్వరూపులును అగు ఓ శంకరా! శివా! మీకు జయమగుగాక! మీకు వందనము.

(ఉమ=పార్వతి, అవనుడు=రక్షించువాడు)

242. భజగోవిందా భజ గోపాలా
భజ మురళీధర నందలాలా
భజ గోవింద భజ గోపాలా
భజ ముకుంద హరి నందలాలా

గోవిందుడును, గోపాలుడును, మురళీగాన ప్రియులును, శ్యామవర్ణయుతులును, నందకుమారులును అగు కృష్ణుని భజింపుము.

243. పరమ కృపాకర హరాహరా
పార్వతి వల్లభ మనోహరా
చంద్రకళాధర హరా హరా
శాంత దయాపర మనోహరా
పన్నగ భూషణ హరా హరా
పరమ దయాకర మనోహరా
పాపవిమోచన హరా హరా
పావన చరితా మనోహరా
హర ఓం హర ఓం! హర హర ఓమ్
శివ ఓం! శివ ఓం! శివ శివ ఓమ్ ॥

కృపాసముద్రులును, పార్వతీ పతియు, మనోహర రూపము కలవారును, శిరస్సుపై చంద్రుడు కలవారును, సర్పములు భూషణములుగ కలవారును, పాపములను పోగొట్టువారును, పవిత్రమగు చరిత్ర కలవారును, ఓంకార స్వరూపులును అగు శివా! హరా! మీకు నమస్కారము.

244. జయ శివ శంకర। జయ ప్రళయంకర
సాంబ సదాశివ। హరా హరా
జయ గంగాధర। జయ బింబాధర
వ్యాఘ్రాంబరధర। సదాశివా ॥

ప్రళయము గావించువారును, గంగను శిరస్సుపై ధరించినవారును, చంద్రశేఖరులును, వ్యాఘ్రచర్మము వస్త్రముగా కలవారును అగు ఓ శివా! పార్వతీపతీ! సదాశివా! మీకు వందనము.

(బింబము = చంద్రబింబము, వ్యాఘ్రాంబరము = పులి చర్మము.)

245. శ్రీరంగ రంగ విఠలే। వేణుగోపాల రంగ విఠలే
పుండరీక విఠలే। పాండురంగ విఠలే
పాండురంగ విఠలే। పండరినాథ విఠలే ॥

పాండురంగా! పండరినాథా! పుండరీకవరదా! వేణుగోపాలా। విఠల్‌దేవా! మీకు జయమగుగాక! మీకు వందనము.

246. బోల్‌తేహీ రామ్ కహెూ । గాతేహీ రామ్ కహెూ
సున్‌తేహీ రామ్ కహెూ । రాం రాం రామ్
పఢ్‌తేహీ రామ్ కహెూ । లిఖ్‌తేహీ రామ్ కహెూ
ఖాతేహీ రామ్ కహెూ । రాం రాం రామ్
పీతేహీ రామ్ కహెూ । జాతేహీ రామ్ కహెూ
ఉట్‌తేహీ రామ్ కహెూ । రాం రాం రామ్ ॥

ఓయీా! మాట్లాడునప్పుడును, పాడునప్పుడును వినునప్పుడును, చదువునప్పుడును, వ్రాయునప్పుడును, తినునప్పుడును, త్రాగునప్పుడును రామ, రామ, రామ అని పలుకుము

(బోల్ = తే = మాట్లాడునప్పుడు, గా తే = పాడునప్పుడు సున్ తే = వినునప్పుడు, పఢ్ తే = చదువునప్పుడు, లిఖ్ తే = వ్రాయునప్పుడు, ఖా తే = తినునప్పుడు, పీ తే = త్రాగునప్పుడు)

247. నటరాజా నటరాజా । నర్తన సుందర నటరాజా
సదంబరాలయ నటరాజా । చిద్ఘన సుందర నటరాజా
చంద్రకళాధర నటరాజా । చారు జటాధర నటరాజా
గణ గణ గణ గణ ఘంటా శివా । గణపతి సేవిత
గౌరీ శివా ॥

నృత్యప్రియులును, నటరాజును, సుందరరూపులును, చిదంబర నివాసులును, చిద్ఘనస్వరూపులును, చంద్రుని శిరస్సుపై కలవారును, మనోహరములైన జడలను ధరించిన

వారును, ఘంటానాద మొనర్చువారును, విఘ్నేశ్వరునిచే సేవింపబడువారును, పార్వతీపతియు అగు ఓ శివా! మీకు నమస్కారము.

(నర్తనము = నృత్యము, చారు = మనోహరమైన)

248. చంద్రశేఖర చంద్రశేఖర । చంద్రశేఖర పాహిమాం
చంద్రశేఖర చంద్రశేఖర । చంద్రశేఖర రక్షమామ్ ॥

చంద్రుని శిరస్సుపై కల ఓ శివా! నన్ను రక్షింపుడు,
(పాహి = రక్షింపుము, చంద్రశేఖరుడు = శివుడు)

249. నారాయణా హరి నారాయణా
నారాయణా శ్రీమన్నారాయణా
నారాయణా లక్ష్మీనారాయణా
నారాయణా సత్యనారాయణా
నారాయణా భక్త నారాయణా
నారాయణా మోక్షనారాయణా
నారాయణం భజ నారాయణం
నారాయణం స్మర నారాయణమ్ ॥

హరీ! లక్ష్మీపతీ! సత్యస్వరూపా! భక్తవత్సలా మోక్షదాయకా! నారాయణా మీకు నమస్కారము. ఓ జనులారా నారాయణునే భజింపుడు.

(భజ = భజింపుము, స్మర = స్మరింపుము.)

అఖండజ్యోతి నమో నమో । ఆనంద జ్యోతీ నమో నమో
జ్యోతి జ్యోతీ నమో నమో । దివ్య జ్యోతీ నమో నమో
అంతర్జోతీ నమో నమో । అనంతజ్యోతి నమో నమో
నిర్మల జ్యోతీ నమో నమో । నిశ్చలజ్యోతీ నమో నమో
పూర్ణజ్యోతీ నమో నమో । పరంజ్యోతీ నమో నమో
జయ జయ జ్యోతీ నమో నమో । మంగళ జ్యోతీ
నమో నమో ॥

అఖండమైన ఆనందమై, జ్యోతులకును జ్యోతియై, దివ్యమై, అంతరంగమై, అనంతమై, నిర్మలమై, నిశ్చలమై, పూర్ణమై, పరమై, మంగళమైనట్టి జ్యోతి స్వరూపమగు పరమాత్మకు జయమగుగాక। అట్టిపరమాత్మకు నమస్కారము.

251 దుర్గా లక్ష్మీ సరస్వతీ । త్రాహి జగన్మాతా
మాం త్రాహి జగన్మాతా ॥

జగత్తునకు తల్లియగు ఓ దుర్గాదేవీ । లక్ష్మీదేవీ । నన్ను రక్షింపుడు.

(త్రాహి=రక్షింపుము, మాం=నన్ను)

252. జయ జయ రామా నమో నమో।జానకి రామా నమో నమో
రఘుకుల భూషణ నమో నమో। రాజారామా నమో నమో
తాపస రంజన నమో నమో.దానవ భంజన నమో నమో
తారక నామా నమో నమో। ధర్మోద్ధారక నమో నమో

వాలీమర్దన నమో నమో। వానర సేవిత నమో నమో
పావన నామా నమో నమో । పట్టాభిరామా నమో నమో
భవ భయ నాశన నమో నమో । భక్తపాలన నమో నమో ॥

సీతాపతియు, రఘుకులమునకు భూషణమువంటివారును రాజశ్రేష్ఠులును, తపస్సులను రక్షించువారును, రాక్షసులను సంహరించువారును, తారకనామము కలవారును, ధర్మమును ఉద్ధరించువారును, వాలిని సంహరించినవారును, వానరులచే సేవింపబడినవారును, పవిత్రనామము కలవారును, పట్టాభిషిక్తులను సంసార భయమును పోగొట్టువారును, భక్తులను కాపాడువారును అగు ఓ రామా! మీకు జయమగుగాక! మీకు మరల మరల నమస్కారము.

(భవము=సంసారము, దానవులు=రాక్షసులు)

253 జగదభిరామా । జానకిరామా
జయ జగవందిత । పట్టాభిరామా
కోమల పదయుగ । కోదండరామా
శ్యామలగాత్ర । శ్రీరఘురామా ॥

జగత్తునకు ప్రీతిపాత్రులైనవారును, సీతాపతియు, సర్వులచే నమస్కరింపబడువారును, పట్టాభిషిక్తులును, కోమల పాదపద్మములు కలవారును, ధనుస్సును గైకొనినవారును,

శ్యామవర్ణ శరీరము కలవాడును, రఘుకుల శ్రేష్ఠులును అగు రామునకు నమస్కారము.

(కోదండము=ధనుస్సు, గాత్రము=శరీరము)

254 అంబా సరస్వతి గౌరి రమామణి
హృదయ నివాసిని బ్రహ్మస్వరూపిణి
పరమ పావనీ పతితోద్ధారిణి
అభయ ప్రదాయిని ఆనందరూపిణి ॥

స్త్రీలలో శ్రేష్టులును, హృదయమందు నివసించు వారును, బ్రహ్మస్వరూపిణులును, పరమ పవిత్రులును, పతితులను ఉద్ధరించువారును, అభయ మొసంగువారును, ఆనంద స్వరూపులును అగు ఓ సరస్వతీ! పార్వతీ! లక్ష్మీ! తల్లులారా! మీకు వందనము.

(రమా=లక్ష్మి)

255. భజ గురుచరణం భజగురుచరణం । భజ గురుచరణం జ్ఞానమతే
అజరామరణం అనుపమతేజం। అవ్యయరూప మఖండిత మచలం
నిత్యం శుద్ధం బుద్ధ మనంతం। సత్యజ్ఞానానంద స్వరూపం
అత్యంతామృతకళ ఆదిత్యం । చిత్తాహ్లాదం పరమ పవిత్రం
తేజోరూపం గురుపద తత్త్వం । సదసద్రూపం సర్వాధారం

లక్షణ శుభంకర నిర్మలసౌఖ్యం । సాక్షి నిత్యం నిజగురు తత్త్వం
హేయం హేయం మరణం జననం। ధ్యేయం నిర్గుణతత్త్వం
వేదాతీతం సద్గురు రూపం । భంగం భంగం పునరపి జననమ్ ॥

ఓ బుద్ధిమంతుడా! జరామరణములు లేనివియు, మహా తేజస్సుతో కూడినవియు, నాశరహితములును, అఖండము లును, అచలములును, నిత్య శుద్ధ, బుద్ధ, అనంతములైనవియు సత్యజ్ఞానానంద స్వరూపము కలవియు, సూర్యుని తేజస్సు కలవియు, మనస్సుకు ఆనందమును గొలుపునవియు, మహా పవిత్రములైనవియు, తేజోరూపములును, తత్త్వజ్ఞానమును కలుగ జేయునవియు, సదసద్రూపములైనవియు, సర్వాధార మైనవియు, శుభలక్షణములు కలవియు, ఉత్తమ సుఖమును కలుగజేయునవియు, సాక్షి రూపములును, నిత్యములును అగు గురుపాదములను భజింపుము. జనన మరణములు విడువ దగినవి. నిర్గుణ పరమాత్మ తత్త్వము ధ్యానింపదగినది. సద్గురు రూపము వేదాతీతమైనది. మరల మరల పుట్టుటను తొలగించుకొనవలెను.

(జరా = ముసలితనము, హేయము = విడువదగినది, భజ = భజింపుము)

256. సీతావల్లభ దాశరథే। దశరథనందన లోకగురో
రావణమర్దన రామనమో। భక్తంతేపరిపాలయమామ్॥

సీతాపతియు, దశరథ కుమారులును, ప్రపంచమునకు గురువును, రావణుని సంహరించినవారును అగు ఓ రామా! మీ భక్తుడనగు నన్ను కాపాడుడు. మీకు నమస్కారము.

(తే = నీయొక్క)

257. ఆత్మారామా ఆనందరమణా
అచ్యుత కేశవ హరినారాయణ
మాధవ మురళీ హరే మురారే
దామోదర శ్రీ దయానిధే ॥

ఆత్మారాములును, ఆనందరూపులును, మురళిని ధరించినవారును, మురయను రాక్షసుని సంహరించినవారును, దయానిధియు అగు ఓ కృష్ణా! అచ్యుతా! కేశవా! హరీ! నారాయణా! మాధవా! దామోదరా! మీకు వందనము.

258. వందే కృష్ణం నందకుమారం। నందకుమారం నవనీతచోరం
రాధాహృదయాంభోజ విహారం। రాజిత బృందావన సంచారం
బంధవిదూరం భవభయహరం। సౌందర్యసారం శ్యామ శరీరం॥

నందుని కుమారులును, వెన్నను అపహరించినవారును రాధా హృదయ కమలమునందు విహరించువారును, బృందావనమందు సంచరించుచు శోభించువారును, సంసారబంధమును పోగొట్టువారును, మహాసుందరులును, శ్యామవర్ణముకల శరీరమును ధరించినవారును అగు ఓ కృష్ణా! మీకు నమస్కారము.

(వందే = నమస్కరించుచున్నాను, అంభోజనము = కమలము, రాజితము = ప్రకాశింపబడినది.)

259. జిస్ హాల్ మే జిస్ దేశ్ మే జిస్ వేష్ మే రహో
రాధారమణ రాధారమణ రాధారమణ కహో
జిస్ కామ్‌మే జిస్ ధామ్‌మే జిస్ గాఁవ్‌మే రహో
రాధారమణ రాధారమణ రాధారమణ కహో
జిస్ సంఘ్ మే జిస్ రంగ్ మే జిస్ ఢంగ్ మే రహో
రాధారమణ రాధారమణ రాధారమణ కహో
జిస్ యోగ్ మే జిస్ భోగ్ మే జిస్ రోగ్ మే రహో
రాధారమణ రాధారమణ రాధారమణ కహో ॥

ఓయీ! ఏ పరిస్థితియందున్నను ఏ దేశమందున్నను, ఏ వేషమందున్నను, ఏ పనియందున్నను, ఏ నివాసమందున్నను, ఏ గ్రామమందున్నను, ఏ సంఘమందున్నను, ఏ రంగమందున్నను, ఏ పద్ధతియందున్నను, ఏ యోగమందున్నను, ఏ భోగమందున్నను, ఏ రోగమందున్నను రాధారమణా! కృష్ణా! అని పలుకుము.

(హాల్ = పరిస్థితి, కామ్ = పని, ధామ్ = నివాసము, గావ్ = గ్రామము, ఢంగ్ పద్ధతి)

260. రాధే గోవింద కృష్ణ । రాధేగోపాల కృష్ణ ।
రాధే ముకుంద కృష్ణ । రాధే మురారి కృష్ణ ॥

రాధాపతియు, మురయను రాక్షసుని సంహరించిన వారును అగు ఓ కృష్ణా! గోవిందా! గోపాలా! ముకుందా, మీకు వందనము.

261. జయ గోవిందా జయ నందలాలా
రాధాలోలా హరి గోపాలా
త్రిభువనపాలా దీనదయాళో
సూరదాస ప్రభు గిరిధరలాలా
మీరాకే ప్రభు మురళీలోలా
భక్తసఖా ప్రభు నందగోపాలా ॥

నందుని ప్రియపుత్రులును, రాధాప్రియులును, ముల్లోకములను పాలించువారును, దీనుల యెడల దయ కలిగియుండువారును, సూరదాసుయొక్క ప్రభువును, గోవర్ధన పర్వతమును యెత్తినవారును, మీరాబాయి యొక్క ప్రభువును, మురళీగాన ప్రియులును, భక్తులకు సఖుడును అగు ఓ కృష్ణా! గోవిందా! హరీ! గోపాలా! మీకు నమస్కారము.

262. సప్తాశ్వరూఢం నక్షత్రమాలం । కోటికిరణం భాస్కరాయ
ప్రథమత విష్ణో మధ్యత శంభో । అంత్యే బ్రహ్మ
భాస్కరాయ
అగ్నివస్త్రం సచ్చిదానందం । గగన సంచారీ భాస్కరాయ

ఏడు గుఱ్ఱములుకల రథము నెక్కినవారును, నక్షత్రములను మాలను ధరించినవారును, అనేక కిరణములతో భాసిల్లువారును, మొదట విష్ణువు, మధ్య శివుడు, చివర బ్రహ్మ గల రూపముతో శోభించువారును, అగ్ని వస్త్రముగా కలవారును, సచ్చిదానంద స్వరూపులును, ఆకాశమున సంచరించువారును అగు సూర్యదేవునకు నమస్కారము.

(అశ్వము = గుఱ్ఱము, భాస్కరుడు = సూర్యుడు)

263. అంబా భవానీ శారదే । జగదంబా భవానీ శారదే
రత్నహారి శోభినీ । రాజీవలోచనీ
ఫణిగణభూషిణి । ఋషీగణసేవిత
సచ్చిదానందినీ , వాచామగోచరీ
నందినీ ఆనందినీ । సచ్చిదానందినీ ॥

జగత్తునకు తల్లియు, రత్నహారములతో గూడి శోభించువారును, కమలనేత్రయు, సర్పములు భూషణములుగా కలవారును, ఋషులచే సేవింపబడువారును, సచ్చిదానంద స్వరూపిణియు, వాక్కులకు అతీతమైనవారును అగు తల్లి! పార్వతీ! మీకు నమస్కారము

రాజీవము = కమలము, లోచనము = కన్ను, ఫణి = సర్పము, వాచాం = వాక్కులకు, అగోచరీ = గోచరముకానిది)

264. కృష్ణ మురారే । కృష్ణ మురారే ।
విష్ణో హరే బాల కృష్ణ మురారే ॥

మురయను రాక్షసుని సంహరించినవారును, విష్ణు స్వరూపులును అగు ఓ కృష్ణా! బాలకృష్ణా! హరీ! మీకు వందనము.

265. నందబాలా నందబాలా । బృందావనచర నందబాలా
రాధాలోలా నందబాలా । సౌందర్యమూలా నందబాలా
ఆనందరూపా నందబాలా । కరుణాలవాలా నందబాలా ॥

నందుని కుమారులును, బృందావనమందు సంచరించువారును, రాధాప్రియులును, సౌందర్యవంతులును, ఆనందరూపులును, కరుణామూర్తులును అగు ఓ కృష్ణా! మీకు నమస్కారము.

(ఆలవాలము=స్థానము)

266. పరమపవిత్రా పాండురంగా । పావనపురుషా పాండురంగా
దీనోద్ధారా పాండురంగా । దీనదయాళో పాండురంగా
రామావతారా పాండురంగా । కృష్ణావతారా పాండురంగా
విఠలా విఠలా పాండురంగా । జయహరి విఠలా పాండురంగా
సచ్చిదానందా పాండురంగా । సద్గురురూపా పాండురంగా
పాండురంగా పాండురంగా । విఠలా విఠలా పాండురంగా॥

మహా పవిత్రులును, దీనులను ఉద్ధరించువారును, వారి యెడల దయకలవారును, రామావతారమును, కృష్ణావతారమును యెత్తినవారును, సచ్చిదానంద స్వరూపులును, సద్గురురూపులును అగు పాండురంగా! విఠలదేవా! మీకు జయమగు గాక! మీకు వందనము,

267. రామకృష్ణ గోవింద నారాయణా
కృష్ణరామ గోవింద నారాయణా
సీతారామ గోవింద నారాయణా
రాధాకృష్ణ గోవింద నారాయణా ॥

రామా! కృష్ణా! గోవిందా। నారాయణా ! సీతాపతీ ! రాధాపతీ ! మీకు నమస్కారము.

268. కృష్ణ మురారే కృష్ణ మురారే
రాధా మాధవ కృష్ణ మురారే ॥

మురయను రాక్షసుని సంహరించినవారును, రాధాపతియు అగు ఓ కృష్ణా! మాధవా! మీకు వందనము.

269. శ్రీరామ శ్రీకృష్ణ భువనైక పాలం । హరేరాం హరేకృష్ణ ఆనందలోలం
శ్రీ కేశవాచ్యుత హరి మోక్షమూలం । రఘురాం హరేకృష్ణ వేదాంతమూలం
గోవిందగోపాల సుగుణాలవాలం । హరేరాం హరేకృష్ణ శ్రీ చిత్తలోలం

గోవర్ధనోద్ధారా హరి గోపబాలం । రఘురాం హరికృష్ణ
లక్ష్మీ విలోలం
శ్రీకృష్ణ జయకృష్ణ హరి భక్తలోలం । జయరాం జయకృష్ణ
వేదాంతమూలమ్ ॥

లోకములన్నిటిని పాలించువాడును, ఆనందస్వరూపులును, వేదాంతమునకు, మోక్షమునకు, మూలభూతులును సుగుణములకు ఆలవాలమైనవాడును, లక్ష్మీప్రియులును, గోవర్ధన పర్వతమును యెత్తినవాడును, గోపబాలుడును (రామావతారమున) రఘువంశమున జన్మించినవాడును, భక్తవత్సలుడును అగు కృష్ణునకు, శ్రీహరికి, అచ్యుతునకు, రామునకు, గోవిందునకు జయమగుగాక! వారికి నమస్కారము.

(భువనము = లోకము)

270. ధిమ్ ధిమ్ ధిమి తక నటన శివా
తాండవ కేళివిలాస శివా
లీలామానుషవేష శివా
మంగళ శుభకర పరమశివా ॥

ధిమ్, ధిమ్, ధిమక యను శబ్దముతో గూడి నాట్యమాడువాడును, నృత్య విలాసము కలవాడును, లీలాపూర్వకముగ మనుష్య వేషమును ధరించినవాడును, శుభమును కలుగజేయువాడును అగు ఓ పరమశివా! మీకు నమస్కారము.

271. వాసుదేవ శ్రీకృష్ణ గోపాలబాలా ।
వనమాలి హరి శౌరి వనజాతనేత్రా!

వసుదేవుని కుమారుడును, గోపాలబాలుడును, పుష్పమాలను ధరించినవాడును, కమలనేత్రులును అగు ఓ కృష్ణా! హరీ! శౌరీ! మీకు నమస్కారము.

(వనజాతము = కమలము)

272 హరినారాయణ గోవింద
అర్జునసారథి గోవింద
పురుషోత్తమ హరిగోవింద
దేవకితనయా గోవింద
పురాణ పురుషా గోవింద
పుండరీకాక్షా గోవింద
భక్తపోషకా గోవింద
పండరినాథా గోవింద
దుర్జన సంహార గోవింద
దశరథనందన గోవింద
దీనజనావన గోవింద ॥

అర్జునుని సారథియు, పురుషోత్తములును, దేవకీపుత్రులును, పురాణ, (అనాది) పురుషులును, కమల నేత్రులును, భక్తులను పోషించువాడును పండరినాథుడును, దుష్టులను

సంహరించువారును, దశరథుని కుమారులును, దీనులను కాపాడువారును అగు గోవిందునకు నమస్కారము.

(తనయుడు = కుమారుడు, పుండరీకము = కమలము, అవనుడు = కాపాడువాడు)

273. జయ హరి జయ హరి జయ హరి జై
శ్రీహరి శ్రీహరి శ్రీహరి జై
శ్రీహరికి జయమగుగాక !

274. జయ శేషశయనా । జయ గరుడగమనా
జయ చక్రధారీ । జయ దైత్యహారీ ॥

శేషునిపై పరుండువారును, గరుత్మంతుడు వాహనముగ కలవారును, చక్రమును ధరించినవారును, రాక్షసులను సంహారించినవారును అగు విష్ణువునకు జయమగుగాక ! అట్టి విష్ణువునకు నమస్కారము.

275. దేవదానవ నారదాది మునీంద్ర వంద్య దయానిధే
దేవకీసుత దేహిమే తన పాదభక్తి మచంచలాం
కృష్ణ రామ ముకుంద వామన వాసుదేవ జగత్ప్రభో
మత్స్య కచ్ఛప నారసింహ వరాహ రాఘవ పాహిమామ్ ॥

దేవతలచే, రాక్షసులచే, నారదాది మునీంద్రులచే నమస్కరింపబడువారును, దయానిధియు, దేవకీ పుత్రులును అగు ఓ కృష్ణా! మీ పాదముల యెడల నాకు అచంచలమైన

భక్తిని ప్రసాదింపుడు. మఱియు ఓ కృష్ణా! రామా ! ముకుందా ! వామనా ! వాసుదేవా ! జగత్ప్రభూ ! మత్స్య కూర్మ, వారాహ, నరసింహ, రామాది అవతారముల నెత్తిన ఓ దేవా ! నన్ను రక్షింపుడు.

(సుతుడు = కుమారుడు, దేహి = ఇమ్ము, మే = నాకు, కచ్ఛపము = తాబేలు, పాహి = రక్షింపుము)

276 ఆపద్బాంధవ నారాయణా । అనాథ రక్షక సదాశివా
దీనబంధో నారాయణా । దీననాథా సదాశివా
పతితపావనా నారాయణా । పతితోద్ధారక సదాశివా ॥

ఆపద్బాంధవులును, దీనబంధువులును, పతితులను పవిత్రమొనర్చువారును అగు నారాయణా! మీకు నమస్కారము. అనాథులను రక్షించువారును, దీనులను కాపాడువారును, పతితులను ఉద్ధరించువారును అగు ఓ సదాశివా ! మీకు వందనము.

277. బ్రహ్మానందా పాహిమాం । బ్రహ్మస్వరూపా రక్షమాం
దీనోద్ధారణా పాహిమాం । దీనదయాళో రక్షమాం
భక్తవత్సలా పాహిమాం । భవభయ మోచన రక్షమామ్ ॥

బ్రహ్మానందస్వరూపులును, బ్రహ్మరూపులును, దీనుల యెడల దయ కలవారును, భక్తవత్సలురును, సంసార భయ

మును పోగొట్టువారును అగు దేవా ! నన్ను రక్షించుడు !
నన్ను కాపాడుడు.

(పాహి=రక్షించుము,భవము=సంసారము)

278. నారాయణా నారాయణా । నారాయణా శ్రీమన్నారాయణా
దీనార్తిహరణా నారాయణా । త్రిభువన భరణా నారాయణా
కారణ కారణ నారాయణా । కరుణా భరణా నారాయణా
పావనచరణా నారాయణా । పాపనివారణ నారాయణా
పద్మారమణా నారాయణా । భవభయ హరణా నారాయణా
అశరణ శరణా నారాయణా । అజరామరణా నారాయణా ॥

దీనుల బాధలను తొలగించువారును, ముల్లోకములను భరించువారును, కారణములకున్ను కారణులును, కరుణా మూర్తులును, పవిత్రములైన పాదములు కలవారును, పాపమును తొలగించువారును, లక్ష్మీపతియు, సంసార భయమును పోగొట్టువారును, సర్వులకు శరణ్యులును, వార్థక్య మరణములు లేనివారును అగు నారాయణా ! మీకు నమస్కారము

(ఆర్తి=బాధ, పద్మ=లక్ష్మి, భవము=సంసారము,
జరా=ముసలితనము.)

279. అజర అమరగురు । జయగురు జయగురు
విమల విశుద్ధగురు । జయగురు జయగురు
పతిత పావన గురు । జయగురు జయగురు

పతితోద్ధార గురు । జయగురు జయగురు
సచ్చిదానంద గురు । జయగురు జయగురు
సత్యస్వరూప గురు । జయగురు జయగురు ॥

వార్ధక్యము, మరణము లేనివారును, నిర్మలులును, పరిశుద్ధులును, పతితులను పవిత్ర మొనర్చువారును, వారలను ఉద్ధరించువారును, సచ్చిదానంద స్వరూపులును, సత్యరూపులును అగు గురుదేవునకు జయమగుగాక! అట్టి గురుదేవునకు నమస్కారము.

(అజరుడు=ముసలితనము లేనివాడు, అమరుడు=మరణము లేనివాడు)

280. భక్తజనప్రియ పరమశివా ॥ భవభయహరణా పరమశివా
గౌరీవల్లభ పరమశివా । గరళకంధరా పరమశివా
గంగాధర హర పరమశివా । కరుణాసాగర పరమశివా
ఫాలలోచనా పరమశివా । పరమపావన పరమశివా
నాగాభరణా పరమశివా । నందివాహనా పరమశివా
మునిగణ రంజన పరమశివా । మోహవిభంజన పరమశివా
కైలాసాలయ పరమశివా । కైవల్యప్రద పరమశివా
పన్నగభూషణ పరమశివా । పతితపావన పరమశివా
నటరాజా హర పరమశివా । నర్తన సుందర పరమశివా ॥

భక్తులకు ప్రియులును, సంసార భయమును పోగొట్టువారును, పార్వతీపతియు, కంఠమున హాలాహలము కల

వారును, గంగను శిరస్సుపై ధరించినవారును, కరుణా సముద్రులును, ఫాలనేత్రము కలవారును, పరమ పవిత్రులును, సర్పములు ఆభరణములుగ కలవారును, నంది వాహనముగ గలవారును, స్త్రీమునులను రంజింపజేయువారును, అజ్ఞానమును నశింపజేయువారును, కైలాస నిలయులును, కైవల్యము నొసంగువారును, పతితపావనులును, నర్తన సుందరులును అగు ఓ నటరాజా! పరమశివా! మీకు వందనము.

(భవము=సంసారము, వల్లభుడు=భర్త, గరళము=విషము, పన్నగము, నాగము=సర్పము)

281. శేషశయన అశేష జనావన । లక్ష్మీనాయక నరసింహా
ప్రహ్లాదర్చిత పావన పదయుగ । లక్ష్మీనాయక నరసింహా
శంఖసుదర్శన శార్ఙ్గగదాధర । లక్ష్మీనాయక నరసింహా
నీలకళేబర నిరుపమ సుందర । లక్ష్మీనాయక నరసింహా
హేమకశిపు సంహరణ పరాక్రమ । లక్ష్మీనాయక నరసింహా
విశ్వదుఃఖహరణాతి దయార్ణవ । లక్ష్మీనాయక నరసింహా ॥

శేషశాయియు, జనులను రక్షించువారును, లక్ష్మీపతియు, ప్రహ్లాదునిచే పూజింపబడిన పవిత్ర పాదములు కలవారును, శంఖము, సుదర్శనము శార్ఙ్గము, గద-వీనిని ధరించినవారును, నీలవర్ణపు దేహముకలవారును, మహాసుందరులును, పరాక్రమశీలురును, జనుల దుఃఖమును

పోగొట్టువారును, దయా సముద్రులును అగు నరసింహునకు నమస్కారము.

(అర్ణవము=సముద్రము, అవనుడు=రక్షించువాడు, హేమకశిపుడు=హిరణ్యకశిపుడు)

282. నమో నమో శ్రీనారసింహా । నమో నమో లక్ష్మీనరసింహా
నమో నమో ప్రహ్లాదవరదా । నమో నమో ఫణిరాజపీఠా
నమో నమో దీనార్తిహరణా । నమో నమో వైకుంఠవాసా ॥

లక్ష్మీపతియు, ప్రహ్లాదుని కాపాడువారును, శేషునిపై శయనించువారును, దీనులను బాధను తొలగించువారును, వైకుంఠమున నివసించువారును అగు నరసింహునకు వందనము.

(ఫణిరాజు=శేషుడు, ఆర్తి=బాధ)

283. ముకుంద మాధవ గోవిందా । మురహర నగధర గోవిందా
వనమాలాధర గోవిందా । వైకుంఠాధిపతి గోవిందా
కమలావల్లభ గోవిందా । కరిరాజప్రియ గోవిందా
కనకాంబరధర గోవిందా । కౌస్తుభభూషణ గోవిందా
మాయాతీతా గోవిందా । మన్మథజనకా గోవిందా
భక్తవత్సలా గోవిందా । భాగవతప్రియ గోవిందా ॥

మురయను రాక్షసుని సంహరించినవారును, గోవర్ధన పర్వతమును యెత్తినవారును, పుష్పమాలను ధరించినవారును

వైకుంఠమునకు అధిపతియు, లక్ష్మీపతియు, గజేంద్రునకు ప్రియులును, బంగారు వర్ణముగల వస్త్రము ధరించిన వారును, కౌస్తుభము భూషణముగ కలవారును, మాయాతీతులును, మన్మథుని తండ్రియు, భక్తవత్సలుర్లును, భక్తలకు ప్రియులును అగు ఓ గోవిందా! మీకు నమస్కారము.

(కమలా=లక్ష్మి, వల్లభుడు=భర్త, కరిరాజు=గజేంద్రుడు, కనకాంబరము=బంగారువర్ణముగల వస్త్రము, జనకుడు=తండ్రి, భాగవతుడు=భక్తుడు)

284 నారసింహ నారసింహ । నారసింహ పాహిమాం
నారసింహ నారసింహ । నారసింహ రక్షమామ్ ॥

ఓ నరసింహా! నన్ను రక్షింపుడు!

(పాహి=రక్షింపుము)

285. రాధారమణ మదనమోహన । బృందావనచంద్ర కృష్ణ
శ్యామసుందర మదనమోహన । బృందావనచంద్ర కృష్ణ ॥

రాధాపతియు, మహాసుందరులును, బృందావనమున విహరించువారును, శ్యామవర్ణము గలిగి యున్నవారును అగు కృష్ణునకు నమస్కారము.

286 యశోదనందన కృష్ణా । యదుకులభూషణ కృష్ణా కృష్ణా
నందతనూభవ కృష్ణా కృష్ణా ! నవనీతచోరా కృష్ణాకృష్ణా

కాళియమర్దన కృష్ణా కృష్ణా । కంస సంహారా కృష్ణాకృష్ణా
రాధానాథా కృష్ణాకృష్ణా । రాజీవాక్షా కృష్ణా కృష్ణా
అక్రూరప్రియ కృష్ణాకృష్ణా । ఆశ్రిత వరదా కృష్ణాకృష్ణా
కుచేలసఖ హరి కృష్ణాకృష్ణా। కువలయ మర్దన కృష్ణాకృష్ణా
పాండవరక్షక కృష్ణాకృష్ణా । పాపవినాశక కృష్ణాకృష్ణా
ద్వారకనిలయా కృష్ణాకృష్ణా । దామోదర శ్రీకృష్ణాకృష్ణా
యమునా తటచర కృష్ణాకృష్ణా । అర్జున సారథి కృష్ణాకృష్ణా
గీతాచార్య కృష్ణాకృష్ణా । గీర్వాణార్చిత కృష్ణాకృష్ణా
మునిజన భావిత కృష్ణాకృష్ణా । మోహనరూపా కృష్ణాకష్ణా ॥

యశోదకుమారులును, యదువంశమునకు భూషణము వంటివారును, నందుని పుత్రులును, వెన్నను అపహరించిన వారును, కాళియ సర్పమును జయించినవారును, కంసుని సంహరించినవారును, రాధాపతియు, కమల నేత్రులును, అక్రూరులకు ప్రియులును, ఆశ్రయించినవారిని అనుగ్రహించు వారును, కుచేలుని పుత్రులును, కువలయాపీడుడను గజరూప రాక్షసుని సంహరించినవారును, పాండవులను రక్షించిన వారును, పాపములను నశింపజేయువారును, ద్వారకయందు నివసించువారును, దామోదరులును, యమునాతీరమున విహరించువారును, అర్జునకు సారథిగా ఉన్నవారును, గీతాచార్యులును, దేవతలచే పూజింపబడువారును, మునులచే ధ్యానింపబడువారును, సుందర రూపులును అగు ఓ కృష్ణా! మీకు నమస్కారము.

(తనూభవుడు = కుమారుడు, నవనీతము = వెన్న
రాజీవము = కమలము, గీర్వాణులు = దేవతలు)

287. ఆంజనేయా నమో నమో
శ్రీరామదూతా నమోనమో ॥

శ్రీరాముని దూతయగు ఓ ఆంజనేయా! మీకు నమస్కారము.

288. గోవింద కృష్ణ విఠలే । వేణుగోపాల కృష్ణ విఠలే
శ్రీరంగ రంగ విఠలే । జయ పాండురంగ విఠలే ॥

గోవిందుడు, కృష్ణుడును, వేణుగోపాలుడును అగు విఠలదేవా! పాండురంగా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

289. రామకృష్ణ హరీ ముకుందమురారీ
పాండురంగ హరీ పండరినాథా హరీ
పాండురంగా జైజై పండరినాథా జైజై ॥

రాముడును, కృష్ణుడును హరియు, ముకుందుడును, మురయను రాక్షసుని సంహరించినవాడును, పండరినాథులును అయిన పాండురంగనికి జయమగుగాక! వారికి వందనము.

290. హర హర శంకర సాంబసదాశివ ఈశా మహేశా
తాండవప్రియ హర చంద్రకళాధర ఈశా మహేశా

అంబాసుత లంబోదర వందిత ఈశా మహేశా
తుంగహిమాచల శిఖర నివాసిత ఈశా మహేశా ॥

పార్వతీ సహితులును, నృత్యప్రియులును, శిరస్సుపై చంద్రుని ధరించినవారును, కుమారుడగు విఘ్నేశ్వరునిచే నమస్కరింపబడువారును, ఎత్తైన హిమవత్పర్వత శిఖరముపై నివసించువారును అగు ఈశ్వరా! మహేశ్వరా! హరా! శంకరా! సదాశివా! మీకు నమస్కారము.

(తాండవము = నృత్యము, అంబా = పార్వతీ, సుతుడు = కుమారుడు. లంబోదరుడు = విఘ్నేశ్వరుడు, తుంగ = ఎత్తైన)

291. హర హర శంభో గిరిజారమణా, దేవ మహేశ్వర మహదేవా
పాప విదూషణ పన్నగభూషణ । దేవమహేశ్వర మహదేవా
నిత్య వినూతన నిర్మల చేత । దేవమహేశ్వర మహదేవా
ఢమ ఢమ ఢమ ఢమ డమరుకవాదన । దేవమహేశ్వర
మహదేవా ॥

పార్వతీపతియు, పాపములను తొలగించువాడును, సర్పములు భూషణములుగ కలవాడును, నిత్య నిర్మల చైతన్య స్వరూపులును, ఢమఢమ యని డమరుకమును వాయించువాడును అగు ఓ హరా! శంభూ దేవా! మహేశ్వరా! శివా! మీకు నమస్కారము.

(గిరిజా = పార్వతి, పన్నగము = సర్పము)

292. శివాయ నమ ఓం ॥ శివలింగాయ నమ ఓం
హరాయ నమ ఓం । హరలింగాయ నమ ఓం
భవాయ నమ ఓం । భవలింగాయ నమ ఓం
రుద్రాయ నమ ఓం । రుద్రలింగాయ నమ ఓం
శర్వాయ నమ ఓం । శర్వలింగాయ నమ ఓం
ఆత్మాయ నమ ఓం । ఆత్మలింగాయ నమ ఓం
నమ ఓం నమ ఓం । శివలింగాయ నమ ఓమ్ ॥

శివునకు నమస్కారము. లింగ స్వరూపులగు ఆ పరమ శివునకు నమస్కారము, హరునకు నమస్కారము. రుద్రునకు నమస్కారము. ఆత్మకు నమస్కారము.

293. నందలాలా హే నందలాలా । గోపీమనోహరా నందలాలా
విశ్వవందిత విజయగోపాలా। వేదవేదాంత వేణుగోపాలా
గానవిలోలా రాజగోపాలా । రాధావల్లభ రాసవిలోలా
జైజై గోవింద జయహరి గోవింద ॥

నందుని ప్రియపుత్రులును, గోపికా ప్రియులును, ప్రపంచములోని సమస్త జీవులచే నమస్కరింపబడువారును, విజయవంతులును, గోపాలురును, వేదవేదాంత వేద్యులును, మురళిని వాయించువారును, గానప్రియులును, రాజశ్రేష్ఠులును రాధాపతియు, రాసక్రీడ గావించువారును అగు కృష్ణునకు, గోవిందునకు, శ్రీహరికి జయమగుగాక! ఆ మహనీయునకు వందనము.

(వందితుడు = నమస్కరింపబడువాడు, వల్లభుడు = భర్త)

294. యశోద నందన యదుకుల తిలకా । గోకులబాలా మాంపాహి
రాధారమణా రాజీవ నయనా । రమణీయగాత్రా మాంపాహి
పాండవమిత్రా పరమ పవిత్రా। పంకజనేత్రా మాంపాహి
మాయామాధవ మాన సంరక్షక । మధురానాథా మాంపాహి
గోపీవల్లభ గోకులనాథా ! గోవర్ధనధర మాం పాహి
కంసచ్ఛేదన కాళియమర్దన కరుణాసాగర మాం పాహి ॥

యశోద పుత్రులును, యదుకుల శ్రేష్ఠులును, గోపబాలురును, రాధాపతియు, కమలనేత్రులును, సుందర శరీరము కలవారును పాండవులకు మిత్రులును, మహా పవిత్రులును, మాయామానుష రూపమును ధరించినవారును, గౌరవమును. మర్యాదను కాపాడువారును, మధురా పట్టణమునకు అధిపతియు, గోపికానాధుడు, గోవర్ధన పర్వతమును యెత్తినవారును, కంసుని సంహరించినవారును, కాళీయ సర్పమును సంహరించినవారును, కరుణాసముద్రులును అగు కృష్ణా! మాధవా! నన్ను రక్షింపుడు.

(రాజీవము = కమలము, గాత్రము = శరీరము, పంకజము = కమలము, వల్లభుడు = భర్త, పాహి = రక్షింపుము)

295. జయజయ జననీ జన్మ వినాశని
త్రిభువన సుందరి నిత్యనిరంజని
జయజయ జననీ జయ శివరంజని
జయగుణమంజరి కరుణా సాగరి ॥

జన్మరాహిత్యమును కలుగజేయువారును, ముల్లోకములందును మహా సౌందర్యము కలవారునును, నిత్యులును, నిర్మలురును శివునకు ప్రీతిని కలుగజేయువారును, సుగుణవతులును, కరుణాసముద్రులును అగు ఓ తల్లీ! పార్వతీదేవీ! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

296. పాపవిదూషణ పన్నగభూషణ । దేవ మహేశ్వర మహాదేవ
సూర్యచంద్ర ప్రళయాగ్నివిలోచన । దేవ మహేశ్వర
మహాదేవ
శౌర్యధైర్య కరుణారస సేచన । దేవమహేశ్వర మహదేవ
నిత్య వినూతన నిర్మల చేతన । దేవ మహేశ్వర మహాదేవ
ఢమ ఢమ ఢమ ఢమ డమరుకవాదన దేవ మహేశ్వర
మహాదేవ ॥

పాపమును బోగొట్టువారును, సర్పములు భూషణములుగ కలవారును, సూర్య చంద్ర ప్రళయాగ్నులను నేత్రములు కలిగియున్నవారును, శౌర్యము, ధైర్యము, కరుణ కలవారును, నిత్యులును, నిర్మలురును, చైతన్య స్వరూపులును,

ఢమ ఢమ శబ్దముతో డమరుకమును వాయించువారును, పార్వతీపతియు అగు ఓ శివా! మహేశ్వరా! మహాదేవా! మీకు నమస్కారము.

(పన్నగము = పాము, విలోచనము = నేత్రము)

297. దయాకరో హేభగవాన్ । దయనిధే శ్రీభగవాన్
తను మన ధన సబ్ చరణ తుమ్హారా
ఆది అనంతా హరి అవినాశీ
సదా నిరంతర ఘట పట వాసీ ॥

ఓ భగవానుడా! దయచూపుడు. మీరు దయానిధులు, శరీరము, మనస్సు, ధనము సమస్తమును మీ పాద పద్మములకు సమర్పించుచున్నాను శ్రీహరియగు మీరు ఆది పురుషులు, అనంతరూపులు, నాశరహితులు, ఘటపటాది సమస్త పదార్థములందును సదా నివసించియుండువారు.

(కరో = చేయుము. తను = శరీరము, తుమ్హారా = మీయొక్క, ఘటము = కుండ, పటము = వస్త్రము)

298. హరిఓమ్ హరిఓమ్ నారాయణా
హరఓమ్ హరఓమ్ సదాశివా ॥
హరి హరి హరి హరి నారాయణా
హర హర హర హర సదాశివా ॥
ఆపద్బాంధవ నారాయణా అనాథరక్షక సదాశివా ।
వైకుంఠవాసా నారాయణా కైలాసవాసా సదాశివా ॥

శ్రీహరియు, ఓంకార స్వరూపులును, ఆపద్బాంధవులును, వైకుంఠ వాసియు అగు నారాయణునకు నమస్కారము, శ్రీహరుడును, ప్రణవ స్వరూపులును, అనాథరక్షకులును, కైలాసవాసియు అగు సదాశివునకు నమస్కారము.

299 ఓం గురునాథా జయగురునాథా ! శ్రీగురునాథా సద్గురునాథా
చిన్మయరూపా సద్గురునాథా । సచ్చిదానందా సద్గురునాథా
అనాథనాథా ఆనందరూపా । అద్భుత చరితా సద్గురునాథా
దీనోద్ధారా దీనదయాళో । దివ్యస్వరూపా సద్గురునాథా
జయగురునాథా హరిగురునాథా॥శివగురునాథా సద్గురునాథా॥

ఓంకార స్వరూపులును, చిన్మయరూపులును, సచ్చిదానంద స్వరూపులును, అనాథులను కాపాడువాడును, ఆనంద రూపులును, అద్భుతమగు చరిత్ర కలవారును. దీనులను ఉద్ధరించువాడును, వారియెడల దయకలవాడును, దివ్య స్వరూపము కలవాడును, శివరూపులును అగు ఓ గురుదేవా సద్గురునాథా! మీకు జయమగుగాక! మీకు వందనము.

300. రామ నమో రామ నమో । రామ నమో శ్రీరామ నమో
దశరథనందన రామ నమో । దశముఖ మర్దన రామ నమో
రఘుకుల తిలకా రామ నమో । తాటకి మర్దన రామనమో
సీతావల్లభ రామ నమో । శ్రితజన రక్షక రామ నమో ॥

దశరథుని కుమారులును, రావణుని సంహరించినవాడును, రఘువంశ శ్రేష్ఠులును, తాటకిని సంహరించిన

వాడును, సీతాపతియు, ఆశ్రయించిన వారిని కాపాడువాడును అగు ఓ రామా! మీకు నమస్కారము.

(వందనుడు = కుమారుడు, దశముఖుడు = రావణుడు, వల్లభుడు = భర్త, తిలకుడు = శ్రేష్ఠుడు)

301. భజమన రాం భజమన రాం ॥ పాండురంగ శ్రీరంగ
భజమన రాం
భజమన రాఘవ భజమన యాదవ । భజమన కేశవ
భజమనరాం
భజమన రఘువర భజమన యదువర । భజమన
మురహర భజమన రాం
భజమన ఆనంద భజమన గోవింద । భజమన ముకుంద
భజమన రామ్ ॥

ఓ మనస్సా! రఘుకుల శ్రేష్ఠులును ఆనంద స్వరూపులును అగు రాముని భజింపుము. అట్లే మురయను రాక్షసుని సంహరించినట్టియు, యదువంశ శ్రేష్ఠుడైనట్టియు కృష్ణుని, పాండురంగని, రంగనాథుని, కేశవుని, ముకుందుని భజింపుము.

(భజ = భజింపుము)

302 గోవింద గోపాల హే గిరిధారీ
గోవింద గోపాల జయ గిరిధారీ
గోవింద గోపాల హృదయ విహారీ ॥

గోవర్ధన పర్వతమును యెత్తినవారును. ప్రాణికోట్ల హృదయములందు విహరించువారును అగు కృష్ణా! గోవిందా! గోపాలా! మీకు నమస్కారము.

303 కృష్ణ మురారీ జయకృష్ణ మురారీ। బృందావన గోవర్ధధారీ
మాయీ మీరా హృదయ విహరీ। శంఖచక్ర పీతాంబరధారీ
కరుణాసాగర హేగిరిధారీ। సూరదాస్‌కే హృదయ విహారీ॥

మురయను రాక్షసుని సంహరించినవారును, బృందావనమందు సంచరించువారును, గోవర్ధన పర్వతమును యెత్తినవారును, భక్తురాలగు మీరాబాయి యొక్క హృదయమందు విహరించువారును, శంఖము, చక్రము, పసుపు వస్త్రమును ధరించినవారును, కరుణాసముద్రులును, భక్తుడగు సూరదాసు యొక్క హృదయమందు విహరించువారును అగు ఓ కృష్ణా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(మాయీ=తల్లి, అంబరము=వస్త్రము)

304. ఓం నమశ్శివాయ ఓం నమశ్శివాయ। ఓంనమశ్శివాయ
శివాయనమ ఓమ్
అరుణాచల శివ అరుణాచల శివ। అరుణాచల శివ
అరుణ శివోమ్॥

ఓంకార స్వరూపులును, అరుణాచల నివాసులును అగు శివునకు వందనము.

305. గోవిందకృష్ణజై గోపాలకృష్ణజై గోపాలబాల రాధకృష్ణజై
కృష్ణజై కృష్ణజై కృష్ణజై కృష్ణ కృష్ణ కృష్ణ కృష్ణ జై॥

గోవిందుడును, గోపాలుడును, రాధాపతియు అగు కృష్ణునకు జయమగుగాక। ఆ మహాత్మునకు నమస్కారము.

306. భజ గోపాలా భజ గోపాలా మురళి మనోహర భజగోపాలా
నందలాలా నందలాలా రాధావల్లభ నందలాలా
మోహన మురళీగాన విలోలా జై గిరిధర గోపాలా
గిరిధర గోపాలా జైగిరిధర గోపాలా హె గిరిధర గోపాలా॥

జనులారా! మురళీగానము చేయుచు మనోహరముగ నున్నవారును, నందుని ప్రియమిత్రులును, రాధాపతియు, గోవర్ధన పర్వతమును యెత్తినవారును అగు కృష్ణుని భజింపుడు. ఆ గోపాలుని, గోవిందుని సేవింపుడు.

(భజ=భజింపుడు, వల్లభుడు=భర్త)

307. భజో మధుర హరినామ నిరంతర్
భజో మధుర హరినామ్
అచ్యుత కేశవ మాధవ కృష్ణా
దామోదర గోవింద హరే॥

ఓయీ! మధురమైన హరినామమును నిరంతరము భజింపుము. అచ్యుతా। కేశవా! మాధవా। కృష్ణా!

దామోదరా! గోవిందా! హరీ! అని సదా స్మరించుచుండుము.

(భజో = భజింపుము)

308. భోలానాథ హరా జగదీశా
శైలేశ్వర హర ఉమాపతే
భవ భయహారీ హే త్రిపురారీ
శివ గంగాధర హృదయ విహారీ ॥

జగదీశ్వరులును, కైలాసవాసులును, పార్వతీపతియు, సంసార భయమును తొలగించువారును, త్రిపురములను సంహరించినవారును, సమస్త జీవుల హృదయములందు నివసించువారును అగు శివా! భోలానాథా! హరా! మీకు నమస్కారము.

(ఉమా = పార్వతి, భవము = సంసారము)

309 హే మాధవా హే మధుసూదనా
దామోదరా హే మురళీధరా
గోపాలకా హే భవ మోచవా
నందాత్మజా హే పురుషోత్తమా ॥

మురళిని వాయించువారును, సంసార దుఃఖమును పోగొట్టువారును, నందుని కుమారులును, పురుషోత్తములును

అగు కృష్ణా! గోపాలా! మాధవా! మధుసూదనా! దామోదరా! మీకు నమస్కారము.

(ఆత్మజుడు = కుమారుడు)

310. ఓం శివాయ ఓం శివాయ । శంభో మహాదేవ ఓం శివాయ
ఓం హరాయ ఓం హరాయ । శంభో మహాదేవ ఓం హరాయ
ఓం భవాయ ఓం భవాయ । శంభో మహాదేవ ఓం భవాయ
ఓం శర్వాయ ఓం శర్వాయ । శంభో మహాదేవ ఓం శర్వాయ ॥

ఓంకార స్వరూపులకు శివునకు, మహాదేవునకు, హరునకు, శంభునకు, ఈశ్వరునకు వందనము.

(భవుడు, శర్వుడు = శివుడు)

311. జయ గణేశ జయ గణేశ పాహిమాం
శ్రీగణేశ శ్రీగణేశ శ్రీగణేశ రక్షమాం
జయ సరస్వతీ జయసరస్వతీ జయసరస్వతీ పాహిమాం
శ్రీసరస్వతి శ్రీసరస్వతి శ్రీసరస్వతి రక్షమాం
జయ సద్గురు జయ సద్గురు జయ సద్గురు పాహిమాం
శ్రీ సద్గురు శ్రీ సద్గురు శ్రీ సద్గురు రక్షమాం
రామచంద్ర రామచంద్ర రామచంద్ర పాహిమాం
శ్యామసుందర శ్యామసుందర శ్యామసుందర రక్షమాం
శరవణభవ శరవణభవ శరవణభవ పాహిమాం
సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం రక్షమాం॥

ఓ విఘ్నేశ్వరా! ఓ గణపతీ! మీకు జయమగుగాక! నన్ను రక్షింపుడు. ఓ సరస్వతీ! మీకు జయమగుగాక! నన్ను కాపాడుడు. ఓ సద్గురూత్తమా మీకు జయమగుగాక! నన్ను రక్షింపుడు ఓ రామచంద్రా! నన్ను కాపాడుడు. శ్యామ సుందరుడగు కృష్ణా! నన్ను రక్షింపుడు. ఓ సుబ్రహ్మణ్య దేవా! నన్ను రక్షింపుడు.

(పాహి = రక్షింపుము)

312. సద్గురు మూర్తి కృపాకరో । సద్గుణశీలా దయాకరో
ప్రణవ స్వరూపా కృపాకరో । జగదాధారా దయాకరో
స్వయంప్రకాశా కృపాకరో ॥ సదమలతేమా దయాకరో
పరబ్రహ్మ గురుకృపాకరో ॥ పరంజ్యోతి ప్రభుదయాకరో
తాపత్రయ హర కృపాకరో ॥ శాంతినిధానా దయాకరో
తత్త్వస్వరూపా కృపాకరో । సర్వాధారా దయాకరో
భక్తవత్సలా కృపాకరో ॥ భక్తపాలకా దయాకరో
దీనోద్ధరణా కృపాకరో ॥ దీనదయాళో దయాకరో ॥

సద్గుణములు కలవారును, ఓంకార స్వరూపులును, జగత్తునకు ఆధారమైనవారును, స్వయంప్రకాశ స్వరూపులును నిర్మలమైన తేజోవంతులును, పరబ్రహ్మ స్వరూపులును, పరంజ్యోతి రూపులును, తాపత్రయమును పోగొట్టువారును, శాంతి నిలయులును, త్రిమూర్తి రూపులును, త్రిగుణాతీతులును, తత్త్వస్వరూపులును, సర్వాధారులును, భక్తవత్సలురును, భక్తులను పాలించువారును, దీనులను ఉద్ధరించువారును, వారియెడల దయ కలిగియుండువారును అగు సద్గురుమూర్తీ! నాపై దయ కలిగియుండుడు. మీ కృపాదృష్టిని నాపై ప్రసరింపుడు

(అమలము = నిర్మలము, నిధానము = స్థానము)

313. శ్రీరామ జయరామ జయజయరామా
కోదండరామా కౌసల్యరామా
అయోధ్యరామా ఆనందరామా
పట్టాభిరామా పావనరామా । సాకేతరామా సీతాభిరామా
కారుణ్యరామా కళ్యాణరామా ॥శ్రీరామా॥

ధనుస్సును ధరించినవారును, కౌసల్యా పుత్రులును, అయోధ్యయందు నివసించువారును, ఆనందరూపులును, పట్టాభిషిక్తులును, పవిత్రులును, సీతాపతియు, కరుణామయులును, మంగళస్వరూపులును అగు శ్రీరామా! మీకు జయమగుగాక । మీకు నమస్కారము.

314. శరవణభవ శరవణభవ శరవణభవ పాహిమాం
సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం సుబ్రహ్మణ్యం రక్షమామ్॥

'శరవణభవ అను మంత్రమునకు ఆధారభూతులగు ఓ సుబ్రహ్మణ్య దేవా ! మీకు వందనము.

315. జయగణనాథా జయగణనాథా
మునిగణపూజిత జయగణనాథా
జగత్త్రయాధిప జయగణనాథా
ఈశ్వరతనయా జయగణనాథా ॥

మునులచే పూజింపబడువారును, ముల్లోకములకును అధిపతులును, శివుని కుమారులును అగు ఓ విఘ్నేశ్వరా! గణపతీ! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

316. భజ భజ దశరథబాల । సీతామానసలోలమ్
అక్షయ దయాలవాలం । రావణ హృన్మండల శూలం
సర్వారాధితశీలం । సకల మునీశ్వరపాలం ॥

దశరథుని కుమారులును, సీతాదేవియొక్క మనస్సునందు ప్రీతిగలవారును, మహాదయామూర్తులును, రావణుని హృదయమునకు శూలమువంటివారును, సర్వులచేతను, ప్రస్తుతింపబడిన సచ్ఛీలము కలవారును, మునీంద్రులందరిని రక్షించువారును అగు శ్రీరాముని మరల మరల భజింపుము.

(భజ = సేవింపుము, ఆలవాలము = స్థానము)

317. పాహిపాహి శ్రీరామా । పావన భద్రాచలధామా
సీతామనోభిరామా । సూర్యకులాంబుధిసోమా
పావన తారకనామా । భీకర దైత్యవిరామా
నవ నవ మేఘశ్యామా । దశముఖ మర్దనరామా ॥

పవిత్రమగు భద్రాచలమందు నివసించువారును, సీతా మానస ప్రియులును, సూర్యవంశమను సముద్రమునకు చంద్రునివంటివారును, పవిత్ర తారకనామము కలవారును, భయంకర రాక్షసులను సంహరించినవారును, నూతన మేఘము వలె శ్యామవర్ణము కలవారును, రావణుని సంహరించిన ధీరులును అగు ఓ రామా! నన్ను రక్షింపుడు! రక్షింపుడు!

(పాహి = రక్షింపుము, అంబుధి = సముద్రము, సోముడు = చంద్రుడు, నవ = క్రొత్త, దశముఖుడు = రావణుడు)

318. హరినారాయణ హరినారాయణ !
హరినారాయణ అఘహరణా !
హరినారాయణ హరినారాయణ !
హరినారాయణ శ్రీరమణా ॥

పాపమును పోగొట్టువారును, లక్ష్మీపతియు అగు శ్రీహరీ! నారాయణా! మీకు నమస్కారము.

(అఘము = పాపము, శ్రీ = లక్ష్మి)

319 జయ జయ విఠలా । జయ హరివిఠలా ।
పండరీశ విఠలా । పాండురంగ విఠలా ।

పండరినాథుడును, పాండురంగడును, హరియు అగు విఠల దేవునకు జయమగుగాక!

320. హరే మురారే మధుకైటభారే
గోపాల గోవింద ముకుంద మురారే।
యజ్ఞేశ నారాయణ కృష్ణ విష్ణో
నిరాశ్రయం మాం జగదీశరక్ష ॥

ముర, మధువు, కైటభుడు అను రాక్షసులను హత మార్చినవాడును, యజ్ఞములకు ప్రభువును, జగదీశ్వరుడును అగు ఓ కృష్ణా! హరీ! గోపాలా! గోవిందా! ముకుందా! నారాయణా! విష్ణూ! ఏ ఆశ్రయములేని నన్ను రక్షింపుము!

(మాం = నన్ను)

321. పాహి పాహి నారాయణా। భక్తవరదా నారాయణా
దీనపోషక నారాయణా। దేవ దేవ నారాయణా ॥

భక్తులకు వరమొసంగునట్టియు, దీనులను పోషించునట్టియు, ఓ నారాయణా! దేవదేవా! నన్ను రక్షింపుడు.

(పాహి = రక్షింపుడు)

322. జయ జయ శాంకరి జయ జయ గిరిజా
జయ జయ పార్వతి జయ జయ మాతా
జయ జయ లలితా లలితముఖీ
జయ జయ పర్వత రాజసుతా
జయ మహిషాసుర గర్వవిమోచని

జయ యోగీశ్వర హృదయనివాసిని
జయ జయ కాళీ అపర్ణ శివా
జయ జయ మంగళ జయ జయ దుర్గా
జయ ప్రణవాకృతి జయ హ్రీంకారిణి
జయ జయ విశ్వారాధ్యపదా
కనకదుర్గ అరివర్గ భయంకరి
అష్టభుజాంచిత అఖిలాధారిణి
జయ జయ కాశీపురనిలయా ॥

శంకరుని పత్నియు, జగత్తునకు తల్లియు, సుందర ముఖము కలవాడును, హిమవంతుని కుమార్తెయు, మహిషాసురుని గర్వమును అణచినవాడును, యోగీశ్వరుల హృదయములందు నివసించువాడును, ఓంకార స్వరూపిణియు, హ్రీంకారరూపిణియు, జగత్తుచే ఆరాధింపబడు పాదములు కలవాడును, శత్రువులకు భయమును గొలుపువాడును, ఎనిమిది భుజములు కలిగియున్నవాడును, సమస్తమునకు ఆధారమైనదగువాడును, కాశీపట్టణ వాసియు అగు ఓ పార్వతీ! లలితా! కాళీ! అపర్ణా! శివా! మంగళరూపిణీ! దుర్గాదేవీ! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(గిరిజా = పార్వతి, పర్వతరాజు = హిమవంతుడు, అష్ట = ఎనిమిది.)

323. భవ భయ హరణం లక్ష్మీనృసింహం
ప్రహ్లాదవరదం లక్ష్మీనృసింహం
జ్వాలాభిరామం లక్ష్మీనృసింహం
జాజ్వల్యమానం లక్ష్మీనృసింహం
దీనార్తి హరణం లక్ష్మీనృసింహం
దేవాధిదేవం లక్ష్మీనృసింహం
దానవహరణం లక్ష్మీనృసింహం
దయాసముద్రం లక్ష్మీనృసింహం
స్వాభీష్టదైవం లక్ష్మీనృసింహం
కృపాసముద్రం లక్ష్మీనృసింహం
వందేనృసింహం పరమ పవిత్రమ్ ॥

సంసార భయమును పోగొట్టువారును, ప్రహ్లాదునకు వరమొసంగినవారును, జ్వాలా రూపులును, జాజ్వల్యమానముగ ప్రకాశించువారును, దీనుల దుఃఖమును తొలగించువారును, దేవాదిదేవులును, రాక్షసులను సంహరించువారును, దయాసముద్రులును, నాయొక్క అభీష్టదైవమును పరమ పవిత్రులును అగు ఓ లక్ష్మీనృసింహా! మీకు నమస్కారము.

(భవము = సంసారము, ఆర్తి = దుఃఖము, దానవులు = రాక్షసులు)

324. మాధవ! కేశవ! మధువైరీ! సాధుమహాజన భయహరీ
మంగళవిగ్రహ జగదీశా! మంగళదాయక పరమేశా ॥

మధువను రాక్షసుని సంహరించినవారును, సాధు మహాత్ముల భయమును పోగొట్టువారును, సుందర రూపులును, జగదీశ్వరులును శుభమును కలుగుజేయువారును, పరమేశ్వరులును అగు ఓ కృష్ణా! మాధవా! కేశవా! మీకు వందనము.

325 కేశవ జనహృదయేశ నమో। భక్త జనావన మాంపాహి
పురుషోత్తమ గోవింద నమో। భక్త జనావన మాంపాహి॥

జనుల హృదయములందు నివసించువారును, భక్తులను కాపాడువారును, పురుషోత్తములును అగు గోవిందా! కేశవా! నన్ను రక్షింపుడు

(మాం = నన్ను, పాహి = రక్షింపుము, అవనుడు = కాపాడువాడు)

326. శరవణభవ శరవణభవ పాహిమాం
కార్తికేయ కార్తికేయ కార్తికేయ రక్షమామ్ ॥

'శరవణభవ' అను మంత్రమునకు ఆధారభూతులును, కార్తికేయులును అగు సుబ్రహ్మణ్య దేవా! నన్ను రక్షింపుడు

(మాం = నన్ను, పాహి = రక్షింపుము)

327. జయసరస్వతి జయసరస్వతి జయసరస్వతి పాహిమాం
శ్రీసరస్వతి శ్రీసరస్వతి శ్రీసరస్వతి రక్షమామ్॥

ఓ సరస్వతీ దేవీ! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

328. జయగురు శివగురు హరిగురు రాం
జగద్గురు పరంగురు సద్గురు శ్యామ్
ఆదిగురు అద్వైతగురు ఆనందగురు ఓం
చిద్గురు సద్గురు చిన్మయగురు ఓమ్ ॥

శివ, రామ కృష్ణ స్వరూపులును, ఆదిపురుషులును, ద్వైతరూపులును, ఆనందమూర్తులును, చిన్మయ స్వరూపులును, ఓంకార స్వరూపులగు గురుదేవునకు జయమగుగాక ! వారికి నమస్కారము.

329. హరేరామ హరేరామ రామరామ హరేహరే
హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణకృష్ణ హరేహరే ॥

హరీ ! రామా ! కృష్ణా ! పరమాత్మా ! మీకు నమస్కారము,

330. ఆంజనేయ ఆంజనేయ ఆంజనేయ పాహిమాం
హనుమంత హనుమంత హనుమంత రక్షమాం
వాయుపుత్ర వాయుపుత్ర వాయుపుత్ర పాహిమాం
రామభక్త రామభక్త రామభక్త రక్షమామ్ ॥

ఆంజనేయా ! హనుమంతా ! వాయుపుత్రా , రామభక్తా ! రక్షింపుడు. మీకు వందనము.

(పాహి = రక్షింపుము, మాం = నన్ను)

331. యమునాతీర విహారీ । బృందావన సంచారీ
గోవర్ధన గిరిధారీ । గోపాలకృష్ణ మురారీ
సరయూతీర విహారీ । దండకవన సంచారీ
రావణకుల సంహారీ । శ్రీ రామచంద్రఖరారీ
మునిజన చిత్త విహారీ । బంధవిమోచనకారీ
సర్వలోక సంచారీ । సాధుజనావనధారీ
పాపవిదారణకారీ । దానవమద సంహారీ
మునిమానస సంచారీ । సాధకహృదయ విహారీ ॥

యమునా నదీతీరమున విహరించువారును, బృందావనమున సంచరించువారును, గోవర్ధన పర్వతమును యెత్తినవారును, మురయను రాక్షసుని సంహరించినవారును అగు శ్రీ కృష్ణా! మీకు నమస్కారము, సరయూనదీ తీరమున విహరించువారును, దండకారణ్యమున సంచరించువారును, రావణ కులమును అంతమొందించినవారును, ఖరుడను రాక్షసుని జయించినవారును అగు శ్రీరామచంద్రా! మీకు నమస్కారము. మునుల చిత్తమందు విహరించువారును, బంధవిముక్తిని కలుగజేయువారును, సమస్తలోకములందును సంచరించువారును, సాధుజనులను రక్షించువారును, ధర్మమును ఉద్ధరించువారును, రాక్షసుల మదమును అణచువారును, సాధకుల హృదయములందు విహరించువారును అగు ఓ రామా ! ఓ కృష్ణా! మీకు నమస్కారము.

(అవనుడు = రక్షించువాడు)

332. జయజయరామా జానకిరాం ॥ జయరఘునందన సీతారాం
తాపసరంజన పట్టాభిరాం ॥ దానవభంజన కోదండరాం
రఘుకులభూషణ రాజారాం । దానవభంజన కోదండరాం
రఘుకులభూషణ రాజారాం।కౌసల్యా తనయా పావనరామ్ ॥

సీతాపతియు, రఘుకులమున జన్మించినవాడును, తపస్వులకు ఆనందమును గొలుపువాడును, పట్టాభిషిక్తుడును, రాక్షసులను సంహరించినవాడును, ధనుస్సును ధరించినవాడును రఘువంశమునకు భూషణమువంటివాడును, రాజాధిరాజును, కౌసల్యా పుత్రుడును, పవిత్రుడును అగు శ్రీరామునకు వందనము.

(తనయుడు = కుమారుడు)

333. రామ కృష్ణ గోవింద హరే మురారే
కృష్ణా రామా గోవింద హరే మురారే ॥

రామా! కృష్ణా! గోవిందా! హరీ! మురారీ! మీకు నమస్కారము

334, రామపూజారీ పర ఉపకారీ మహావీర బజరంగబలీ
అంజనీనందన అసురనికందన
మంగళమూరతి మారుతి నందన
జయ రణధీర జయ రణవీర
జయ బలభీమ జయ బలధామ ॥

రాముని పూజించువాడును, ఇతరులకు ఉపకారము చేయువాడును, మహావీరులును, బలవంతులును, అంజనీదేవి కుమారులును, రాక్షసులను సంహరించువాడును మంగళ స్వరూపులును, వాయుపుత్రులును, యుద్ధమందు ధీరులును, వీరులును, మహాబలవంతులును అగు హనుమంతునకు జయమగుగాక! ఆ మహాత్మునకు వందనము.

335, జయ గోపాల జయ గోపాల
జయ మనమోహన జయనందలాల ॥

మనస్సునకు ఆనందమును గొలుపువాడును, నందుని ప్రియులును అగు కృష్ణునకు, గోపాలునకు జయమగుగాక! వారికి నమస్కారము.

336, జయ గోవింద జయ గోపాల । కేశవ మాధవ దీనదయాళో
జయ దామోదర కృష్ణమురారే । రాధావల్లభ సర్వాధారా॥

గోవిందా! గోపాలా! కేశవా! మాధవా! దీనదయాళూ! దామోదరా! మురారీ! రాధాపతీ! సర్వాధారా! కృష్ణా! మీకు జయమగుగాక! మీకు వందనము.

(వల్లభుడు = భర్త)

337 భజ గోవిందం భజ గోవిందం । భజగోవిందం మూఢమతే
భజ గోపాలం భజ గోపాలం । గోపాలం భజ మూఢమతే ॥

ఓ మందమతీ! గోవిందుని భజింపుము. గోపాలుని భజింపుము.

338. అతిభీషణ కటు భాషణ యమకింకర పటలీ
కృతతాడన యమపీడన మరణాగమ సమయే
ఉమయా సహ మమ చేతసి యమశాసన నివసన్
హర శంకర శివ శంకర హర మే హర దురితమ్ ॥

మహాభయంకరులును, కటుభాషణము కలవారును అగు యమకింకరులు మరణ సమయమున కొట్టి బాధించునపుడు ఓ పరమశివా! శంకరా! హరా! పార్వతీ సహితముగ మీరు వచ్చి నా మనస్సునందు నివసించి నాయొక్క పాపమును పోగొట్టుడు.

(ఉమా = పార్వతి, హర = పోగొట్టుము, దురితం = పాపము)

339. జయ శ్రీరాధే జయ నందనందన
జయ జయ గోపీజనమన రంజన ॥

రాధాపతియు, నందుని పుత్రుడును, గోపీజనుల మనస్సును ఆనందపఱచువాడును అగు కృష్ణునకు, రాధకు జయమగుగాక! వారికి నా నమస్కారము.

340. కమలావల్లభ హరి గోవింద కల్యాణకృష్ణ హరిగోవింద
భక్తవత్సల హరి గోవింద భాగవతప్రియ హరిగోవింద

వేణువిలోలా హరిగోవింద విజయగోపాల హరిగోవింద
నందనందన హరిగోవింద నవనీతచోర హరిగోవింద
అనాథరక్షక హరిగోవింద ఆపద్బాంధవ హరిగోవింద

లక్ష్మీపతియు మంగళ స్వరూపులును, భక్తవత్సలుడును, వేణుగాన ప్రియులును, విజయవంతులును, నందుని కుమారులును, వెన్నను అపహరించినవారును, అనాథలను రక్షించినవారును అగు కృష్ణా! గోవిందా! శ్రీహరీ! గోపాల మీకు నమస్కారము.

(వల్లభుడు = భర్త, నవనీతము = వెన్న)

341. కనకాంబరధర శ్రీకృష్ణ । కౌస్తుభభూషణ శ్రీకృష్ణ
అఖండరూపా శ్రీకృష్ణ । అమితపరాక్రమ శ్రీకృష్ణ
అపరిచ్ఛిన్నా శ్రీకృష్ణ । అమర జనప్రియ శ్రీకృష్ణ ॥

బంగారు వర్ణముకల వస్త్రమును, కౌస్తుభమణిని ధరించినవారును, అఖండరూపులును, మహాపరాక్రమశీలురును, అపరిచ్ఛినులును, దేవతలకు ప్రియులును అగు శ్రీకృష్ణునకు నమస్కారము.

(కనకము = బంగారము, అంబరము = వస్త్రము, అమరులు = దేవతలు)

342. స్మర వారం వారం । చేతః స్మర నందకుమారం
గోపకుటీర పయోఘృతచోరం। గోకుల బృందావన సంచారం

వేణురవామృత పానకిశోరం । విశ్వస్థితిలయ కారణరూపం
పరమహంసహృత్పంజరకీరం । వటుతరధేనుక
దైత్యసంహారమ్ ॥

ఓ మనస్సా! నందుని కుమారులును, గోపజనుల పాలు, వెన్నను అపహరించినవారును, గోకులమందు బృందావనమందు సంచరించినవారును, వేణుశబ్దామృతమును పానము చేయువారును, గోపబాలురును, ప్రపంచము యొక్క సృష్టి, స్థితి, లయములకు కారణభూతులును, పరమహంసలగు మహాత్ముల హృదయములందు విహరించువారును, శక్తివంతుడగు ధేనుకాసురుని సంహరించినవారును అగు కృష్ణుని మరల మరల స్మరింపుము.

(వారం వారం = మరల మరల, స్మర = స్మరణ చేయుము, పయము = పాలు, ఘృతము = నెయ్యి, రవము = శబ్దము. కిశోరుడు = పిల్లవాడు, కీరము = చిలుక)

343. భజరే రఘువీరం మానస । భజరే రఘువీరం
కుశిక సుతార్పిత కార్ముకవేదం । వశిహృదయాంబుజ
భాస్కరసాద్యం
పరమహంసనుత మాగమవేద్యం । పరమవేదమకుట
ప్రతిపాద్యం
కాలాంభోధర కాంతశరీరం । కౌశిక శుకశౌనక పరివారం
కౌసల్యా దశరథ సుకుమారం । కలికల్మష భయ గహన
కుఠారమ్ ॥

ఓ మనసా! విశ్వామిత్రుని యొద్ద ధనుర్విద్యను నేర్చుకొనినవారును, భక్తులయొక్క, తపస్వులయొక్క హృదయ కమలములకు సూర్యునివంటివారును, పరమహంసలచే స్తుతింపబడువారును, వేదవేద్యులును, వేదములచే ప్రతిపాదింపబడువారును, మేఘశ్యామ వర్ణశరీరులును, విశ్వామిత్ర, శుక, శౌనకాదులచే కీర్తింపబడువారును, కౌసల్యా, దశరథ పుత్రులును, కలికల్మష భయమను వృక్షములకు గొడ్డలివంటివారును. రఘువీరులును అగు రామచంద్రుని భజింపుము.

(కుశికసుతుడు = విశ్వామిత్రుడు, కార్ముక వేదము = ధనుర్విద్య, అంబుజము = కమలము, భాస్కరుడు = సూర్యుడు, నుత = పొగడబడిన, ఆగమము = వేదము, మకుటము = కిరీటము, అంబోధరము = మేఘము, కాంత = ప్రకాశవంతమైన, కౌశికుడు = విశ్వామిత్రుడు, గహనము = అడవి, - వృక్ష సముదాయము)

344. రామ రామ శ్రీరామ రామ । రామ రామ సీతాభిరామ
రామ రామ శృంగార రామ । రామ రామ కల్యాణరామ
రామ రామ కోదండరామ । రామ రామ పట్టాభిరామ
రామ రామ ఆనందరామ ॥

సీతాపతీ! సుందరరూపా! మంగళస్వరూపా!

ధనుర్ధారీ! ఆనందరూపా! రామా! పట్టాభిరామా! మీకు నమస్కారము.

(కోదండము = ధనుస్సు)

345. చేతః శ్రీరామం చింతయ జీమూత శ్యామం
అంగీకృత తుంబురు సంగీతం
హనుమద్గవయ గవాక్ష సమేతం
నవరత్న స్థాపిత కోటీరం । నవతులసీదళ కల్పితహారం
పరమహంస హృద్గోపుర దీపం। చరణ దళితముని
తరుణీ శాపమ్ ॥

ఓ మనస్సా! మేఘమువలె శ్యామవర్ణము కలవారును తుంబుర నారదాదులచే స్తుతింపబడువారును, హనుమంత, గవయ, గవాక్షాది వానర శ్రేష్ఠులతో కూడినవారును, నవ రత్నములతో కూడిన కిరీటముచే శోభించువారును, తులసీ దళ హారమును ధరించినవారును, పరమహంసల యొక్క హృదయములను గోపురములను ప్రకాశింపజేయు దీపమును, అహల్యను శాపవిముక్తగ నొనర్చినవారును అగు శ్రీరాముని గూర్చి చింతింపుము, ధ్యానింపుము.

(జీమూతము = మేఘము, కోటీరము = కిరీటము)

346. రామ రామ నమోఽస్తుతే । జయ రామభద్ర నమోఽస్తుతే
రామచంద్ర నమోఽస్తుతే । జయరాఘవేంద్ర నమోఽస్తుతే

దేవ దేవ నమోఽస్తుతే ॥ జయ దేవరాజ నమోఽస్తుతే
వాసుదేవ నమోఽస్తుతే । జయ వీరరాజ నమోఽస్తుతే॥

రామా! రఘువీరా! దేవదేవా! దేవరాజా! వాసుదేవా! మహావీరా మీకు జయమగుగాక! మీకు మరల మరల నమస్కారము.

347. శ్రీరామ రామ జయరామ । సీతాభిరామ జయరామ
కోదండరామ జయరామ । కళ్యాణరామ జయరామ
పట్టాభిరామ జయరామ । ఆనందరామ జయరామ
లోకాభిరామ జయరామ । శ్రీరామ రామ జయరామ ॥

సీతాపతియు, ధనుస్సును గైకొనినవారును, పట్టాభిషిక్తులును, ఆనందరూపులును, సర్వలోక ప్రియులును, మంగళ స్వరూపులును అగు రామునకు జయమగుగాక! అట్టి శ్రీరామునకు నమస్కారము.

(కోదండము = ధనుస్సు)

348 ఖేలతి పిండాండే భలవాన్ । ఖేలతి పిండాండే
హంసః సోఽహం హం హంసః సోఽహం ॥ హంస సోఽ
హం సోఽ హమితి
పరమాత్మాహం పరిపూర్ణోఽహం। బ్రహ్మైవాహం బ్రహ్మేతి ॥

భగవానుడు శరీరముయొక్క బాహ్య, అభ్యంతరములందు వ్యాపించి జగత్తును పాలించుచున్నాడు. నా యందలి ఆత్మయే ఆ భగవానుడు. నేను పరమాత్మను, పరిపూర్ణుడను. బ్రహ్మమును అయియున్నాను.

(ఖేలతి = క్రీడించు [వ్యవహరించు] చున్నాడు)

349. చితానాస్తి కిహ తేషాం । చింతానాస్తి కిల
శమ దమ కరుణా సంపూర్ణానాం । సాధు సమాగమ
సంకీర్తనానాం
కాలత్రయ జిత కందర్పాణాం । ఖండిత సర్వేంద్రియ
దర్పాణాం
పరమహంస గురు పదచిత్తానాం । బ్రహ్మానందామృత
మత్తానామ్ ॥చింతా॥

శమదమములు, కరుణాది సద్గుణములు, సత్సాంగత్యము గలవారును, కాలత్రయమును దాటినవారును, మన్మథుని జయించినవారును, ఇంద్రియముల దర్పమును అణగద్రొక్కిన వారును, పరమహంసలగు గురువుల పాదములందు మనస్సు నిలకొల్పువారును, బ్రహ్మానందమను అమృతమును త్రాగిన వారును అగు మహాత్ములకు చింత లేదు, దుఃఖము లేదు.

(తేషాం = వారికి, నాస్తి = లేదు, కందర్పుడు = మన్మథుడు)

350. జయనారాయణ జయనారాయణ । జయనారాయణ జైజైజై
జయసీతారాం జై జయసీతారాంజై । జయసీతారాం జైజైజై
జయరాధేశ్యాం జై జయ రాధేశాం జై । జయరాధేశ్యాం
జై జై జై జై
జయ మహదేవజై జయ మహాదేవజై । జయ మహాదేవ
జై జై జై జై
జయ గురుదేవ జై జయగురుదేవజై । జయ గురుదేవ
జైజైజైజై ॥

నారాయణునకు, సీతారాములకు, రాధాకృష్ణులకు, మహాదేవునకు (శివునకు) గురుదేవునకు జయమగుగాక! వారికి నా నమస్కృతులు.

(మహాదేవుడు = శివుడు)

351. భజరేమానస దక్షిణామూర్తిం దక్షిణామూర్తిం జ్ఞానావతారం
మౌనస్వరూపం మోక్షప్రదాతం తత్త్వ ప్రబోధం బ్రహ్మ
బ్రహ్మస్వరూపమ్ ॥

ఓ మనస్సా! జ్ఞానావతారము, మౌనస్వరూపులును, మోక్ష ప్రదాతయు, తత్త్వబోధకులును, బ్రహ్మస్వరూపులును అగు దక్షిణామూర్తిని భజింపుము.

(భజరే = ఓయీ! భజింపుము.)

352. సర్వం బ్రహ్మమయంరేరే । సర్వం బ్రహ్మమయం
కింవచనీయం కిమవచనీయం కిం రచనీయం కిమరచనీయం
కిం పఠనీయం కిమపఠనీయం। కిం భజనీయంకిమభజనీయం
కిం బోద్ధవ్యం కిమబోద్ధవ్యం కిం భోక్తవ్యం కిమభోక్తవ్యం॥
కిం శ్రోతవ్యం కిమ శ్రోతవ్యం
కర్తవ్యం భోముక్తి నిధానమ్ ॥

అంతయు బ్రహ్మమయమై యున్నది. ఇక చెప్పదగినదిదేది, చెప్పదగనిదేది? రచింపదగినదేది, రచింపదగనిదేది? చదువదగనిదేది, చదువదగనిదేది? భజింపదగినదిదేది, భజింపదగనిదిదేది? బోధింపదగినదిదేది, బోధింపదగనిదిదేది? అనుభవించదగినదిదేది, అనుభవించదగనిదేది? వినదగినదిదేది, వినదగనిదేది? కావున అట్టి మోక్షస్థితికి స్థానమైన (హేతువైన) బ్రహ్మతత్త్వమును తప్పక విచారణ చేయవలెను.

353. జయ జయ దుర్గే జయ హే మాతః
జయ జగదంబే సుఖ అధారే ॥

జగత్తునకు తల్లియు, సుఖమునకు ఆధారభూతురాలవును అగు ఓ తల్లీ! దుర్గామాతా! నీకు జయముగుగాక! నీకు నమస్కారము.

(మాతః=ఓ తల్లీ! అంబా=తల్లి)

354. కృష్ణ మురారీ కృష్ణ మురారీ । గోవర్ధనధరర్ కృష్ణ మురారీ
పాపసంహారీ జగదుద్ధారీ । మాయీమీరా హృదయవిహారీ ॥

మురయను రాక్షసుని సంహరించినవాడును, గోవర్ధన పర్వతమును ఎత్తినవాడును, పాపమును పోగొట్టువాడును, ప్రపంచమును ఉద్ధరించువాడును, మీరాబాయి యొక్క హృదయమందు విహరించువాడును అగు ఓ కృష్ణా! నీకు వందనము.

355 మంగళ శుభకరి । మాతా మహేశ్వరి
అంబా భవాని । అఖిలాండేశ్వరి
రాజీవలోచని । రాజరాజేశ్వరి
ఆనందరూపిణి । హే శివశంకరి ।

మంగళమును, శుభమును కలుగజేయువాడును, జగత్తునకంతటికిని ఈశ్వరియు, కమలనేత్రియు, ఆనందరూపిణియు, శివుని పత్నియు అగు ఓ తల్లీ! పార్వతీ! మహేశ్వరీ! అంబా! భవానీ! శంకరీ! నీకు నమస్కారము.

(అంబా=తల్లి, రాజీవము=కమలము)

356. హరి భజన బినా సుఖశాంతి నహీం
హరి నామ్ బినా ఆనంద్ నహీం
ప్రేమ భక్తి బినా ఉద్ధార్ నహీం
గురుసేవ బినా నిర్వాణ్ నహీం

దయ ధర్మ్ బినా సత్కర్మ నహీఁ
భగవాన్ బినా కోయి అప్నా నహీఁ ॥

భగవంతుని భజన చేయనిచో సుఖముగాని, శాంతిగాని ఉండదు. భగవన్నామము జపించనిచో ఆనందము కలుగదు. ప్రేమ, భక్తి లేనిచో దేవునకు ఉద్ధారము ఉండదు. గురుసేవ చేయనిచో మోక్షము కలుగదు. దయా, ధర్మములు లేనిచో సత్కర్మ ఉండదు. భగవంతుడు తప్ప 'నాది' అనునది ఏదియు లేదు.

(బినా = లేకుండ, నహీఁ = లేదు, అపనా = తనది)

భజరే చేతస దత్తాత్రేయం । దత్తాత్రేయం తత్త్వప్రబోధం
భజరే మానస దత్తాత్రేయం । దత్తాత్రేయం జ్ఞానప్రధీపమ్॥

ఓ మనస్సా! భగవత్తత్త్వమును ప్రభోదము చేయువారును, జ్ఞానదీపమువంటివారును అగు దత్తాత్రేయుని భజింపుము.

(చేతసః = ఓ చిత్తమా!)

358. దత్తగురు దత్తగురు దత్తగురు దత్తగురు
అత్రి అనసూయ పుత్ర దత్తగురు దత్తగురు ॥

గురుదేవుడును, అత్రి అనసూయల కుమారుడును అగు దత్తాత్రేయునకు నమస్కారము.

359. జయ జయ రామ సీతారామ । దశరథనందన జానకిరామ
భక్తవత్సల సీతారామ। భవభయమోచన జానకిరామ
వారధి బంధన సీతారామ । అనాథరక్షక జానకిరామ
అహల్యావరద సీతారామ । అయోధ్యవాసీ జానకిరామ ॥

సీతాపతియు, దశరథ పుత్రులును, భక్తవత్సలుడును, సంసార భయమును పోగొట్టువాడను, సముద్రముపై వారధిని నిర్మించినవాడును, అనాధలను రక్షించువాడును, అహల్యకు శాపవిముక్తిని కలుగజేసినవాడును, అయోధ్యా నివాసులును అగు రామునకు జయమగుగాక! వారికి వందనము.

360. నారాయణ కరుణామయ శరణం
జయ జయ లక్ష్మీపతి తవ శరణం
జయ జయ జగదీశ్వర తవ శరణం
జ్ఞానప్రదాయక గురు భవహరణం ॥

కరుణామయులును, లక్ష్మీపతియు, జగదీశ్వరులును, జ్ఞానము నొసంగువారును అగు నారాయణా! మిమ్ములను శరణు బొందుచున్నాను. సంసార దుఃఖమును తొలగింపుడు.

(భవ = సంసార దుఃఖము)

361. హర శివశంకర శశాంక శేఖర
హరభం హరభం భం భం భోలా
భవా భయంకర భవాని శంకర
ధిమి ధిమి ధిమి తక నర్తనఖేలా ॥

చంద్రుడు శిరస్సుపై కలవాడును, సంసార భయమును పోగొట్టువాడును, పార్వతీపతియు, థిమి థిమి యను డమరుక శబ్దము కలుగజేయువాడును, నృత్యమొనర్చువాడును అగు శివునకు, శంకరునకు, హరునకు నమస్కారము.

(శశాంకము=చంద్రుడు, భవము=సంసారము)

362. శైల గిరీశ్వర ఉమామహేశ్వర
కాశీ విశ్వేశ్వర సదాశివా
సదాశివా హర సదాశివా
సదాశివా శంభో మహాదేవ ॥

శ్రీశైలపర్వతముపై నివసించువాడును, పార్వతీ పతియు, కాశీ విశ్వేశ్వరుడును అగు సదాశివా! మహాదేవా! మహేశ్వరా! మీకు వందనము.

(ఉమా=పార్వతీ)

363. శంకరీ పరమేశ్వరీ శశిశేఖరీ అంబా
సర్వేశ్వరీ జగదీశ్వరీ మహేశ్వరీ అంబా
సుందరీ గుణసుందరీ శివశంకరీ అంబా
జ్ఞానేశ్వరీ శ్వేతాంబరీ హరి సోదరీ అంబా ॥

చంద్రుడు శిరస్సుపైగల శివునియొక్క పత్నియు, సుందరరూపిణియు సద్గుణములు కలవారును, తెల్లని వస్త్రము ధరించువారును, విష్ణువుయొక్క సోదరియు అగు ఓ పార్వతీ! శంకరీ! పరమేశ్వరీ! సర్వేశ్వరీ! జగదీశ్వరీ! మహేశ్వరీ! జ్ఞానేశ్వరీ! తల్లీ! మీకు నమస్కారము.

(శశి=చంద్రుడు, అంబా=తల్లీ, శ్వేతము=తెలుపు, అంబరము=వస్త్రము)

364. మధుసూదనా హే మురళీధరా
దామోదరా హే జగదీశ్వరా
నవమోహనా హే నారాయణా
త్రిలోకభరణా వందితచరణా ॥

మధువను రాక్షసుని సంహరించినవారును, మురళిని వాయించువారును, సుందరరూపులును, ముల్లోకములను భరించువారును, నమస్కరింపబడిన పాదములు కలవారును అగు కృష్ణా! దామోదరా! జగదీశ్వరా! నారాయణా! మీకు వందనము

(వందిత=నమస్కరింపబడిన)

365. శ్యామసుందర మదనమోహన । రాధేమురారీ
మాధవహరీ మాధవహరీ । మాధవ గిరిధారీ
నందనందన నవనీతచోర । బృందావన సంచారీ
కరుణాసాగర కమలనయన । యమునాతీర విహారీ ॥

శ్యామవర్ణము కలిగి సుందరముగ నున్నవారును, రాధా పతియు, గోవర్ధన పర్వతమును ఎత్తినవారును, నందుని కుమా

రులును, వెన్నను అపహరించినవారును, బృందావనమున సంచరించువారును, కరుణాసముద్రులును, కమలనేత్రులును, మాధవుడును, హరియు, యమునాతీర విహారియు అగు కృష్ణునకు నమస్కారము.

(నవనీతము=వెన్న)

366. నిత్యనిరంజన భవభయ భంజన। నారాయణ నారాయణ
నారాయణ నారాయణ। నారాయణ సత్యనారాయణ
నారాయణ నారాయణ। నారాయణ భజనాలాయణ
నారాయణ నారాయణ। నారాయణ శ్రీమన్నారాయణ ॥

ఓయీ! నిత్యులును, నిర్మలులును, సంసారభయమును పోగొట్టువారును, సత్యస్వరూపులును అగు నారాయణుని భజింపుము.

367. హరిహరి బోల్ హరహర బోల్
ముకుంద మాధవ గోవింద బోల్
కేశవ మాధవ గోపాల బోల్
ముకుంద మాధవ గోవింద బోల్.

జనులారా! హరీ! హరా! ముకుందా! మాధవా! గోవిందా! కేశవా! గోపాలా! అని పలుకుడు.

(బోల్ = చెప్పుము)

368. శ్రీరామ జయరామ జయరామ
కారుణ్య గుణధామ కల్యాణరామ
సాకేత పురరామ పట్టాభిరామ ॥శ్రీరామ॥

శ్రీరామా! కారుణ్య కల్యాణగుణ స్వరూపా! అయోధ్యాపురవాసీ! పట్టాభిరామా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము,

(సాకేతము=అయోధ్య)

369. శివ శివ శంభో మహాదేవా। హర హర శంకర గౌరీశా
నందివాహనా నాగభూషణా। ఫాలలోచనా త్రిపురసంహారా
పరమ పురుష శివ గంగాధారీ। చంద్రకళాధర
పార్వతీ రమణా ॥

పార్వతీపతియు, నంది వాహనముగ కలవారును, సర్పము భూషణములుగ కలవారును, ఫాలనేత్రములతో కూడియున్నవారును, త్రిపురములను సంహరించినవారును, పరమపురుషులును, గంగను శిరస్సుపై ధరించినవారును, చంద్రశేఖరులును అగు ఓ శివా! హరా! శంభూ! మహాదేవా! శంకరా! మీకు నమస్కారము.

(నాగము=సర్పము, రమణుడు=భర్త)

370. దేవకీ తనయా శ్యామహరే। దశరథ నందన రామ హరే
గీతాచార్య శ్యామ హరే। తత్త్వబోధకా రామ హరే
నిత్యనిరంజన శ్యామ హరే। రఘుపతి రాఘవ రామ హరే

దేవకి పుత్రులును, శ్యామవర్ణ యుతులును, గీతాచార్యులును, నిత్యులును, నిర్మలులును అగు కృష్ణునకు, శ్రీహరికి నమస్కారము. దశరథ పుత్రులును, తత్త్వప్రబోధకులును, రఘుకుల శ్రేష్ఠులును అగు రామునకు శ్రీహరికి వందనము.

(నందనుడు, తనయుడు=కుమారుడు)

371 చిత్త చోరా యశోదా కేబాల్ । నవనీత చోర గోపాల్
గోపాల్ గోపాల్ గోపాల్ । గోవర్ధన ధర గోపాల్

భక్తుల చిత్తమును అపహరించువారును, యశోదా పుత్రులును, వెన్నను అపహరించినవారును, గోవర్ధన పర్వతమును ఎత్తినవారును అగు కృష్ణునకు, గోపాలునకు నమస్కారము.

372. నారాయణా హరి నారాయణా హరి । నారాయణా
వేదపారాయణా
శంభో మహాదేవ శంభో మహాదేవ । శంభో మహాదేవ
శంకర శివా ॥

వేదాధ్యయనముచే (విజ్ఞానముచే) తెలిసికొనబడువారును, శ్రీహరియు అగు నారాయణునకు నమస్కారము. శంభువును, మహాదేవుడును, శంకరుడును అగు శివునకు నమస్కారము.

373. శ్రీరామ దూతా జయ హనుమాన్ । అంజనా నందన
జయ హనుమాన్

మారుత నందన జయ హనుమాన్ । భక్తశిఖామణి
జయ హనుమాన్
పవన సుత జయ హనుమాన్ । ఆంజనేయా జయ
హనుమాన్ ॥

శ్రీరాముని దూతయు, అంజనాదేవి కుమారులును, వాయుపుత్రులును, భక్తశిరోమణియు అగు హనుమంతునకు, ఆంజనేయునకు జయమగుగాక ! ఆ మహాత్మునకు వందనము.

(పవనసుతుడు=వాయుపుత్రుడు)

374. శాన్తి దాన్తి భూషణాయ । శత్రుగర్వ శోషణాయ
మోహ బంధ ఛేదనాయ । సర్వలోక ప్రస్తుతాయ
సర్వదేవ వందితాయ । సుప్రసన్న వీక్షణాయ
సూర్యబింబ భక్షకాయ । వేదశాస్త్ర పండితాయ
అంజనా తపః ఫలాయ । అష్టసిద్ధి సంభృతాయ
ఆత్మయోగ తత్పరాయ । రామనామ భావనాయ
నమ అంజనేయా । నమ అంజనేయా ॥

శమము దమము అను సుగుణములు భూషణములుగ కలవారును, శత్రువుల గర్వమును అణచువారును, అజ్ఞానబంధమును ఛేదించువారును, సమస్త లోకవాసులచే స్తుతింపబడువారును, దేవతలందఱిచేతను నమస్కరింపబడువారును, మహాప్రసన్నమైన దృష్టికలవారును, సూర్యబింబమును భక్షింపనెంచినవారును, వేదశాస్త్ర పండితులును, అంజనా

దేవి తపస్సుయొక్క ఫలమున్న, అష్టసిద్ధులు కలవారును, ఆత్మయోగ తత్పరులును, రామనామమును సదా భావించు వారును అగు ఆంజనేయునకు నమస్కారము.

375. జయ జయ శంకర । సంతత సుఖకర
జయ జయ శశిధర । జయ కరుణాకర
అగణిత గుణగణ । ఆశ్రిత పోషణ
ఫణిమణి భూషణ । పంకజలోచన
నిగమాగమ నుత । నిఖిల బుధార్చిత
జగదఖి నందిత । సన్ముని వందిత ॥

ఎల్లప్పుడు సుఖమును కలుగజేయువారును, శిరస్సుపై చంద్రుడు కలవారును, కరుణామూర్తి, అనేక సద్గుణములు కలవారును, ఆశ్రితులను పోషించువారును, సర్పములు భూషణములుగ కలవారును, కమలనేత్రులును, వేదములచే స్తుతింపబడువారును, విజ్ఞులందఱిచేతను అర్చింపబడువారును, లోకులచే అభినందింపబడువారును, ఉత్తమ మునీశ్వరులచే నమస్కరింపబడువారును అగు ఓ శివా! శంకరా! మీకు జయమగు గాక! మీకు వందనము,

(సంతతము=ఎల్లప్పుడు, శశి=చంద్రుడు, అగణిత=అనేక, పణి=సర్పము, పంకజము=కమలము, నిగమము=వేదము)

376. భద్రగిరీశా రామారామా । భక్తవత్సలా రామారామా
జానకిరమణా రామారామా । జయ జయ రాఘవ
రామారామా
కౌసల్య తనయా రామారామా । కారుణ్య హృదయా
రామారామా
లోకనాయక రామారామా । దీనరక్షకా రామారామా ॥

భద్రాచలమునందు నివసించువారును, భక్తవత్సలురును, సీతాపతియు, రఘువంశ శ్రేష్ఠులును, కౌసల్యాపుత్రులును, కారుణ్య హృదయము కలవారును, లోకనాయకులును, దీనులను రక్షించువారును అగు ఓ రామా! మీకు నమస్కారము.

(తనయుడు=కుమారుడు)

377. శరణం భవ కరుణాం కురు దీనదయాళో
కరుణారస వరుణాలయ భక్తకృపాళో
మధుసూదన మధుసూదన హర మమ దురితం
మురళీధర మురళీధర - దేహి మే దర్శనమ్ ॥

దీనుల యెడల దయకలవారును, భక్తులయెడల కృపను చూపువారును, మధువను రాక్షసుని సంహారించువారును, మురళిని ధరించినవారును అగు కృష్ణా! నాకు శరణ్యము సంగుడు. నాపై దయచూపుడు. నా పాపమును పోగొట్టుము. మీ దర్శనము నా కొసంగుడు.

(దురితము = పాపము, హర = పోగొట్టుము, దేహి = ఇమ్ము, కురు = చేయుము)

378. అచ్యుత గోవిందరామ । హరి మాధవ కృష్ణరామ
విచ్యుత భవబంధ రామ । వేదాంతసార రామ
నీలమేఘశ్యామ రామ । నిరుపమగుణధామ రామ
తులసీదళధామ రామ ॥ దోర్బల కోదండరామ ॥

సంసార బంధనములను తొలగించువారును, వేదాంత సారరూపులును, నీల మేఘ శ్యామవర్ణ శరీరము కలవారును, గొప్ప సుగుణములు కలిగి శోభించువారును, తులసీదళ మాలను ధరించినవారును, భుజబలము కలిగియున్నవారును, ధనుస్సును ధరించినవారును అగు ఓ రామా! అచ్యుతా! గోవిందా! కృష్ణా! హరీ! మాధవా! మీకు నమస్కారము.

(దోర్బలము = భుజబలము, కోదండము = ధనుస్సు విచ్యుత = తొలగింపబడినది)

379. జనగణ మంగళదాయక నామం । రఘుపతిరాఘవ రాజా రామం
రఘుపతి రాఘవ రాజారామం । శరణం శరణం శ్రీ సీతారామమ్ ॥

జనులకు శుభమును కలుగజేయువారును, రఘుకుల శ్రేష్ఠులును, సీతాపతియు అగు రాముని శరణు బొందుచున్నాను.

380. తాపస రంజన ధర్మగుణాకర రామ హరే శ్రీరామ హరే
దేవకి నందన దీన జనావన కృష్ణ హరే శ్రీకృష్ణ హరే
జానకి రమణా జగదుద్ధారక రామ హరే శ్రీ రామ హరే
గోపీ మనోహర గోకుల నందన కృష్ణ హరే శ్రీ కృష్ణ హరే ॥

తపస్వులకు ప్రీతిని గొలుపువారును, ధర్మగుణములకు నిలయులును, సీతాపతియు, జగత్తును ఉద్ధరించువారును, హరియు అగు శ్రీరామునకు నమస్కారము. దేవకీ పుత్రులును, దీనులును రక్షించువారును, గోపికా ప్రియులును, ప్రియులైనవారును, హరియు అగు శ్రీకృష్ణునకు నమస్కారము.

(ఆకరము = స్థానము, అవనుడు = రక్షించువాడు)

381. భజే విశేష సుందరం । సమస్త పాప ఖండనం
స్వభక్త చిత్త రంజన । సదైవ రాము మద్వయమ్
జటాకలావశోభితం । సమస్తదేవ వందితం
స్వభక్త భీతి భంజనం । భజే హి రామ మద్వయమ్
నిజస్వరూప బోధకం । కృపాకరం భవాపహం
సమం శివం నిరంజనం । భజే హి రామ మద్వయం
సదా ప్రపంచ కల్పితం । హ్యనామబాప మక్షయం
నిరాకృతిం నిరామయం । భజే హి రామ మద్వయమ్ ॥

మహాసుందరమైనవారును, సమస్త పాపములను నశింపజేయువారును, భక్తుల మనస్సులకు ఆనందమును గొల్పువారును, జడలచే శోభించువారును, దేవతలందఱిచే నమస్కరింపబడువారును, భక్తుల భయమును పోగొట్టువారును, నిజ (ఆత్మ) స్వరూపమును బోధించువారును, కృపాసముద్రులును, సంసార దుఃఖమును పోగొట్టువారును, సమరూపులును, మంగళకరులును, నిర్మలులును, తనయందు కల్పింపబడిన ప్రపంచము కలవారును. నామరూపరహితులును, అవ్యయులును, నిరాకారులును, నిర్వికారులును అద్వయులును అగు శ్రీరాముని భజించెదను.

(భజే = భజించెదను)

382. భద్రగిరీశా సీతారాం । భక్తవత్సలా సీతారాం
జానకి రమణా సీతారాం । జయజయ రాఘవ సీతారాం
శ్యామసుందరా సీతారాం । శ్రీరఘునాథా సీతారాం
శ్రీరఘునందన సీతారాం । జయరఘునందన సీతారామ్ ॥

భద్రాచలవాసియు, భక్తవత్సలులును, సీతాపతియు, రఘువంశమున జన్మించినవారును, శ్యామవర్ణ శరీరులును సుందరులును అగు రామునకు నమస్కారము.

383. దశరథ నందన రామహరే । దేవకితనయా కృష్ణహరే
దైత్యకులాంతక రామహరే । దానవ మర్దన శ్యామహరే

మునిజనవందిత రామహరే । బుధజనసేవిత శ్యామహరే
విపిన విహారీ రామహరే । గోవర్ధనధారీ శ్యామహరే
సీతారామా రామహరే । రాధాకృష్ణా శ్యామహరే ॥

దశరథ పుత్రులును, శ్రీహరియు, రాక్షస వంశమును అంతమొనర్చినవారును మునులచే నమస్కరింపబడినవారును, అరణ్యమున సంచరించినవారును, సీతాపతియు అగు రామునకు నమస్కారము. దేవకీ పుత్రులును, శ్రీహరియు, రాక్షసులను సంహరించినవారును, శ్యామవర్ణము కలవారును, విజ్ఞులచే సేవింపబడినవారును, గోవర్ధనపర్వతమును ఎత్తినవారును, రాధాపతియు అగు కృష్ణునకు నమస్కారము.

(విపినము = అరణ్యము)

334. బ్రహ్మమురారి సురార్చిత లింగం । నిర్మల భాసిత శోభితలింగం
జన్మజ దుఃఖ వినాశక లింగం । తత్ప్రణమామి సదాశివలింగం
కుంకుమ చందన లేపిత లింగం । బుద్ధి వివర్ధన కారణ లింగమ్ ।
సంచిత పాపవినాశన లింగం।తత్ప్రణమామిసదాశివలింగమ్॥

బ్రహ్మ విష్ణువులచేతను, దేవతలచేతను పూజింపబడినట్టియు, నిర్మలముగ ప్రకాశించుచు శోభించునదియు, జన్మము వలన కలుగు దుఃఖములను పోగొట్టునదియు కుంకుమ, చంద

నములచే అలంకరింపబడునదియు, సద్బుద్ధిని వృద్ధిచేయునదియు, సంచితమగు పాపమును నశింపజేయునదియు అగు శివలింగమునకు నమస్కరించుచున్నాను.

(మురారి = విష్ణువు)

385. శ్రీమదాత్మనే గుణైక సింధవే నమశ్శివాయ
చిన్మయైకరూప దేహధారిణే నమశ్శివాయ
జన్మమృత్యు ఘోరదుఃఖహారిణే నమశ్శివాయ.
పాలయాఽధునా దయాలవాలతే నమశ్శివాయ ॥

పవిత్రాత్మ స్వరూపులును, సద్గుణ సముద్రులును, చిన్మయ శరీరులును, జనన మరణ రూప ఘోరదుఃఖములను అంతమొనర్చువారును, దయాస్వరూపులును అగు శివునకు నమస్కారము. ఓ పరమశివా! నన్ను రక్షింపుడు.

(సింధువు = సముద్రము, అధునా = ఇప్పుడు, పాలయ = పాలింపుము, రక్షింపుము)

386 రాధే గోవిందా । జయజయ రాధే గోపాలా
దీనబాంధవా గోవిందా । అనాథరక్షకా గోపాలా
రాధాలోలా గోవింద । రాసవిలోలా గోపాలా
గోవిందా జయ గోవిందా । గోపాలా జయ గోపాలా॥

రాధాపతియు, దీనబంధువును, అనాథులను రక్షించువారును, రాధాప్రియులును, రాసక్రీడ సలుపువారును అగు కృష్ణా! గోవిందా! గోపాలా! మీకు నమస్కారము.

387. జయ శంభోశివ జయ శంభోశివ । గౌరీశంకర జయ శంభో
జయ పరమేశ్వర జయ పరమేశ్వర । సాంబసదాశివ
జయ శంభో ॥

శంభూ! శివా! పార్వతీపతీ! శంకరా! పరమేశ్వరా! విశ్వేశ్వరా! సదాశివా! మీకు జయముగుగాక! మీకు వందనము.

388. చారు సుందరరామ జానకిరామ। జానకీరామ జయరణభీమ
జయ రణభీమ జయ రఘురామ।పావనరామ పట్టాభిరామ॥

మనోహరమైన రూపము కలవారును, సీతాపతియు, యుద్ధమందు మహాపరాక్రమము కలవారును, జయశీలురును, రఘుకుల శ్రేష్ఠులును, పవిత్రులును, పట్టాభిషిక్తులును అగు ఓ రామచంద్రా! మీకు నమస్కారము.

(రణము = యుద్ధము, భీముడు = పరాక్రమశీలుడు)

389. రామ రామ హరిగోవిందం।రామ కృష్ణ హరి గోపాలమ్ ॥

రామా! కృష్ణా! హరీ! గోవిందా! గోపాలా! మీకు వందనము.

390 ప్రభు రఘునాథ దయాకరో । సీతామాయీ కృపాకరో ॥

ప్రభువును, రఘువంశ శ్రేష్ఠులును అగు ఓ రామా!

నాపై దయచూపుడు. ఓ సీతామాతా! నా యెడల కృప కలిగియుండుడు.

(కరో = చేయుము [కలిగియుండుము.])

391. శ్రీరఘునాథ బాపూ మేరా। జనకకుమారీ మాతా మేరా
భరత లక్ష్మణ కాకా మేరా। పవన నందన భ్రాతా మేరా॥

రఘుకుల శ్రేష్ఠుఁ రాముడు నా తండ్రి. జనకుని కుమార్తె యగు సీతాదేవి నా తల్లి. భరతుడు, లక్ష్మణుడు నా పిన తండ్రులు. వాయుకుమారుడగు హనుమంతుడు నా సోదరుడు.

(బాపూ=తండ్రి, మాతా=తల్లి, కాకా=పినతండ్రి, భ్రాతా=సోదరుడు)

392. దశరథ నందన దాసోఽహం। దశముఖ మర్దన దాసోఽహం
పశుపతి రంజన దాసోఽహం। పాప వినాశక దాసోఽహం
దాసోఽహంతవదాసోఽహం। దాసోఽహంతవదాసోఽహమ్॥

దశరథ పుత్రుడును, రావణుని సంహరించినవాడును, శివుని పూజించినవాడును, పాపమును నశింపజేయువాడును అగు రామచంద్రునకు నేను దాసుడను.

(దశముఖుడు=రావణుడు, అహం = నేను, తవ=నీ యొక్క, పశుపతి=శివుడు)

393 ప్రేమ ముదిత మన్‌సే కహెూ రామరామరామ్
శ్రీరామ రామరామ్

పాప్ మిటే దుఃఖ్ కటే ఏక్ రామనామ్
భవసముద్ర సుఖద నావ ఏక రామనామ్
పరమశాంత సుఖనిదాన మంత్ర రామనామ్
నిరాధార్ కో ఆధార్ ఏక్ రామనామ్
పరమగోప్య పరమ దివ్య మంత్ర రామనామ్
సంత్ హృదయ సదా వసత ఏక్ రామనామ్
మాతా పితా బంధు సఖా సబ్ హి రామనామ్
భక్తజన్ కా జీవనధన ఏక్ రామనామ్॥

ఓయీ! ప్రేమచే పరిపూరితమై, ఆనందయుక్తమైన మనస్సుతో రామ రామ రామ అని పలుకుము. రామనామము పాపమును తొలగించును. దుఃఖమును పోగొట్టును. సంసార సముద్రమును సులభముగ దాటుటకు అది ఒక చక్కటి నావ. ఆ రామమంత్రము పరమ శాంతిని, సుఖమును కలుగ జేయును. అది ఆధారము లేనివారికి ఆధారమైయున్నది. అది మహా గోప్యమైనది. మహాదివ్యమైనది. మహాత్ముల హృదయములందు ఆ రామనామము ఎల్లప్పుడు నివసించుచుండును. తల్లి, తండ్రి, బంధువు, మిత్రుడు అందఱును ఆ రామనామమే అయియున్నారు. భక్తులయొక్క జీవనధనము ఆ రామ నామమే అయియున్నది.

(కహో=చెప్పుము, మిటే = తొలగును, కటే = నశించును, భవము=సంసారము)

394. శ్రీరామ రామ పాహి । రఘురామ రామ పాహి
కోదండరామ పాహి । సాకేతరామ పాహి
పట్టాభిరామ పాహి । అయోధ్యరామ పాహి
జానకీరామ పాహి । జయ జయ రామ పాహి

రఘుకుల శ్రేష్ఠులును, ధనుస్సును గైకొనియున్న వారును, అయోధ్యా పురవాసులును, పట్టాభిషిక్తులును, సీతా పతియు అగు ఓ రామా! నన్ను రక్షింపుడు. మీకు జయ మగుగాక! మీకు నమస్కారము.

(పాహి=రక్షింపుము, సాకేతము=అయోధ్య)

395. దశరథసుత ప్రభు రాజారామా
కౌసల్యసుత విభు సీతారామా । ఇనకుల తిలకా రాజారామా
ఘనమహిమాన్విత సీతారామా ॥

దశరథుని పుత్రులును, ప్రభువును, రాజాధిరాజును, కౌసల్యా తనయులును, సూర్యవంశరత్నమును, గొప్ప మహిమతో కూడియున్న వారును సీతాపతియు అగు రామచంద్రు నకు నమస్కారము,

(సుతుడు=కుమారుడు, తిలకుడు=శ్రేష్ఠుడు, ఘన= గొప్ప, అన్వితుడు=కూడియున్నవాడు)

396. సీతారాం సీతారాం । సీతారాం జయ సీతారాం
జానకిరాం జానకిరాం । జానకిరాం జయ జానకిరాం
దశరథరాం దశరథరాం । దశరథరాం జయ దశరథరాం
పట్టాభిరాం పట్టాభిరాం । పట్టాభిరాం జయ పట్టాభిరాం
శ్రీరఘురాం శ్రీరఘురాం । శ్రీరఘురాం జయరఘురామ్ ॥

సీతాపతియు, దశరథుని కుమారులును, పట్టాభిషిక్తులును, రఘుకుల శ్రేష్ఠులును అగు శ్రీరామునకు జయమగు గాక! వారికి నా వందనము.

397. శ్రీరఘురామా సీతారామా । శీతలహృదయా సీతారామా
వాలివిమర్దాన సీతారామా । వాతాత్మజ నుత సీతారామా
భక్తజనప్రియ సీతారామా । భవభయ నాశక సీతారామా
శిష్టజనప్రియ సీతారామా । శ్రీపురుషోత్తమ సీతారామా ॥

రఘుకుల శ్రేష్ఠులును, సీతాపతియు, శాంతహృదయు లును, వాలిని సంహరించినవారును, హనుమంతునిచే స్తుతింప బడినవారును, భక్తులకు ప్రియులును, సంసార భయమును నశింపజేయువారును, శిష్టులకు ప్రియమైనవారును, పురుషోత్త ములును అగు ఓ రామచంద్రా! మీకు నమస్కారము,

(వాతాత్మజుడు=వాయుకుమారుడగు హనుమంతుడు, భవ=సంసారము)

398. దశరథనందన ఆత్మారామా । పరమదయాకర జానకిరామా
శాంతసుగుణఘన ఆనందదాతా । దయాసాగరా దివ్యస్వరూపా
పతితపావనా శ్రీరఘురామా। శరణం శరణం హే రఘురామా॥

దశరథుని కుమారులును, ఆత్మారాములును, మహామూర్తులును, సీతాపతియు, శాంత్యాది సుగుణములతో కూడినవారును, గొప్ప ఆనందమును ఒసంగువారును, దయాసముద్రులును, దివ్య స్వరూపులును, పతితులను పవిత్రమొనర్చువారును, రఘుకుల శ్రేష్ఠులును అగు ఓ రామా! మిమ్ములను శరణు బొందుచున్నాను. మీకు నమస్కారము.

(నందనుడు=కుమారుడు)

399 జయగురుదేవా జయగురుదేవా । జగద్గురూత్తమ జయ గురుదేవా
జగదుద్ధారక జయ గురుదేవా । జ్ఞానప్రదాయక జయ గురుదేవా
ప్రేమావతార జయ గురుదేవా । ఆపద్బాంధవ జయ గురుదేవా ॥

జగద్గురువులును, ఉత్తములును, లోకోద్ధారకులును, జ్ఞానప్రదాతలును, ప్రేమస్వరూపులును, ఆపద్బాంధవులును, అగు ఓ గురుదేవా! మీకు వందనము.

400. గురుసార్వభౌమా నమో నమో । జ్ఞానస్వరూపా నమోనమో
వేదాంతవేద్యా నమో నమో । సత్యప్రదీపా నమో నమో
ఆచార్యదేవా నమో నమో । ఆనందరూపా నమో నమో
మోక్షప్రదాతా నమో నమో।భవదుఃఖహరణా నమోనమో॥

జ్ఞానస్వరూపులును, వేదాంత వేద్యులును, సత్యస్వరూపులును, ఆచార్యులును, ఆనందరూపులును, మోక్షప్రదాతలును, సంసార దుఃఖమును పోగొట్టువారును అగు గురుదేవా! గురుసార్వభౌమా! మీకు నమస్కారము.

(భవము=సంసారము)

401 దశరథ నందన జానకిరామా । దశముఖ మర్దన సీతారామా
తాపసరంజన జానకిరామా । దానవ భంజన సీతారామా
కౌసల్యాసుత జానకిరామా । అయోధ్యవాసా సీతారామా
భక్త జనావన జానకిరామా । భవభయ హరణా సీతారామా
ఆర్తి నివారణ జానకిరామా ॥ ఆశ్రిత రక్షక సీతారామా ॥

దశరథుని కుమారులును, సీతాపతియు, రావణుని సంహరించినవారును, తపస్వులను అనుగ్రహించువారును, (దుష్టులగు) రాక్షసులను సంహరించువారును, కౌసల్యా పుత్రులును, అయోధ్యా నివాసులును, భక్తులను రక్షించువారును, సంసార భయమును పోగొట్టువారును, దుఃఖమును తొలగించువారును,

ఆశ్రయించినవారిని రక్షించువారును అగు రామా! మీకు నమస్కారము.

(దశముఖుడు = రావణుడు, అవనుడు = రక్షించువాడు, ఆర్తి = దుఃఖము, బాధ.)

402. రామభగవాన్ రామభగవాన్ । గీతాప్రబోధక కృష్ణ భగవాన్
సత్యస్వరూపా రామభగవాన్ । శాంతప్రదాయక కృష్ణభగవాన్
మోహవినాశకా రామ భగవాన్ । మోక్షప్రదాయక కృష్ణభగవాన్ ॥

భగవంతుడును, సత్యస్వరూపులును, అజ్ఞాన నాశకులును అగు రామునకు నమస్కారము. గీతాప్రబోధకులును, శాంతి ప్రదాతలును, మోక్షము నొసంగువారును, భగవంతుడును అగు శ్రీకృష్ణునకు నమస్కారము.

403. శ్రీరఘురామా శ్రీరఘురామా । సీతాజీవన శ్రీరఘురామా
జయ సీతారామా జయ సీతారామా । జయ సీతారామా జయ హనుమాన్ ॥

రఘువంశమున జన్మించినవారును, సీతాపతియు, సీత యొక్క జీవిత సర్వస్వమును అగు రామునకు జయమగుగాక! హనుమంతునకు జయమగుగాక! వారికి నా నమస్కారము.

404. రామ పాహిమాం । సీతారామ పాహిమాం
రామ రక్షమాం । రఘురామ రక్షమామ్ ॥

సీతాపతియు, రఘువంశ శ్రేష్ఠులును అగు ఓ రామా! నన్ను రక్షింపుడు.

(పాహి = రక్షింపుము)

405. రామహరే శ్రీరామహరే । రఘుకులభూషణ రామహరే
కృష్ణహరే శ్రీకృష్ణహరే । యదుకుల తిలక కృష్ణహరే ॥

రఘుకులమునకు భూషణము వంటివారును, హరియు అగు రామునకు నమస్కారము. యదుకులమునకు భూషణము వంటివారును హరియు అగు కృష్ణునకు నమస్కారము.

406. హరి జై హరిజై శ్రీహరిజై । గోవింద కేశవ గోపాల జై
హరిజై హరిజై శ్రీహరిజై । ముకుందవామన గోవిందజై ॥

హరీ! గోవిందా! కేశవా! గోపాలా! ముకుందా! వామనా! మీకు జయమగుగాక! మీకు వందనము.

407. నీలకంఠ శూలపాణి చంద్రశేఖరా
ఫాలనేత్ర త్రిపురహరి గౌరిశంకరా ॥

నీలకంఠులును, త్రిశూలమును చేతియందు ధరించినవారును, చంద్రుడు శిరస్సుపై కలవారును, ఫాలనేత్రులును,

త్రిపురములను సంహరించినవారును, పార్వతీపతియు అగు శివా! శంకరా! మీకు నమస్కారము.

(పాణి=చేయి)

408. సాంబసదాశివ తవ శరణం। ఉమామహేశ్వర తవ శరణం
ఓంకార శివ తవ శరణం ॥ పరాత్పరా శివ తవ శరణమ్ ॥

సాంబసదాశివా! ఉమామహేశ్వరా! ఓంకారరూపా! పరాత్పరా! శివా! మిమ్ములను శరణు బొందుచున్నాను.

409. పార్వతి రమణా పాహిమాం। కైలాసవాసీ రక్షమాం
ఉమామహేశ్వర పాహిమాం। గంగాధర హర రక్షమాం
త్రిశూలపాణీ పాహిమాం ॥ త్రినేత్రధారీ రక్షమాం
చంద్రకళాధర పాహిమాం ॥ నాధవిభూషణ రక్షమామ్ ॥

పార్వతీపతియు, కైలాసవాసియు, గంగాధరుడును, త్రిశూలమును చేతియందు కలవారును, మూడు నేత్రములు కలవారును, చంద్రుడు శిరస్సుపై కలవారును, సర్పములు ఆభరణములుగ కలవారును అగు ఓ శివా! నన్ను రక్షింపుడు.

(రమణుడు=భర్త, ఉమా=పార్వతీ, పాణి=చేయి, నాగము=సర్పము)

410. జయ జయ జయ హే మేఘశ్యామా ॥ రాధామాధవ మంగళధామా ॥
గోవింద జయ హరి రాధేశ్యామా ॥ గోపీవల్లభ గోకులధామా॥

మేఘమువలె శ్యామవర్ణముగల శరీరమును ధరించిన వారును, రాధాపతియు, మంగళస్వరూపుడును, గోపీవల్లభుడును, గోకులవాసియు అగు కృష్ణా! గోవిందా! శ్రీహరీ! మీకు నమస్కారము.

(వల్లభుడు=భర్త)

411. ముకుంద కృష్ణా నారాయణా।గోవింద కృష్ణా మధుసూదనా
అనంతరూపా నారాయణా ॥ ఆనందనిలయా జగదీశ్వరా
మధుసూదనా హే నారాయణా। దేవకితనయా జనార్దనా

మధువను రాక్షసుని సంహరించినవారును, దేవకీపుత్రులును అగు కృష్ణా! ముకుందా! నారాయణా! అనంతరూపా! ఆనందనిలయా! జగదీశ్వరా! జనార్ధనా! మీకు నమస్కారము,

412. జయరఘునందన జయ జయ రామ ॥ జయ జగజ్జననీ జానకిరామా
నవ నవ కోమల మేఘశ్యామా ॥ భవభయ హరణా భద్రగిరీశా
దశరథ నందన రఘుకులసోమా । దశముఖ మర్దన శ్రీరఘురామా ॥

రఘువంశ శ్రేష్ఠులును, జగజ్జనని యగు సీతాదేవి యొక్క భర్తయు, కోమల శరీరులును, మేఘమువలె శ్యామ

వర్ణము కలవారును, సంసార భయమును పోగొట్టువారును, దశరథుని కుమారులును, రఘువంశమునకు చంద్రుని వంటి వారును రావణుని సంహరించినవారును అగు రామా ! మీకు జయమగుగాక ! మీకు వందనము.

(భవము = సంసారము, దశముఖుడు = రావణుడు)

413. రామచంద్ర పాహిమాం । రామకృష్ణ రక్షమాం
కృష్ణచంద్ర పాహిమాం । వాసుదేవ రక్షమాం ॥

రామచంద్రా! కృష్ణచంద్రా! వాసుదేవా! నన్ను రక్షింపుడు.

(పాహి = రక్షింపుము)

414. జయజయ శ్రీరామా । రఘువరా శుభకర శ్రీరామా
రామా రఘుకుల జలనిధి సోమా । త్రిభువన జన
నయనాభిరామా
కామితదాయక కరుణాధామా । కోమల నీల సరోజశ్యామా ॥

రఘువంశ శ్రేష్ఠులును శుభప్రదములైన కార్యములను చేయువారును, రఘువంశమను సముద్రమునకు చంద్రునివంటి వారును, ముల్లోకము లందలి జనుల దృష్టికి ప్రీతికరమైన వారును, కోరినదానిని ఇచ్చువారును, కరుణామూర్తియు, కోమల నీలకమలమువలె శ్యామవర్ణము గలిగి సుందరులై వలుగువారును అగు రామునకు నమస్కారము.

415. శివ శివ శివ శివ శివాయ నమ ఓం । భవ భవ భవ భవ
భవాయ నమ ఓం
హర హర హర హర హరాయ నమ ఓం । శర్వ శర్వ శర్వ
శర్వ శర్వాయ నమ ఓం
రుద్ర రుద్ర రుద్ర రుద్ర రుద్రాయ నమ ఓం । శివ శివ
శివ శివ శివాయ నమ ఓం ॥

ఓంకారరూపులును, హరుడును, రుద్రుడును అయిన శివునకు నమస్కారము.

(భవుడు = శివుడు, శర్వుడు = శివుడు)

416. రామ రామ రఘురామా । మాయామానుష వేషా
సరయూతీర విహారా । దండకవన సంచారా
మునిమానస సంచారా । సజ్జనఋషి మందారా
జలనిధి బంధనధీరా ! రావణకంఠ విదారా
తాటకమర్దన రామ । సాకేతపుర విహారా ॥

రఘువంశ శ్రేష్ఠులును, మాయామానుష వేషమును ధరించినవారును, సరయూ నదీతీరమున విహరించినవారును, దండకారణ్యమున సంచరించినవారును, మునుల మనస్సులయందు సంచరించువారును, సజ్జనులైన ఋషులకు కల్పవృక్షమువంటి వారును, సముద్రముపై వారధిని నిర్మించిన ధీరులును, రావ

ణుని కంఠమును ఛేదించినవారును, తాటకిని సంహరించిన వారును, అయోధ్యయందు నివసించువారును అగు ఓ రామా! మీకు వందనము.

(మందారము=కల్పవృక్షము, జలనిధి = సముద్రము, సాకేతము=అయోధ్య.)

417. రాధారమణ మదన మోహన । బృందావనా చంద్రకృష్ణా
సాధుజనాధార కృష్ణా । సర్వభూత నిలయ కృష్ణా
సర్వగుణాతీత కృష్ణా । మోక్షప్రదాత కృష్ణా
ఆనందసార కృష్ణా । అమిత దయాపూర్ణ కృష్ణా
అఖిలలోక వ్యాప్తి కృష్ణా । సర్వ జనాధార కృష్ణా
వేదాంతవేద్య కృష్ణా । నాదానుమోద కృష్ణా
వనమాలధారి కృష్ణా । కైవల్యధామ కృష్ణా ॥

రాధాపతియు, మహాసుందరులును, బృందావనమందు విహరించవారును, సాధుజనులకు ఆధారభూతులును, సర్వ ప్రాణులందును వసించవారును, గుణాతీతులును, మోక్షదాయకులును, ఆనందరూపులును, మహాదయాపరిపూర్ణులును, సర్వలోకవ్యాపకులును, సర్వజనులకు ఆధారభూతులును సమస్తకళాపరిపూర్ణులును, సద్గుణములు అలంకారముగ కలవారును, వేదాంత వేద్యులును, ప్రణవనాదము యెడల ప్రీతికలవారును, పుష్పమాలను ధరించువారును, మోక్షరూపులును అగు కృష్ణా! మీకు నమస్కారము.

418. శివ శివ శివ శివ పరమశివా । దయాంతరంగా శంకరశివా
ఘణ ఘణ ఘణ ఘణ ఘంటాశివా । గణపతిసేవిత గౌరీశివా

దయాహృదయులును, ఘంటాశబ్దమును శ్రావించువారును, విఘ్నేశ్వరునిచే సేవింపబడువారును, పార్వతీపతియు అగు శివా! మీకు వందనము.

419. ముకుంద మాధవ బాల మనోహర । గిరిధారీ జయ గిరిధారీ
నందనందనా జయ శ్యామ మురారీ । గిరిధారీ హరి
హృదయ విహారీ ॥

గోవర్ధన పర్వతమును ఎత్తినవారును, నందుని కుమారులును, శ్యామవర్ణ శరీరులును, మురయను రాక్షసుని అంతమొనర్చినవారును, సర్వజీవుల హృదయములందు విహరించువారును అగు బాలకృష్ణా! ముకుందా! మాధవా! మీకు నమస్కారము.

420. హరి నారాయణ । పాప నివారణ
పరమానందం । భజ గోవిందం ॥

పాపమును తొలగించువారగు హరీ, నారాయణా! మీకు నమస్కారము. ఓ జనులారా! పరమానంద రూపులైన గోవిందుని భజింపుడు.

421. శ్రీరామ జయ రామ । జయ జయ రామ
జయ జయ రామ! జయ సీతారామ

చారుసుందరరామ। జానకిరామ
కోదండరామ। కారుణ్యరామ దశరథరామ! ఓంకారరామ
పావనరామ! పట్టాభిరామ భాసురరామ। భద్రాద్రిరామ॥

సీతాపతియు, సుందర మనోహరరూపము కలవారును, ధనుస్సును ధరించినవారును, కరుణామూర్తియు, దశరథ పుత్రులును, ఓంకారరూపులును, పవిత్రులును, పట్టాభిషిక్తులును, ప్రకాశస్వరూపులును, భద్రాచల నివాసియు అగు రామా! మీకు వందనము.

(చారు = మనోహరమైన, కోదండము = ధనస్సు, భాసుర = ప్రకాశవంతమైన)

ముకుంద మాధవ జయగోపాలా। దేవకినందన జయగోపాలా
మురళి మనోహర జయగోపాలా। శ్యామసుందరా జయగోపాలా
నందకిశోరా జయగోపాలా। నానాకార జయగోపాలా
మునిజన వందిత జయగోపాలా। మోక్షప్రదాయక జయ గోపాలా॥

దేవకీ పుత్రులును, మురళిని పట్టుకొని మనోహరముగ నున్నవారును, శ్యామవర్ణము కలగి సుందరముగ నున్నవారును, నందుని కుమారులును, అనేక ఆకారములతో విరాజిల్లు వారును, మునులచే నమస్కరింపబడువారును, మోక్షము నొసంగువారును అగు ఓ కృష్ణా! ముకుందా! మాధవా! గోపాలా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(కిశోరుడు = బాలుడు)

రాధికా మనోహరా। మదనపాలా దీనవత్సలా హే! రాజ గోపాలా
భక్తజన మందారా। వేణుగోపాలా మురళీధరా హే గాన విలోలా॥

రాధాప్రియులును, సుందరులును, దీనుల యెడల వాత్సల్యము కలవారును, రాజశ్రేష్ఠులును, భక్తులకు కల్పవృక్షమువంటి వారును, వేణుగాన ప్రియులును, మురళీధరులును అగు కృష్ణునకు, గోపాలునకు నమస్కారము.

(మందారము = కల్పవృక్షము)

ఆంజనేయా వీరహనుమాన్। అతిబలాన్ జయవీరహనుమాన్॥
తారకరూపా జయ హనుమాన్। తత్త్వజ్ఞానా వీరహనుమాన్
సీతారామా జయ హనుమాన్। రాఘవదూతా వీరహనుమాన్॥

మహావీరులును, అతిబలవంతులును, తారకరూపులును, తత్త్వజ్ఞాన సంపన్నులును, సీతారామ భక్తులును, రాముని దూతయు అగు ఆంజనేయా! హనుమంతా! మీకు జయమగుగాక! మీకు వందనము.

425. దుర్గా లక్ష్మి సరస్వతీ। మహాదేవి జగన్మాతా
ఆదిశక్తీ పరాశక్తీ। మాం పాహి జగన్మాతా॥

దుర్గా! లక్ష్మీ! సరస్వతీ! మహాదేవీ! జగన్మాత! ఆదిశక్తీ! పరాశక్తీ! నన్ను రక్షింపుడు.

426. జనగణ మంగళదాయక రామం। రఘుపతి రాఘవ
రాజారామం
పతిత పావన సీతారామం। పంకజ నయనా దశరథ
రామమ్॥

జనులకు శుభమును కలుగజేయువారును, రఘువంశ శ్రేష్ఠులును, రాజాధిరాజులును, పతితులను పవిత్ర మొనర్చు వారును, సీతాపతియు, కమలనేత్రులును, దశరథ పుత్రులును అగు రామునకు నమస్కారము.

(పంకజము = కమలము, నయనము = నేత్రము)

427. రామకృష్ణా హరి। ముకుంద మురారి
పాండురంగా పాండురంగా। పాండురంగా హరి
మకరకుండల ధారి। భక్త బంధు శౌరి
శక్తి దాతా ముక్తి దాతా। విఠలనాథ హరి
తులసీహార భూషా। భక్త హృదయ మందిర
పుండరీక వరదా। వాసుదేవ హరి॥

మకరకుండలాది ఆభరణములను ధరించినవారును, భక్తులకు బంధువువంటివారును, శక్తిని, ముక్తిని ఒసంగు వారును, తులసీహారమును ధరించినవారును, భక్తుల హృదయ మందిరములందు నివసించువారును, పుండరీకుని అనుగ్రహించు వారును అగు విఠలనాథా! హరీ! వాసుదేవా! శౌరీ! పాండు రంగా! ముకుందా! మురారీ! రామా! కృష్ణా! మీకు వందనము.

428. రామచంద్ర రామచంద్ర రామచంద్ర పాహిమాం
కృష్ణచంద్ర కృష్ణచంద్ర కృష్ణచంద్ర రక్షమాం
హనుమంత హనుమంత హనుమంత పాహిమాం
హరేరామ హరేకృష్ణ హరేశంభో రక్షమామ్॥

రామచంద్రా! కృష్ణచంద్రా! హనుమంతా! హరీ! శంభూ! నన్ను రక్షించుడు, మీకు నమస్కారము.

(పాహి = రక్షింపుము)

429. వీణా పుస్తక ధారిణి అంబా వాణి జయ జయ పాహిమాం
శక్తిదాయినీ భక్తిదాయినీ। ముక్తిదాయినీ పాహిమామ్॥

వీణను పుస్తకమును చేతులతో పట్టుకొనినవారును, శక్తిని, భక్తిని, ముక్తిని కలుగజేయువారును అగు తల్లీ! సరస్వతీ! మీకు జయమగుగాక। నన్ను రక్షింపుడు. మీకు వందనము.

(అంబా = తల్లి, పాహి = రక్షింపుము)

430. శ్రీకృష్ణ గోవిందగోపాల శ్యామా । రాథా మాధవరాథికశ్యామా
గోవింద గోవిందగోపాల శ్యామా । రాథామాథవరాథీకశ్యామా॥

శ్యామవర్ణము కలవాడును, రాథాపతియు అగు శ్రీ కృష్ణా! గోవిందా! గోపాలా! మాధవా! మీకు నమస్కారము.

431. హరిబోలో నాథ ఉమాపతే। శంభోశంకర పశుపతే
నందివాహనా నాగభూషణా। చంద్రశేఖరా జటాధరా
గంగాధరా గౌరీ మనోహర। గిరిజాకాంతా సదాశివా
కైలాసవాసా కనక నగేశా। గౌరీ మనోహర విశ్వేశా
శ్మశానవాసా దిగంబరేశా। నీలకంఠా మహాదేవా
శూలధరా జ్యోతిప్రకాశా। విభూతిసుందర జగదీశా
నటన మనోహర ఢమరుక హస్తా। పార్వతి రమణా
పరమేశా॥

జగత్ప్రభువును, పార్వతీపతియు, నంది వాహనముగ కలవాడును, సర్పములు భూషణములుగ నున్నవారును, చంద్రుడు శిరస్సుపై కలవాడును, జడలను ధరించినవాడును, గంగను వహించినవాడును, పార్వతీ ప్రియులును, కైలాస వాసులును, బంగారుకొండపై నివసించువాడును, శ్మశానవాసులును, దిక్కులు వస్త్రములుగ కలవాడును, నీలకంఠము కలవాడును, శూలమును ధరించినవాడును, ప్రకాశస్వరూపులును, విభూతిని ధరించి సుందరముగ నున్నవాడును, నృత్యమొన ర్చుచు మనోహరముగ వెలయువాడును, చేతియందు డమరుకము కలవారును అగు శివా! హరా! శంభూ! శంకరా! పశుపతీ! పరమేశ్వరా! మీకు నమస్కారము. జనులారా! ఆ శివుని నామము పలుకుడు.

(బోలో = చెప్పుము, ఉమా = పార్వతీ, పశుపతి = శివుడు, నాగము = సర్పము, కనకము = బంగారము, నగము = పర్వతము, రమణుడు = భర్త.)

432. సాంబ సదాశివ సాంబ సదాశివ
శివ శివ శివ శివ శివ సాంబ సదాశివ
హర హర హర హర సాంబ సదాశివ
జయ జయ జయ జయ సాంబ సదాశివ॥

సాంబసదాశివా! హరా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

433. పరమేశ్వరా హే కరుణాకరా। జగదీశ్వరా హే గంగాధరా
భువనేశ్వరా హే భవ నాశకా। విశ్వేశ్వరా హే శివశంకరా

కరుణామూర్తియు, గంగను శిరస్సుపై ధరించిన వాడును, సంసార దుఃఖమును అంతమొనర్చువాడును అగు ఓ శివా! శంకరా! పరమేశ్వరా! జగదీశ్వరా! విశ్వేశ్వరా! లోకేశ్వరా! మీకు వందనము.

(భువనము = ప్రపంచము)

434. ఓం శివాయ నమ ఓం నమశ్శివాయ
ఓం మృత్యుంజయాయ నమ ఓం నమశ్శివాయ
ఓం త్ర్యంబకాయ నమ ఓం నమశ్శివాయ
ఓం లింగేశ్వరాయ నమ ఓం నమశ్శివాయ
ఓం జగదీశ్వరాయ నమ ఓం నమశ్శివాయ
ఓం సర్వేశ్వరాయ నమ ఓం నమశ్శివాయ
ఓం పరమేశ్వరాయ నమ ఓం నమశ్శివాయ ॥

ఓంకార స్వరూపులును, మృత్యుంజయులును, మూడు నేత్రములు కలవాఁడను, లింగేశ్వరులును, సర్వేశ్వరులును, పరమేశ్వరులును అగు శివునకు నమస్కారము.

(త్ర్యంబకుడు = మూడు నేత్రములు కల శివుడు)

435. ఆదిశేషా అనంత శయనా। శ్రీనివాసా శ్రీ వేంకటేశా
రఘుకుల తిలకా రఘురామ చంద్రా। సీతాపతే
జయ శ్రీరామచంద్ర

ఆదిశేషునిపై శయనించిన ఓ విష్ణుదేవా! శ్రీనివాసా! శ్రీ వేంకటేశా! మీకు వందనము, రఘువంశ శ్రేష్ఠులును సీతాపతియు అగు ఓ శ్రీరామచంద్రా! మీకు జయమగు గాక! మీకు నమస్కారము.

(అనంతశయుడు = విష్ణువు)

436. పాపవిమోచన పాండురంగా। పరమ దయాకర
పాండురంగా
పండరినాథా పాండురంగా। పుండరీకాక్షా పాండురంగా।
పురాణ పురుషా పాండురంగా। పుణ్య స్వరూపా
పాండురంగా
రంగ రంగ విఠలే హరి నారాయణ। పాండురంగ విఠలే
హరి నారాయణ ॥

పాపమును పోగొట్టువారును, పరమ దయామూర్తులును, కమల నేత్రులును, పురాణ పురుషులును అగు పాండురంగనికి వందనము. ఆ విఠల్ ప్రభువునకు, హరికి, నారాయణునకు నమస్కారము.

437. శివశంకరా శివశంకరా। శివశంకరా శంభో శివశంకరా
శశిశేఖరా శశిశేఖరా! శశిశేఖరా శంభో శశిశేఖరా
శివ పరమేశ్వర శివ పరమేశ్వర! శివ పరమేశ్వర శంభో
శివ పరమేశ్వరా ॥

గంగను శిరస్సుపై కలవాఁడును, పరమేశ్వరులును, అగు ఓ శివా! శంకరా! మీకు వందనము.

438. రామహరే శ్రీరామహరే। రామహరే సీతారామ హరే
కృష్ణహరే శ్రీకృష్ణహరే। కృష్ణహరే రాధాకృష్ణహరే ॥
హరియు, సీతాపతియు అగు రామునకు నమ

స్కారము. హరియు, రాధాపతియు అగు కృష్ణునకు నమస్కారము.

439. రామ భగవాన్ రామభగవాన్। రామభగవాన్ సీతారామ్ భగవాన్
కృష్ణభగవాన్ కృష్ణభగవాన్। కృష్ణభగవాన్ రాధాకృష్ణ భగవాన్
శివభగవాన్ శివభగవాన్। శివ భగవాన్ గౌరీ శివభగవాన్॥

భగవంతుడును, సీతాపతియు అగు రామునకు వందనము. భగవంతుడును, రాధాపతియు అగు కృష్ణునకు వందనము. భగవంతుడును, పార్వతీపతియు అగు శివునకు వందనము.

440. గోపాలా బృందావనపాలా। గోపీలోలా గోకులబాలా
రాధాలోలా రమ్యసుచేలా। రాజిత వనమాలా గోపాలా
నందకిశోరా నవనీత చోరా। మంజులభాషా మణిమయభూషా
వేణు విలోలా విజయ గోపాలా। ఆగమ మూలా గోపాలా॥

బృందావనమున విహరించువారును, గోపీ ప్రియులును, గోకుల బాలుడును, రాధా ప్రియులును, సుందర వస్త్రమును ధరించినవారును, పుష్పమాలను ధరించి శోభాయమానముగ ఉన్నవారును, నందుని కుమారులును, వెన్నను అపహరించినవారును, ఉత్తమ భాషను పలుకువారును, మణిమయ భూషణములను ధరించినవారును, వేణుగాన ప్రియులును, వేదమునకు

మూలస్వరూపులును, విజయవంతులును అయిన ఓ కృష్ణా! గోపాలా! మీకు నమస్కారము.

(చేలము = వస్త్రము, మంజుల = మనోహరమైన, ఆగమము = వేదము)

441. సర్వమంగళనామా సీతారామా రామా
సర్వవినుత శాంతిదాతా రామా రామా॥
సాకేత పురనివాసా సీతారామా రామా
లోకేశా బహురూపవిలాసా కోదండరామా
రామకృష్ణ గోవింద నారాయణ
కృష్ణ రామ గోవింద నారాయణ ॥

మంగళ ప్రదమగు నామము కలవారును, సీతాపతియు, సర్వులచే స్తుతింపబడువారును, శాంతి నొసంగువారును, పురవాసులును, లోకేశ్వరులును, బహురూపములతో శోభించువారును, ధనుస్సును చేబట్టినవారును, అగు ఓ రామా! గోవిందా! కృష్ణా! నారాయణా! మీకు వందనము.

(సాకేతము = అయోధ్య, కోదండము = ధనుస్సు, వినుత = స్తుతింపబడిన)

సుందరవదనీ మధురమనోహరీ। మందహాసముఖ శశివదనీ
చందన కుంకుమాలంకృత వదనీ। రాజరాజేశ్వరి అంబా భవానీ॥

సుందర ముఖముకలవారును, మిగుల మనోహరముగ నున్నవాడును, మందహాస వదనము కలవాడును, చంద్రునివలె శోభించువాడును, చందన కుంకుమాదులతో అలంకరింపబడిన వాడును అగు దేవీ! రాజరాజేశ్వరీ! తల్లీ! భవానీ! మీకు నమస్కారము.

(శశి = చంద్రుడు, వదనము = ముఖము, అంబా = తల్లి)

443. జనగణ మంగళదాయక నామం। రఘుపతిరాఘవ రాజారామం

శరణం శరణం దశరథ రామం। పతితపావన సీతారామం

జనులకు శుభమును కలుగజేయువాడును, రఘుకుల శ్రేష్ఠులును, రాజాధిరాజులును, దశరథుని పుత్రులును, పతితులను పవిత్ర మొనర్చువాడును అగు రాముని శరణు బొందుచున్నాను. వారికి నా నమస్కారము.

444 జయ శంభో జయ శంభో శివ
గౌరీశంకర జయ శంభో

పార్వతీపతీ! శంభూ! శంకరా! శివా! మీకు జయమగుగాక! మీకు వందనము.

445. దశరథ నందన రామ హరే। నందనందన శ్యామ హరే
విపిన విహారీ రామ హరే। గోవర్ధనధారీ శ్యామ హరే
సీతావల్లభ రామహరే। రాధావల్లభ శ్యామ హరే ॥

దశరథుని పుత్రులును, అరణ్యమున సంచరించిన వాడును, సీతాపతియు, శ్రీహరియు అగు రామునకు నమస్కారము, అట్లే నందుని కుమారులును, గోవర్ధన పర్వతమును ఎత్తినవాడును, శ్రీహరియు, రాధాపతియు అగు కృష్ణునకు నమస్కారము.

(నందనుడు = కుమారుడు, విపినము = అరణ్యము, వల్లభుడు = భర్త.)

446. ఆనందఘనరామ అయోధ్యరామ। అయోధ్యరామ అరిజన భీమ

చారుసుందరరామ జానకీరామ। జానకీరామ జయరణభీమ॥

మహదానంద స్వరూపులును, అయోధ్యావాసియు, శత్రువులకు భయంకరులును, అతిసుందరులును, సీతాపతియు, యుద్ధమందు పరాక్రమము కలవాడును అగు రామునకు జయమగుగాక! వారికి వందనము.

(అరి = శత్రువు, చారు = మనోహరమైన, రణము = యుద్ధము)

447. గోవిందం భజగోపాలం। గోపాలం భజగోవిందం

రామ రామ హరిగోపాలం। రామ కృష్ణ హరిగోపాలమ్ ॥

జనులారా! గోవిందుని, గోపాలుని, రాముని, కృష్ణుని, హరిని భజింపుడు.

448. నమామ్యహం నమామ్యహం
భవ భయ హరణం గురుచరణం
కలిమల హరణం నిర్మల చరణం
జననమరణ భవసాగర తరణం
పాతకహరణం పరమపవిత్రం
అభయ వితరణం జగదుద్ధరణమ్.

సంసార భయమును పోగొట్టునవియు, కలికాలమాలిన్యమును తొలగించునవియు, నిర్మలమైనవియు జనన మరణ సముద్రమును దాటించునవియు, పాపములను పోగొట్టునవియు, మహాపవిత్రములైనవియు, అభయ మొసంగునవియు, జగత్తును ఉద్ధరించునవియు అగు గురుపాదములకు నమస్కరించుచున్నాను.

(భవ = సంసారము, సాగరము = సముద్రము)

449. మందర గిరిధర వితలానాథా । శ్రీమధుసూదన వితలానాథా
వారిధి బంధన వితలానాథా । వైకుంఠవాసా వితలానాథా
దశరథనందన వితలానాథా । దశముఖ మర్దన వితలానాథా॥

(కృష్ణావతారమున) మందర పర్వతమును ఎత్తినవారును, మధువను రాక్షసుని సంహరించినవారును, (రామావతారమున) సముద్రముపై వారధిని నిర్మించినవారును, దశరథుని కుమారులును, రావణుని సంహరించినవారును, వైకుంఠవాసులును అగు వితల్ నాథునకు నమస్కారము.

(వారిధి = సముద్రము, దశముఖుడు = రావణుడు)

450. శంభో శంకర గౌరీపతే 1 సాంబ సదాశివ ఉమా పతే
నందివాహనా గౌరీపతే 1 నాగభూషణా ఉమాపతే
కరిచర్మాంబ గౌరీపతే 1 కరుణాసాగర ఉమాపతే
పతితపావన గౌరీపతే 1 పరమపవిత్రా ఉమాపతే ॥

పార్వతీపతియు, నంది వాహనముగ కలవారును, సర్పములు భూషణములుగ కలవారును, ఏనుగు చర్మమును ధరించినవారును, కరుణాసముద్రులును, పతితులను పవిత్రమొనర్చువారును, పరమశుద్ధులును అగు శంభూ! శంకరా! సదాశివా! మీకు వందనము.

(కరి = ఏనుగు, అంబరము = వస్త్రము, నాగము = సర్పము)

451. నందివాహనా నాగభూషణా 1 శంభో శంకర నమశ్శివాయ
చంద్రశేఖరా జటాధరా 1 శంభో శంకర నమశ్శివాయ
విభూతి సుందర పరమేశ 1 శంభో శంకర నమశ్శివాయ
గంగాధరా గౌరీ మనోహర 1 శంభో శంకర నమశ్శివాయ
గిరిజా రమణా సదాశివా 1 శంభో శంకర నమశ్శివాయ ॥

నందివాహనముగ కలవారును, సర్పములు భూషణములుగ నున్నవారును, చంద్రుడు శిరస్సుపై కలవారును, జడలను ధరించినవారును, విభూతి పూసికొని సుందరముగ నున్నవారును, గంగ శిరస్సుపై కలవారును, పార్వతియొక్క మనస్సును హరించినవారును, పార్వతీపతియు అగు శివా! శంభూ! శంకరా! మీకు నమస్కారము.

(నాగము=సర్పము. రమణుడు=భర్త)

452. భజోరే " దయాసింధో రామకృష్ణ గోవింద "
భజోరే " దీనబంధో కృష్ణ రామ గోవింద "
భజోరే " పాండురంగ రామకృష్ణ గోవింద "
భజోరే " పండరినాథ కృష్ణ రామ గోవింద ॥

ఓయీ! దేవదేవుడును, దీనబంధువును, పాండురంగడును, పండరినాథుడును అగు రాముని, కృష్ణుని, గోవిందుని భజింపుము.

(భజోరే=ఓయీ భజింపుము)

453. శివ శివ శంభో హర హర శంభో గంగాధర శివ గౌరీపతే శివ॥

శివా! శంభో! హరా! గంగాధరా! పార్వతీపతీ! మీకు వందనము.

454. రామనామ తారకం। సదాభజోరే
సదా భజోరే। సదా జపోరే

రామ రామ రామ రామ రామ రామ రామ
కోదండరామా। కల్యాణ రామా ॥

ఓయీ! తరింపజేయునది అయిన రామనామమును ఎల్లప్పుడు భజించుము, జపించుము, ధనుస్సును గైకొనినవారును, శుభమును కలుగజేయువారును అయిన రాముని నామమును సదా ఉచ్చరింపుము.

(భజో=భజింపుము, జపో=జపించుము, కోదండము=ధనుస్సు)

455 పన్నగభూషణ పరమశివా పార్వతీరమణా సదాశివా ॥

సర్పములు భూషణములుగ కలవారును, పార్వతీపతియు అగు ఓ పరమశివా! సదాశివా! మీకు నమస్కారము.

(పన్నగము=సర్పము, రమణుడు=భర్త)

456. జయ జయ శంకర జయ అభయంకర।
పార్వతివల్లభ శ్రీ శివశంకర
ఉమాపతే శివశంకర। గంగాధరా జగదీశ్వర ఈశ్వర ॥

జనులకు అభయ మొసంగువారును, పార్వతీపతియు, గంగను శిరస్సుపై ధరించినవారును, జగదీశ్వరులును అగు

శివా! శంకరా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(ఉమా = పార్వతి)

457. గజముఖ గజముఖ గణనాథా । సురముని వందిత గుణశీలా
సూక్ష్మస్వరూపా గణనాథా సుజన సుసేవిత గుణశీలా ॥

ఏనుగు తల కలిగియున్నవాడును, గుణములకు అధిపతియు, దేవతలచేతను, మునులచేతను నమస్కరింపబడువాడును, సుగుణ సచ్ఛీల సంపన్నులును, సూక్ష్మస్వరూపులును, సజ్జనులచే లెస్సగ సేవింపబడువాడును అగు విఘ్నేశ్వరునకు వందనము.

(గజము = ఏనుగు, సురులు = దేవతలు)

458. శంభో శంకర గౌరీశా । సాంబ శంకర గౌరీశా
సామగాన ప్రియ గౌరీశా । సోమ కళాధర గౌరీశా
కైలాసాధిప గౌరీశా । శ్రీరామార్చిత గౌరీశా ॥

పార్వతీపతియు, సామవేదగాన ప్రియులును, శిరస్సుపై చంద్రుని ధరించినవాడును, కైలాసమునకు అధిపతులును, శ్రీరామునిచే పూజింపబడినవాడును అగు ఓ శంకరా! శంభూ! శివా! మీకు వందనము.

(సోముడు = చంద్రుడు)

459. శంకరా సదాశివా । చంద్రశేఖరా
నీలకంఠ శూలధారి । చంద్రశేఖరా
ఫాలనేత్ర త్రిపురహారి । గౌరీ శంకరా
పార్వతీశ దివ్యరూప । గౌరీ శంకరా ॥

శిరస్సుపై చంద్రుని ధరించినవారును, నీలకంఠులును, శూలమును పట్టుకొనినవారును, ఫాలనేత్రము కలవారును, త్రిపురములను సంహరించినవారును, పార్వతీపతియు, దివ్యస్వరూపులును అగు ఓ శంకరా! సదాశివా! మీకు వందనము.

(గౌరి = పార్వతి)

460. దేవి లక్ష్మి మాం పాహి । దీనదయాకరీ మాం పాహి
క్షీరాబ్ధితనయే మాం పాహి । సర్వమంగళా మాం పాహి ॥

దీనులయెడల దయకలవారును, క్షీరసముద్రమందు జన్మించినవారును, సర్వమంగళ స్వరూపిణియు అగు దేవీ! లక్ష్మీ! నన్ను రక్షింపుడు.

(పాహి = రక్షింపుడు, అబ్ధి = సముద్రము)

461. శ్రీ భువనేశ్వరీ త్రిపురసుందరీ । రాక్షస నాశని పాలయమాం
శివశక్తి రూపిణీ రాజరాజేశ్వరీ శ్రీచక్ర రూపిణీ
పాలయమామ్

దుష్టులగు రాక్షసులను సంహరించువారును, శివశక్తి రూపిణియు, శ్రీచక్రరూపిణియు అగు ఓ దేవీ! భువనేశ్వరీ! త్రిపురసుందరీ! రాజరాజేశ్వరీ! నన్ను రక్షింపుడు.

(మాం=నన్ను)

462. గం గం గం గణేశ్వరం । గణేశ్వరం గణాధిపం
గణాధిపం గజాననం । గజాననం భజామ్యహం
భజామ్యహం స్మరామ్యహం। స్మరామ్యహం నమామ్యహమ్॥

గణపతియు, ఏనుగు ముఖము కలవారును అగు విఘ్నేశ్వరునకు నమస్కరించుచున్నాను, వారిని భజించుచున్నాను, స్మరించుచున్నాను.

(ఆననము=ముఖము, భజామి = భజించుచున్నాను, స్మరామి = స్మరించుచున్నాను, నమామి = నమస్కరించుచున్నాను, అహం=నేను)

463. త్యాగకరో అభిమాన । ధ్యానకరో హరినామ్
తారకనామ స్మరణం । తాపత్రయ సంహరణమ్ ॥

ఓయీ! (దేహాదుల గూర్చిన) అభిమానమును వదలిపెట్టుము, భగవన్నామమును స్మరింపుము, ధ్యానింపుము, ఏలయనగా తారకనామ స్మరణము, భగవన్నామ స్మరణము తాపత్రయములను తొలగించివేయును.

(కరో=చేయుము, నామ్=నామము)

464 ఆత్మారామా ఆనందరూపా । ఆనందమోహన శ్రీరఘురామా
భక్తజనావన మానుషవేషా । సుందరరూపా
సుగుణాభిరామా ॥

ఆత్మారాములును, ఆనందస్వరూపులును, జనులకు ఆనందమును కలుగజేయువారును, రఘుకులశ్రేష్ఠులును, భక్తులను రక్షించువారును, లోకోద్ధరణ నిమిత్తము మనుష్య వేషమును ధరించినవారును, సుందరరూపులును సుగుణ పరిపూర్ణులును అగు ఓ రామా! మీకు నమస్కారము.

(అవనుడు=రక్షించువాడు)

465. జయ జయ రామా । జానకిరామా రఘుకుల భూషణ
రాజారామా
తాపస రంజన తారకరామా । దానవ మర్దన కోదండరామా
పశుపతి రంజన పావనరామా । పాపవిమోచన తారకనామా॥

సీతాపతియు, రఘువంశ శ్రేష్ఠులును, రాజాధిరాజులును, తపస్వులకు ఆనందమును గొలుపువారును, తారక నామము కలవారును, రాక్షసులను సంహరించువారును, ధనుస్సును గైకొనినవారును, శివుని పూజించినవారును, పవిత్రులును, పాపములను పోగొట్టువారును అగు ఓ రామా! మీకు జయమగుగాక! మీకు వందనము.

(దానవులు=రాక్షసులు, కోదండము=ధనుస్సు, పశు పతి = శివుడు)

466. కౌసల్యాత్మక రామచరణం । వైదేహీప్రియ రామచరణం
మారుతి సేవిత రామచరణం । భరతార్చిత శ్రీరామచరణం
అహల్యోద్ధారక రామచరణం। శాంతినికేతన రామచరణమ్॥

కౌసల్యా పుత్రుడైన శ్రీరామునకు చెందినవియు, సీతాదేవికి ప్రియములైనట్టియు, హనుమంతునిచే సేవింపబడి నట్టియు, భరతునిచే పూజింపబడినట్టియు, అహల్యను ఉద్ధ రించినట్టియు, శాంతికి నిలయములైనట్టియు, శ్రీరామ పాద పద్మములకు నమస్కారము.

(చరణములు = పాదములు, మారుతి = హను మంతుడు, నికేతనము = స్థానము)

467. దశరథ నందన రాజారాం । దయాసాగరా సీతారాం
దశముఖ మర్దన రాజారాం । దైత్యకులాంతక సీతారాం
లక్ష్మణ సేవిత రాజారాం । లక్ష్మీవల్లభ సీతారాం
సూక్ష్మస్వరూపా రాజారాం । సుందరరూపా సీతారాం
హనుమత్పూజిత రాజారాం । హంసస్వరూపా సీతారామ్

దశరథుని పుత్రులును, రాజాధిరాజును, దయాసము ద్రులును, సీతాపతియు, రావణుని సంహరించినవారును,

రాక్షస కులమును అంత మొనర్చినవారును. లక్ష్మణునిచే సేవింప బడినవారును, లక్ష్మీపతియు, సూక్ష్మస్వరూపులును, సుందర రూపులును, హనుమంతునిచే పూజింపబడినవారును, పరమ హంస స్వరూపులును అగు ఓ రామా! మీకు వందనము.

(దశముఖుడు=రావణుడు, దైత్యులు = రాక్షసులు, వల్లభుడు = భర్త)

468. జయ జయ రామా జయ రఘురామా । సీతారామా
శ్రీరఘురామా
పశుపతిరంజన పావనరామా । పాపవిమోచన తారకనామా॥

రఘుకులోత్తములును, సీతాపతియు, శివుని పూజించిన వారును, పవిత్రులును, పాపమును పోగొట్టువారును, తారక నామము కలవారును అగు రామునకు జయమగుగాక! అట్టి రామునకు నమస్కారము.

(పశుపతి=శివుడు)

469. రామ నమో శ్రీరామ నమో । కృష్ణ నమో శ్రీకృష్ణ నమో
కౌసల్యతనయా రామ నమో । దేవకి నందన కృష్ణ నమో
అయోధ్యవాసీ రామ నమో । గోకులవాసీ కృష్ణ నమో
దశరథ నందన రామనమో । వసుదేవ తనయా కృష్ణనమో
రావణ మర్దన రామ నమో । కంసవిమర్దన కృష్ణ నమో
జానకి వల్లభ రామ నమో । రుక్మిణి వల్లభ కృష్ణ నమో

దీనదయాళో రామ నమో । దీనరక్షకా కృష్ణ నమో
రామ నమో శ్రీరామ నమో । రామ నమో సీతారామ నమో
కృష్ణ నమో శ్రీకృష్ణ నమో। కృష్ణ నమో రాధాకృష్ణ నమో॥

కౌసల్యా పుత్రులును, అయోధ్యా వాసులును, దశరథుని కుమారులును, రావణుని సంహరించినవారును, సీతాపతియు, దీనులయెడల దయ కలవారును అగు రామునకు నమస్కారము. దేవకీ తనయులును, గోకులవాసులును, వసుదేవుని పుత్రులును, కంసుని సంహరించినవారును, రుక్మిణీ పతియు, దీనులను రక్షించువారును అగు కృష్ణునకు నమస్కారము.

(తనయుడు, నందనుడు = కుమారుడు, వల్లభుడు = భర్త)

470. గోవింద రాధే గోపాల రాధే గోవింద గోవింద గోపాల రాధే
ముకుంద రాధే మురారి రాధే గోవింద గోవింద గోపాల రాధే

రాధాపతీ! గోవిందా! గోపాలా! ముకుందా! మురారీ! కృష్ణా! మీకు వందనము.

471. గణనాథా గణనాథా। విఘ్నవినాశక గణనాథా
సిద్ధివినాయక గణనాథా। సద్గురుదేవా గణనాథా
భక్తపాలకా గణనాథా। భవభయ మోచన గణనాథా
సురముని వందిత గణనాథా। శరణం శరణం గణనాథా॥

గణపతియు, విఘ్నములను నశింపజేయువారును, సిద్ధి వినాయకులును, సద్గురు దేవులును, భక్తులను రక్షించువారును, సంసార భయమును పోగొట్టువారును, దేవతలచేతను, మునులచేతను నమస్కరింపబడువారును అగు ఓ విఘ్నేశా! మిమ్ములను శరణు బొందుచున్నాను.

(భవము = సంసారము. సురులు = దేవతలు)

472. భజ గోవిందం భజ గోపాలం। భజ గోపాలం హరే హరే
భజ గోవిందం బాల ముకుందం। పరమానందం హరే హరే
హరి నారాయణ జయ నారాయణ। హరి గోవింద హరే హరే
సీతారాం జయ సీతారాం। శ్రీ రఘునందన హరే హరే॥

జనులారా! పరమానందరూపులగు గోవిందుని, గోపాలుని, బాలకృష్ణుని, శ్రీహరిని, నారాయణుని భజింపుడు. సీతాపతియు, రఘుకుల రత్నమును అగు రాముని, శ్రీహరిని, భజింపుడు. అట్టి రామ కృష్ణునకు నమస్కారము.

473. మాధవ మురహర। మధుర మనోహర
గిరిధర గోపాలా। హే గిరిధర గోపాలా
నందకుమారా సుందరాకారా। గిరిధర గోపాలా
మురళీలోలా మునిజనపాలా। గిరిధర గోపాలా
గోపరిపాలా గోపీలోలా। గిరిధర గోపాలా
కౌస్తుభధారీ మౌక్తికధారీ। గిరిధర గోపాలా॥

లక్ష్మీపతియు, మురయను రాక్షసుని సంహరించిన వారును, మనోహరులును, గోవర్ధన పర్వతమును ఎత్తిన వారును నందుని కుమారులును, సుందరులును, మురళీగాన ప్రియులును, గోపాలురును, గోపికా ప్రియులును, కౌస్తుభ మణిని, ముత్తెముల హారమును ధరించినవారును, అగు కృష్ణు నకు, గోపాలునకు నమస్కారము.

474. కమలా వల్లభ గోపాలా। కమనీయానన గోపాలా
కాళియ మర్దన గోపాలా। కౌస్తుభ భూషణ గోపాలా
యశోద బాలా గోపాలా। యదుకుల తిలకా గోపాలా
నిత్యానందా గోపాలా। నిత్య మహోత్సవ గోపాలా
వేణు వినోదా గోపాలా। విజయ గోపాలా గోపాలా
భక్తవత్సలా గోపాలా। భాగవత ప్రియ గోపాలా

లక్ష్మీపతియు, సుందర ముఖము కలవారును కాళియ సర్పమును జయించినవారును, కౌస్తుభమణియను భూషణ మును ధరించినవారును, యశోదా పుత్రులును యదువంశ శ్రేష్ఠులును, నిత్యానంద స్వరూపులును, నిత్యమహోత్సవ కారకులును, వేణుగాన ప్రియులును, విజయవంతులును, భక్త వత్సలురును, భక్తజన ప్రియులును అగు కృష్ణా! గోపాలా! మీకు నమస్కారము.

(వల్లభుడు = భర్త, కమనీయము = సుందరము)

475. గోవిందా కృష్ణ విఠలే। గోపాల కృష్ణ విఠలే
శ్రీ రంగ రంగ విఠలే। జయ పాండురంగ విఠలే ॥

గోవిందా! కృష్ణా! విఠలా! గోపాలా! రంగనాథా! పాండురంగా! మీకు జయముగుగాక! మీకు వందనము.

476. శ్రీధర శ్రీధర శ్రీవత్సాంకిత। శ్రితజనవత్సల ఓం
శ్రీమధుసూదన శ్రీమధురానన త్రిభువనపాలక
నతజన రంజన మదజన భంజన। సచ్చిదానందమయ ఓమ్॥

శ్రీధరులును, శుభకరులును, శ్రీవత్సాంకితులును, ఆశ్రయించిన వారిని కరుణించువారును, ఓంకార స్వరూపు లును, మధువను రాక్షసుని సంహరించినవారును, సుందర ముఖము కలవారును, ముల్లోకములను పాలించువారును, వినయవిధేయతలు కలవారిని కాపాడువారును, గర్వము, దర్పము కలవారిని అణచివేయువారును, సచ్చిదానంద స్వరూపులును అగు ఓ కృష్ణా! మీకు నమస్కారము.

477. గోపాలా గోపాలా। గోకులనందన గోకులనందన గోపాలా
నందకుమారా గోపాలా। నవనీతచోరా గోపాలా
ఆపద్బాంధవ గోపాలా। అఖిలాధారా గోపాలా॥

గోకుల నివాసులును, నందుని కుమారులును, వెన్నను అపహరించినవారును, ఆపత్తులనుండి రక్షించువారును, సమస్త

మునకు ఆధారభూతులును అగు కృష్ణునకు, గోపాలునకు వందనము.

(నవనీతము=వెన్న)

478 రాధాకృష్ణ గోవింద మురారే। మురళీధర గోవర్ధనధారే
శ్రీకర శుభకర శాంతి దయాకర। సుజనోద్ధారత
సుమన సుశౌరీ ॥

మురయను రాక్షసుని సంహరించినవారును, మురళిని వాయించువారును, గోవర్ధన పర్వతము ఎత్తినవారును, సంపదను, శుభమును కలుగజేయువారును, శాంతి, దయాస్వరూపులును, సద్గుణశీలురను ఉద్ధరించువారును, పవిత్ర మానసము కలవారును అగు ఓ కృష్ణా! రాధాపతీ! గోవిందా! శౌరీ! మీకు వందనము.

(అరి=శత్రువు, శౌరీ=కృష్ణుడు)

479 హరే మురారే మధుకైటభారే। గోవింద గోపాల
ముకుంద శౌరే
అనంత శ్రీధర గోవింద కేశవ। ముకుంద మాధవ
నారాయణా॥

ముర, మధువు, కైటభుడు అను రాక్షసులను సంహరించినట్టి ఓ కృష్ణా! హరీ! గోపాలా! ముకుందా! శౌరీ!

అనంతా! శ్రీధరా! కేశవా! మాధవా! నారాయణా! మీకు నమస్కారము.

480. కృష్ణా హరే రాధాకృష్ణా హరే
కృష్ణావతార బాలకృష్ణా హరే ॥

రాధాపతియు, అవతారము నెత్తినవారును అగు కృష్ణా! బాలకృష్ణా! హరీ! మీకు వందనము.

481. "రాధే గోవింద" భజో। "రాధేగోపాల" భజో
"రాధే ముకుంద" భజో। "రాధే మురారి" భజో ॥

ఓ జనులారా! రాధాపతియగు కృష్ణుని, గోవిందుని, గోపాలుని, ముకుందుని, మురారిని భజింపుడు.

482. శారదే శారదే। తవ శరణం తవ శరణం
పుస్తకహస్తే శారదే। వీణాపాణీశారదే
విద్యాదాయిని శారదే। విమలస్వరూపిణి శారదే
వీణావినోదిని శారదే। వరప్రదాయిని శారదే ॥

చేతియందు పుస్తకము వీణకలవారును, విద్య నొసంగువారును, వీణాగానమునందు ఆనందమును బడయువారును, వరము లొసంగువారును అగు ఓ సరస్వతీ, మిమ్ములను శరణు పొందుచున్నాను.

483. నామస్మరణా ధన్యోపాయం। నహి పశ్యామో భవ తరణే
రామ హరే కృష్ణ హరే। తవ నామ వదామి సదా నృహరే ॥

సంసార సముద్రమును దాటుటకు నామస్మరణ తప్ప మఱియొక ఉపాయమును మేము కాంచుటలేదు. కాబట్టి ఓ దేవా! రామా! హరీ! కృష్ణా! నరహరీ! మీ యొక్క నామములనే నేను సదా పలుకుచున్నాను.

(భవ=సంసారము, వదామి=చెప్పుచున్నాను)

484. చంద్రశేఖర పాహిమాం। నందివాహన రక్షమాం
నాగభూషణ పాహిమాం। పార్వతి రమణా రక్షమాం
నీలకంఠ పాహిమాం। నిర్మలరూపా రక్షమామ్ ॥

చంద్రశేఖరా! నందివాహనా! సర్పభూషణా! పార్వతీ నాథా! నీలకంఠా! నిర్మలస్వరూపా! ఓ పరమశివా! నన్ను రక్షింపుము.

(నాగము=సర్పము)

485. రాధేశ్యామా హే ఘనశ్యామా। రాధామాధవ మంగళరామా
జయజయ జయహే మేఘశ్యామా। మేఘశ్యామా
మంగళధామా ॥

రాధాపతియు, మేఘమువలె శ్యామవర్ణము కలవాడును, మంగళకరమైన నివాసము కలవాడును అగు కృష్ణా! మాధవా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

486. అనాథరక్షక సదాశివా। దీనబంధో సదాశివా
ఆదిదేవా సదాశివా। కైలాసవాసా సదాశివా
ముక్తిదాయకా సదాశివా। గిరిజారమణా సదాశివా
నందివాహనా సదాశివా। నాగభూషణా సదాశివా
త్రాహి త్రాహి సదాశివా। పాహి పాహి సదాశివా
హర హర హర హర సదాశివా। హర ఓం హరఓం సదాశివా ॥

అనాథులను సంరక్షించువాడును, దీనులకు బంధువు వంటివాడును, ఆదిదేవులును, కైలాసవాసులును, మోక్షము నొసంగువాడును, పార్వతీపతియు, నందివాహనముగ కలవాడును, సర్పములు భూషణములుగ కలవాడును అగు ఓ సదాశివా! హరా! నన్ను రక్షింపుము. నన్ను కాపాడుడు. మీకు వందనము.

(గిరిజా=పార్వతి, నాగము=సర్పము, త్రాహి=కాపాడుము, పాహి=రక్షింపుము)

487. పాండురంగ విఠలా హరినారాయణ
పండరినాథ విఠలా హరినారాయణ
హరినారాయణ దురితనివారణ
పరమానందా జయ గోవిందా హరినారాయణ
భజనారాయణ గోవిందా ॥

పాపమును పోగొట్టువారును, పరమానంద స్వరూపులును అగు ఓ పాండురంగా! విఠలా! హరీ! నారాయణా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము,

(దురితము=పాపము)

488. హర ఓం హర ఓం సదాశివా
హరి ఓం హరి ఓం నారాయణా ॥

ఓంకార స్వరూపులగు సదాశివా! హరా! మీకు వందనము. ఓంకార స్వరూపులగు నారాయణా! హరీ! మీకు నమస్కారము.

489. శంభో మహాదేవ సదాశివా। అంబుజనయనా నారాయణా
పన్నగభూషణ సదాశివా। పన్నగశయనా నారాయణా
కైలాసవాసా సదాశివా। వైకుంఠవాసా నారాయణా
గౌరీసమేతా సదాశివా। లక్ష్మీసమేతా నారాయణా
పార్వతి రమణా సదాశివా। పాపవిమోచన నారాయణా
అనాథరక్షక సదాశివా। ఆపద్బాంధవ నారాయణా ॥

సర్పములు భూషణములుగ కలవారును, కైలాసవాసులును, పార్వతీ సహితులును, పార్వతీపతియు, అనాథులను రక్షించువారును అగు సదాశివా! మహాదేవా! మీకు వందనము. కమల నేత్రులును, శేషశాయియు, వైకుంఠవాసులును, లక్ష్మీ సహితులును, పాపమును పోగొట్టువారును,

ఆపత్తులందు బంధువు పగిది సహాయము చేయువారును అగు ఓ నారాయణా! మీకు నమస్కారము.

(అంబుజము=కమలము, పన్నగము=సర్పము)

490. ఆంజనేయ రఘువీర। రామదూత పాహిమాం
ఆంజనేయ మమ బంధో। ఆంజనేయ దయాసింధో
ఆంజనేయ రఘురామ। ఆంజనేయ పరంధామ ॥

రఘువీరులగు (శ్రీ)రాముని దూతయు, నాయొక్క బంధువును, దయాసముద్రుడును, పరమధామమును (కైవల్యమును) పొందినవాడును అగు ఆంజనేయా! నన్ను రక్షింపుడు.

(పాహి = రక్షింపుము, సింధువు = సముద్రము, ధామము=నివాసము, స్థానము)

491. భద్రగిరీశా రఘుపతిరామ। భక్తవత్సలా రాఘవ రామ
జానకిరమణా రఘుపతి రామ। దానవహరణా రాఘవరామ
కౌసల్యతనయా రఘుపతి రామ। కారుణ్య హృదయా రాఘవ రామ
కోదండపాణీ రఘుపతి రామ। కరుణాసాగర రాఘవరామ
పావననామా రఘుపతి రామ। పాపవినాశా రాఘవ రామ ॥

భద్రాద్రి నివాసులైన ప్రభువును, రఘువంశ శ్రేష్ఠులును భక్తవత్సలుడును, సీతాపతియు, రాక్షసులను సంహా

రించినవారును, కారుణ్య హృదయుడును, ధనుస్సు చేతియందు కలవారును, కరుణాసముద్రుడులును, పవిత్రనామము కలవారును, పాపమును నశింపజేయువారును అగు ఓ రామచంద్రా! మీకు నమస్కారము.

(రమణుడు=భర్త, దానవులు = రాక్షసులు, తనయుడు=కుమారుడు, కోదండము=ధనస్సు, పాణి=చేయి)

492. లోకనాయకా శ్రీకృష్ణా । లోకరక్షకా శ్రీకృష్ణా
పన్నగశయనా శ్రీకృష్ణా । పంకజనయనా శ్రీకృష్ణా
దీనరక్షకా శ్రీకృష్ణా । దీనబాంధవా శ్రీకృష్ణా
రాధారమణా శ్రీకృష్ణా । రుక్మిణినాథా శ్రీకృష్ణా
సర్వాధారా శ్రీకృష్ణా । సాధురక్షకా శ్రీకృష్ణా ॥

ప్రపంచనాయకులును, లోకరక్షకులును, శేషశాయియు కమల నేత్రులును, దీనరక్షకులును, దీనబంధువును, రాధాపతియు, రుక్మిణీనాథుడును, సమస్తమునకు ఆధారభూతులును సాధుసంరక్షకులును అగు శ్రీకృష్ణా! మీకు వందనము.

(పన్నగము=సర్పము, పంకజము=కమలము, రమణుడు=భర్త)

493. అచ్యుత గోవింద హరే । మాధవ శ్రీష్ణ హరే
జయ జయ గోవింద హరే । జయ జయ గోపాల హరే
తులసీదళధామ హరే విచ్యుత భవబంధహరే

నీలమేఘశ్యామ హరే । నిరుపమ గుణధామ హరే
పాలిత నిజభక్తహరే ! పావన పాదాబ్జ హరే ॥

తులసీమాలను ధరించినవారును, సంసారబంధములను తొలగించువారును, నీలమేఘమువలె శ్యామవర్ణము కలవారును, గొప్ప సుగుణములు కలవారును, భక్తులను అనుగ్రహించువారును, పవిత్ర పాదములు కలవారును అగు ఓ కృష్ణా! అచ్యుతా! గోవిందా! హరీ! మాధవా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(భవ=సంసారము, అబ్జము=కమలము)

494. శ్రీరఘునందన రాం రాం జయ రఘునందన రాం రాం
తాటక మర్దన రాం రాం । తాపసవేషా రాం రాం
పావననామా రాం రాం । పాపవినాశా రాం రాం
భద్రగిరీశా రాంరాం । భక్తవత్సలా రాం రాం
జానకిరమణా రాం రాం । జయ జయ రాఘవ రాం రాం
లోకరక్షకా రాం రాం । లోకనాయకా రాం రామ్ ॥

రఘువంశమున జన్మించినవారును, తాటకిని వధించినవారును, తపస్సుల వేషమును ధరించినవారును, పవిత్ర నామము కలవారును, పాపమును నశింపజేయువారును, భద్రాద్రివాసులును, భక్తవత్సలుడును సీతాపతియు, లోకరక్షకులును, లోకనాయకులును అగు రామా! మీకు జయమగుగాక! మీకు వందనము.

495. శ్రీహరి రాం శ్రీహరి రాం। సీతారాం జయ శ్రీహరి రాం
దశరథ రాం దశరథరాం। దశరథ రాం జయ శ్రీహరి రాం
జానకిరాం జానకిరాం। జానకిరాం జయ శ్రీహరి రాం
శ్రీరఘురాం శ్రీరఘురాం। శ్రీరఘురాం జయ శ్రీహరిరాం
కోదండరాం కోదండరాం। కోదండరాం జయ శ్రీహరి రామ్॥

సీయపతియు, దశరథుని పుత్రులును, ధనుస్సును చేబట్టిన రామునకు, శ్రీహరికి నమస్కారము.

(కోదండము=ధనుస్సు)

496. శ్రీరఘురామా పాహిమాం। శీతలహృదయా పాహిమాం
భక్తజనప్రియ పాహిమాం। భవభయనాశన పాహిమాం
కారుణాసాగర పాహిమాం। కనకాంబరధర పాహిమాం
ఆపద్బాంధవ పాహిమాం। అనాథరక్షక పాహిమామ్ ॥

ప్రశాంత హృదయులును, భక్తప్రియులును, సంసార భయమును తొలగించువారును, కరుణాసముద్రులును, బంగారు వర్ణముగల వస్త్రములను ధరించినవారును, ఆపద్బాంధవులును, అనాథరక్షకులును అగు ఓ రఘురామా! మీకు వందనము.

(భవ = సంసారము, కనకము=బంగారము, పాహి= రక్షింపుము)

497. దీననాథ దేశికేంద్ర బ్రహ్మరూప గురో ఓం
సత్స్వరూప చిత్స్వరూప ఆత్మగురో ఓం
బ్రహ్మ విష్ణు రుద్రరూప తత్త్వరూప గురో ఓం
అఖిలలోక శరణ్యాయ ఆత్మరూప గురో ఓమ్ ॥

దీనులను రక్షించువారును, గురుశ్రేష్ఠులును, బ్రహ్మస్వరూపులును, సచ్చిదానంద రూపులును, ఆత్మస్వరూపులును, బ్రహ్మ, విష్ణు, శివ రూపులును, పరమాత్మతత్త్వస్వరూపులును, లోకమంతటికిని శరణ్యులును అగు గురుదేవా! మీకు నమస్కారము.

(దేశికుడు = గురువు)

498. జయ జయ శంకర। జయ అభయంకర
పార్వతి శంకర। శ్రీశివశంకర
సృష్టి స్థితిలయ కారణ కారణ
మృత్యుంజయ గణనాయక నాయక
ఉమాపతే శివంకర శంకర।గంగాధరా జగదీశ్వర। ఈశ్వర॥

జనులకు అభయ మొసంగువారును, పార్వతీపతియు, సృష్టి స్థితి లయములకు ఆదికారణుడును, మృత్యుంజయులును, గణపతికి పూజ్యులును, గంగను శిరస్సుపై ధరించినవారును, జగదీశ్వరులును అగు ఓ శివా! శంకరా! మీకు జయమగుగాక! మీకు వందనము.

(ఉమా = పార్వతి)

499. జయజయ దేవీ దయాలహరీ। జనని సరస్వతి పాలయమాం
అమలే కమలాసన సహితే। అద్భుత చరితే రక్షయమాం
వీణాపాణీ మాం పాహి। వాణీదేవీ మాం పాహి॥

దయాసముద్రయు, జగన్మాతయు, నిర్మల రూపిణియు, కమలాసముపై విరాజిల్లువారును, అద్భుత చరిత్ర కల వారును, చేతియందు వీణ కలవారును అగు ఓ సరస్వతీదేవీ! తల్లీ! నన్ను రక్షింపుడు! మీకు నమస్కారము.

(మాం=నన్ను, అమలము=నిర్మలము, పాణి=చేయి)

500. చంద్రకళాధర గౌరీనందన। గజముఖవరదా పాలయమాం
మంగళదాయక సిద్ధివినాయక। మోక్షప్రదాయక రక్షమామ్॥

చంద్రుని శిరస్సుపై ధరించిన శివునియొక్కయు పార్వతి యొక్కయు కుమారులును, ఏనుగు ముఖము కలవారును, వరముల నొసంగువారును, శుభమును కలుగజేయువారును, మోక్షము నొసంగువారును, అగు ఓ విఘ్నేశ్వరా! సిద్ధి వినాయకా! నన్ను రక్షింపుడు. మీకు వందనము.

(గౌరి=పార్వతి, పాలయ=రక్షింపుము. మాం=నన్ను)

501. రాజరాజేశ్వరి శాంతిప్రదాయిని। రాక్షస నాశని పాలయమాం
శ్రీభువనేశ్వరి త్రిపురసుందరీ। శ్రీచక్రరూపిణి పాలయమాం
ఆనందదాయిని అంబపరమేశ్వరి। శివశక్తిరూపిణి
పాలయమామ్॥

రాజరాజేశ్వరియు, శాంతి నొసంగువారును, రాక్షసులను నశింపజేయువారును, భువనేశ్వరియు, త్రిపురసుందరియు, శ్రీచక్ర రూపిణియు, ఆనందము నొసంగువారును, శివశక్తి రూపిణియు అగు ఓ దేవీ! తల్లీ! పరమేశ్వరీ! నన్ను రక్షింపుడు. మీకు వందనము.

(పాలయ=రక్షింపుము, మాం = నన్ను)

502. జయ జయ రాఘవ జానకిరామా। జయరఘునందన
రాధేశ్యామా
నిర్మలరూపా జానకిరామా। నిగమస్వరూపా రాధేశ్యామా
పాపవినాశక జానకిరామా। ధర్మ ప్రబోధక రాధేశ్యామా
మోహ విభంజక జానకిరామా। మోక్షప్రదాయక రాధేశ్యామా॥

సీతాపతియు, రఘునందనుడును, నిర్మల రూపులును, పాపవినాశకులును, అజ్ఞానమును తొలగించువారును అగు రామా! మీకు నమస్కారము. గోపబాలురును, వేదస్వరూపులును, ధర్మప్రబోధకులును, మోక్షదాయకులును, రాధాపతియు, శ్యామవర్ణ యుక్తులును అగు కృష్ణా! మీకు వందనము.

(నిగమము=వేదము)

503. మాధవ కేశవ నారాయణా! శ్రీరమణా వేదపారాయణా
భవభయ హరణా నారాయణా। త్రిభువన భవణా నారాయణా॥

లక్ష్మీపతియు, వేదవేద్యులును, సంసార భయమును పోగొట్టువారును, ముల్లోకములను భరించువారును అగు నారాయణా! మాధవా! కేశవా! మీకు నమస్కారము.

(శ్రీ=లక్ష్మి, రమణుడు=భర్త, భవము=సంసారము, భువనము = లోకము)

504. యదునందనా గోపాలా। జయ బృందావన బాలా
జయ మురళీగాన విలోలా।జయ జయ గోకుల గోపాలబాలా॥

యదువంశమున జన్మించినవారును, బృందావనమున సంచరించినవారును, మురళీగాన ప్రియులును, గోకుల వాసులును అగు కృష్ణా! గోపాలా! మీకు వందనము.

505. సీతారామా నామ్ భజో। మధుర మధుర రామనామ్ భజో
రాధేశ్యామ నామ్ భజో। మధుర మధుర కృష్ణనామ్ భజో॥

జనులారా! సీతారాముల మధుర నామములను భజింపుడు. అట్లే రాధాకృష్ణుల మధుర నామములను భజింపుడు.

(భజో=భజింపుము, నామ్=పేరు)

506. సోఽహం సోఽహం ధ్యాన్ కరో। సద్గురుమూర్తి శరణ్ కరో
సోఽహం బ్రహ్మ సోఽహం విష్ణు।సోఽహం ఆత్మాశివ
పరమాత్మా॥

జనులారా! సోఽహం (ఆ పరమాత్మయే నేను) అని ధ్యానింపుడు. సద్గురుమూర్తి విస్మరింపుడు. "బ్రహ్మ విష్ణు

శివులను త్రిమూర్తులను నేనే. నేనే ఆత్మ. శివ స్వరూపమగు పరమాత్మ నేనే" అని నిరంతరము చింతన చేయుచుండుము.

(కరో = చేయుము, అహం = నేను)

507. భవ భయ హరణా వందిత చరణా జయ మాధవ రాధాకృష్ణా
మంగళచరణా కలిమలదహనా కేశవనారాయణదామోదరా॥

సంసార భయమును పోగొట్టువారును, నమస్కరింపబడిన పవిత్రములైన పాదములు కలవారును, కలికాల మాలిన్యమును భస్మమొనర్చి వేయువారును, రాధాపతియు అగు కృష్ణా! మాధవా! కేశవా! నారాయణా! దామోదరా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(భవము=సంసారము)

508. భజరే జానకి జీవన రామం భజరే భద్రాచల రామం
భజరే పావన తారకనామం భజరే మోక్షప్రదాయక రామమ్॥

ఓయీ! సీతయొక్క జీవన సర్వస్వమును, భద్రాచల వాసులును, పవిత్రమైన తారకనామము కలవారును, మోక్షప్రదాయకులును అగు రాముని భజింపుము.

509. మధురాధిపతే నందముకుందా
బృందావన జయ పరమానందా
రాధామాధవ జయ గోవిందా రాధామాధవ నందగోపాలా॥

మధురా పట్టణమునకు అధిపతియు, నందుని కుమారులును, బృందావన నివాసియు, పరమానందరూపులును, రాధాపతియు, గోపాలుడును అగు కృష్ణునకు, ముకుందునకు, గోవిందునకు, మాధవునకు జయమగుగాక! వారికి నా నమస్కారము.

510. నటవర గిరిధర నందలాలా। మాధవ నందలాలా
మీరాకే ప్రభు గిరిధర బాలా। సూరదాస్‌కేసదా కృపాళో
వేణువిలోలా రాథే గోపాలా। బృందావనచర నందలాలా ॥

నటన మొనర్చువారును, గోవర్ధన పర్వతమును ఎత్తినవారును, నందుని ప్రియపుత్రులును, మురళీధరులును, మీరాబాయియొక్క ప్రభువును, సూరదాసును సదా అనుగ్రహించినవారును, రాధాపతియు, బృందావన సంచారియు అగు కృష్ణునకు, మాధవునకు వందనము.

511. నారాయణా హరి నారాయణా। నరహరిరూపా నారాయణా
నీరజనయనా వారిధిశయనా। నారదసన్నుత నారాయణా ॥

నరహరి రూపులును, కమల నేత్రులును, సముద్రముపై శేషశాయియై పరుండువారును, నారదునిచే స్తుతింపబడువారును అగు నారాయణునకు, శ్రీహరికి నమస్కారము,

512. సత్య సనాతన ఓం శివ ఓం। సర్వజనప్రియ ఓం శివ ఓం
నిత్యమనోహర ఓం శివ ఓం। నిర్మల చరితా ఓం శివ ఓం
భక్తవత్సలా ఓం శివ ఓం। భవభయ హరణా ఓం శివ ఓం
దయాసాగరా ఓం శివ ఓం। ధర్మస్వరూపా ఓం శివ ఓం
అనంతరూపా ఓం శివ ఓం ఆపద్బాంధవ ఓం శివ ఓమ్ ॥
ఓంశివ ఓంశివ ఓంశివ ఓం। ఓంశివ ఓంశివ ఓంశివ ఓమ్॥

సత్యస్వరూపులును, సనాతనులును, ఓంకార స్వరూపులును, సర్వజనులకు ప్రియులును, నిత్యులును మనోహరరూపులును, నిర్మల చరిత్రులును, భక్తవత్సలురును, సంసార భయమును పోగొట్టువారును, అనంతరూపులును, ఆపద్బాంధలును అగు శివునకు వందనము.

513. దేవ దేవ దేవ కృష్ణ। లోకబంధో పాహిమాం
చంద్రవదన మందహాస। ప్రేమరూప రక్షమాం
మధురగీత గానలోల। జ్ఞానరూప పాహిమాం
సర్వలోక పూజనీయ। సుందరాంగ రక్షమామ్ ॥

దేవదేవులును, దీనబంధువులును, సుందర ముఖము కలవారును, మందహాసముతో కూడియున్నవారును, ప్రేమస్వరూపులును, లోకులందరిచేతను పూజింపబడువారును, సుందర శరీరులును అగు కృష్ణా! నన్ను రక్షింపుము.

(వదనము = ముఖము, మాం = నన్ను)

514. జయ జయ జయ హే శాంబవి తనయా
సిద్ధివినాయక శ్రీగణనాథా సింధుర వదనా మంగళ చరణా
అంబానందన భవ భయ హరణా ॥

పార్వతీ పుత్రులును, సిద్ధివినాయకులును, గణములకు అధిపతియు సింధూరమును పూసికొని యున్నవారును, పవిత్రములగు పాదములు కలవారును, సంసార భయమును పోగొట్టువారును అగు విఘ్నేశ్వరునకు జయమగుగాక! వారికి నమస్కారము.

515. జయ జయ శాంభవి హిమగిరి నందిని
సింహ వాహిని శివా భవానీ
మాత మహేశ్వరి శ్రీ భువనేశ్వరి
త్రిపుర సుందరీ దుర్గా భవానీ ॥

హిమవంతుని కొమార్తెయు, సింహము వాహనముగ కలదియు, శివుని పత్నియు, మహేశ్వరియు, భువనేశ్వరియు, త్రిపురసుందరియు అగు పార్వతీదేవికి జయమగుగాక! వారికి వందనము.

(శాంభవి, భవాని = పార్వతి)

516. జయ పాండురంగా జయ విఠలా జగద్గోరా హరి విఠలా
పండరినాథా జయ హరి విఠలా
పురందర విఠలా పరమదయాళో ॥

జగత్తును ఉద్ధరించువారును, పురందరుని అనుగ్రహించినవారును, మహా దయామూర్తియు అగు పాండురంగనికి, విఠలునకు, శ్రీహరికి, పండరినాథునకు నమస్కారము.

517. జయ జగదీశ్వరి దయాకరో మాతా
జయ శివశంకరి కృపాకరో మాతా
జయ పరమేశ్వరి భలాకరో మాతా
జయ పరమేశ్వరీ రక్షాకరో మాతా ॥

శివుని పత్నియగు ఓ పార్వతీ! జగదీశ్వరీ! శంకరీ! పరమేశ్వరీ! తల్లీ! దయచూపుడు. కృప కలిగియుండుడు, మేలుచేయుడు, రక్షించుడు. మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(కరో = చేయుము, భలా = మేలు)

518. జయ జయ జయ హే హిమగిరి తనయా
జయ జగదంబే దేవి భవాని దేవి సరస్వతి దుర్గా లక్ష్మి
మహిషాసుర మర్దని మాతా ॥

హిమవంతుని కొమార్తెయు, జగత్తునకు తల్లియు, సరస్వతీ, లక్ష్మి స్వరూపిణియు, మహిషాసురుని సంహరించినవారును అగు ఓ పార్వతీ! దేవీ! భవానీ! దుర్గా! తల్లీ! మీకు జయమగుగాక! మీకు వందనము.

519. శ్రీరఘునందన దశరథనందన । భద్రాదీశ్వర హే రామా
వైదేహిప్రియ వైకుంఠవాసా స్మరామి భక్త్యా తవ
పాదపద్మమ్॥

రఘుకులమందు జన్మించినవారును, దశరథుని పుత్రులును, భద్రాదివాసులును, సీతకు ప్రియులును, వైకుంఠవాసులును అగు ఓ రామా! మీ పాదపద్మములను భక్తితో స్మరించుచున్నాను.

(వైదేహి = సీత, తవ = నీ యొక్క, స్మరామి = స్మరించుచున్నాను)

520 ముకుంద మాధవ రాధేగోపాలా
శ్యామసుందరా జయనందలాలా
మురళి మనోహర గోపీలోలా
మీరాకే ప్రభో గిరిధర బాలా ॥

రాధాపతియు, మనోహరరూపము కలవారును, నందుని ప్రియపుత్రులును, మురళీగాన ప్రియులును, గోపికా ప్రియులును, మీరాబాయి యొక్క ప్రభువులును, గోవర్ధన పర్వతమును ఎత్తినవారును అగు బాలకృష్ణునకు, గోపాలునకు, ముకుందునకు, మాధవునకు జయమగుగాక! వారికి నమస్కారము.

521. గురుభగవాన్ గురుభగవాన్ ।
సద్గురు భగవాన్ నమో నమో

సంసారాంబుధి తరణే యికం।
మోహవినాశన కరణే జ్యోతి
ఆత్మానంద మహాంబుధి రూపా।
భవరోగౌషధదాయక దేవా ॥

సంసార సముద్రమును దాటుటకు నావ వంటివారును, అజ్ఞానమగు చీకటి పోగొట్టుటకు జ్యోతివంటివారును, ఆత్మానంద మహాసముద్ర రూపులును, సంసార రోగమునకు ఔషధము నొసంగువారును, భగవత్స్వరూపులును అగు సద్గురుదేవా! మీకు మరల మరల నమస్కారము.

(అంబుధి = సముద్రము, భవ = సంసారము)

522 లంబోదర శివగౌరిసుతా ।
గణాధిపా జయ గజాననా
సిద్ధివినాయక పరమదయాకర ।
విఘ్నేశ్వర మాంపాహిప్రభో ॥

లంబోదరులును, శివపార్వతీ పుత్రులును, గణములకు అధిపతియు, గజముఖము కలవారును, సిద్ధి వినాయకులును, మహాదయాస్వరూపులును అగు విఘ్నేశ్వరా! ప్రభూ! నన్ను రక్షింపుడు. మీకు వందనము.

(గౌరి = పార్వతి, సుతుడు = కుమారుడు, ఆననము = ముఖము, పాహి = రక్షింపుము)

223. హే మాధవా హే యదునందనా। మురళీధరా హే మధుసూదనా
దామోదరా హే గోపాలకా। జనార్దనా హే నిరంజనా ॥

యదువంశమున జన్మించినవారును, మురళీధరులును, నిర్మలులును అగు కృష్ణా! మాధవా! మధుసూదనా! దామోదరా! గోపాలకా! జనార్దనా! మీకు నమస్కారము.

524. హర హర శంభో మహాదేవా।
గంగాధరా హే ఉమాపతే
త్రిభువనపాలా త్రిశూలధారీ।
త్రిగుణాతీతా త్రిలోకవందితా ॥

గంగను శిరస్సుపై ధరించినవారును, పార్వతీపతియు, ముల్లోకములను పాలించువారును, త్రిశూలమును ధరించినవారును, త్రిగుణములను దాటించినవారును, ముల్లోకవాసులచే నమస్కరింపబడువారును అగు శివా! హరా! శంభూ! మహాదేవా! మీకు వందనము.

(ఉమా = పార్వతి)

525. శ్రీధర శ్రీకర శ్రీవత్సాంకిత। శ్రితజన పాలక ఓం
శ్రీమధుసూదన శ్రీమధురానన। త్రిభువన పాలక ఓం
యదుకుల భూషణ మునిజనపోషణ। పాపనివారక ఓం
అనంతరూపక ఆనందదాయక। మోక్షప్రదాయక ఓమ్॥

లక్ష్మీపతియు, శుభమును కలుగజేయువారును, శ్రీవత్సమును ధరించినవారును, ఆశ్రితులను రక్షించువారును, ఓంకార స్వరూపులును, మధువను రాక్షసుని సంహరించినవారును, సుందర ముఖము కలవారును, ముల్లోకములను పాలించువారును, యదువంశ శ్రేష్ఠులును, మునులను పోషించువారును, పాపమును తొలగించువారును, అనంతరూపులును, ఆనందము నొసంగువారును, మోక్షప్రదాయకులును అగు కృష్ణునకు నమస్కారము.

526 హే గిరిధారీ హృదయ విహారీ।
హే మధుసూదన కృష్ణ మురారీ
గానవిలోలా కృష్ణ మురారీ।
మునిజనపాలా జయగోపాలా ॥

గోవర్ధన పర్వతమును ఎత్తినవారును, సర్వజీవుల హృదయములందు విహరించువారును, మధువు, ముర అను రాక్షసులను సంహరించినవారును, గాన ప్రియులును, మునులను రక్షించువారును అగు ఓ కృష్ణా! గోపాలా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

527. గోవింద మాధవ మధుసూదనా।
గోపాలకృష్ణా యదునందనా ॥
నీరజనయనా మధుశూదనా।
నిర్మలరూప యదునందనా ॥

యదుకులమున జన్మించినవారును, కమల నేత్రులును, మధువను శత్రువుని సంహరించినవారును, నిర్మల స్వరూపులును అగు కృష్ణా! గోవిందా! గోపాలా! మాధవా! మీకు వందనము.

(నీరజము = కమలము)

528. జయదేవ జయదేవ జయ పాండురంగా
జ్యోతిస్వరూపా జయ పాండురంగా
సచ్చిత్స్వరూపా జయ పాండురంగా ।
ఆనందరూపా జయ పాండురంగా ॥

జ్యోతి స్వరూపులును, సచ్చిదానంద రూపులును అగు పాండురంగా! దేవా! మీకు నమస్కారము.

529. ఉమామహేశ్వరి రాజరాజేశ్వరి । శ్రీజగదీశ్వరి దయాసాగరీ
పాపధ్వంసిని జయ పరమేశ్వరి । పరమ కృపాకరి
పాలయమామ్॥

శివుని పత్నియు, దయాసముద్రయు, పాపమును నశింప జేయువారును, మహా కరుణాశీలయు అగు ఓ పార్వతీ! మహేశ్వరీ! రాజరాజేశ్వరీ! జగదీశ్వరీ! పరమేశ్వరీ! నన్ను రక్షింపుడు. మీకు వందనము.

(ఉమ=పార్వతి, సాగరము=సముద్రము, పాలయ=రక్షింపుము, మాం=నన్ను)

530. ఆవో ఆవో హే భగవాన్ ।
ఆనందరూపా శ్రీభగవాన్ ।
పరమకృపాకర హే భగవాన్ ।
పతితపావనా శ్రీభగవాన్ ॥

ఆనందరూపులును, మహా దయామూర్తియు, పతితులను పవిత్ర మొనర్చువారును అగు ఓ భగవంతుడా! రండు! రండు! మీకు నమస్కారము.

(ఆవో=రమ్ము)

531. అంతర్జోతీ నమోనమో ।
ఆనందజ్యోతీ నమోనమో
అఖండజ్యోతీ నమో నమో ।
సచ్చిదానందా నమోనమో ॥

సమస్త ప్రాణులందును అంతర్యామిగ ఉన్నవారును, సచ్చిదానంద స్వరూపులును, అంతర్జ్యోతియు, బహిర్జ్యోతియు ఆనందజ్యోతియు, అఖండజ్యోతియు, ఆత్మజ్యోతియు అగు అగు ఓ పరమాత్మా! మీకు నమస్కారము.

532. దుర్గాదేవీ శాంభవి మాతా । జయ జయ కాళీ అంబా
శాంకరి
సంకటహారిణి మంగళకారిణి । ప్రణవ స్వరూపిణి జయ
పరమేశ్వరి ॥

శివుని పత్నియు, సంకటములను పోగొట్టువారును, శుభమును కలుగుజేయువారును, ఓంకార స్వరూపిణియు అగు ఓ పార్వతీ! దుర్గాదేవీ! శాంభవీ! తల్లీ! కాళీమాతా! పరమేశ్వరీ! మీకు జయమగుగాక! మీకు వందనము.

(శాంభవి=పార్వతి, అంబా=తల్లి)

533. దశరథనందన దయాసాగరా । జానకి జీవన జయ రామా
రఘుకుల భూషణ దీనదయాళో । పతితపావన సీతారామా ॥

దశరథుని పుత్రులును, దయాసముద్రులును, సీత యొక్క జీవన సర్వస్వమును, రఘుకుల శ్రేష్ఠులును, దీనుల యెడల దయ కలవారును, పతితులను పవిత్ర మొనర్చువారును, సీతాపతియు అగు శ్రీరామా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(సాగరము = సముద్రము, జానకి=సీతాదేవి)

534. సత్యసనాతన సుందరశ్యామా । నిత్యానంద ఘనేశ్వరశ్యామా
లక్ష్మిసేవిత పదయుగ శ్యామా । సురముని వరగణ అర్చిత శ్యామా ॥

సత్యస్వరూపులును, సనాతనులును, శ్యామవర్ణ శరీరులును, నిత్యానంద ఘన స్వరూపులును, జగదీశ్వరులును,

లక్ష్మిచే సేవింపబడిన పాదములు కలవారును, దేవతలచేతను, మునులచేతను పూజింపబడినవారును అగు ఓ కృష్ణా! మీకు వందనము.

535. జయ జయ మురళీమాధవ శౌరే । పరమపావనా పండరినాథా
పరమాత్మా హే పురందర విఠలా । పతితోద్ధారక శ్రీరంగనాథా ॥

మురళీధరులును, పరమ పవిత్రులును, పతితులను ఉద్ధరించువారును అగు ఓ కృష్ణా! మాధవా! శౌరీ! పండరినాథా! పరమాత్మా! పురందరా! విఠలా! రంగనాథా! మీకు నమస్కారము.

(శౌరి=విష్ణువు, కృష్ణుడు, పురంధరుడు=విష్ణువు)

536. "గోవింద గోవింద" భజో భజో "రాధే గోపాలకృష్ణ" భజో భజో
"మురళి మనోహర" భజో భజో । "నందలాలా ప్రభు" భజో భజో
"గిరిధర ప్రభువర" భజో భజో । "ముకుంద మాధవ" భజో భజో॥

రాధాపతియు, మురళీధరులును, మనోహరరూపులును, నందుని ప్రియమైన కుమారులును, గోవర్ధన పర్వతమును

ఎత్తినవాడును, గొప్ప ప్రభువును, మీరా దేవి యొక్క ప్రభువును అగు కృష్ణుని, గోపాలుని భజింపుడు.

(వగుడు = శ్రేష్ఠుడు)

557. జయ జయ మాతా దేవి భవానీ । అఖిలాండేశ్వరి
అంబ భవానీ
త్రిలోకపాలని దేవి భవాని । హే శివశంకరి అంబ భవానీ ॥

శివుని పత్నియు, సమస్త ప్రపంచమునకు ఈశ్వరియు, ముల్లోకములను పాలించువారును అగు పార్వతీ! దేవీ! భవానీ! తల్లీ! శంకరీ! మీకు జయమగుగాక! మీకు వందనము.

(అంబా = తల్లి)

538. శివశంకరీ అభయంకరీ । సర్వేశ్వరీ పాహిమాం
పరమేశ్వరీ జగదీశ్వరీ భువనేశ్వరీ రక్షమామ్ ॥

జనులకు అభయ మొసంగువాడును, శివుని పత్నియు అగు ఓ పార్వతీ! శంకరీ! సర్వేశ్వరీ! పరమేశ్వరీ! జగదీశ్వరీ! భువనేశ్వరీ! నన్ను రక్షించుడు! మీకు వందనము.

(పాహి = రక్షింపుము)

539. భోలాశంకర । గిరిజాశంకర । శివ శివ శంకర భూపతే
శైలేశ్వర హర విశ్వంభరధర । హర హర శంకర
ఉమాపతే

సూర్యచంద్ర ప్రళయాగ్ని నేత్రధర । శివ శివ శంకర
ఉమాపతే
శక్తి సహిత శివ నటన మనోహర । హర హర శంకర
ఉమాపతే ॥

భూతగణములకు అధిపతియు, పార్వతీపతియు, సూర్య చంద్ర ప్రళయాగ్నులు నేత్రములుగ కలవాడును, శక్తి సహితులును, నృత్యముచేయుచు మనోహరముగ నుండువాడును అగు శివా! భోలాశంకరా! శైలేశ్వరా! హరా! విశ్వంభరా! శంకరా! మీకు నమస్కారము.

(ఉమా, గిరిజా = పార్వతి)

540 శంభో శంకర సాంబసదాశివ । హర హర శంకర ఉమాపతే
త్రినేత్రధారీ త్రిపుర సంహారీ । త్రిలోకనాథా పాహిప్రభో
పతితపావనా ఫాలలోచనా । నందివాహన రక్షవిభో
మృగచర్మాంబర మునిజన వందిత । ఆశ్రిత రక్షక
పాహిప్రభో

శంభూ! శంకరా! సాంబశివా! పార్వతీనాథా! త్రినేత్రధారీ! త్రిపురసంహారీ! త్రిలోకనాథా! పతితపావనా! ఫాలనేత్రా! నందివాహనా! మృగచర్మధారీ! మునిజన వందితా! ఆశ్రితరక్షకా! హరా! ప్రభూ! విభూ! రక్షింపుడు.

541. శివ శివ శంభో మహాదేవా । మంగళచరణా మహిత
గుణాఢ్యా
పినాకపాణీ పార్వతి రమణా । భవ భయ హరణా
సనాతనా ॥

పవిత్రమైన పాదములు కలవాడును, అనేక గొప్ప సుగుణములు కలవాడును, త్రిశూలమును చేతితో పట్టుకొనినవాడును, పార్వతీపతియు, సంసార భయమును పోగొట్టువాడును, సనాతనుడును అగు ఓ శివా! శంభూ! మహాదేవా! మీకు నమస్కారము.

(మహిత=గొప్ప, ఆఢ్యుడు=సంపన్నుడు, పినాకము=శివుని విల్లు, త్రిశూలము, రమణుడు=భర్త, భవ=సంసారము)

542. రాధికా మనోహరా మదన గోపాలా । దీనవత్సలా హే
రాజగోపాలా ॥
ఆపద్బాంధవ వేణుగోపాలా । మురళీధరా హే
గానవిలోలా ॥

రాధా ప్రియుడును, దీనులయెడల వాత్సల్యము కలవాడును, ఆపద్బాంధవుడును, మురళిని వాయించినవాడును, గానప్రియుడును అగు కృష్ణా! మదనగోపాలా! రాజగోపాలా! మీకు వందనము.

543. జయ జయ శంకర జయ కరుణాకర । పార్వతి రమణా
శ్రీ శివశంకర
గౌరీపతే శివ శంకర శంకర । గంగధరా జగదీశ్వర శంకర॥

కరుణామూర్తియు, పార్వతీపతియు, గంగను శిరస్సుపై ధరించినవాడును, జగదీశ్వరుడును అగు ఓ శివా! శంకరా! ఈశ్వరా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(రమణుడు=భర్త, ఉమా=పార్వతి)

544. రాజరాజేశ్వరి శాంతి ప్రదాయిని ఆదిపరాశక్తి పాలయమాం
శ్రీ భువనేశ్వరి త్రిపురసుందరీ శ్రీచక్రరూపిణి
పాలయమాం
అంబ పరమేశ్వరి ఆనందదాయిని । శివసక్తి రూపిణి
పాలయమామ్ ॥

శాంతిని కలుగుజేయువాడును, ఆదిపరాశక్తియు, ఆనందము నొసంగువాడును, శ్రీచక్ర రూపిణియు, శివశక్తి రూపిణియు అగు ఓ తల్లీ! పార్వతీదేవీ! రాజరాజేశ్వరీ! త్రిపురసుందరీ! భువనేశ్వరీ! నన్ను రక్షింపుడు. మీకు వందనము.

545. జయ జయ రాఘవ జానకి రామా । జయ
గోపనందన రాధేశ్యామా
నిర్మలరూపా జానకి రామా । నిగమ స్వరూపా రాధేశ్యామా

పాపవినాశక జానకి రామా । ధర్మప్రబోధక రాధేశ్యామా
లోకోద్ధారక జానకి రామా । మోక్షప్రదాయక రాధేశ్యామా ॥

రఘువంశమున జన్మించినవారును, సీతాపతియు, నిర్మల రూపులును, పాపములను పోగొట్టువారును, లోకోద్ధారకులును అగు ఓ రామా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము. గోపవంశమున జన్మించినవారును, వేదస్వరూపులును, రాధాపతియు, శ్యామవర్ణము కలవారును, ధర్మప్రబోధము చేయువారును, మోక్షము నొసంగువారును అగు ఓ కృష్ణా! మీకు జయమగుగాక! మీకు నమస్కారము.

(జానకి = సీతాదేవి)

546. శ్రీధరా సుందరా రాధికేశ్వరా । నటవరా గిరిధరా గోపికేశ్వరా
మురహరా మనోహరా జగదీశ్వరా । దయాకరా కృపాకరా
పరమేశ్వరా ॥

సుందరులును, రాధాపతియు, నాట్య కుశలురును, గోవర్ధన పర్వతమును ఎత్తినవారును, మనోహరులును, జగదీశ్వరులును, దయామూర్తులును అగు ఓకృష్ణా! శ్రీధరా! పరమేశ్వరా! మీకు వందనము.

547. నిత్యనిరంజన ఆత్మారామా । రాజీవలోచన రామా రామా
శ్రీరఘురామా జానకిరామా । మంగళధామా సీతారామా ॥

నిత్యులును, నిర్మలురును, ఆత్మారాములును, కమల నేత్రులును, రఘువంశమున జన్మించినవారును, సీతాపతియు, మంగళకరమగు స్థాన, మందుండువారును అగు ఓ రామా! మీకు నమస్కారము,

(రాజీవము = కమలము, ధామము = నివాసము)

548. జయ జయ జయ హే హిమగిరి తనయా
జయ జగదంబే దేవి భవానీ
దేవి సరస్వతి దుర్గా లక్ష్మి
మహిషాసుర మర్దని మాత ॥

హిమవంతుని కుమార్తెయు, జగజ్జననియు, మహిషాసురుని సంహరించినవారును, సరస్వతీ లక్ష్మి స్వరూపులును అగు ఓ పార్వతీ! దేవీ! తల్లీ! భవానీ! దుర్గామాతా! మీకు జయమగుగాక ! మీకు వందనము.

(అంబా = తల్లి)

559. ఆదిపరాశక్తి అఖిలాండేశ్వరి । త్రిలోక జననీ దేవి భవానీ
శక్తి స్వరూపిణి జగదుద్ధారిణి । సౌభాగ్యదాయిని అంబా
భవానీ ॥

ఆదిశక్తియు, పరాశక్తియు, సమస్త ప్రపంచమునకును ఈశ్వరియు, శక్తి స్వరూపిణియు, లోకమును ఉద్ధరించు

వాడును, సౌభాగ్యము నొసంగువాడును అగు ఓ పార్వతీదేవీ! భవానీ! తల్లీ! మీకు నమస్కారము.

(భవాని = పార్వతి, అంబా = తల్లి)

550 బోలో హరి రామనామ్। బోలో హరికృష్ణ నామ్
బోలో హరి విష్ణునామ్। బోలో హరి శంభునామ్
బోలో హరిబ్రహ్మనామ్। బోలో హరి ఆత్మరామ్॥

ఓయీ! రామనామమును, కృష్ణనామమును హరి నామమును, విష్ణునామమును, శివనామమును, బ్రహ్మనామమును, ఆత్మనామమును పలుకుము.

(బోలో = చెప్పుము)

551. నందనందనా శ్యామ గోపాలా। నవనీత చోరా మురళిగోపాలా
కేశవ నరహరి శ్యామ గోపాలా। మాధవ మురహర మురళీ గోపాలా
గోవింద కృష్ణా శ్యామగోపాలా । గోపాలకృష్ణా మురళీ గోపాలా

నందుని కుమారుడు, శ్యామవర్ణము కలవాడును, వెన్నను అపహరించినవాడును, మురయను రాక్షసుని సంహరించినవాడును, మురళిని వాయించువాడును అగు ఓ కృష్ణా! గోపాలా! కేశవా! నరహరీ! మాధవా! గోవిందా! మీకు వందనము.

552. శంకర శంకర ఉమాపతే। పాహి పాహి జగత్పతే
హర హర శంకర దయాకరా। పాహి పాహి కృపాకరా॥

పార్వతీపతియు, జగన్నాథుడును, దయామూర్తియు, కృప కలిగియుండువాడును అగు ఓ శివా! శంకరా! నన్ను రక్షింపుడు. మీకు నమస్కారము.

(ఉమా = పార్వతి. పాహి = రక్షింపుము)

553. రాధాకృష్ణా కరుణాసాగర। రాధే రాధే మురళి గోవిందా
గోపీవల్లభ గోకుల నందన। రాధే రాధే మురళి గోపాలా॥

రాధాపతియు, కరుణా సముద్రుడును, మురళిని వాయించువాడును, గోపీవల్లభుడును, గోకుల బాలుడును అగు ఓ కృష్ణా! గోవిందా! గోపాలా! మీకు వందనము.

(సాగరము = సముద్రము, వల్లభుడు = భర్త)

554. హర హర హర హర శంభో శంకర। పినాకధారీ పరమేశా
పరమప్రకాశా పాపవినాశా। గంగాధర విశ్వేశా॥

త్రిశూలమును పట్టుకొనినవాడును, మహాప్రకాశవంతుడును, పాపమును నశింపజేయువాడును, గంగను శిరస్సుపై ధరించువాడును, జగదీశ్వరుడును అగు ఓ శివా! హరా! శంభూ! శంకరా! మీకు నమస్కారము.

555. నందలాలా జయ నందలాలా। సుందరాకారా శ్యామ గోపాలా
మధుసూదనా హే మురళి గోపాలా। యదునందనా హే
వేణుగోపాలా ॥

నందుని ప్రియపుత్రులును, సుందరస్వరూపులును, శ్యామవర్ణయుక్తులును, మధువను రాక్షసుని సంహరించిన వాడును, మురళిని వాయించువాడును, యదువంశమున జన్మించినవాడును అగు ఓ కృష్ణా! గోపాలా! మీకు జయమగు గాక! మీకు వందనము

556. వైకుంఠనాథా నారాయణా। వారిజనయనా నారాయణా
మణిమయభూషిత నారాయణా। పీతాంబరధర నారాయణా
నారాయణా హరి నారాయణా। నారాయణా జయ
నారాయణా ॥

వైకుంఠనాథులును, కమలనేత్రులును, మణిమయ భూషణములచే అలంకరింపబడినవాడును, పసుపు వస్త్రమును ధరించినవాడును అగు విష్ణువునకు జయమగుగాక! వారికి నమస్కారము.

(వారిజము = కమలము, అంబరము = వస్త్రము)

557. వినాయకా వినాయకా। విశ్వాధారా వినాయకా
సిద్ధి వినాయక గణనాథా। సురముని వందిత వినాయకా
భవభయ హరణా వినాయకా। జగదాధారా వినాయకా॥

జగత్తునకు ఆధారభూతులు, సిద్ధివినాయకులును, గణములకు అధిపతులును, దేవతలచేతను, మునులచేతను నమస్కరింపబడువారును సంసార భయమును పోగొట్టువారును అగు విఘ్నేశ్వరా! మీకు నమస్కారము.

(సురులు = దేవతలు, భవము = సంసారము)

558. శాంభవి శంకరి నమో నమో। శాంతి స్వరూపిణి నమో నమో
పాప విమోచని నమోనమో। శాంతి ప్రదాయిని నమోనమో
మోహ వినాశని నమో నమో। మోక్షప్రదాయిని నమోనమో

శాంతి స్వరూపిణియు, పాపమును పోగొట్టువాడును, శాంతిని కలుగజేయువాడును, మోక్షము నొసంగువాడును అగు ఓ దేవీ! శాంభవీ! శంకరీ మీకు వందనము.

(మోహము = అజ్ఞానము)

559. అచ్యుతాయ కేశవాయ। రామ నారాయణాయ
జానకీ నాయకాయ। రామ మంగళమ్
శ్రీధరాయ మాధవాయ। గోపికా వల్లభాయ
రాధికా నాయకాయ। కృష్ణ మంగళమ్
హైమశృంగ వాసకాయ! దివ్యనాగ భూషణాయ
పార్వతీ నాయకాయ। శంభు మంగళమ్ ॥

సీతాపతియు, అచ్యుతుడును, కేశవుడును, నారాయణులును అగు రామునకు మంగళము. గోపికా వల్లభుడును,

రాధాపతియు, శ్రీధరుడును, మాధవుడును అగు కృష్ణునకు మంగళము. హిమవత్పర్వత నివాసులును, దివ్యములైన సర్పములు భూషణములుగ కలవారును, పార్వతీపతియు, శంభువును అగు శివునకు మంగళము.

(వల్లభుడు = భర్త, నాగము = సర్పము)

560. నీలమేఘ శ్యామ కృష్ణ నిత్య జగన్మోహ కృష్ణ
బాల గోపాల కృష్ణ భవ్య మంగళం
వేణుగానలోల కృష్ణ వేదాంతవేద్య కృష్ణ
భానుసంకాశ కృష్ణ పాహి మంగళం
భక్త జనాధార కృష్ణ పరమ దయారూప కృష్ణ
ముక్తి సంధాత కృష్ణమూర్తి మంగళమ్ ॥

నీలమేఘమువలె శ్యామవర్ణము కలవారును, నిత్యులును, తనయందు కల్పింపబడిన జగత్తు కలవారును, బాల గోపాలురును, భవ్యస్వరూపులును, వేణుగాన ప్రియులును, వేదాంత వేద్యులును, సూర్యునివలె ప్రకాశించువారును, భక్తులకు ఆధారభూతులును, పరమ దయామూర్తులును, మోక్షము నొసంగువారును అగు కృష్ణునకు మంగళము.

(భానుడు = సూర్యుడు)

561 ఓం మంగళం ఓంకారం మంగళం
ఓం నమశివాయ మంగళం

న మంగళం నకార మంగళం
నాదబిందు కళాతీత దేవ మంగళం
మ మంగళం మకార మంగళం
మహాదేవ దయాసింధో ఈశ మంగళం
శి మంగళం శికార మంగళం
సిద్ధ బుద్ధ ముక్త రూప మంగళం
వ మంగళం వకార మంగళం
వాద భేద రహిత పరబ్రహ్మ మంగళం
య మంగళం యకార మంగళం
యథాతత్త్వ పరిజ్ఞాన మంగళం ॥

ఓంకార స్వరూపులును, నాదబిందు కళాతీతులును, దయాసముద్రులును, దేవదేవులును, సిద్ధ బుద్ధ ముక్త ఆత్మ స్వరూపులును, వాదభేదరహిత పరబ్రహ్మస్వరూపులును, తత్త్వ జ్ఞానముచే తెలిసికొనబడువారును అగు శివునకు, మహాదేవునకు, ఈశ్వరునకు మంగళము.

(సింధువు = సముద్రము, వేద్యుడు = తెలిసికొనబడువాడు)

562. శంకరాయ శంకరాయ శంకరాయ మంగళం
శంకరీ మనోహరాయ శాశ్వతాయ మంగళం
రఘువరాయ మంగళం వేణుకృష్ణ మంగళం
సీతారామ మంగళం రాధేశ్యామ మంగళం

శుకబ్రహ్మ మంగళం సుగుణశీల మంగళం
గజాననాయ మంగళం షణ్ముఖాయ మంగళం
సనాతనాయ మంగళం సదాశివాయ మంగళం ॥

పార్వతీ ప్రియులును, శాశ్వతులును అగు శివునకు, శంకరునకు మంగళము. రఘుకుల శ్రేష్ఠులును, సీతాపతియు అగు రామునకు మంగళము. వేణుగాన ప్రియులును, రాధా పతియు, శ్యామవర్ణ యుక్తుడును అగు కృష్ణునకు మంగళము. సుగుణశీలుడగు శుకబ్రహ్మమునకు మంగళము. విఘ్నేశ్వరునకు మంగళము, సుబ్రహ్మణ్యస్వామికి మంగళము. సనాతులగు సదాశివునకు మంగళము.

563. సర్వమంగళం రామా రామా । ఆనంద రామా రఘురామా
మంగళాంగా సీతారామా । మధుర మధుర నామా రామా

ఆనంద స్వరూపులును, రఘువంశ శ్రేష్ఠులును, పవిత్రమగు శరీరము కలవారును, సీతాపతియు, పవిత్రనామము కలవారును అగు రామునకు మంగళము.

564. రామచంద్రాయ జనక । రాజజా మనోహరాయ
మామకాభీష్టదాయ । మహిత మంగళం
దేవకీదేవి పుత్ర । కృష్ణ దేవోత్తమాయ
పరమ దివ్య గురువరాయ । మంగళమ్ ॥

జనకరాజు యొక్క కొమార్తెయగు సీతయొక్క మనస్సును హరించినవారును, నా యొక్క అభీష్టమును నెర

వేర్చువారును, మహాత్ములును అగు రామునకు మంగళము. దేవకీదేవియొక్క కుమారులును, ఉత్తమ దేవులును, మహా గురువర్యులును, భవ్య స్వరూపులును అగు కృష్ణునకు మంగళము.

565. ఓం తత్సత్ ఓం తత్సత్ ఓం తత్సత్
ఓం శాంతి ఓం శాంతి ఓం శాంతి ఓమ్ ॥

ఓంకార స్వరూపమును, సద్రూపమును శాంతి స్వరూపమును అగు పరబ్రహ్మమునకు నమస్కారము. ఆ సచ్చిదానంద పరబ్రహ్మమే సత్యము.

ఓమ్

ఓమ్ అసతో మా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతం గమయ
హరిః ఓం తత్సత్
ఓమ్ ఓమ్ ఓమ్

అసత్తునుండి మమ్ములను సత్తునకు చేర్చుము.
తమస్సునుండి మమ్ములను జ్యోతిలోనికి చేర్చుము.
మృత్యువునుండి మమ్ములను అమృతత్వమునకు చేర్చుము.

ఓమ్ హరిః తత్సత్

దైవ ప్రార్థన

కరుణామూర్తియగు సర్వేశ్వరా మా చిత్తము సర్వకాల సర్వావస్థలయందును నీ పాదారవిందములకు లగ్నమై అచంచలమైన భక్తితో కూడియుండునట్లు అనుగ్రహింపుడు.

పరమ దయానిధీ! ప్రాతఃకాలమున నిద్రలేచినది మొదలు పరుండు వఱకును మనోవాక్కాయముల చే మా వలన నెవరికిని అపకారము కలుగకుండునట్లును, యితర ప్రాణికోటులకు ఉపకారము చేయులాగున సద్బుద్ధిని దయచేయుడు,

సచ్చిదానందమూర్తీ! నిర్మలాత్మా! మా యంతఃకరణమునందు యెన్నడును యే విధమైన దుష్టసంకల్పముగాని, విషయవాసనగాని, అజ్ఞాన వృత్తిగాని జొరబడకుండునట్లు దయతో అనుగ్రహింపుడు,

వేదాంతవేద్యా! అభయస్వరూపా! మా యందు భక్తి జ్ఞాన వైరాగ్యబీజము లంకురించి శీఘ్రముగా ప్రవృద్ధములగునట్లు ఆశీర్వదింపుడు. మఱియు యీ జన్మమునందే కడతేరి నీ సాన్నిధ్యమున కేతెంచుటకు వలసిన శక్తిసామర్థ్యములను కరుణతో నొసంగుడు.

దేవా! మీరు భక్తవత్సలురు దీనులపాటి కల్పవృక్ష స్వరూపులు. మీరు తప్ప నాకింకెవరు దిక్కు! మిమ్ములను ఆశ్రయించితిని. అసత్తునుండి సత్తునకు గొనిపొండు, తమస్సు నుండి జ్యోతిలోనికి తీసికొనిపొండు. మృత్యువు నుండి అమృతత్వమును పొందజేయుడు. ఇదే మా వినతి. అనుగ్రహింపుడు. మీ దరి జేర్చుకొనుడు. పాహిమాం, పాహిమాం, పాహిమాం, పాహి.

ఓం తత్ సత్



మృత్యుంజయ మహామంత్రము

ఓం త్ర్యంబకం యజామహే
సుగంధిం పుష్టివర్ధనమ్ ।
ఉర్వారుక మివ బన్ధనా
న్మృత్యో ర్ముక్షీయ మాఽమృతాత్ ॥

సుగంధయుక్తులును, సమస్తజీవులను లెస్సగా పోషించువారును అగు త్రినేత్రులైన పరమశివుని మేము ఆరాధించుచున్నాము. దోస తీగనుండి దోసకాయను వేరుచేయునట్లు మోక్షప్రాప్తి కొఱకై ఆ పరమాత్మ మమ్ములను మృత్యువు నుండి విడుదల చేయుగాక!

శాన్తి మంత్రములు

ఓమ్ సర్వేత్ర సుఖినస్సన్తు
సరేసన్తు నిరామయాః
సర్వే భద్రాణి పశ్యను
మా కశ్చిద్దుఃఖమాప్నుయాత్.

ఓమ్ సర్వ స్తరతు దుర్గాణి
సర్వో భద్రాణి పశ్యతు,
సర్వస్సద్బుద్ధి మాప్నోతు
సర్వస్సర్వత్ర నన్దతు.

ఓమ్ అసతో మా సద్గమయ
తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మాఽమృతం గమయ.

ఓమ్ శంనో మిత్రః శం వరుణః
శంనో భవత్వర్యమా
శం న ఇన్ద్రో బృహస్పతిః
శం నో విష్ణు రురుక్రమః
నమో బ్రహ్మణే, నమస్తే వాయో
త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి
త్వామేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి

ఋతం వదిష్యామి సత్యం వదిష్యామి
తన్మామవతు తద్వక్తార మవతు
అవతు మాం, అవతు వక్తారమ్,
ఓమ్ శాన్తిః శాన్తిః శాన్తిః

ఓమ్ పూర్ణమదః పూర్ణమిదం
పూర్ణాత్పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ
పూర్ణమేవా వశిష్యతే.
ఓమ్ శాన్తిః శాన్తిః శాన్తిః

ఓమ్ సర్వేషాం స్వస్తిర్భవతు
ఓమ్ సర్వేషాం శాన్తిర్భవతు
ఓమ్ సర్వేషాం పూర్ణం భవతు

ఓమ్ శాన్తిః శాన్తిః శాన్తిః
శంభో శివ శివ శివ శివ శివ శివ
నారాయణ నారాయణ నారాయణ

ఓమ్

హరిః ఓమ్ తత్ సత్.

దినచర్య

1. ఉషఃకాలముననే నిద్ర లేవవలెను. లేవగనే దైవప్రార్థన చేయవలెను.
2. స్నానానంతరము జపము, పారాయణము, ధ్యానము మొదలగులవి ఆచరించవలెను.
3. అనుష్ఠానము చేయనిదే భుజింపరాదు.
4. వ్యవహారమునందు అధర్మమునకు, అవినీతికి తావొసంగరాదు.
5. ప్రియముగను, మితముగను మాట్లాడవలయును.
6. ప్రాణికోట్లకు హిత మొనర్చవలెను. అపకారము చేయరాదు.
7. కష్ట సుఖములందు సమబుద్ధి గలిగి యుండవలెను.
8. సత్సాంగత్యమును అవలంబించవలెను.
9. రాత్రి పరుండుటకు ముందుగా మరల దైవప్రార్థన చేయవలెను.
10. చేసిన తప్పులకై పశ్చాత్తాపపడి ఇకమీదట వానిని చేయరాదు.
11. సాత్త్విక మితాహారమును సేవించుచు, ఆరోగ్య సూత్రములను జాగ్రతగ పాటించుకొనవలెను.
12. తన నిజస్వరూపమగు ఆత్మను గూర్చి చింతన చేయుచుండవలెను.

కలౌ కేశవకీర్తనాత్

కృతయుగమున ధ్యానాదులచేతను, త్రేతాయుగమున యజ్ఞయాగాదులచేతను, ద్వాపరయుగమున అర్చనాదులచేతను ఏ సద్గతి లభించునో అది కలియుగమున భగవంతుని సంకీర్తన మాత్రము చేతనే లభించునని శాస్త్రములు వక్కాణించుచున్నవి.

శ్రీ శుకబ్రహ్మాశ్రమము గ్రంథములు

1. గీతామకరందము	రూ.పై. 80-00
2. GITAMAKARANDA	70-00
3. యోగవాసిష్ఠరత్నాకరము	60-00
4. రామాయణ రత్నాకరము	50-00
5. భారత రత్నాకరము	50-06
6. భాగవత రత్నాకరము	50-00
7. ఉపనిషద్రత్నాకరము	40-00
8. గీతోపన్యాసములు	30-00
9. మోక్షసాధన రహస్యము	30-00
10. పరమార్థ కథలు	30-00
14. బ్రహ్మచర్య విజయము	30-00
12. అధ్యాత్మరామాయణము	15-00
13. ఆత్మానుసంధానము	15-00
14. బ్రహ్మానంద వైభవము	15-00
15. భజనలు కీర్తనలు	15-00
16. శ్రీవాసిష్ఠమహారామాయణము	15-00
17. అమృత బిందువులు	15-00
18. శ్రీమద్భగవద్గీత (స్థూలాక్షరి)	15-00
19. శ్రీమద్భగవద్గీత(మూలం)	15-00
20. వివేకానంద సింహనాదము	15-00
21. యమలోక వార్తలు	4-00
22. శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాముల జీవిత చరిత్ర	20.00
23. తత్వసారము	3-00
24. మానసబోధ	3-00
25. పాండవ గీత	రూ.పై. 3-00
26. ఆధ్యాత్మ జడ్జిమెంటు	3-00
27. ధ్యాన పద్ధతి	2-00
28. వైరాగ్య సాధన	2-00
29. మట్టిలో మాణిక్యము	2-00
30. ప్రణవ పూజ	2-00
31. గౌరీ పూజావిధానము	2-00
32. ద్వాదశమంజరి	2-00
33. మోక్షద్వారపాలకులు	2-00
34. ఆత్మతత్వవిచారణ	2-00
35. ఆధ్యాత్మ హితోక్తులు	2-00

కేసెట్లు

1. శ్రీ స్వామివారి ఉపన్యాసము (కేసెట్ 1 అధ్యాయం)	35-00
2. తత్వసారము	35-00
3. మానసబోధ	35-00
4. తత్వగీత	35-00
5. యతిగీత	35-00

శ్రీ స్వాములవారి వీడియో కేసెట్స్

ఒక కేసెట్ రూ. 140/-

మొత్తము సెట్ రూ. 2.250/-

మాసపత్రిక

వేదాంతభేరి సంవత్సర చందా	30-00
శాశ్వత చందా	300-00

శుకబ్రహ్మాశ్రమము

శ్రీ శుకబ్రహ్మాశ్రమము పోస్టు. శ్రీకాళహస్తి - 517 640, చిత్తూరు జిల్లా.